www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

బుధవారం | 3-1-2018 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 174 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: విదియ రా. 12.38 వరకు తదుపరి తదియ; నక్షత్రం: పునర్వసు ఉ. 8.49 వరకు తదుపరి పుష్యమి తె. 6.07; వర్జ్యం: మ. 3.55-5.2; దుర్ముహూర్తం: ఉ. 11.58-12.42; అమృతఘడియలు: మ. 12.26-1.52; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.50; సూర్యాస్తమయం: 5.50 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

» సంక్రాంతి ఇంకా రాలేదు!



2

గంగిరెద్దుల ఆటలు లేని సంక్రాంతి సంబరాలను ఊహిస్తామా? హైదరాబాద్‌లో ఈసారి గంగిరెద్దులోళ్ల ప్రదర్శనలను మనం చూడమేమో. ఎందుకంటే.. వారు ప్రదర్శనలకు దిగితే బిచ్చగాళ్లుగా పరిగణించి అరెస్టు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. దీనిపై గంగిరెద్దుల కులస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద భారీ సంఖ్యలో గంగిరెద్దులతో వారు నిరసన వ్యక్తం చేశారు.

గనికి ముసలితనం

సింగరేణిలో వయసు మీరిన కార్మికులే ఎక్కువ.. 54 వేలలో 18 వేల మందే యువకులు

కాలుష్య వాతావరణంతో రోగాల పాలు

కార్మికులకు హైబీపీ, షుగర్ సమస్యలు

భారీగా పడిపోయిన కార్మికుల సంఖ్య



మంచిర్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సింగరేణిని వయో భారం పీడిస్తోంది! బొగ్గు గనుల సంస్థలో యువోత్సాహం కొరవడింది. నియామకాలు లేకపోవడమో, లేదంటే అక్కడ పనిచేసేందుకు యువకులు ఆసక్తి చూపక పోవడమో గానీ సంస్థల్లో ఏటికేడు యువకుల సంఖ్య తగ్గిపోతోంది. సింగరేణిలో పనిచేస్తున్న 54వేల మంది కార్మికుల్లో సగానికి సగం 51-59 ఏళ్ల వయస్కులే ఉన్నారు. 46 సంవత్సరాలలోపు వయసున్న వారు 18వేల మంది మాత్రమే ఉన్నారు. సింగరేణిలో 80 శాతం కార్మికులు భూగర్భ గనుల్లో పని చేస్తుండగా, మిగతావారు ఉపరితల గనుల్లో విధులు

మిగతా 6వ పేజీలో...

25 మంది ఐఏఎస్‌ల

బదిలీ

మూడు కీలక శాఖల కార్యదర్శుల మార్పు

మీనా, చంద్రవదన్‌కు జూనియర్ పోస్టులు

రెవెన్యూ మళ్లీ రాజేశ్వర్ తివారీకి అప్పగింత

ఎక్సైజ్ బాధ్యత సోమేశ్ కుమార్‌కు అదనం

మున్సిపల్ విభాగం అర్వింద్ కుమార్‌కు

నవీన్ మిట్టల్ కళాశాల విద్యకు మార్పు

జనగామ, మెదక్, మహబూబాబాద్, భూపాల్‌పల్లి కలెక్టర్లకు స్థాన చలనం

అధికారపక్ష నేతలతో విభేదాలే కారణం



మురళి (భూపాల్‌పల్లి- స్టేట్ ఆర్కైవ్స్) | ప్రీతి మీనా (మహబూబాబాద్- ఎయిడ్స్ కంట్రోల్) | శ్రీదేవసేన (జనగాం- పెద్దపల్లి) | భారతి (మెదక్- జీహెచ్ఎంసీ)

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరం రెండో రోజు రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని భారీఎత్తున ప్రక్షాళించింది. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో సమర్థత, రాజకీయ అవసరాలే ప్రాతిపదికగా కలెక్టర్లు మొదలు... సీనియర్ ఐఏఎస్‌ల వరకూ స్థానచలనం కలిగించింది. 25 మందిని బదిలీ చేసి, మరో నలుగురు జూనియర్ ఐఏఎస్‌లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్‌లు ఇచ్చింది. వివాదాస్పద అధికారులకు

మిగతా 5వ పేజీలో...



హైదరాబాద్‌లో గజల్ శ్రీనివాస్‌ను అరెస్టు చేసిన పోలీసులు (ఇన్‌సెట్) బాధితురాలు



గలీజ్ శ్రీనివాస్

లైంగిక వేధింపుల కేసులో గజల్ శ్రీనివాస్ అరెస్ట్

తనను వేధించారంటూ వెబ్ రేడియో జాకీ ఫిర్యాదు

12 వరకు జ్యుడీషియల్ రిమాండ్

చంచల్‌గూడ జైలుకు తరలింపు

పని మనిషి పార్వతి కోసం గాలింపు

నీచుడితో ఎన్నో ఇబ్బందులు పడ్డా

భార్యకు చెప్పినా ఫలితం లేదు

చెబితే నమ్మరనే రికార్డు చేశా

వారిని క్షమించొద్దు: బాధితురాలు

హైదరాబాద్ సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళను లైంగికంగా వేధించారనే ఆరోపణలపై ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను పంజగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. ఆన్‌లైన్ భక్తి రేడియోలో ఆర్జేగా పని చేస్తున్న మహిళ (29) ఫిర్యాదు మేరకు

మిగతా 2వ పేజీలో...

ఇక 'పెద్దల' ఎన్నికల సందడి!

తెలంగాణలో 3 సీట్లు ఖాళీ

ఏప్రిల్ 2న పదవీ విరమణ

బులెటిన్ విడుదల చేసిన రాజ్యసభ సచివాలయం 13

జూన్‌లో అమరావతిలో ఏపీ హైకోర్టు?

భవనాల ఎంపికే ఆలస్యం

నిధులు విడుదల చేస్తాం 5

ఏసీజేకు చంద్రబాబు లేఖ

రాజకీయ విరాళాలు బాండ్ల రూపంలో

ఎస్బీఐలో బాండ్లు లభ్యం 16

దాతల పేర్లు రహస్యం: జైట్లీ

సంక్రాంతి తర్వాత

భారీ చేరికలు

ఒక ముఖ్య నేత కాంగ్రెస్‌లోకి వస్తున్నారు

టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా మాదే విజయం

70కిపైగా సీట్లు సాధించడం ఖాయం

దక్షిణ తెలంగాణ దాదాపుగా క్లీన్ స్వీప్

2 నెలల్లో రాహుల్ రాక

త్వరలో టీపీసీసీ పునర్వ్యవస్థీకరణ: ఉత్తమ్



హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): "సంక్రాంతి తర్వాత కాంగ్రెస్‌లోకి భారీ చేరికలుంటాయి. రాష్ట్రంలోని కీలక నేత ఒకరు చేరనున్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా మాతో టచ్‌లో ఉన్నారన్న మాట వాస్తవం. అందులో అనుమానం లేదు. అయితే వాళ్లు ఎప్పుడు చేరుతారనేది ఇంకా నిర్ణయం కాలేదు. కానీ మాతో మాట్లాడుతూనే ఉన్నారు. చర్చిస్తూనే ఉన్నారు" అని టీపీసీసీ

మిగతా 6వ పేజీలో...

» మహారాష్ట్రలో సంకుల సమరం



మరాఠాల దాడులకు వ్యతిరేకంగా ముంబైలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దళితులు 16

మరాఠా, దళిత్ యుద్ధకాండ.. కోరెగావ్ అల్లర్లలో దళితుడి మృతి

పుణెలో మొదలై ముంబైకి వ్యాప్తి .. అట్టుడికిన దేశ వాణిజ్య రాజధాని

దళితులకు రాహుల్ మద్దతు .. నేడు బంద్‌కు ప్రకాశ్ అంబేడ్కర్ పిలుపు



హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా

ఎర్రోళ్ల శ్రీనివాస్

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

సభ్యులుగా మరో ఐదుగురు 5



కాపీ కొట్టినా చర్యలుండవా?

మాస్ కాపీయింగ్‌ను నిరోధించాల్సిందే

విద్యార్థుల భవితపై సానుభూతి అక్కర్లేదు

తల్లిదండ్రుల ఒత్తిడి వల్లే తప్పుదోవ

టీచర్లు, విద్యార్థులు అంతా బాధ్యులే

ఒకరిద్దరు కాదు.. 100 మందిపై చర్యలు

లేదంటే విద్యా ప్రమాణాలు పడిపోతాయ్

కఠిన చర్యలు తీసుకోవాల్సిందే: హైకోర్టు 5

ఎస్పీ సింగ్ కొనసాగింపు?

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సర్కారు లేఖ

ఏప్రిల్ దాకా కొనసాగే అవకాశం 2

రేసులో మరో ఉన్నతాధికారి

● ఇసుక రీచ్ రద్దు... 30 లారీలు స్వాధీనం



కొడిముంజలో మానేరు ఇసుక క్వారీలను పరిశీలిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రైతు కంట్లో ఇసుక

తాత్కాలికంగా క్వారీల నిలిపివేత.. కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి

వర్క్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చెయ్యండి.. సిరిసిల్ల కలెక్టర్ ఆదేశం

దందా కింగ్ దళారీ

సామాన్యుడికి లాభించని కొత్త విధానం

ఆన్‌లైన్ బుకింగ్‌కు లారీ నంబర్ కావాలి

చేసేది లేక మళ్లీ దళారీల వద్దకే ప్రజలు

వానలొస్తే రేట్లు పెంచేస్తున్న బ్రోకర్లు 6

రామారావు ఇల్లు కట్టుకుంటున్నాడు. అందుకు అవసరమైన ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుందామని ఖనిజాభివృద్ధి సంస్థ వెబ్‌సైట్ తెరిచి చూశాడు. కానీ అక్కడ.. ఇసుకను తీసుకెళ్లే లారీ నంబరు కూడా నమోదు చేయాలని ఉండడంతో ఏం చేయాలో తోచక బ్రోకర్లను ఆశ్రయించాడు! "ఇసుక సరఫరాలో దళారీల పాత్రను తగ్గించి వినియోగదారుడికి దాన్ని చౌకగా అందించాలి" అనే సదుద్దేశంతో కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చిన సర్కారు.. వ్యక్తిగత అవసరాల కోసం ఇసుక కొనేవారికి లారీలు ఎక్కడి నుంచి వస్తాయనే లాజిక్ మరిచిపోయింది!! ఫలితం.. దళారీలే కింగులుగా ఇసుక దందా మునుపటి లాగానే సాగుతోంది!!

వీసాలు కోసేయ్!

విదేశీయుల్ని తరిమేయ్

ట్రంప్ సర్కారు తాజా ప్రతిపాదన

హెచ్1బీ పొడిగింపు ఇక ఇవ్వరు

గ్రీన్‌కార్డులు మంజూరు గగనమే

వేలాది నిపుణులు భారత్‌కు వాపస్



వాషింగ్టన్, జనవరి 2: ఓ వ్యూహం ప్రకారం భారతీయ ఉద్యోగుల్ని, నిపుణుల్ని టార్గెట్ చేస్తున్న డొనాల్డ్ ట్రంప్ సర్కారు మరోసారి కొరడా ఝుళిపించటానికి సిద్ధమవుతోంది. అమెరికాలో గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసి హెచ్1బీ వీసాపై నివాసముంటున్న వారిని వెనక్కి తిప్పి పంపటానికి ఒక ప్రతిపాదనను సిద్ధం చేసింది. దీనిని కనక అమలు చేస్తే దాదాపు ఏడు లక్షల మంది నిపుణులపై ప్రభావం పడుతుంది. దాదాపు లక్ష మందికి పైగా భారతీయ నిపుణులు స్వదేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదనపై అమెరికాలోని భారతీయుల్లో తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతోంది. "అమెరికాయే తొలి ప్రాధాన్యం.. ఇక్కడి ఉద్యోగాల్లో ఎక్కువభాగం ఇక్కడివారికే రావాలి.. . ఈ విషయాన్ని మీరు నమ్మితే మంచిది.."- అని గత ఏడాది ఏప్రిల్‌లో వివిధ కంపెనీల సీఈవోలను

మిగతా 16వ పేజీలో...



ఆశ... ఆశయం... ఆదర్శం!



చదువనివాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక చతురత గలుగున్
చదువగవలయును జనులకు
చదివించెదనార్యులొద్ద చదువుము తండ్రి!

ఈ మాటలన్నది హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుడితో! ఏ తండ్రైనా తన సంతానాన్ని చదివించాలని కోరుకుంటాడు. అయితే.. ఏ విద్యను అభ్యసించాలి? లోకంలో సుఖంగా జీవించడానికి అవసరమైన చదువా? లేక.. మానవజన్మ ఎత్తినందుకు, పాపభీతి, సంఘనీతి, దైవప్రీతి కలిగి ఉత్తమ మానవుడుగా జీవించటానికి అనువైన మార్గం సూచించే చదువా? లోకవిద్య, భోగాన్ని, పారలౌకిక విద్య యోగాన్ని ప్రసాదిస్తాయి. లోకవిద్య, ప్రపంచంలో ఉన్న వస్తువుల గురించిన విషయాన్ని పరిచయం చేస్తుంది. ఆత్మవిద్య వస్తువుల మూలాన్ని ఆవిష్కరించి, వ్యక్తిని సంపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దుతుంది. మార్కులు మాత్రమే ఇచ్చే చదువు కాక, జీవితంలో రిమార్కు ఇవ్వని చదువును అభ్యసించాలి. ఉదాహరణకు.. జీవించటం ఎట్లాగో తెలుసుకోవాలంటే రామాయణం చదవాలి. నొప్పింపక, తానొవ్వక జీవితాన్ని సమతులంగా జీవించటం కోసం భారతం చదవాలి. జీవిత పరమార్థం తెలుసుకోవాలంటే, భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముక్తులను ఎరుకపరచే భాగవతం చదవాలి. దేహభావం వలన కలిగే ప్రతి సందేహానికి సమాధానం కావాలంటే భగవద్గీత చదవాలి. చదవడం తొలిదశ.. ఆచరించడం మలిదశ.. అనుభవించడం అసలు దశ. ఆచరణకు నోచని చదువులన్నీ వ్యర్థమే. అనుభవం తెలియని ప్రజ్ఞలన్నీ ఓటి కుండలే. ఆచరించి, అనుభవించి, అనుభూతిని పొంది, విభూతి స్థాయికి చేరుకోవటమే విద్య అందించే పరమార్థం. కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాలను గమనించుకుని వాటి స్థానంలో సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస, దయలను నింపుకోగల అవకాశం విద్య కల్పిస్తుంది.

-వి.యస్.ఆర్. మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

Paramjyothi
పరంజ్యోతి

పద్నాలుగా? పదిహేనా?

» సంక్రాంతిపై మళ్లీ పంచాయితీ..పంచాంగకర్తల మధ్య పేచీ

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా పుష్కరాల ప్రారంభంపై గత ఏడాది వివాదం జరిగింది. ఉగాది పండుగ తేదీలపై కూడా పంచాంగ కర్తల మధ్య భేదాభిప్రాయాలు తలెత్తాయి. తాజాగా సంక్రాంతి పండుగ ఎప్పుడు? అన్న దానిపై కూడా భిన్న వాదనలు జరుగుతున్నాయి. దృక్ సిద్ధాంత పంచాంగకర్తలు జనవరి 14న మధ్యాహ్నం 1.46లకు సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్నందున..ఆ రోజే మకర సంక్రమణమని చెబుతున్నారు. భారత సిద్ధాంత పంచాంగం కూడా ఇదే విషయం చెబుతోందని ఉదహరిస్తున్నారు. 13న భోగి, 14న సంక్రాంతి, 15న కనుమ పండుగలు జరుపుకోవాలని విజయవాడకు చెందిన పులిపాక చంద్రశేఖర శాస్త్రి పేర్కొన్నారు. మరోవైపు గంటల పంచాంగాలలో మకర సంక్రమణం 14వ తేదీన కాదని ఇప్పటికే ప్రచురించారు. ఆ రోజు రాత్రి 7.43ని.లకు మకర సంక్రమణం జరుగుతున్నందున ఆ మర్నాడే మకర సంక్రమణ ప్రయుక్త ఉత్తరాయణ పుణ్యకాలం అంటూ పేర్కొన్నారు. అంటే 14వ తేదీన భోగి, 15వ తేదీన మకర సంక్రాంతి, 16 వతేదీన కనుమ అవుతుందని గంటల పంచాంగాలు ఘోషిస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే 14న భోగి, 15న సంక్రాంతి అని సెలవుల జాబితా ప్రకటించింది.

ఎస్పీ సింగ్ కొనసాగింపు?

» కేంద్రానికి సర్కారు లేఖ

» ఏప్రిల్ దాకా సీఎస్‌గా కొనసాగే అవకాశం

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ మరో మూడు నెలలు సీఎస్‌గా కొనసాగనున్నారా? ఈ ప్రశ్నకు సచివాలయ వర్గాల నుంచి అవుననే సమాధానం వస్తోంది. ఈ నెలాఖరుకు ఎస్పీ సింగ్ పదవీ విరమణ చేయనుండడంతో.. ఆయనను కొనసాగించాలని తెలంగాణ సర్కారు ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసింది. కేంద్రం సుముఖత వ్యక్తం చేస్తే, ఆయన పదవీకాలం మరో మూడు నెలల పాటు.. అంటే ఏప్రిల్ 30 వరకు కొనసాగుతుంది. కేంద్రం ఒప్పుకోనిపక్షంలో, ప్రభుత్వం కొత్త సీఎస్‌ను నియమించాల్సి ఉంటుంది. కేంద్రం ఎస్పీ సింగ్ పదవీకాలం పొడగించని పక్షంలో కొత్త సీఎస్‌గా నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషికి అవకాశాలున్నాయి. జోషితో పాటు సీనియర్లు బీపీ ఆచార్య, రాజీవ్ రంజన్ ఆచార్య, సురేష్‌చందా, అజయ్ మిశ్రా, రాజేశ్వర్‌తివారీ, చిత్రారామచంద్రన్ సీఎస్ పదవి రేసులో ఉన్నారు.

గంగిరెద్దులోళ్ల గోస

నగరంలో ప్రదర్శనలు చేయొద్దని పోలీసుల హెచ్చరిక.. లేదంటే బిచ్చగాళ్లుగా పరిగణించి అరెస్టులు

» నిరసన వ్యక్తం చేస్తున్న గంగిరెద్దుల కులస్థులు

» ఊళ్లలో ఆదెరువు లేక పట్నానికి పెరుగుతున్న వలసలు

» పోలీసుల తీరుపై టీమాస్, ఎంబీసీ సంఘం విమర్శలు

» బిచ్చగాళ్లు కాదు.. వృత్తిని చేసుకోనివ్వాలంటూ డిమాండ్



హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న గంగిరెద్దుల కులస్థులు

సంక్రాంతి.. అందరికీ పండుగైతే, వారికి ఇన్ని నూకలు, రూకలు రాల్చే ఓ ఆధారం కూడా! పది, పదిహేను రోజుల ముందే చక్కగా అలంకరించిన గంగిరెద్దులతో వారు వీధుల్లోకొస్తారు. వాటిని లయబద్ధంగా ఆడిస్తూ ఎవరైనా దయతో ధాన్యమో, డబ్బులో ఇస్తే తీసుకుంటారు. అనాదిగా గంగిరెద్దుల కులస్థులకు ఈ వృత్తే ఆధారం. ఇప్పుడు వారికి ఆ ఆదెరువు కూడా లేకుండా పోతోంది. వృత్తినే నమ్ముకొని ఉంటున్న ఊర్లు వెక్కిరిస్తున్నాయి. మునుపటిలా పంటలు లేవు. రైతులు ధాన్యాన్ని కల్లాల వద్దే అమ్ముకుంటుండడంతో గంగిరెద్దులోళ్లకు తిండి గింజలు పుట్టడం లేదు. పొట్ట పోసుకునేందుకు వారంతా పండగ సీజన్‌లో గంగిరెద్దలతో పట్నం బాట పడుతున్నారు. ధాన్యం లేకున్నా.. ఇంత చిల్లర డబ్బులైనా దొరుకుతాయేమోననే ఆశతో నగర వీధులు, కూడళ్లలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇటీవల మెదక్ జిల్లా కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాల పరిధిలోని గంగిరెద్దులగూడెనికి చెందిన దాదాపు యాభై మంది గంగిరెద్దులతో హైదరాబాద్‌కు బయలుదేరారు. అయితే, వారి ఈ ఆశలకు పట్నంలోనూ గండిపడుతోంది. గంగిరెద్దులను తీసుకొని రోడ్ల మీదికొస్తే.. బిచ్చగాళ్లుగా పరిగణించి అరెస్టు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసుల తీరుపై ఆ కులస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వృత్తినే నమ్ముకున్న తమను గంగిరెద్దులు ఆడించుకునేలా అనుమతించాలంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాగా, తరతరాలుగా వృత్తినే నమ్ముకున్న గంగిరెద్దుల కులస్థులను పోలీసులు అరెస్టు చేయడం దారుణం అని టీమాస్ హైదరాబాద్ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గంగిరెద్దులోళ్లకు ప్రత్యామ్నాయ పనులు లేవని, తమ వృత్తిని సజావుగా చేసుకునే విధంగా ప్రభుత్వం సహకరించాలని టీమాస్ నాయకుడు ఎం.శ్రీనివాస్ కోరారు. కాగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో గంగిరెద్దుల కులస్థులు తమ ఆటాపాటతో ప్రజల్లో చైతన్యం నింపారని, అలాంటిది ప్రత్యేక రాష్ట్రంలో వారికి లభించే గుర్తింపు అరెస్టులా? అని ఎంబీసీ సంఘం నేత గుమ్మడి రాజు నరేశ్ ప్రశ్నించారు. గంగిరెద్దుల కులస్థులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కుటుంబానికి 3 ఎకరాల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

-సెంట్రల్ డెస్క్

పట్నంలోనే మా బతుకు

''పల్లెల్లో మాకు బతుకుదెరువు లేదు. రోజు గడవడమే కష్టమై పోతోంది. అదే పండుగ ముందు పట్నం పోయి పది రోజుల పాటు గంగిరెద్దులను ఆడిస్తే ఎంతలేదన్నా తలా రూ.10-20 వేల దాకా సంపాదిస్తాం''

- సాయిలు, గంగిరెద్దుల గూడెం, మెదక్ జిల్లా

తాత, అమ్మమ్మను చంపిన మనుమడు

» ఆస్తి తగాదాలతో దురాగతం

» వరంగల్ అర్బన్ జిల్లాలో ఘోరం



ఎల్లయ్య, పూలమ్మ (ఫైల్)

కాజీపేట, జనవరి 2: ఆస్తుల మీద కాంక్ష వారి కళ్లను కమ్మేసి, రక్త సంబంధాన్ని నిలువునా కూల్చేసింది. వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సిన మనుమడు ఆస్తులు సరిగా పంచివ్వలేదనే ఆగ్రహంతో తాత, అమ్మమ్మను కత్తితో పొడిచి హత్య చేశాడు. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట సోమిడిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘోరం జరిగింది. ఆ వృద్ధ దంపతులను సుంచు ఎల్లయ్య (72), పూలమ్మ (50)గా గుర్తించారు. వృద్ధ దంపతుల మనుమడు ఆశీశ్, అతడి తండ్రి శ్రీనివాస్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. సోమిడిలో నివాసం ఉంటున్న ఎల్లయ్య రైల్వే రిటైర్డ్ ఉద్యోగి. ఎల్లయ్య, పూలమ్మ దంపతులకు రమేశ్, శ్రీనివాస్, తిరుపతి కుమారులు. ముగ్గురికీ పెళ్లిళ్లయ్యాయి. తల్లిదండ్రులకు దూరంగా కొడుకులంతా తమ కుటుంబాలతో వేర్వేరుగా ఉంటున్నారు. ఇటీవల ఎల్లయ్య తాను సంపాదించిన భూమిని విక్రయించి న డబ్బును ముగ్గురు కొడుకులకు పంచాడు. అయితే, పంపకాల్లో తేడా వచ్చిదని కుమారుడు శ్రీనివాస్, మనవడు ఆశీశ్ ఎల్లయ్యపై పగ పెంచుకున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి తాత ఎల్లయ్యకు ఆశీశ్ మద్యం తాగించి పడుకోబెట్టాడు. కొద్దిసేపటికి నాయనమ్మ పూలమ్మ ఇంటి ఆవల ఉన్న బాత్‌రూంకు వెళ్లి వస్తుండగా ఆమెను అక్కడే కత్తితో పొడిచి హత్య చేశాడు. తర్వాత గదిలో పడుకున్న తాతను కూడా పొడిచాడు. ఇద్దరూ చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత ఆశీశ్ తన ఇంటికి వెళ్లి ఏమీ తెలియనట్లు పడుకున్నాడు. ఉదయం పాలు పోసే మహిళ వచ్చి బాత్‌రూం వద్ద పూలమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులకు సమాచారమిచ్చింది. సెంట్రల్‌జోన్ డీసీపీ బి.వెంకటేశ్వర్ రెడ్డి, ఏసీపీ బి.సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ సీహెచ్ అజయ్, ఎస్సైలు ఎం.సాంబమూర్తి, ఎస్. వెంకటేశ్‌లు ఘటనాస్థలికి చేరుకుని, ఎల్లయ్య కుమారులందరినీ తమదైన శైలిలో విచారించడంతో గుట్టు వీడింది. నిందితులు శ్రీనివాస్, ఆశీశ్‌పై కేసు నమోదు చేశారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. నిందితులకు మరికొందరు సహకరించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు విలేకరులకు తెలిపారు.

గలీజ్ శ్రీనివాస్

(మొదటిపేజీ తరువాయి...)



మంచంపై పడుకుని సెల్‌ఫోన్ చూసుకుంటున్న ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్! మంచం పక్కనే కింద కూర్చుని ఉన్న ఇద్దరు మహిళలు. కింది వైపు కూర్చున్న మహిళ ఆయన కాళ్లు నొక్కుతుండగా.. గజల్ శ్రీనివాస్ చేతికి దగ్గరగా ఉన్న మహిళ ఆయనతో సన్నిహితంగా ఉన్న వీడియో! మంగళవారం ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమై సంచలనం సృష్టించిన వీడియోలో దృశ్యాలివి ఇది!! 'గజల్' తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ.. కాళ్లు నొక్కిన మహిళ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.

కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి గజల్ శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరు పరిచి.. న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. గజల్ శ్రీనివాస్‌తో పాటు ఆయన పని మనిషి పార్వతిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వారిపై 354, 354(ఎ), ఐపీసీ 509 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

ఇదీ జరిగింది..

బాధిత మహిళ డిసెంబర్ 29న సాయంత్రం 5గంటలకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారని.. ఆమె ఫిర్యాదు ఆధారంగా నలుగురు సాక్షులను విచారించామని పంజగుట్ట పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో గుర్తించిన అంశాలు, వారు తెలిపిన వివరాల ప్రకారం.. గజల్ శ్రీనివాస్ నిర్వహిస్తున్న రేడియోలో గత జూన్‌లో బాధిత మహిళ ఉద్యోగంలో చేరారు. చేరిన నాటి నుంచి గజల్ శ్రీనివాస్ నిత్యం తనను లైంగికంగా వేధించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక రోజు శ్రీనివాస్ ఆమెను పిలిచి తొలుత తన కాళ్లను నొక్కమన్నారని, వీపు భాగంలో మసాజ్ చేయమన్నారని.. చివరికి ప్రైవేటు భాగాలలో కూడా మసాజ్ చేయాలని చెప్పగా ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలిని లొంగదీసుకోడానికి గజల్ శ్రీనివాస్ తాను ప్రయత్నించడమే కాకుండా పార్వతి అనే మహిళ ద్వారా కూడా ఆమెపై ఒత్తిడి తెచ్చినట్లు ధ్రువీకరించే వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గజల్ కార్యాలయంలో వీడియో ఎడిటర్‌గా పని చేస్తున్న ప్రశాంత్ అనే యువకుణ్ని విచారించగా... ఆయన వేధింపుల విషయాన్ని అతడు ధ్రువీకరించినట్లు పోలీసులు తెలిపారు. గజల్ శ్రీనివాస్ ఆమెను లోపలికి పిలిచి గంటల తరబడి తలుపులు వేసే వారని.. ఆమె ఏడుపు వినిపించేదని, ఏమైందని అడిగితే ఆమె ఆయన అరాచకాల గురించి వివరించేదని ప్రశాంత్ పోలీసులకు వివరించారు. కాగా.. మూడు రోజుల క్రితమే ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన పోలీసులు మంగళవారం ఉదయం 6 గంటలకు నోటీసు ఇచ్చి గజల్ శ్రీనివాస్‌ను పంజగుట్ట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా తాను ఏ తప్పూ చేయలేదని చెప్పారని.. రాతపూర్వకంగా వివరణ ఇవ్వడానికి మాత్రం నిరాకరించారని పోలీసులు తెలిపారు. విచారణలో సహకరించని ఆయన సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశముందని భావించి ఉదయం 7 గంటలకు అతనికి నోటీసులు జారీ చేసి అరెస్టు చేశారు. అరెస్టు విషయమై గజల్ శ్రీనివాస్ స్నేహితుడైన శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం ఆయన్ను గాంధీ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కేసులో రెండో ముద్దాయిగా ఉన్న పార్వతి కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు. గజల్ శ్రీనివాస్‌ను 14వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా... కోర్టు 12వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. గజల్ శ్రీనివాస్ అడ్వకేటు బెయిల్ కోసం అప్పీలు చేయగా.. నాంపల్లి కోర్టు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. కాగా, తాము కస్టడీ పిటిషన్ వేసి గజల్ శ్రీనివాస్‌ను మళ్లీ విచారిస్తామని పంజగుట్ట పోలీసులు తెలిపారు.



ఎంత నీచుడో చెప్పడానికే..

గజల్ శ్రీనివాస్ లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ మీడియాతో మాట్లాడినప్పుడు ఆయనపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "గజల్ శ్రీనివాస్ నీచుడు. నేను ఆయన వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డాను. కానీ బయటికి వచ్చి నిజాలు చెబితే ఎవరూ నమ్మరని, అతని నిజస్వరూపాన్ని సీసీ కెమెరాల ద్వారా రికార్డు చేశాను. వాటిని పోలీసులకు అప్పగించాను. గడిచిన 8 నెలలుగా ఆలయవాణి వెబ్‌రేడియోలో ఆర్జేగా పని చేస్తున్నాను. ఆయన అందులో 'సేవ్ టెంపుల్' పేరుతో కార్యక్రమాన్ని చేపడుతుండడంతో నాకు కూడా ఆధ్యాత్మిక భావాలు ఉండడంతో అక్కడ పని చేస్తున్నాను. అయితే ఆయన.. "నాతో బాగుండాలి, అన్ని రకాలుగా సహకరించాలి. నేనే ప్రపంచంగా ఉండాలి. నేనేం చెబితే అలా చేస్తే నీ ఫ్యూచర్ బావుంటుంది" అని నాతో ఎప్పుడూ అంటుండేవారు. ఆయన నుంచి తప్పించుకోడానికి ప్రయత్నిస్తే ఎక్స్‌పీరియెన్స్ సర్టిఫికెట్ ఇవ్వనని.. వేరే ఎక్కడా జాబ్‌లో జాయిన్ అవ్వకుండా చేస్తానని బెదిరించేవారు. 'గజల్' వేధింపులపై ఆయన భార్యకు కూడా చెప్పాను. కానీ ఫలితం లేకపోయింది. ఇక.. పనిమనిషి పార్వతి నాతో నీచంగా మాట్లాడేది. 'సార్‌తో బాగా ఉంటే నీవు కూడా బాగుంటావు' అని చెప్పేది. తనకు భర్త ఉన్నా ఇప్పటికీ గజల్ శ్రీనివాస్‌తో సెక్స్‌లో పాల్గొంటానని నిస్సిగ్గుగా చెప్పేది. ఆయన దగ్గరకు వెళ్లాలని పదేపదే చెప్పేది. నేనిచ్చిన వీడియోలో కూడా వారిద్దరూ సైగలు చేసుకుని నన్ను లోపలికి తీసుకెళ్లి అసభ్యంగా మాట్లాడినట్లు ఉంటుంది. గజల్ శ్రీనివాస్‌కు నేను మసాజ్ చేయలేదు. అతని నిజస్వరూపాన్ని బయట పెట్టడానికే కాళ్లు పట్టుకోవాల్సి వచ్చింది. నన్ను నేను ప్రతిక్షణం కాపాడుకునేదాన్ని. ఆయన అకృత్యాలపై పోలీస్ స్టేషన్‌కు ప్రూఫ్‌తో వచ్చాను. ఆయన ఎంత నీచుడో ఆ వీడియోలు చూస్తే తెలుస్తుంది." అని ఆమె వివరించారు. "గజల్ శ్రీనివాస్ వల్ల మోసపోయిన వారు, వేధింపులకు గురైనవారు ఉన్నారో లేదో నాకు తెలియదు. ఉంటే మాత్రం వారు కూడా నాలాగే ధైర్యంగా బయటికి రావాలి" అన్నారు.

ఆ అమ్మాయిని వేధించలేదు బిడ్డలా చూశాను: గజల్ శ్రీనివాస్

తాను ఎవ్వరినీ లైంగిక వేధింపులకు గురిచేయలేదని గజల్ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. "నేను నా సాక్షిగా చెబుతున్నా మహిళలను గౌరవిస్తాను. నాపై ఫిర్యాదు చేసిన అమ్మాయిని నా బిడ్డలా చూశాను. నా మాటలను నమ్మండి. అమ్మాయిని వేధించాను అనే మాట అవాస్తవం. ఎటువంటి దృష్టితో ఆమె ఫిర్యాదు చేసిందో? లైంగిక వేధింపులకు గురిచేశానంటూ ఫిర్యాదు చేసిందంటే ఆశ్చర్యం కలిగించింది. నా భుజానికి దెబ్బ తగిలింది ఆ సమయంలో నేను వద్దంటున్నా ఆమె నా భుజానికి మందు రాసింది. నేను మసాజ్ చేయించుకున్నానన్న ఆరోపణల్లో వాస్తవం లేదు. ఆలయ వాణి వెబ్ రేడియో ఆఫీస్ నుంచి వీడియోలు తీసుకుపోయిందని కొందరు చెప్పారు. ఆ వీడియోల్లో ఏముందో కూడా తెలియదు" అని ఆయన వివరించారు.

ఆధారాలతోనే అరెస్ట్

అన్ని ఆధారాలను పక్కాగా సేకరించిన తర్వాతనే గజల్ శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశాం. బాధితురాలు సమర్పించిన వీడియోలను, ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వివిధ సెక్షన్ల కింద కేసును నమోదు చేశాం. మరిన్ని ఆధారాలను సేకరిస్తాం. కేవలం బాధితురాలు ఒక్కరే ఉన్నారా.. ఇంకా ఎవరైనా బాధితులున్నారా అనే కోణాల్లో కూడా దర్యాప్తు చేస్తున్నాం

- ఏసీపీ విజయ్‌కుమార్

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	07.5	29.5
రామగుండం	13.3	30.5
నిజామాబాద్	14.9	31.4
హైదరాబాద్	15.8	29.6
వరంగల్	16.0	31.0

మరింత తగ్గిన చలి తీవ్రత


హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చలి తీవ్రత మరికొంత తగ్గింది. పలుచోట్ల మంగళవారం తెల్లవారుజామున ఉష్ణోగ్రతలు సాధారణానికి భిన్నంగా నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 7.4 డిగ్రీల రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. ఖమ్మంలో 3 డిగ్రీలు, భద్రాచలం,మెదక్,నల్లగొండల్లో 2 డిగ్రీలు, రామగుండంలో ఒక డిగ్రీ మేరకు సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హన్మకొండలో సాధారణంగా, హైదరాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్‌లలో ఒక్కో డిగ్రీ చొప్పున సాధారణం కంటే ఎక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో 4 రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగనుంది.



భిక్షాటనపై కఠిన చట్టం

'దేశంలో భిక్షాటన భయంకరంగా తయారైంది. దీన్ని తేలిగ్గా తీసుకోలేం. విదేశీ పర్యాటకులు ఎంతోకొంత ఇచ్చేదాకా యాచకులు వారిని వదలడం లేదు. ఎలాంటి వైకల్యం లేకున్నా, భిక్షాటన చేస్తూ.. మన దేశ పరువు తీస్తున్నారు. భిక్షాటనకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాన్ని రూపొందించాలి.'

- రాజ్యసభలో బీజేపీ ఎంపీ శ్వేత్ మాలిక్



సైనికులు చనిపోవడం సాధారణమే

'ఆర్మీలో ప్రతిరోజు సైనికులు చనిపోతూనే ఉంటారు. ఇది సాధారణ విషయమే. యుద్ధాల్లో సైనికులు చనిపోని దేశం ఈ ప్రపంచంలో ఏదైనా ఉందా? గ్రామాల్లో ఏదైనా గొడవ జరిగితేనే ఎవరో ఒకరు గాయపడడం సాధారణమే. మనుషులు చనిపోకుండా ఆపగలిగే వస్తువు ఏదైనా ఉందా? తుపాకీ బుల్లెట్లను ఆపగలిగేది ఏదైనా ఉంటే చెప్పండి'

- బీజేపీ ఎంపీ నేపాల్ సింగ్

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.74.09	పాత ధర 64.86
కొత్త ధర రూ.74.09	కొత్త ధర 64.99
మార్పులేదు	పెరుగుదల : 13 పైసలు



'కూర్చోవడం' రోగాలకు చెక్ పెట్టే పరికరం

వాషింగ్టన్, జనవరి 2: గంటల తరబడి కూర్చొని పనిచేస్తే ఆయుక్షీణంతో పాటు కేన్సర్, మధుమేహం లాంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే అప్పుడప్పుడు నిల్చుంటూ ఉండాలి. కానీ, తప్పనిసరిగా కూర్చుని పనిచేయాల్సిన పరిస్థితి. ఈ ఇబ్బందికర పరిస్థితిని గమనించిన అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ శాస్త్రవేత్తలు.. కూర్చుని పనిచేసుకుంటూ ఉండగానే కాళ్లను నిరంతరం కదిలించే సరికొత్త పరికరాన్ని తయారుచేశారు. ఈ పరికరాన్ని కాళ్ల వద్ద అమర్చుకుంటే.. అది కంపనాలను సృష్టించి కాళ్లు ఊగేట్లు చేస్తుందని, తద్వారా జీవక్రియ రేటు మెరుగవుతుందని, రోగాలు దరి చేరవని పరిశోధకులు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ/భూసేకరణ/శాఖ
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్/భూసేకరణ/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/భూసేకరణ
ఫారం VII
భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసము మరియు పునస్థాపన హక్కు చట్టము, 2013వ సంవత్సరము కేంద్ర చట్టము 30/2013లోని సెక్షన్ 19/1 మరియు రాష్ట్ర ప్రభుత్వ నియమావళి 2014లో నియమము 25/1 ననుసరించి
డిక్లరేషన్
ఖ1/3440/2017 తేది: 01-12-2017
నెం: డి/1246/2017 తేది: 16-11-2017
ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన నల్లగొండ జిల్లా, చిట్యాల మండలంలోని పెదకాపర్తి గ్రామములో పూర్తి భూమి విస్తీర్ణం 13.04 1/2 ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా కాళేశ్వరము ప్రాజెక్టు నెం 16 కొరకు భూసేకరణ అవసరమైనదని భావించడమైనది.
కావున ఈ క్రింద షెడ్యూల్‌లో చూపబడిన భూమిపై తెలుపబడిన ప్రజావసరము గురించి అవసరమైనందున భూమి సేకరించుటకు దీని ప్రకటన/డిక్లరేషన్ జారీ చేయనైనది.
షెడ్యూలు
గ్రామము: పెదకాపర్తి మండలము: చిట్యాల జిల్లా: నల్లగొండ

క్ర.సం	సర్వే నెం	భూమి స్వభావం	వర్గీకరణ	విస్తీర్ణం	భూమిపై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు మరియు తండ్రి పేరు	7
1	2	3	4	5	6	7
1	69	పట్టా	ఖుష్కి	0.13 1/2	తెలుసూరి మత్స్యగిరి తండ్రి యర్రయ్య	లేవు
2					తెలుసూరి శ్రీను తండ్రి యర్రయ్య	లేవు
3	70	పట్టా	ఖుష్కి	0.11	గుండేపూరి సత్తయ్య తండ్రి యల్లయ్య	లేవు
4					గుండేపూరి శ్రీను తండ్రి యల్లయ్య	లేవు
5					గుండేపూరి స్వామి తండ్రి పెదనర్సింహా	లేవు
6					ధూధిగాము లింగయ్య తండ్రి అంతయ్య	లేవు
7	99	పట్టా	ఖుష్కి	2.38	గాజుల నర్సింహా తండ్రి మల్లయ్య	లేవు
8					గాజుల యల్లమ్మ భర్త మల్లయ్య	లేవు
9					గాజుల వెంకటేశం తండ్రి మల్లయ్య	లేవు
10					అర్శుల మల్లయ్య తండ్రి కిస్టయ్య	లేవు
11	223	పట్టా	ఖుష్కి	8.02	చేర్కు నాగేశ్వరరావు తండ్రి నాగభూషణం	లేవు
12					చేర్కు ఉమ భర్త నాగేశ్వర్‌రావు	లేవు
13					గాజుల నర్సింహా తండ్రి మల్లయ్య	లేవు
14	226	పట్టా	ఖుష్కి	1.10	చెల్లె సత్యవరప్రసాద్ తండ్రి సుబ్బారావు	లేవు

పూర్తి విస్తీర్ణం 13.04 1/2
ప్రతిపాదిత భూమి, భూసేకరణ చట్టము, 2013/నెం. 30/2013లోని సెక్షన్ 15 ప్రకారము సంబంధిత భూయజమానుల నుండి ముసాయిదా నోటిఫికేషన్‌పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో ఎటువంటి అభ్యంతరములు రానందున సెక్షన్ 19/1 ప్రకారము డిక్లరేషన్ జారీచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు. నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరము లేదు. ప్రతిపాదిత భూసేకరణ భూమిలో ఎటువంటి భూగర్భ గనులు, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యము అయినచో అట్టివి భూసేకరణ ఉద్దేశమునకు స్వీకరించబడును లేనిచో స్వీకరించబడదు.
పై విషయములో తెలుపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాను ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణాధికారి మరియు రాజస్వ మండలాధికారి, నల్లగొండ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో వుంచను.
సం/- భూసేకరణాధికారి మరియు రాజస్వ మండలాధికారి, నల్లగొండ
సం/- జిల్లా కలెక్టరు నల్లగొండ
DIPR RO No. 1427/LA/PP/2017-18

తెలంగాణ ప్రభుత్వం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :: FORM-F
జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారి కార్యాలయము
(రూల్ 7 (ఎ)) ప్రకారం కలెక్టర్ గారి ప్రకటన
ఆర్.సి.నెం: బి/14/2016, కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తేది: 20.12.2017
ఆర్.సి.నెం: బి/38/2017, SPL (LA) SRLIP, పాల్వంచ తేది: 16.12.2017
ఆర్.సి.నెం: ఎ4/58/2017, జిల్లా రాజపత్రం నెంబర్ తేది: 20.12.2017
ఈ కార్యాలయం ప్రకటన నెంబర్ బి/38/2017 తేది: 01.08.2017 ప్రకారం [illegible]
[illegible]
DIPR RO No. 1435/LA/PP/2017-18

పూత, కాత లేని మిర్చి

నకిలీ విత్తనాలతో నిండా మునిగిన రైతు

నర్సింహులపేట, జనవరి 2: నకిలీ విత్తనాలు రైతన్న నడ్డి విరుస్తున్నాయి. పంట ఏపుగా పెరిగి ఆశలు రేపినా.. నెలలు గడుస్తున్నా పూత, కాత లేకుండా వెక్కిరిస్తోంది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆగస్టులో అరిశే ఫ్లైబిడ్ సీడ్స్ వారి కిన్నెర విత్తనాలను నాటారు. లాట్ నెంబరు 1473 రకం మిర్చి విత్తనాలను ఎకరాకు 15 ప్యాకెట్లు చొప్పున ఒక్కో రైతు 20 నుంచి 30 ప్యాకెట్లను తీసుకున్నారు. ఒక్కో ప్యాకెట్ రూ.350 ఖరీదుతో సుమారుగా 450 ప్యాకెట్ల వరకు ఖమ్మం పట్టణానికి చెందిన ఓ ఫర్టిలైజర్ వ్యాపారి దగ్గర కొనుగోలు చేశారు. విత్తనాలు మొలకెత్తి, పైరు ఏపుగా పెరిగింది. అయినా పూత, కాత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెల గడుస్తున్నా పైరులో ఎలాంటి మార్పు రాలేదని, నకిలీ విత్తనాలతో ఎకరానికి రూ.40 నుంచి రూ.50 వేలు పెట్టామని పేర్కొన్నారు. ఎకరానికి రూ.1.60 లక్షల చొప్పున 30 ఎకరాలల్లో సుమారుగా రూ.50 లక్షల వరకు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తన కంపెనీలను సీజ్ చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు

రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. విత్తన ప్యాకెట్లు, బిల్లులు ఇస్తే తోటలను సందర్శించి శాస్త్రవేత్తల పరిశీలనకు పంపుతాము. పూర్తి స్థాయి విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.
- హరి ప్రసాద్‌బాబు, ఏవో


ఏపుగా పెరిగిన కిన్నెర రకం మిర్చి తోట

ఇద్దరు రైతుల ఆత్మహత్య

తాంసి/ నల్లబెల్లి, జనవరి 2: పంట నష్టం, అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో మంగళవారం ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం బెల్సూరి రాంపూర్‌లో మేస్రం నాగోరావ్ (39) అనే రైతు ఐదెకరాల సొంత పొలంతోపాటు మరో మూడెకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశాడు. అయితే ఆశించిన స్థాయిలో పంట దిగుబడులు రాలేదు. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు ఎక్కువ కావడంతో మంగళవారం తెల్లవారు జామున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేటలో పల్లాటి నారాయణ (38) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నారాయణ తనకున్న మూడున్నర ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. దిగుబడి రాకపోవడంతోపాటు సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గంలేక పోవడం, కూతురి పెళ్లికి డబ్బులు లేక మనస్తాపం చెందాడు. మంగళవారం తన చేను వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నాగిరెడ్డిపేట, జనవరి 2: కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని కన్నారెడ్డిలో మాటూరి ప్రవీణ్‌కుమార్ (25) అనే రైతు మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఉదయం వేళ ప్రవీణ్ తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా.. కింద పడిపోయిన సర్వీస్ వైర్‌ను గమనించలేదు. దాన్ని తాకగానే అక్కడికక్కడే మరణించాడు.

ఇంటర్ బోర్డును నెం.1 స్థానంలో నిలపాలి

సమస్యల పరిష్కారానికి కృషి: కడియం

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంటర్ విద్యను దేశంలో నెం.1 స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సూచించారు. ఇందుకోసం అంకిత భావంతో పని చేయాలని కోరారు. మంగళవారం ఇంటర్ విద్య జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రగతి పథంలో ఇంటర్ విద్య' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గడిచిన మూడేళ్లలో ఇంటర్ విద్యాభివృద్ధికి సుమారు రూ. 350 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇంటర్ విద్యాభివృద్ధికి ఇంకా ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రైవేటు విద్యకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అన్ని సౌకర్యాలను కల్పించి, నాణ్యమైన విద్యను అందిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు. కాలేజీలు, అధ్యాపకుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్స్ తప్పనిసరిగా చేయించాలని ఆదేశించారు. విద్యార్థులకు కనీసం పిప్పెట్, బ్యూరెట్ అంటే ఏంటో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. తాను పరిశీలించిన ఓ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించడం లేదని, రూ. లక్షలు వెచ్చించి పరికరాలు కొనుగోలు చేసి దాదాపు మూడు నెలలైనా వినియోగించకుండా పెట్టారని, ఇకనుంచి నిర్లక్ష్యం చేయొద్దని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ అధ్యాపకుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.


సమీక్ష నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం

మన కేజీబీవీలు దేశంలోనే అత్యుత్తమం

తెలంగాణలోని కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని కడియం శ్రీహరి తెలిపారు. ఈ పాఠశాలల్లోని బాలికలు, బాలురు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం కేజీబీవీలు, మోడల్ స్కూళ్లపై ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ విద్యాసంస్థల్లో విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనాన్ని పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 34 కేజీబీవీలకు రూ. 198 కోట్లతో పక్కా భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు 61 అకాడమిక్ బ్లాకులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వీటికి ఈ నెల 15వ తేదీలోపు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఏ జిల్లా ఎరువు.. ఆ జిల్లాలోనే

డీబీటీ అమలు సందర్భంగా నిర్ణయం.. పథకం అమలుపై పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఇక అన్ని ఎరువు కంపెనీలూ.. ప్రతి జిల్లాలోనూ హోల్‌సేల్ ఎరువుల దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇక మీదట ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు హోల్ సేల్ దుకాణాల మధ్య, హోల్‌సేల్ నుంచి రిటైల్ దుకాణాలకు ఎరువుల సరఫరాకు అనుమతి లేదని వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి స్పష్టం చేశారు. ఎరువుల కొనుగోలు కోసం దుకాణానికి వచ్చే ప్రతి రైతు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి పీవోఎస్ మెషీన్ల ద్వారానే ఎరువుల అమ్మకాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. డీబీటీ పథకం అమలు నేపథ్యంలో అన్ని జిల్లాల డీఏవోలు, బీడ్ ఫెర్టిలైజర్ సరఫరాదారులు తదితరులతో మంగళవారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

భద్రతలేని భవనాలపై 'ఫైర్'

ఆకస్మిక తనిఖీలతో బెంబేలెత్తిస్తున్న అగ్నిమాపక శాఖ

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల నివారణకు ఆకస్మిక తనిఖీలతో అగ్నిమాపక శాఖ బెంబేలెత్తిస్తోంది. ఎన్‌వోసీ లేని బహుళ అంతస్తుల భవనాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తూ భద్రతా ప్రమాణాలు పాటించని యజమానులపై కొరడా ఝులిపిస్తోంది. భవనాన్ని తనిఖీ చేసే అధికారికి కూడా గంట ముందే తాను ఏ భవనాన్ని తనిఖీ చేయబోతున్నానో తెలిసేలా ఉన్నతాధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. నెలలో రెండు సార్లు తనిఖీ చేస్తున్నారు. దీనికోసం అధికారుల ఎంపికకు ప్రత్యేక డేటాబేస్‌ను వినియోగిస్తున్నారు. 2017లో మొత్తం 543 భవనాలకు నోటీసులు జారీ చేయగా వాటిలో 321 కేసులు కోర్టుల్లో ఉన్నాయి. 110 భవనాలకు కోర్టు జరిమానా విధించింది. 70 కేసులు విత్‌డ్రా అయ్యాయి. అగ్నిమాపక విభాగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫైర్ విభాగ డీజీ రాజీవ్ రతన్ తెలిపారు.

బస్సు కోసం చేయి కోసుకుంది



సంగారెడ్డి అర్బన్, జనవరి 2: తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు విన్నవించింది ఆ విద్యార్థిని. ఎన్నిసార్లు కోరినా అధికారుల నుంచి మాత్రం స్పందన రాలేదు. దీంతో ఎలాగైనా తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని భావించి చేయి కోసుకుని రహదారిపై నిరసన తెలిపింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది. కంది మండలం చిమ్నాపూర్‌కి చెందిన నారాయణరెడ్డిగారి సింధు సంగారెడ్డిలోని ఓ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అయితే సంగారెడ్డి నుంచి చిమ్నాపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె పలుమార్లు ఆర్టీసీ అధికారులను కోరినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో తన చేయి చేసుకొని కొత్త బస్టాండ్ సమీపంలో రహదారిపై బైఠాయించింది. పోలీసులు వచ్చి సింధును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురిని కాపాడిన తండ్రీ కొడుకుల సమయస్ఫూర్తి

భూపాలపల్లి రూరల్, జనవరి 2: తండ్రీకొడుకుల సమయస్ఫూర్తి ముగ్గురి ప్రాణాలను కాపాడింది. జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామంలో మంగళవారం ఉదయం అంబటి భాగ్య ఇంటి ఆవరణలో ఉన్న ఇనుప తీగ తీగల దండెంపై దుస్తులు ఆరేస్తుండగా తీగకు విద్యుత్ సరఫరా అయింది. దీంతో భాగ్య విద్యుదాఘాతానికి గురై తీగను పట్టుకుని అరుస్తూ కిందపడింది. వెంటనే భర్త సదయ్య ఇంట్లో నుంచి పరిగెత్తుకుంటూ వచ్చి భార్యను కాపాడపోయి తాను కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. సదయ్య మనమరాలు హిమబిందు కూడా అక్కడి వెళ్లి షాక్‌కు గురైంది. వీరి అరుపులు విని పక్కంటిలోని రాజకొంరు, అతడి కుమారుడు అక్కడికి చేరుకున్నారు. కర్రలతో ముగ్గురి చేతులపై కొడుతూ ఇనుప తీగ నుంచి వారిని వేరు చేశారు. దీంతో ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు.

5న విద్యుత్ ఉద్యోగుల సదస్సు: కృష్ణయ్య

రాంనగర్/ హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కల్పన, క్రీమీ లేయర్ ఎత్తివేత కోసం తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగుల సదస్సును ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, 244 ప్రభుత్వ రంగ సంస్థలలో 54 లక్షల మంది ఉద్యోగులు ఉంటే అందులో కేవలం 4.62 లక్షల మంది మ్రామే బీసీలని చెప్పారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని శాఖల్లో కోటా ప్రకారం ఉద్యోగాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ విద్యుత్ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్ల పోస్టుల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జీవో 31ని రద్దు చేయాలి: విశ్వకర్మలు

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జీవో నెం.31ని వెంటనే రద్దు చేయాలని, జోవో నెం.55కు సవరణలు చేయాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ డిమాండ్ చేసింది. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పరిషత్ జాతీయ అధ్యక్షుడు రాచమల్ల పున్నమాచార్యులు హెచ్చరించారు. ఫిబ్రవరి 6న సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమాజిగూడలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ నేతలు మాట్లాడారు. రాష్ట్రంలో వడ్రంగుల కులవృత్తిని నాశనం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోని వేప, తుమ్మ చెట్లను నరకడాన్ని నిషేధిస్తూ జీవోలు తేవడం సరికాదన్నారు. ఒక వైపు కులవృత్తులను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం మరోవైపు విశ్వకర్మలపైన వివక్ష ఎందుకు చూపుతుందని నిలదీశారు.

పెద్దాపురం అడవుల్లో మహిళ హత్య

జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గుర్తింపు

వెంకటాపురం, జనవరి 2: జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలంలోని పెద్దాపురం అడవుల్లో గుర్తుతెలియని దుండగులు మహిళను దారుణంగా హత్యచేశారు. అనంతరం అక్కడే కాల్చివేశారు. ఆమెను పెద్దాపురం గ్రామానికి చెందిన ఏదుల సారక్క(42)గా గుర్తించారు. సారక్క తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పనిచేస్తోంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సారక్క 4 రోజుల క్రితం సమీప అడవుల్లోకి చీపురు పుల్లలు కోసేందుకు మరో మహిళతో కలిసి వెళ్లింది. ఆమె తిరిగి రాకపోవడంతో బంధువులు పలు చోట్ల గాలించారు. అటవీ ప్రాంతంలో కాల్చివేసిన శవం ఉందనే వార్త వ్యాపించింది. మంగళవారం సారక్క తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు అడవుల్లోకి వెళ్లి గాలించగా, కాల్చివేయబడిన మృతదేహం ఆనవాళ్లు లభించాయి.

32 నెలల వేతనం చెల్లించాల్సిందే

రేయాన్స్ సంస్థ ప్రతినిధులతో కడియం, నాయిని, చందూలాల్ చర్చలు

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): రేయాన్స్ సంస్థకు ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. పరిశ్రమ మూతపడటంతో రోడ్డున పడ్డ 750 మంది కార్మికులకు 32 నెలల వేతనం చెల్లించాల్సిందేనని, ముందస్తుగా ఈ నెల 9లోపు ఒక నెల జీతం చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ నెల 10న సచివాలయంలో జరిగే సమావేశానికి రేయాన్స్ సంస్థ ముఖ్య కార్య నిర్వహణాధికారి హాజరు కావాలని ఆదేశించింది. మిగిలిన 31 నెలల వేతనం ఎప్పటికి చెల్లిస్తారో ఆ సమావేశంలో స్పష్టం చేయాలని చెప్పింది. భూపాలపల్లి జిల్లాలోని కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీ(బిల్ట్) సంస్థ యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ సమితి నేతలతో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, చందూలాల్ మంగళవారం సమావేశమయ్యారు. కార్మికులను నిర్లక్ష్యం చేస్తే యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంస్థను త్వరలో పునః ప్రారంభిస్తామని సీఎం కేసీఆర్ వద్ద ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని మంత్రులు స్పష్టం చేశారు.

పంబా నది పవిత్రతను కాపాడుదాం: స్వాములు

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతే పరమాత్మ స్వరూపమని అయ్యప్ప స్వాములు నినదించారు. శబరిమలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతామని, పవిత్ర పంబానదిని పరిశుభ్రంగా ఉంచుతామని మల్కాజిగిరిలోని శ్రీ శారదాచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రతిన బూనారు. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' స్ఫూర్తితో శబరిమల యాత్రలో ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు వినియోగించబోమన్నారు. ప్లాస్టిక్ రహిత శబరిమల కోసం 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.


మల్కాజిగిరిలోని శ్రీ శారదాచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న స్వాములు

ట్రంప్ ఆగ్రహం

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైనది నిన్నో మొన్నో కాదు. పన్నెండునెలల క్రితం ఎన్నిక కాగానే ఆయన పాకిస్థాన్ ప్రధానికి ఫోన్‌చేసి, నవాజ్ షరీఫ్‌ను అద్భుతంగా పనిచేస్తున్న మహాద్భుత వ్యక్తి అని ప్రశంసించారు. ట్రంప్ ప్రశంసలు భారత్‌ను ఎంతో భయపెట్టేశాయి. ఏడాదిలోగా ట్రంప్ మాట మారింది. పాకిస్థాన్ ఉగ్రవాదుల స్వర్గధామమనీ, దొంగలెక్కలు, అబద్ధాలతో అమెరికానుంచి నిధులు గుంజుతూ తమను వెర్రివాళ్ళను చేస్తున్నదని ఆయన విరుచుకు పడుతున్నారు. ఒంటిచేత్తో రెండులక్షల కోట్లు ఇచ్చేసి, ఇప్పుడు పాకిస్థాన్ మమ్మల్ని ఫూల్స్ అనుకుంటున్నదా? అని అడిగితే ఎవరు మాత్రం సమాధానం చెప్పగలరు? ఇక, పాకిస్థాన్ ఈ దెబ్బకు ఏదో హడావుడి పడిపోతున్నట్టుగా, ఆగ్రహించినట్టుగా, వివరణలూ, విమర్శలూ మేళవిస్తూ ఏవో జవాబులు చెబుతున్నది. ట్రంప్ నిర్ణయం మన పాలకులకు, ప్రజలకు ఆనందం కలిగించే అంశం. అధికారపక్షం ఇదంతా మోదీ మంత్రాంగ మహిమేనంటున్నది నిజమే కావచ్చు. ఇంతకాలానికి అమెరికా తనను తాను తెలుసుకున్నందుకు సంతోషించవలసిందే కానీ, ఈ తరహా అదిలింపులు, బెదిరింపులు ఆ దేశాల మధ్యా కొత్తేమీ కాదు. ద్వేషం, ప్రేమ, అవసరం కలగలిసిపోయివున్న ఈ రెండు దేశాల అనుబంధంలో మార్పు విస్పష్టంగా తెలియడానికి మరికొంత కాలం ఆగక తప్పదు.

అమెరికా అధ్యక్షులు బెదిరించినప్పుడల్లా ఎలా లొంగదీయాలో పాకిస్థాన్‌కు వెన్నతోపెట్టిన విద్య. దశాబ్దంన్నరపాటు మా సమస్త వనరులనూ వాడుకుని, పదహారేళ్ళపాటు ఇక్కడే తిష్టవేసి యుద్ధాలు చేసుకున్న మీరు, ఇప్పుడు మీ తప్పుడు నిర్ణయాలనూ, అసమర్థతనూ కప్పిపుచ్చుకోవడానికి మాపై విరుచుకుపడితే ఎలా? అని పాకిస్థాన్ ప్రశ్నిస్తున్నది. అమెరికా విసిరే ఈ నాలుగు రూకల కోసం దేబిరించాల్సిన స్థితిలో పాకిస్థాన్ లేదు. పాక్ వనరులను వాడుకున్నందుకూ, దాని ఇంటలిజెన్స్ సహాయానికీ ప్రతిగా అమెరికా అందించే ఈ సొమ్ము విషయంలో ఇరుదేశాల మధ్యా వివాదం రేగడం ఇదే మొదటిసారి కాదు. ఒబామా ఉన్నప్పుడు పలుమార్లు, గత ఏడాది జులైలో ట్రంప్ అధికారంలో ఉండగానూ ఇదే జరిగింది. నిధులు నిలిపివేసిన ఒక ఉదంతాన్ని ఏకంగా అమెరికా–పాకిస్థాన్ సంబంధాలను సమూలంగా మార్చివేసే పరిణామంగానూ, అమెరికా మనభుజాన ఒరుగుతున్న ప్రక్రియకు పరాకాష్ఠగానూ నిర్ధారించడం సరికాదు. తన దగ్గర డబ్బులు గుంజుతూనే, అఫ్ఘాన్‌లో తాను తరిమికొడుతున్న ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం ద్వారా పాకిస్థాన్ నమ్మకద్రోహం చేస్తున్నదని ట్రంప్ ఆగ్రహం. ఆ మాటకొస్తే, ఒసామా బిన్ లాదెన్‌ను అబ్బోటాబాద్‌లో రహస్యంగా దాచిపెట్టిన పాకిస్థాన్ అతడి కాల్చివేతకు పదేళ్ళముందునుంచే భారీగా నిధులు అందుకోవడం ఆరంభించింది. లాడెన్ విషయంలో ఐఎస్ఐ చేసిన ద్రోహం కారణంగా ఈ నిధులేమీ ఆగిపోలేదు. అమెరికా, పాకిస్థాన్‌లు కలసికట్టుగా పనిచేస్తూనే స్వప్రయోజనాలకు అనుగుణంగా నడుస్తుంటాయి.

నిజానికి, పాకిస్థాన్‌కు అమెరికా అందిస్తున్న ఆర్థిక సాయం గత నాలుగేళ్ళకాలంలో వేగంగా తగ్గుతూ వచ్చింది. ఒకప్పుడు అమెరికానుంచి అత్యధిక నిధులు అందుకున్న దేశాల్లో మూడోస్థానంలో ఉన్న పాకిస్థాన్, ఇప్పుడు ఈ సైనిక సహాయ నిధుల్లో మూడోవంతు మాత్రమే పొందుతున్నది. అఫ్ఘాన్‌యుద్ధం అనంతరం పాకిస్థాన్ అవసరం ప్రత్యక్షంగా తగ్గిపోవడంతో పాటు, పాకిస్థాన్‌కు చైనా సన్నిహితం కావడం కూడా మరో కారణం. ఇక, ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విదేశీ సహాయానికి సంబంధించిన మొత్తం విధానమే తారుమారై, కేటాయింపుల్లోనే భారీ కోతపడింది. పాకిస్థాన్‌ను సర్వావసారాల్లోనూ, అవస్థల్లోనూ ఎంత డబ్బయినా ఇచ్చి తన పక్షాన నిలుపుకోవడానికి చైనా ఎలాగూ ఉన్నది కనుక, అమెరికా సహాయం విషయంలో పాకిస్థాన్ చింతిస్తున్నదేమీ ఉండదు. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ తన చిత్తశుద్ధి నిరూపించుకున్న తరువాతే నిధులందించే విషయాన్ని ఆలోచిస్తామని అమెరికా అంటున్నది కనుక, గతంలో మాదిరిగానే పాకిస్థాన్ కాస్తంత అలిగి, ఏవో చర్చలు జరగడంతో ఈ వివాదం ముగిసిపోవచ్చు. అమెరికా డిమాండ్లు కూడా కొత్తవేమీ కాదు. అఫ్ఘానిస్థాన్‌లో చిచ్చుపెడుతున్న ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ ఆశ్రయమివ్వడం నిలిపివేసి, వాటిని చర్చల దారికి తెచ్చి అఫ్ఘాన్‌లో శాంతి స్థాపనకు సాయపడాలని అమెరికా కోరుతున్నది. ముఖ్యంగా హక్కానీ నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవడం, ఐదేళ్ళుగా అమెరికన్ దంపతులను బందీలుగా పెట్టుకున్న ఆ సంస్థకు చెందిన వ్యక్తులను ఇంటరాగేషన్ కోసం తనకు అప్పగించడం వంటివి అమెరికా కోరికల్లో ఉన్నాయి. తాలిబాన్‌కు అనుబంధంగా ఉన్న ఈ నెట్‌వర్క్ విషయంలో పాకిస్థాన్ ఉదాసీనత ప్రదర్శిస్తున్నదని అమెరికా ఆగ్రహం. అఫ్ఘానిస్థాన్ విషయంలో పాకిస్థాన్‌ను లొంగదీయాలని అమెరికా ప్రయత్నిస్తున్నప్పటికీ ఆ దేశం దిగిరాకపోవడానికి దాని భయాలు, కారణాలు దానికున్నాయి. అఫ్ఘానిస్థాన్ విషయంలో భారతదేశం నిర్మాణాత్మక పాత్ర పోషించాలని గతంలో చెప్పిన అమెరికా తదనంతరం విడుదల చేసిన జాతీయ భద్రతా వ్యూహంలో ఈ విషయాన్ని విస్పష్టంగా చెప్పలేదు. అఫ్ఘాన్ విషయంలో ట్రంప్ ఎంత ఉరిమినప్పటికీ, పాకిస్థాన్ సహాయం లేకుండా తాము చేయగలిగేదేమీ లేదని అమెరికా విధానకర్తలకు తెలుసు. ట్రంప్ ట్వీట్లలోనూ, మాటల్లోనూ, చివరకు ఖరారు చేసే విధానాల్లోనూ ఎంతో తేడా ఉండటం చూస్తున్నదే.

గల్ఫ్‌లో పన్నుల పోటు

ఇప్పటి వరకూ ఎలాంటి పన్ను పోటు లేకుండా హాయిగా ఉన్న గల్ఫ్ దేశాలలో ఇప్పుడు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) గల్ఫ్ వాసుల జేబులకు చిల్లు కొడుతుంది. సంప్రదాయ చమురు ఎగుమతుల ఆదాయ వనరు కాకుండా ఇతర మార్గాల ద్వారా జాతీయ ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నంలో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ వ్యాట్‌ను ప్రవేశ పెట్టాయి. ఆదాయ వనరులను పొదుపుగా క్రమ శిక్షణగా వాడుకోవాలనే భావం తమ పౌరులలో కల్పించాలని కూడా ఈ రెండు దేశాల ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి. దీంతో, సగటు ప్రవాస భారతీయులతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న భారీ భారతీయ కార్పోరేట్ సంస్థలకు కూడా పన్ను వాత గణనీయంగా పడనుంది.

సౌదీ అరేబియాలో వ్యాట్‌తో పాటు విద్యుత్, పెట్రోలియం ధరలను అమాంతం పెంచడంతో స్థానిక పౌరులతో పాటు, సౌదీలో ఉంటున్న 32 లక్షలమంది భారతీయులు ఇబ్బంది పడుతున్నారు. సకాలంలో నిధులు అందక జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయులు ఇతర విదేశీ ఉద్యోగులు, కార్మికులకు నూతన పన్నుల విధానం శరాఘాతంగా పరిణమిస్తుంది.

ప్రపంచంలో కెల్లా స్వల్పంగా, కేవలం 5 శాతంతో వ్యాట్ ను ఈ రెండు దేశాలు వసూలు చేస్తున్నాయి. ప్రతి వస్తువును, దాదాపు అన్ని సేవలను వ్యాట్ పరిధిలోకి తీసుకురావడంతో తాగే నీళ్ళ నుండి ప్రతి వస్తువూ ప్రియం కానుంది. తాగు నీళ్ళు, బియ్యం, గోధుమ పిండి, పాలు, మందులు, పాఠశాల ఫీజులు... ఇలా ప్రతి వస్తువుపై పన్ను పడుతుంది. సాంకేతికంగా పన్ను 5 శాతం అని ప్రకటించినా షిప్పింగ్, బీమా, విద్యుత్, సేవలన్నీ కలిపి ఒక వస్తువు దిగుమతి పై 5 శాతం చొప్పున చెల్లించుకుపోతే సుమారు 15 – 20 శాతం వరకు పరోక్షంగా పన్ను పడుతుంది. పెద్ద సంస్థలలో దీన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నప్పటికీ భారతీయులు ఇతర దక్షిణాసియా దేశస్థులు నడిపే చిన్న చిన్న దుకాణాలు, టీ కొట్లు, లాండ్రీ మొదలగు చిన్న చిన్న సేవా సంస్థలు, దుకాణాలు మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇక్కడ పన్ను కంటే చిల్లర నాణేలు సమస్యగా మారాయి. ద్రవ్యోల్బణం నిమిత్తమాత్రమని సౌదీ అరేబియా, యు.ఏ.ఇ చెబుతున్నా ఎంత వరకు దీని ప్రభావం అన్నది మున్ముందు తేలనుంది.

తెలుగు రాష్ట్రాల వారితో పాటుగా అనేక మంది భారతీయులు యు.ఏ.ఇలోని ఫ్రీ ఎకానిమి జోన్ (స్వేచ్ఛాయుత ఆర్థిక మండళ్ళ)లలో కొన్ని వేల సంఖ్యలో వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్నారు. యు.ఏ.ఇలో మొత్తం 45 వరకూ ఫ్రీ జోన్లు ఉన్నాయి. ఈ ఫ్రీజోన్ల పై ఇప్పటి వరకు ఎలాంటి పన్ను లేదు. కానీ ఇప్పుడు వ్యాట్ అమలు తర్వాత జోన్ల బయటకు సరఫరా అయ్యే వస్తువులు అందించే సేవలపై మాత్రం 5 శాతం పన్ను విధిస్తున్నారు. ఈ ఫ్రీ జోన్లన్నీ యు.ఏ.ఇ, సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాలకు తాము ఉత్పత్తి చేసిన వస్తువులను సరఫరా చేస్తాయి కాబట్టి విధిగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాట్ ప్రవేశంతో ఫ్రీ జోన్ల సేవల దుర్వినియోగాన్ని కూడా చాలా వరకూ అరికట్టవచ్చు.

సౌదీ అరేబియాలో వ్యాట్‌తో పాటు విద్యుత్, పెట్రోలియం ధరలను అమాంతం పెంచడంతో స్థానిక పౌరులతో పాటు, సౌదీలో ఉంటున్న 32 లక్షల మంది భారతీయులు ఇబ్బంది పడుతున్నారు. సకాలంలో నిధులు అందక జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయులు ఇతర విదేశీ ఉద్యోగులు, కార్మికులకు నూతన పన్నుల విధానం శరాఘాతంగా పరిణమిస్తుంది.

సందర్శక వీసాలపై వచ్చి వెళ్లే సందర్శకులకు మాత్రం తిరిగి వెళ్లే సమయంలో విమానాశ్రయాలలో వారు వ్యాట్‌పై వెచ్చించిన డబ్బును రసీదుల ఆధారంగా తిరిగి చెల్లిస్తారని చెబుతున్నా, ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

ఆదర్శ విప్లవ స్త్రీ సావిత్రి ఫూలే

వైతాళికులను ప్రసవించాల్సిన చారిత్రక కర్తవ్యాన్ని చరిత్ర మాత చేపట్టి పురిటి నొప్పులు భరించి కని పెంచిన విప్లవ వైతాళికురాలు సావిత్రిపూలే. బహుజన సమాజంతో పాటు, అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు కూడా దిద్దలేని అజ్ఞానం, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న అంధకార యుగంలో సావిత్రి ఫూలే 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగావ్ గ్రామంలో జన్మించారు. బాల్యం నుండే సహజాతంగా అబ్బిన పట్టుదల, జిజ్ఞాస వంటి గుణాలు భర్త జ్యోతిరావ్ సాహచర్యంలో మరింతగా వికాసం చెందాయి. మరాఠ ప్రాంతంలో పీష్వాల పాలన అంతమై, ఆంగ్లేయుల ఆధీనంలోకి వచ్చినా కూడా గ్రామాలలో ఆధిపత్య వర్గాల స్వభావం, పాలనా స్వరూపం మారలేదు. 1813 చార్టర్ చట్టము, 1835 మెకాలే విద్యా విధానంతో బ్రిటిష్ ప్రభుత్వం ఐరోపా విజ్ఞానం, శాస్త్రీయ విద్యల వ్యాప్తికి కృషి చేయడం ప్రారంభించింది. ఫలితంగా కింది జాతుల ప్రజల విద్యావకాశాలకు ప్రోత్సాహం లభించింది. ఈ అవకాశం అంది పుచ్చుకున్న జ్యోతిరావు తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ, స్కాటిష్ బడుల్లో పూర్తి చేశాడు. ఉదాత్త ప్రజాస్వామిక భావాలతో ప్రేరేపితుడైన జ్యోతిరావు సావిత్రి భాయికి సహచరుడిగా లభించడం ఒక మహత్తర ఘట్టం. ఈ జంట భారతదేశ సాంఘిక విద్యా విప్లవానికి తమ శక్తినంతా ధారపోసారు.

పూలె దంపతులు పునేలోని బుధవారపేటలో బాలికా పాఠశాలను 1848 జనవరి 1న ప్రారంభించారు. బాలికల పాఠశాల కావడంతో పని చేసేందుకు మగవారెవరూ ముందుకు రాలేని స్థితిలో తనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలను ధైర్యంగా నిర్వహించింది సావిత్రీ భాయి. “విద్య లేక వివేకము తగ్గింది, వివేకం లేక నీతి తగ్గింది. నీతి లేక పురోగతి తగ్గింది, పురోగతి లేక సంపద తగ్గింది, సంపద లేక శూద్రులు స్త్రీలు వెనుకబడిపోయారు. ఇంత అనర్థము అవిద్య వల్ల జరిగింది” అని ప్రజలను చైతన్యపరుస్తూ, మనువుపెట్టిన ఆంక్షలన్నీ నిజం కాదు, వాటిని ఇప్పుడు పాటించవలసిన అవసరం లేదు, రండి చదువుకోండి అని ప్రచారం చేస్తూ బాలికలను బడికి తీసుకొని వచ్చేవారు. 1846 నుండి 1876 వరకు పూలే జంట యాభైకి పైగా పాఠశాలలను శూద్రులు, అతి శూద్రులు, బాలికల కోసం స్థాపించారు. వీరి కృషి ప్రభుత్వాన్ని, ఇతర సంస్కర్తలను కదిలించి అనేక పాఠశాలల స్థాపనకు దారి తీసింది. సావిత్రిభాయి స్వయంగా స్త్రీలలో చైతన్యాన్ని పెంపొందించేందుకు, మహిళా సేవామండలిని ప్రారంభించింది. వితంతువులు, అత్యాచార బాధితులు, వారి పిల్లలకు ఆశ్రయం కోసం ‘బాల హత్య ప్రతిబంధక్’ గృహాన్ని ఏర్పాటు చేసింది. వీటితో పాటు జ్యోతిరావ్ నిర్వహించిన రైతాంగ, కార్మిక హక్కుల పోరాటాలలో, ‘సత్య శోధక్ సమాజ్’ నిర్వహణలో క్రియాశీల పాత్రను పోషించింది. 1890లో పూలే మరణం తర్వాత దుఃఖాన్ని దిగమింగుకొని అతని సామాజిక చైతన్య ఆశయ సాధన కార్యక్రమాలను కొనసాగించారు. 1896లో మహారాష్ట్రలో కరువు వచ్చినప్పుడు ప్రభుత్వం ద్వారా సహాయ కార్యక్రమాలు జరిగేందుకు కృషి చేసారు. విరామమెరగని సేవల వలన ఆరోగ్యం క్షీణించి 1897వ సంవత్సరము మార్చి 10వ తేదిన సావిత్రిభాయి మహాపరినిర్వాణం చెందింది. సావిత్రి పూలే జీవితం ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర చోదకశక్తి.

– అస్నాల శ్రీనివాస్

(నేడు సావిత్రీభాయి పూలె జయంతి)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్:
editpage@andhrajyothy.com

2019లో బిజెపికి ఒక అర్థవంతమైన పోటీని ఏర్పాటు చేసేందుకు వీలుగా జాతీయ స్థాయిలో ఒక ఫ్రంట్ ఏర్పాటు చేసేందుకు పరిస్థితులు అనువైన విధంగా ఉన్నాయా అన్న చర్చ ఇప్పుడు దేశంలో రాజకీయ వర్గాల్లో సాగుతోంది. అధికారమే అసలైన సిద్ధాంతం కనుక ఏ పార్టీలు ఎటువైపు మళ్లుతాయన్న దానిపైనే భవిష్యత్ రాజకీయ తీరుతెన్నులు ఆధారపడి ఉంటాయి.

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

అసలు సిద్ధాంతం అధికారమే!

దేశంలో లౌకికవాదం అనేది సిద్ధాంతమా లేక అవసరార్థ రాజకీయమా అన్న చర్చకు ఒక కీలక, చారిత్రక ప్రాధాన్యత లేకపోలేదు. గుజరాత్ ఎన్నికల తర్వాత జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతిక దృక్పథమే చర్చనీయాంశమవుతున్నప్పుడు ఒకప్పుడు లౌకిక వాదం పేరుతో ఏకమైన పార్టీలు గత కాలపు భావనలతో కొనసాగాలని ఆశించడం అర్థరహితమే అవుతుంది. తమిళనాడులో కరుణానిధి సంగతి ఇప్పుడే చెప్పలేం కాని, బీహార్‌లో నితీశ్ కుమార్, ప్రస్తుతం కర్ణాటకలో దేవెగౌడ అవలంబిస్తున్న వైఖరి లౌకిక వాద ఫ్రంట్ అనేది ఒకప్పుడు జరిగిన బూటకపు ప్రయత్నమేనన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నది. ఎటొచ్చీ వామపక్షాలు తెలిసి మోసపోయాయా, లేక తెలియక మోసపోయాయా అన్న విషయాన్ని వారు తరుచూ చేసే సైద్ధాంతిక మేధోమథనాల్లోనే తేల్చుకోవాలి.



ప్రజాస్వామ్య శక్తులతో ఫ్రంట్ ఏర్పాటు చేయడం ద్వారా బిజెపి పురోగతిని అడ్డుకునేందుకు 1996లో ఏర్పర్చిన ఫ్రంట్‌కు మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ మద్దతునిచ్చింది. సిపిఐ(ఎం) నేత జ్యోతిబసుకు ప్రధాని కావాలన్న ఆకాంక్ష ఉన్నప్పటికీ ఆ పార్టీ నిర్ణయం మూలంగా ఆయన ఆ పదవి చేపట్టలేకపోయారు. దీన్ని తర్వాతి సంవత్సరాల్లో చారిత్రక తప్పిదంగా కొందరు అభివర్ణించారు. బిజెపిని అడ్డుకునేందుకు తాను ఎందుకు దేవెగౌడ ప్రభుత్వానికి మద్దతునిచ్చిందీ వివరిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న పివి కొన్ని ఉద్గ్రంథాలతో లోక్ సభలో ప్రవేశించి అద్భుతమైన ప్రసంగం చేశారు. అయితేనేం, పివి, ఆయన మద్దతు పొందిన దేవెగౌడ ఎక్కువ కాలం తమ పదవుల్లో కొనసాగలేకపోయారు. పివి స్థానంలో సీతారాం కేసరి కాంగ్రెస్ అధ్యక్షుడైన తర్వాత దేవెగౌడ ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ సాగించలేకపోయింది. ఆ రోజుల్లో దేవెగౌడ తాను పదవిలో కొనసాగడానికి బిజెపి మద్దతు కోరారని, కాని ఫ్రంట్‌లో ఆయన కొన్ని పార్టీల మద్దతును సంపాదించలేకపోయారని తర్వాతి రోజుల్లో వార్తలు వచ్చాయి. సరిగ్గా మూడు సంవత్సరాల తర్వాత దేవెగౌడ మళ్లీ లౌకికవాద అవతారం ఎత్తారు. జనతాదళ్‌కు చెందిన ముఖ్యమంత్రి జె.హెచ్ పటేల్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏకు మద్దతు నిచ్చినప్పుడు దేవెగౌడ లౌకికవాద శక్తులను కాపాడడం కోసం పార్టీని చీల్చి జనతాదళ్ (సెక్యులర్)ను ఏర్పరిచారు. మళ్లీ ఎప్పటికైనా కేంద్రంలో లౌకికవాదశక్తులన్నీ ఏకమై ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోతాయా, తాను మళ్లీ ప్రధానిని కాలేకపోతానా అన్న ఆశతో ఆయన ఈ పార్టీని ఏర్పర్చి ఉండవచ్చు. కాని కర్ణాటకలో కాంగ్రెస్ బలోపేతం కావడం, తన పార్టీ బలహీనపడడంతో ఆయన ఆశలు నెరవేరలేదు. అటువంటప్పుడు ఇంకెందుకు లౌకికవాదం? అని ఆయనకు అనిపించడంలో ఆశ్చర్యం లేదు. ప్రస్తుతం ఆయన కర్ణాటకలో సిద్దరామయ్య ప్రభుత్వాన్ని గద్దె దింపడం కోసం బిజెపితో బేరసారాలాడుతున్నారని వినికిడి. ఢిల్లీలో కొద్ది రోజుల క్రితం దేవెగౌడ స్వయంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్ ను కలిశారు. బిజెపి, జనతాదళ్ (ఎస్)ల మధ్య ఒక స్పష్టమైన అవగాహన కుదిరిందని, కర్ణాటకలో హంగ్ అసెంబ్లీ వచ్చే అవకాశాలున్నందువల్ల కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాల గురించి చర్చించి ఉంటారని వార్తలు వచ్చాయి. కర్ణాటక బిజెపిలో లుకలుకలు ఉన్నందువల్ల, సిద్దరామయ్య బలమైన నాయకుడు కావడం వల్ల పార్టీకి మెజారిటీ సీట్లు రావడం కష్టమని బిజెపి సర్వేల్లో తేలిందని, అందుకే దేవెగౌడను వ్యతిరేకం చేసుకోవద్దని అమిత్ షా పార్టీ నేతలను శాసించారని కూడా అంటున్నారు. ఏమైనా ప్రత్యర్థి ఓట్లను చీల్చడానికి ఎవర్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలిసిన అమిత్ షాకు దేవెగౌడలో స్నేహితుడు కనిపించడంలో ఆశ్చర్యం లేదు.

ఒకప్పుడు యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వామ్య పక్షాలుగా ఉన్న చాలా పార్టీలు ఇప్పుడు బిజెపితో చేతులు కలపడంలో ఆశ్చర్యం లేదు. చాలా ప్రాంతీయ పార్టీలకు ప్రాంతీయ అవసరాలు, అభివృద్ధి, కేంద్రంతో సంబంధాలు ముఖ్యం. కాశ్మీర్‌లో పిడిపి వంటి పార్టీయే బిజెపితో చేతులు కలిపినప్పుడు ఇతర ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఉన్న పార్టీకి మద్దతునిచ్చినప్పుడు వ్యతిరేకించాల్సింది ఏమీ లేదు. గతంలో కాంగ్రెస్ విషయంలో కూడా ఇదే జరిగింది. కాంగ్రెస్ వ్యతిరేకత దేశంలో ప్రభంజనం వీచినప్పుడు ఏర్పడ్డ జనతా పార్టీ తర్వాతి కాలంలో ముక్కలు ముక్కలై తర్వాత అదే కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపిన పరిణామం మనకు తెలిసిందే. అవే బిజెపియేతర పార్టీలు ఫ్రంట్ ఏర్పర్చి కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పరిచాయి. తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వానికీ మద్దతు నిచ్చాయి. ఈమధ్య కాలంలో ఇవే పార్టీలు వాజపేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కొనసాగాయి. వాజపేయి ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా ఉన్న నితీశ్ కుమార్ ఏమీ బిజెపిని సైద్ధాంతికంగా వ్యతిరేకించిన నేత కాదు. మోదీ బీహార్‌లో అడుగుపెడితే అరెస్టు చేస్తానని ఒకప్పుడు ప్రకటించి తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన నితీశ్ కుమార్ తర్వాత అదే మోదీకి స్నేహహస్తం చాచారు. కేంద్రంలో యుపిఏ ప్రభుత్వానికి ఉత్తర ప్రదేశ్‌లో ఉన్న రెండు ప్రధాన పార్టీలు ఎస్పి, బిఎస్పి మద్దతునిచ్చినప్పుడు వాటి నేతలు ఏ అవసరాలకోసం అలా మద్దతునీయాల్సి వచ్చిందో అందరికీ తెలిసిన విషయమే. ఒకప్పుడు సోనియా గాంధీని విదేశీయత పేరుతో ప్రధాని కాకుండా అడ్డుకునే విషయంపై ఎస్పి నేత ములాయం సింగ్ యాదవ్‌తో రహస్యమంతనాలు జరిపిన వైనాన్ని బిజెపి నేత లాల్ కృష్ణ అడ్వాణీ తన ఆత్మకథలో వివరించారు. తర్వాత సిపిఐ(ఎం) నేత సూర్జిత్ పుణ్యమా అని ములాయం సోనియాతో చేతులు కలిపిన వైనం కూడా చరిత్రలో రికార్డు అయింది. ఇక బిఎస్పి అధినేత్రి మాయావతి కూడా అటు బిజెపి నేతలతోనూ, ఇటు కాంగ్రెస్ నేతలతోనూ చర్చలు జరిపి, స్నేహం కొనసాగించిన ఉదంతాలు, పార్లమెంట్ లో మద్దతునిచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. బిజూ జనతాదళ్, అన్నా డిఎంకె కూడా బిజెపికి పెద్ద దూరంగా ఏమీ లేవు.

అందువల్ల జాతీయస్థాయిలో ఏర్పడే ఫ్రంట్‌లకు పైకి ఒక సైద్ధాంతిక రంగు పులిమినప్పటికీ అవి ఆనాటి చారిత్రక, ప్రాంతీయ, ఆర్థిక, వ్యక్తిగత అవసరాల ఆధారంగా ఏర్పడ్డవేనని మనం అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మళ్లీ మరో ఫ్రంట్ ఏర్పాటు చేయడం సాధ్యమా అన్న విషయం పరిశీలించవలసి ఉంటుంది. బిజెపి ఇప్పుడు గతంలో ఎన్నడూ లేనంతగా విస్తరించి 20 రాష్ట్రాల్లో ఏదో ఒక రూపంలో అధికారంలో ఉన్నది. కాంగ్రెస్, వామపక్షాలు, ఎస్‌పి, బిఎస్‌పి, ఆర్‌జెడి, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య ఎన్నో వైరుధ్యాలు ఉన్నాయి.

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం ఎంతో కొంత దేశంలో ఉన్నదని చెప్పడానికి గుజరాత్ ఎన్నికలు జరిగిన తీరే నిదర్శనం. 2019లో మోదీ మళ్లీ అధికారంలోకి రారు అని చెప్పే వర్గాలు ఎంత బలంగా ఉన్నాయో ఆయనకు ఏ మాత్రం తిరుగు లేదు, ఆయనను ఎవరూ అడ్డుకోలేరు అనే వర్గాలు కూడా అంతే బలంగా ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అంత ఆశాజనకంగా లేదు. గడచిన మూడేళ్లలో సాధించిన విజయాలపై అంత ఆత్మవిశ్వాసంతో చెప్పుకునే బిజెపి నేతలు కనిపించడం లేదు. మోదీ ఆర్థిక విధానాలనే కాక మోదీ స్వభావాన్ని విమర్శిస్తున్న నేతలు కూడా కనపడుతున్నారు. అయినప్పటికీ మోదీ వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోగల శక్తి కాంగ్రెస్‌కు కానీ, ఇతర పార్టీలకు కానీ ఎంత మేరకు ఉన్నదన్న విషయంపైనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 2019లో బిజెపికి ఒక అర్థవంతమైన పోటీని ఏర్పాటు చేసేందుకు వీలుగా జాతీయ స్థాయిలో ఒక ఫ్రంట్ ఏర్పాటు చేసేందుకు ఇప్పుడు పరిస్థితులు అనువైన విధంగా ఉన్నాయా అన్న విషయంలో ఇప్పుడు దేశంలో రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రంలో వాటి సత్తా అవి నిరూపించుకుంటాయి కాని కాంగ్రెస్‌కు, బిజెపికి ముఖాముఖి పోటీ ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ తన బలాన్ని నిరూపించుకోగలుగుతుందా అన్న అనుమానమే ఇప్పుడు చాలామందిని పట్టిపీడిస్తుంది. గుజరాత్‌లో గెలవాల్సిన పరిస్థితుల్లో కాంగ్రెస్ ఓడిపోయినందువల్ల కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. దేశంలో చరిత్ర పునరావృతమై మళ్లీ బిజెపియేతర ఫ్రంట్ ఏర్పడడానికి ప్రధాన ఆవశ్యకత కాంగ్రెస్ బలం పుంజుకోవడం. బిజెపి వ్యతిరేక రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రధాన భూమిక నిర్వహిస్తుందని తేలినప్పుడే ఇతరేతర శక్తులకు బలం ఏర్పడుతుంది. ఒక ప్రధాన శక్తి బలంగా ఉన్నప్పుడే మిగతా శక్తులు ఫ్రంట్ ఏర్పాటు చేయడం సాధ్యమవుతుంది. మోదీ, ఆయన బలగాన్ని ఎదుర్కోవడం అంటే సులభం కాదని ఈ శక్తులన్నీ గ్రహించాలి. ఎందుకంటే రాజకీయాలు ఇప్పుడు సైద్ధాంతిక, జాతీయ అంశాల, ప్రాంతీయ అంశాల నుంచి బూత్ స్థాయికి చేరుకున్నాయి. బూత్ స్థాయి నిర్వహణే ఎన్నికల్లో విజయాలకు కరదీపికగా మారుతోంది. బూత్‌లో ఓటర్ల జాబితాలో ప్రతి పేజీ ఇప్పుడు ముఖ్యమవుతోంది. అంతేకాక 2014లో వివిధ రాష్ట్రాల్లో వచ్చినన్ని సీట్లు బిజెపికి రావుకదా అన్న ధీమా ప్రతిపక్షాల్లో ఉండగా, ఆవిషయం బిజెపికి తెలిసినందువల్లే ఇతరేతర పార్టీలకు, వ్యక్తులకు స్నేహహస్తం చాస్తున్నదని గ్రహించవలిసి ఉంటుంది. అధికారమే అసలైన సిద్ధాంతం కనుక ఏ పార్టీలు ఎటువైపు మళ్లుతాయన్న దానిపైనే భవిష్యత్ రాజకీయ తీరుతెన్నులు ఆధారపడి ఉంటాయి.


(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

కోరేగాం: ఒక విస్మృత దళిత విజయం

రెండు వందల సంవత్సరాల క్రితం– 1817 జనవరి1న బ్రిటీష్ సైన్యంలో భాగమైన 500మంది అంటరాని మహర్ సైనికులు బ్రాహ్మణ పీష్వా పరిపాలకులపై యుద్ధం చేసి చరిత్రాత్మక విజయం సాధించారు. భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనను సుస్థిరం చేసిన చివరి ఆంగ్లోమరాఠా యుద్ధమది. మనమందరం తెలుసుకోవాల్సిన మరొక చారిత్రిక దృక్కోణం ఈ యుద్ధంలో ఉన్నది. మహర్ సైనికులకు ఆ యుద్ధం అన్ని యుద్ధాల లాగా మరొక యుద్ధం మాత్రమే కాదు. అది మహర్ జాతి ప్రజల ఆత్మగౌరవంకోసం, వారి దుర్భర జీవితాల విముక్తికై జరిగిన యుద్ధం. కేవలం 500 మంది అంటరాని మహర్ సైనికులు 25,000 మంది పీష్వా సైనికులను ఒక్క రోజులో మట్టికరిపించిన వీరోచిత యుద్ధం. అత్యంత శక్తిమంతమైన పీష్వాలను ఓడించిన అంటరానివాళ్ళ ఈ విజయం భారతదేశ చరిత్రలో అసమానమైనది.

బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ 1757 ప్లాసీ యుద్ధంతో తూర్పు, ఉత్తర భారత దేశాన్ని రాజకీయంగా తమ గుప్పిట్లోకి తీసుకోగలిగింది. అదే అదునుగా నెమ్మదిగా తన అధికారాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనుకుంది. సరిగ్గా ఇదే సమయంలో పీష్వా పరిపాలకులు కూడా తమ రాజకీయాధికారాన్ని పూణే చుట్టుపక్కల అన్ని దిక్కులకు విస్తరింపచేయడానికి పూనుకున్నారు. దీనితో బ్రిటిష్‌వాళ్లకు పీష్వాలకు మధ్య ఘర్షణ తప్పనిసరైంది. 1818 జనవరి 1న ఎఫ్ఎఫ్ స్టాన్టన్ నాయకత్వంలో బ్రిటిష్ సైనిక బెటాలియన్ ఒకటి సీరూర్–పూణే మార్గంలో భీమా నది ఒడ్డున గల భీమ కోరేగాం గ్రామం దగ్గర పీష్వా నాయకత్వంలోని 25,000మంది సైన్యంతో తలపడింది. ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వాధికారి, చరిత్రకారుడైన గ్రాంట్ డఫ్ ఈ యుద్ధం గురించి ఇలా అన్నారు “కెప్టెన్ స్టాన్టన్ సైన్యానికి కనీసం వుండవలసిన ఆహార నిల్వలు లేవు. సైనికులకు కనీసం విశ్రాంతి కూడా లేదు. పైగా ముందురోజు రాత్రి మొత్తం నడుస్తూనే ఉన్నారు. అది ఒక మండుటెండలో జరిగిన ఒక మహా సంగ్రామం.” ఇలా బ్రిటిష్‌వాళ్లు భారతదేశంలో అంతకు ముందెన్నడూ లేనివిధంగా పోరాటం చేసి విజయం సాధించారు. ఆంగ్లోమరాఠా యుద్ధాలలో చివరి సమరమది. ఇంగ్లాండ్ ఈ యుద్ధ విజయంతో మరాఠాలపై పూర్తి విజయం సాధించింది. ఈస్టిండియా కంపెనీ తమ సైనికుల ధీరత్వాన్ని గుర్తించి వాళ్లకి పదోన్నతులను ప్రకటించింది. కెప్టెన్ స్టాన్టన్‌కి ఆర్మీ క్యాంప్‌లో గౌరవప్రదమైన పదవి దక్కింది. ఆ తర్వాత బ్రిటిష్ పార్లమెంటు ఈ యుద్ధం గురించి ప్రత్యేక చర్చ జరిపి సైనికులను అభినందించింది. అంతేగాక, ఈ విజయం గుర్తుండిపోయే విధంగా 60 అడుగుల విజయస్థూపం నిర్మించాలని నిర్ణయించారు. దాదాపు రెండు శతాబ్దాల తరువాత కూడా భీమా కోరేగాం విజయ స్థూపం చెక్కు చెదరకుండా అలాగే ఉంది. “ఇది భీమా కోరేగాంలో బ్రాహ్మణ పీష్వా సైనికులతో పోరాడి గెలిచిన భారతీయ బ్రిటిష్ సైనికుల అతి గొప్ప సైనిక విజయం. కెప్టెన్ స్టాన్టన్, అతని సైనికులు సాధించిన ఒక అద్వితీయమైన విజయం” అని స్థూపం నాలుగు వైపులా ఉన్న రాతి శిలా ఫలకంపై ఇంగ్లీషు, మరాఠీ భాషలలో రాయబడి వుంది. తర్వాతి కాలంలో ‘కోరేగాం’ అన్న పదం మహర్ రెజిమెంట్ పౌరుషానికి పర్యాయ పదంగా మారింది. ఇప్పుడు భీమా కోరేగాం గ్రామం ఒక యాత్రా స్థలంగా మారిపోయింది. అక్కడికి వచ్చే యాత్రికులను మీరెందుకొచ్చారని ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్లు చెప్పే సమాధానం: “మా మహర్ పూర్వీకులు ఎంతో ధైర్యసాహసాలతో బ్రాహ్మణ పీష్వాలను ఓడించి వాళ్ల పరిపాలనను అంతం చేశారు. డాక్టర్ అంబేద్కర్ ఈ యాత్రను ప్రారంభించారు. ఆయన మమ్మల్ని అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడమన్నారు. ఆ సాహసోపేతమైన వీరులని, డాక్టర్ అంబేద్కర్‌ను గుర్తు చేసుకొని స్ఫూర్తి పొందటానికి వచ్చాము.”

సొంత దేశస్థులకి వ్యతిరేకంగా బ్రిటిషర్ల పక్క చేరి యుద్ధం చేసిన సైనికులకు ఇంత గౌరవమా అని కొందరికి అర్థం కాకపోవచ్చు. నిజానికి ఆ స్థూపం పైన ఉన్న చనిపోయిన 22మంది అంటరాని సైనిక వీరుల పేర్లు మనం గమనించినట్టయితే వాళ్ళ పేర్ల చివర ఎస్నాక్, రైనాక్, గున్నాక్ అనే పదాలు కనిపిస్తాయి. ఈ పదాలు సైనికులుగా పనిచేస్తున్న మహర్ల పేర్ల చివరన ఉపయోగిస్తుండటం గమనార్హం. కోరేగాం యుద్ధం కేవలం వలసవాదులకి స్వదేశస్థులకి మధ్య జరిగిన యుద్ధం మాత్రమే కాదని ఎవరికైనా అర్థమవుతుంది. పీష్వాలు కుల ఛాందసత్వానికి, అంటరాని కులాల అణచివేతకు సుప్రసిద్ధులు. బ్రాహ్మణ పీష్వాల పరిపాలనలో అంటరాని కులాల వాళ్ళు అనుభవించిన హింస, ఆ పాలకుల ద్వంద్వ వైఖరి, శిక్షా స్మృతుల గురించి అనేక చారిత్రక ఆధారాలు వున్నాయి. ఒక తప్పుకు అంటరాని కులాలకు ఒకరకమైన శిక్ష ఉన్నత కులాలకు మరో రకమైన శిక్షలు వుండేవి. అంటరానివాళ్ళ నీడ తగిలితే ఉన్నత కులాల వాళ్ళు మైల పడతారని అంటరానివాళ్ళని బహిరంగ ప్రదేశాలలో, వీధులలో తిరగనిచ్చే వాళ్లు కాదు.



కులవ్యవస్థ ఏ లక్షణాలైతే అంటరానివాళ్ళలో లేవంటూ ప్రచారం చేసిందో ఆ లక్షణాలకు మించిన ధీరోదాత్తతను ప్రతిఫలిస్తూ తమ పూర్వీకులు చేసిన కోరేగాం పోరాటం నేటి దళిత వర్గాలకు స్ఫూర్తినిస్తుంది. అస్పృశ్యుల ఆత్మగౌరవ పోరాటానికి నాంది పలకడంలో కోరేగాం యుద్ధం యిచ్చిన స్ఫూర్తి ఎంతో గొప్పదని అంబేద్కర్ అన్నారు.

ఈ రోజుకి కూడా పీష్వాలు చేసిన అమానుషాలు ప్రజల మనస్సులో పచ్చిగానే వున్నాయి. అంటరానివారిగానే వారిని ఎప్పటికి మిగల్చడానికి పీష్వాలు అతిహేయమైన శిక్షలు రూపొందించినట్టుగా చరిత్రను బట్టి రూఢి అవుతుంది. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తమ బాంబే ఆర్మీ కోసం సైనికులను నియమించుకున్నపుడు అంటరానివాళ్ళు ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆర్మీలో చేరారు. ఆ విధంగా మిలటరీలో చేరటం ఆర్థికంగానూ, సామాజికంగానూ వారిని బలవంతుల్ని చేసిందని చెప్పాలి. అలా బ్రాహ్మణ పీష్వాలపై బ్రిటిష్ వారి తరుపున అంటరాని సైనికుల సాహస విన్యాసాలు బ్రిటిష్ ఇండియాను ఎంతో ఎత్తున నిలబెట్టాయి. కాబట్టే ప్రస్తుత తరానికి చెందిన దళిత యువతకు తమ పూర్వీకుల ధీరోదాత్త పోరాటాలు గొప్ప ప్రతీకలుగా నిలచిపోతాయి. కరడుగట్టిన మనువాదాన్ని మెదళ్ళలో నింపుకున్న పీష్వాలపై 500మంది మహర్ వీరుల విజయానికి చారిత్రాత్మక చిహ్నంగా కోరేగాం చరితార్థమయ్యింది.

కులవ్యవస్థ ఏ లక్షణాలైతే అంటరానివాళ్ళలో లేవంటూ ప్రచారం చేసిందో ఆ లక్షణాలకు మించిన ధీరోదాత్తతను ప్రతిఫలిస్తూ తమ పూర్వీకులు చేసిన కోరేగాం పోరాటం ఈనాటి అణచివేయబడ్డ జాతులకు తిరుగులేని స్ఫూర్తినిస్తుంది. బ్రిటిష్ పాలన దేశంలో పూర్తిగా స్థిరపడిన తరువాత కోరేగాం మెల్లగా ప్రజల జ్ఞాపకాల నుంచి విస్మృతమయింది. అంతటి విజయాన్ని చేజిక్కించుకున్న బ్రిటీష్ నాయకులుగానీ, అప్పుడప్పుడే స్వాతంత్ర్య పోరాటాన్ని ముమ్మరం చేస్తున్న భారతీయ నాయకులు గానీ ఈ చారిత్రాత్మక పోరాటాన్ని స్మరించుకునే ప్రయత్నం చేయలేదు.

యుద్ధం ముగిసిన కొద్దిరోజులకే సైన్యంలో మహర్ల నియామకాలను నిలిపివేయడం మహర్లకు ఆశనిపాతమైనా తమవాళ్ళ పరాక్రమం గురించి ప్రచారం చేసుకోవడానికి కోరేగాం వారికి దోహదపడింది. అప్పటికే ఆ పోరాటపు జ్ఞాపకం ఉద్యమ రూపం దాల్చి మహర్ల సామర్థ్యానికి గుర్తుగా పరిగణింపబడసాగింది. అప్పటికే భీమ కోరేగాం ఆనాటి అంటరానివారి పౌరుషానికి ప్రతీకగా ప్రచారం పొందడమే కాకుండా, ఆపై మహర్లు నిర్వహించిన అనేక సమావేశాలకు వేదికగా నిలిచింది. శివరాం జాంబ కాంబ్లే అనే స్థానిక ఉద్యమకారుడు ఈ చారిత్రక సంఘటనను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య భూమిక పోషించాడు. ఆ క్రమంలోనే యువకుడైన అంబేద్కర్ కోరేగాం ను సందర్శించారు. మహారాష్ట్రలోని అంబావాడలో జన్మించి, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన యువ అంబేద్కర్‌ను కాంబ్లే కోరేగాంకు ఆహ్వానించారు. అస్పృశ్యుల ఆత్మగౌరవపోరాటానికి నాంది పలకడంలో కోరేగాం యుద్ధం యిచ్చిన స్ఫూర్తి ఎంతో గొప్పదని అభివర్ణిస్తూ అంబేద్కర్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు. ఆ ప్రదేశపు ప్రాశస్త్యాన్ని సజీవంగా నిలిపే కార్యక్రమాలు నిరంతరంగా చేపట్టాలని, ప్రతీ అంటరానివాడూ ఏటేటా ఆ ప్రదేశాన్ని విధిగా సందర్శించాలనీ సందేశమిచ్చాడు. అంతేకాకుండా, అంటరానివారి ప్రతినిధిగా మొదటి రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సుకు హాజరైన సందర్భంలో సైతం బాబా సాహెబ్ ఈ సంఘటనను గుర్తుచేశారు. తాను రచించిన ‘ది అన్ టచబుల్స్ అండ్ ద పాక్స్ బ్రిటానికా’ అనే పుస్తకంలో, బ్రిటిష్ పాలనను బలోపేతం చేయగలిగేలా పోరాడిన మహర్ల త్యాగనిరతిని వివరంగా ప్రస్తావించారు. చరిత్రలో నిలిచిపోయే గొప్ప పరాక్రమ ప్రదర్శనగానూ, అణచివేయబడ్డ జాతుల నీతీనిజాయితీలకూ, పోరాట పటిమకు తార్కాణంగానూ నిలిచిపోదగిన భీమ కోరేగావ్ యుద్ధాన్ని ఈనాటి పాఠ్యపుస్తకాల్లో భాగంచేసి, భావితరాలకు చేరువ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకూ, చరిత్రకారులకూ ఉన్నది.

■ అరుణ గోగులమండ, గుమ్మడి ప్రభాకర్



సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు

- చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్.. ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'
- సభ్యులుగా మరో ఐదుగురు

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పడింది. ఇందుకు సంబంధించిన ఫైలుపై సీఎం కేసీఆర్ మంగళవారం సంతకం చేశారు. కమిషన్ చైర్మన్‌గా దళిత నాయకుడు, టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో మాజీ సభ్యుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. మరో ఐదుగురు సభ్యులను కూడా నియమించారు. సభ్యులుగా నియమితులైన వారిలో బోయిళ్ల విద్యాసాగర్(సూర్యాపేట జిల్లా), ఎం.రాంబాల్ నాయక్(రంగారెడ్డి జిల్లా), కుర్సం నీలాదేవి(ఆదిలాబాద్ జిల్లా), సుంకపాక దేవయ్య(హైదరాబాద్), చిలకమర్రి నర్సింహ (రంగారెడ్డి జిల్లా) ఉన్నారు. కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులు కానున్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' ముందే చెప్పింది. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో బాలవ్వ, విజ్జయ్యలకు 1979 మే 5న శ్రీనివాస్ జన్మించారు. ఎంఏ, పీహెచ్‌డీ చేశారు. 2007 నుంచి 2010 వరకు టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఆగస్టు 30, 2010 నుంచి కమిటీ రద్దయ్యే వరకు టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు.

కేసీఆర్ నా రోల్ మోడల్..

"నాది సీఎం కేసీఆర్ సొంత ప్రాంతం సిద్దిపేట కావటంతో ఊహ తెలిసినప్పటి నుంచి ఆయనే నా రోల్ మోడల్. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యాన్ని సాకారం చేసిన కేసీఆర్ సారథ్యంలోని సైన్యంలో నేనూ ఒకణ్ని. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేర్చుతా. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా" అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్, ఎంపీ కవిత తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.



మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రమంత్రి జువల్‌కు వినతిపత్రం అందిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మేడారానికి జాతీయ హోదా ఇవ్వండి

- కేంద్రానికి మంత్రి ఇంద్రకరణ్ వినతి

న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి2(ఆంధ్రజ్యోతి): దేశంలో గిరిజన కుంభమేళాగా మేడారం జాతర నిలుస్తుందని, అందుకే దీన్ని జాతీయ పండుగగా గుర్తించాలంటూ కేంద్రాన్ని కోరామని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే వనజ్ ఉత్సవ్‌ని జాతీయ పండుగ గుర్తించారని అలాగే తక్కువ సమయంలోనే కోటి మంది వచ్చే ఈ ప్రతిష్ఠాత్మక జాతరకు ఆ గుర్తింపు ఇవ్వాలని కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరమ్‌ని కోరినట్లు చెప్పారు. ఈ జాతరకు కేంద్ర గిరిజన శాఖ మంత్రిని ఆహ్వానించామని ఆయన మీడియాతో తెలిపారు. జాతరపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, ఆ శాఖ కార్యదర్శిని పిలిచి దీనిపై చర్చించాలని సూచించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధివేణుగోపాలచారి, ఎంపీలు శ్రీనివాసరెడ్డి, సీతారామ్‌నాయక్, నగేశ్ ఉన్నారు.

కాళేశ్వరంపైనే తెలంగాణ భవిష్యత్తు: హరీశ్

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ భవిష్యత్తు కాళేశ్వరం ప్రాజెక్టుపైనే ఆధారపడి ఉందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నగరవాసులకు తాగునీటితో పాటు పాత 6జిల్లాకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందనుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు వేగంగా అనుమతులు రావడంలో కీలక పాత్ర పోషించిన అటవీ శాఖ, ఈటీపీఆర్ఐ అధికారులను హైదరాబాద్‌లోని గ్రాండ్ కాకతీయ హోటల్‌లో మంత్రి హరీశ్‌రావు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు కాళేశ్వరం ఎంత కీలకమో సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలోనే గుర్తించారన్నారు. టీఆర్ఎస్ ట్యాగ్‌లైన్ నీళ్లు, నిధులు, నియామకాలని చెప్పుకొచ్చారు. దానికి అనుగుణంగానే గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా వెళ్తున్న జలాలను ఒడిసి పట్టాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరంగా రీడిజైన్ చేశారన్నారు. ప్రజలు కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పూర్తిగా సహకారాన్ని అందించారని, అటవీశాఖ ఉన్నతాధికారులు గొప్పగా పనిచేశారని మంత్రి హరీశ్ రావు కొనియాడారు.

దివ్యాంగులకు పోటీ పరీక్షల శిక్షణ: తుమ్మల



రాష్ట్రంలోని నిరుద్యోగులైన 500 మంది దివ్యాంగులకు వివిధ ఉద్యోగాల పోటీ పరీక్షలకు శిక్షణ అందించనున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. శారీరక, దృష్టిలోపం బధిరులు మాత్రమే ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. మంగళవారం ఎర్రమంజిల్ ఈఎన్‌సీ కార్యాలయంలో దివ్యాంగుల అభివృద్ధిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిక్షణ 3 నెలలపాటు ఉంటుందని, ఒక్కో దివ్యాంగునికి శిక్షణలో 3 నెలలకు రూ.15వేల ఉపకారవేతనంతో పాటు రీడింగ్ మెటీరియల్ కోసం రూ.5వేలు చెల్లిస్తామన్నారు.

హైదరాబాద్‌ను రెండో రాజధానిగా గుర్తించం

- భగీరథ విదేశీ రుణంపై రాష్ట్రం వెనక్కి: కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి2(ఆంధ్రజ్యోతి): దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌ను గుర్తించే ప్రతిపాదన లేదని కేంద్రం తేల్చి చెప్పింది. టీఆర్ఎస్ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ లోకసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హంస్‌రాజ్ గంగారాం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వాలంటీర్లకు నెలకు వెయ్యి చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నారని, దాన్ని పెంచాలని టీఆర్ఎస్ సభ్యుడు బీ వినోద్ కుమార్ కోరారు. ఇదిలావుండగా, తెలంగాణలో మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టడానికి రూ.2226కోట్ల విదేశీ రుణం కోసం చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుందని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పీ రాధాకృష్ణన్ వెల్లడించారు.

కాళేశ్వరానికి విజయా బ్యాంకు రుణం

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు మరో రూ.2వేల కోట్ల రుణాన్ని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రుణాన్ని ఇవ్వడానికి తాజాగా విజయా బ్యాంకు ముందుకు వచ్చింది. సుమారు రూ.80వేల కోట్ల వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తున్న విషయం తెలిసిందే. పలు బ్యాంకులు ఇప్పటికే సుమారు 18వేల కోట్ల రుణాలను ఇవ్వడానికి అంగీకరించాయి.

25 మంది ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)



అర్వింద్‌కుమార్ | అశోక్‌కుమార్

గట్టి షాక్ ఇచ్చింది. అవినీతి ఆరోపణలు ఉన్న కొందరిని దరిదాపుల్లో లేకుండా చేసింది. వివాదరహితులకే కీలక బాధ్యతలు అప్పగించింది. ఏడుగురు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఆదివాసీలు, లంబాడాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో నిర్మల్, కుమ్రంభీం-ఆసిఫాబాద్, ఆదిలాబాద్ కలెక్టర్లుగా ఉన్న ఇళంబర్తి, చంపాలాల్, జ్యోతి బుద్ధా ప్రకాష్‌లను బదిలీచేసి వెయిటింగ్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఈ సారి ఈ ముగ్గురికి కూడా పోస్టింగ్ ఇచ్చింది. 2018లో మధ్యంతర ఎన్నికల ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలోనే భారీ సంఖ్యలో బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఏ అధికారి సేవలను ఎక్కడ వినియోగించుకోవాలో బేరీజు వేసుకున్నాకే... బదిలీ చేసినట్లు అర్థమవుతోంది. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే భారీ స్థాయిలో బదిలీలు చోటు చేసుకోవడం గమనార్హం. మంగళవారం ఆయన ఐఏఎస్‌ల బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లకు స్థానచలనం కల్పించింది. నగర శివారులో భూముల వ్యవహారంతో పాటు సీఎంవోతో వివాదం నేపథ్యంలో కీలక ఐఏఎస్‌కు అప్రాధాన్య పోస్టుకు బదిలీ చేశారు. గొర్రెల పంపిణీ వ్యవహారంలో ముక్కుసూటిగానే ఉన్న మరో కీలక అధికారికి కూడా అప్రాధాన్య పోస్టులోకి పంపించారు. సీఎంవో ప్రభావవంతంగా పనిచేస్తున్న వివాదరహిత అధికారిణి శాంతికుమారికి సీఎంవో బాధ్యతలను కొనసాగిస్తూనే వైద్యఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణలో కొంతకాలం రెవెన్యూ శాఖ బాధ్యతలు చూసిన సీనియర్ ఐఏఎస్ రాజేశ్వర్ తివారికి రెవెన్యూ శాఖతో పాటు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. ఈ పోస్టులో ఉన్న బీఆర్ మీనాను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్య కార్యదర్శిగా అప్రాధాన్య పోస్టుకు బదిలీ చేశారు. సీఎంవో అధికారులతో వివాదాలే మరోమారు ఆయన బదిలీకి కారణమయినట్లు సమాచారం. సీఎంవోలో ఓ కీలక అధికారిణి బదిలీ కోసం స్కెచ్ వేశారని ఈయనపై ఆరోపణలున్నాయి. దాంతో పాటు భూముల వివాదం కూడా బదిలీకి కారణంగా తెలుస్తోంది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారిని కమిషన్ కార్యదర్శిగా వేయడం బహుశా ఇదే మొదటిసారి. ఎక్సైజ్ శాఖలో ఉన్న ఆర్వీ చంద్రవదనను కూడా అప్రాధాన్య పోస్టుకు పంపించారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సరేష్ చందాను ఇటీవలే కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. ఢిల్లీలో ప్రభుత్వానికి దిక్సూచీగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్‌కు కీలకమైన పురపాలక శాఖ బాధ్యతలు అప్పగించారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్‌కు ఎట్టకేలకు వికారాబాద్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఆదివాసీ, గిరిజనుల మధ్య వివాదానికి కూడా ఒక కారణమైన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.లక్ష్మణ్‌ను బదిలీ చేసి, ఆ స్థానంలో డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తుకు పోస్టింగ్ ఇచ్చారు. ఇదే వివాదంలో బదిలీ అయి పోస్టింగ్ కోసం చూస్తున్న డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌కు ఎస్సీ అభివృద్ధి కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. భూరికార్డుల నవీకరణలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఉన్న వాకాటి కరుణకు వైద్య ఆరోగ్య శాఖను తప్పించి... కొత్తగా సీసీఎల్ఏ కార్యాలయంలో భూపరిపాలన సంచాలకురాలిగా నియమించారు. నిర్మల్ కలెక్టర్‌గా ఆదివాసీల వివాదంలో బదిలీ అయిన డాక్టర్ కె.ఇళంబర్తిని స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్‌లో కార్యదర్శిగా అప్రాధాన్య పోస్టులో నియమించారు. ఇక ఇదే వివాదంలో బదిలీ అయి... పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న చంపాలాల్‌కు సైనిక సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఎంఆర్ఎం రావుకు ఖాళీగా ఉన్న నిజామాబాద్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డితో వివాదంతో ప్రచారంలోకి వచ్చిన శ్రీదేవసేనకు జనగామ కలెక్టర్ పోస్టు నుంచి తప్పించి... పెద్దపల్లి కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఆ జిల్లాలో ఇప్పటికే ప్రజాప్రతినిధులకు ఇప్పటిదాకా పనిచేసిన ఇన్‌చార్జి కలెక్టర్‌కు వివాదాలు నడిచాయి. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా పనిచేస్తున్న అనితా రామచంద్రన్‌కు అదనంగా జనగామ కలెక్టర్ బాధ్యతలు ఇచ్చారు. ఇక స్థానిక ప్రజాప్రతినిధులతో గొడవలున్న మెదక్ కలెక్టర్ భారతి హోలికేరీపై నా వేటువేసి... జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ జిల్లా బాధ్యతలు సంగారెడ్డి కలెక్టర్ మాణిక్య రాజ్‌కన్నన్‌కు అప్పగించారు. ఇక మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అనుచిత ప్రవర్తనతో వెలుగులోకి వచ్చిన కలెక్టర్ డాక్టర్ ప్రీతీమీనాను బదిలీ చేసి... ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇక సీసీఎల్ఏ కార్యాలయంలో అడ్డదిడ్డంగా అవినీతికి పాల్పడుతూ ప్రతీ ఫైలు, పోస్టింగులు, పదోన్నతుల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నారని అభియోగాలు ఎదుర్కొంటున్న జూనియర్ ఐఏఎస్‌ను ఢిల్లీకి పంపారు.



శాంతికుమారి, రాజేశ్వర్ తివారీ

ఐఏఎస్ అధికారి	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్థానం
సురేష్ చందా	పశు సంవర్ధక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి	సభ్య కార్యదర్శి, రాష్ట్ర ఆర్థిక సంఘం
బీఆర్ మీనా	రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి	ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి
రాజేశ్వర్ తివారి	వైద్య ఆరోగ్యం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి	రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
శాంతి కుమారి	సీఎం ముఖ్యకార్యదర్శి	వైద్య ఆరోగ్యం ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు
అర్వింద్‌కుమార్	తెలంగాణ భవన్, ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్	మున్సిపల్, పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, సమాచార పౌర సంబంధాల కమిషనర్
జి.అశోక్ కుమార్	బీసీ సంక్షేమం ముఖ్య కార్యదర్శి	తెలంగాణ భవన్, ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్
బి.వెంకటేశం	సాంస్కృతిక, యువజన సర్వీసుల కార్యదర్శి	బీసీ సంక్షేమ కార్యదర్శి
నవీన్ మిట్టల్	మున్సిపల్, పట్టణాభివృద్ధి కార్యదర్శి	కళాశాల విద్య కమిషనర్
ఆర్వీ చంద్రవదన్	ఎక్సైజ్ కమిషనర్	విపత్తు నిర్వహణ కమిషనర్
సోమేష్ కుమార్	వాణిజ్య పన్నుల ముఖ్యకార్యదర్శి	ఎక్సైజ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు
సందీప్ కుమార్ సుల్తానియా	ఆర్థిక శాఖ కార్యదర్శి	పశు సంవర్ధక శాఖ కార్యదర్శి
అనితా రాజేంద్ర	హోంశాఖ కార్యదర్శి	బీసీ సంక్షేమం, బీసీ సంక్షేమం కార్యదర్శి
సయ్యద్ ఒమర్ జలీల్	మైనారిటీ సంక్షేమ కార్యదర్శి	వికారాబాద్ కలెక్టర్
దాన కిశోర్	ఎండీ, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్‌బీ	మైనారిటీ సంక్షేమ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు
డా.క్రిస్టినా జడ్.చోంగ్తు	ఎండీ, పర్యాటక అభివృద్ధి సంస్థ	గిరిజన సంక్షేమ కమిషనర్
డా.జ్యోతి బుద్ధా ప్రకాష్	వెయిటింగ్	ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి
వాకాటి కరుణ	డైరెక్టర్ పబ్లిక్ హెల్త్	డైరెక్టర్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్
డా.కె.ఇళంబర్తి	వెయిటింగ్	కార్యదర్శి, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్
ఎం.చంపాలాల్	వెయిటింగ్	హోం(సైనిక్ వెల్ఫేర్) జాయింట్ సెక్రటరీ
ఎంఆర్ఎం రావు	పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీ	నిజామాబాద్ కలెక్టర్
దేవసేన	జనగాం కలెక్టర్	పెద్దపల్లి కలెక్టర్
అనితా రామచంద్రన్	కలెక్టర్, యాదాద్రి-భువనగిరి	జనగాం కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు
ఎ.మురళి	కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి	స్టేట్ ఆర్కైవ్స్ డైరెక్టర్
భారతి హోలికెరి	కలెక్టర్, మెదక్	జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్
డా.ప్రీతి మీనా	కలెక్టర్, మహబూబాబాద్	డైరెక్టర్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ
లోకేష్	కలెక్టర్, ఖమ్మం	మహబూబాబాద్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు
కిల్లు శివకుమార్ నాయుడు	జాయింట్ కలెక్టర్, మహబూబ్‌నగర్	కార్యదర్శి, రాష్ట్ర ప్రణాళిక బోర్డు
కేకే సుదామ్‌రావు	సీసీఎల్ఏ సెక్రటరీ	ఓఎస్‌డీ తెలంగాణ భవన్, న్యూఢిల్లీ
శిక్తా పట్నాయక్	సబ్ కలెక్టర్, బోధన్	జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్
ముషారఫ్ అలీ ఫారూఖీ	సబ్ కలెక్టర్, మెట్‌పల్లి	జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్
అనురాగ్ జయంతి	ఐఏఎస్	సబ్ కలెక్టర్, బోధన్
గౌతం పొట్రు	ఐఏఎస్	సబ్ కలెక్టర్, మెట్‌పల్లి
పమేలా సత్‌పతి	ఐఏఎస్	సబ్ కలెక్టర్, భద్రాచలం
రాహుల్ రాజ్	ఐఏఎస్	సబ్ కలెక్టర్, బెల్లంపల్లి
ఆర్.లక్ష్మణ్	గిరిజన సంక్షేమ కమిషనర్	వెయిటింగ్
ఆర్వీ కర్ణన్	కలెక్టర్, మంచిర్యాల	జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు
మాణిక్యరాజ్ కన్నన్	కలెక్టర్, సంగారెడ్డి	మెదక్ జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు

జూన్‌లో అమరావతిలో ఏపీ హైకోర్టు?

అమరావతి, హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు..మన రాజధాని అమరావతిలో ఏర్పాటయ్యేదిశగా అడుగులు ముందుకుపడుతున్నాయి. ఈ ప్రక్రియ వేగవంతమయ్యే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారు. అమరావతిలో ఏపీ హైకోర్టు ఏర్పాటు చేసేందుకు అవసరమైన భవనాల పరిశీలనకు రావాలంటూ ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్‌కు సీఎం లేఖ రాశారు. ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఈ లేఖను జస్టిస్ రమేష్ రంగనాథన్‌కు ఇంటికెళ్లి అందజేశారు. అమరావతిలో రెండు, మూడు భవనాలను చూశామని, వాటిని పరిశీలించి ఒకదాన్ని ఎంపిక చేయాలని ఆ లేఖలో చంద్రబాబు కోరారు. అలాగే భవనాల పరిశీలనకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెలలోనే ఆ భవనాల పరిశీలన, ఎంపిక పూర్తయ్యి...అవసరమైన మార్పులను సూచిస్తే వాటిని రెండు నెలల్లో పూర్తిచేస్తామని తెలిపారు. ఉమ్మడి హైకోర్టు విభజన ప్రక్రియనూ పూర్తిచేసి జూన్ 2వ తేదీకల్లా ఏపీ హైకోర్టు అమరావతి నుంచి పని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది.

కాపీ కొట్టినా చర్యలేవీ?

- మాస్ కాపీయింగ్‌ను నిరోధించాల్సిందే : హైకోర్టు

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు పాడవుతుందన్న సానుభూతితో పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. కాపీయింగ్‌ను ప్రోత్సహించే ఉపాధ్యాయులు, కాపీయింగ్‌కు పాల్పడే విద్యార్థులపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. ఒకరిద్దరిపై కాకుండా 100 మందిపై చర్యలు తీసుకుంటే మాస్ కాపీయింగ్ దానంతట అదే తగ్గు ముఖం పడుతుందని తేల్చి చెప్పింది. మాస్ కాపీయింగ్ నిరోధానికి గట్టి చర్యలు తీసుకోకపోతే విద్యాప్రమాణాలు దిగజారిపోతాయని అభిప్రాయపడింది. కాపీయింగ్‌ను ప్రోత్సహించే ఉపాధ్యాయులను దేవుళ్లుగానూ.. ప్రోత్సహించని వారిని భూతాలుగాను విద్యార్థులు భావిస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించింది. పబ్లిక్ పరీక్షల్లో కాపీయింగ్‌కు అందరూ బాధ్యులేనన్న న్యాయస్థానం.. మనలో ఎంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు తక్కువ మార్కులు వచ్చినా ఫర్వాలేదు, నిజాయతీగా ఉండాలని కోరుకుంటున్నారని ప్రశ్నించింది. తల్లిదండ్రులు మార్కుల కోసం ఒత్తిడి చేయడం వల్లే విద్యార్థులు తప్పుదోవ పడుతున్నారంది. ఈ మేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌ల ధర్మాసనం మంగళవారం ఆదేశాలు జారీచేసింది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నిరోధానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జి.శ్రీనివాసులు దాఖలు చేసిన వ్యాజ్యం మరోసారి విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిల్ వేసి రెండేళ్లు కావస్తున్నా చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని తెలిపారు. ఈ వాదనతో ఒకింత ఏకీభవించిన ధర్మాసనం.. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయమని కోర్టులు ఎలా ఆదేశిస్తాయని ప్రశ్నించింది. కానీ, ఏపీలో ఒకటి, తెలంగాణలో నాలుగు మాస్ కాపీయిగ్ కేసులే నమోదయ్యాయంటే ఎలాగని ప్రశ్నించింది. మాస్ కాపీయింగ్ నిరోధానికి గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ధర్మాసనం.. తదుపరి విచారణను సంక్రాంతి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.

మద్యం మత్తులో ఉన్మాదం

- చిన్నారికి ఎలుకల మందు పట్టించిన తండ్రి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి నవ్యశ్రీ

చింతలపాలెం, జనవరి 2: మద్యం మత్తులో 13నెలల చిన్నారికి పాలల్లో ఎలుకల మందు కలిపి పట్టించాడు ఓ తండ్రి. ఈ ఘటనపై నిలదీసిన అత్తపై బ్లేడుతో దాడి చేసి అనంతరం ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం తమ్మవరంలో మంగళవారం చోటు చేసుకుంది. గరిడేపల్లి మండలం గానుగుబండకు చెందిన చిల్లా నర్సింహారావుకు తమ్మవరానికి చెందిన అమిరే లావణ్యతో మూడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి 13నెలల పాప నవ్యశ్రీ ఉంది. మద్యానికి బానిసైన నర్సింహారావు వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో నిత్యం భార్యతో గొడవ పడుతుండేవాడు. వారం క్రితం పెద్ద గొడవ కావడంతో లావణ్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో అతిగా మద్యం సేవించిన నర్సింహారావు.. మంగళవారం అత్తగారింటికి వెళ్లాడు. తన వెంట తెచ్చుకున్న ఎలుకల మందును పాపకు పట్టించే పాలల్లో కలిపి తాగించాడు. ఇది గమనించిన భార్య, అత్త పాపను స్థానిక ఆస్పత్రికి తరలించరు. అనంతరం అక్కడి నుంచి ఇంటికి వచ్చిన అత్త.. నర్సింహారావును నిలదీయడంతో ఆమెపై బ్లేడుతో దాడి చేశాడు. అనంతరం తాను ఎలుకల మందు తాగాడు. కాగా, రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న లక్ష్మీని స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుణ్ని హుజుర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.



తానే కాడెద్దుగా మారి..

నేలను దుక్కి దున్ని చదును చేస్తేనే వరినాటు వేయడం సాధ్యమవుతుంది. దుక్కి దున్నిన తర్వాత చదును చేయాలంటే గొర్రు కొట్టాలి. ఇందుకు కాడెద్దులు కచ్చితంగా అవసరం. కానీ కాడెద్దులు లేని ఓ రైతు తన భుజాన కాడిమాను పెట్టుకొని గొర్రుకొట్టగా, వెనుక నుంచి తన సోదరుడు గొర్రును ముందుకు తోస్తూ వరినాటు కోసం పొలాన్ని చదును చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫరూక్‌నగర్ పరిధిలోని కంసన్‌పల్లిలో ఈ దృశ్యం 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కింది.

- ఆంధ్రజ్యోతి, మహబూబ్‌నగర్

కన్నపేగును కడతేర్చిన తల్లి

- మద్యానికి బానిసై సైకోలా కొడుకు
- చంపుతానని బెదిరింపులు, అసభ్య ప్రవర్తన
- ఓపిక నశించి రోకలితో మోది హత్య

మంథని, జనవరి 2: చెట్టంత కొడుకు మద్యానికి బానిసవడంతో ఆ తల్లి తల్లడిల్లింది. చెడు సోపతి వద్దు, తాగుడు మానుకో అని బిడ్డా అని ఎన్నోసార్లు చెప్పింది! వ్యసనాలకు దూరం కాకపోగా.. తల్లినే నిత్యం వేధింపులకు గురిచేశాడా కుమారుడు. ఓపిక నశించిన ఆ తల్లి చివరికి కన్నకొడుకును రోకలి బండతో మోది హత్య చేసింది. పెద్దపల్లి జిల్లా మంథనిలో మంగళవారం ఈ ఘటన జరిగింది. ఈర్నాల రేణుక స్థానిక ఎరుకలగూడెంలోని పోస్టాఫీస్ సమీపంలో నివాసం ఉంటోంది. ఆమెకు ఇద్దరు కొడుకులు. భర్త రెండేళ్ల క్రితం చనిపోయాడు. కూలీ పనికి వెళితే తప్ప ఆమెకు పూట గడవని స్థితి. చిన్న కొడుకు దినేశ్ (26) కొన్నేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. అడిగినంత డబ్బు ఇవ్వాలని, లేదంటే చంపుతానంటూ సైకోలా ప్రవర్తిస్తూ తల్లిని వేధింపులకు గురిచేస్తున్నాడు. ఏడాది క్రితం ఎర్రగడ్డ ఆస్పత్రిలో అతడికి చికిత్స కూడా చేయించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి దినేశ్ ఘర్షణకు దిగి, తల్లి రేణుక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె ఆగ్రహంతో రోకలి బండతో తలపై గట్టిగా కొట్టడంతో దినేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. మృతుడి అన్న హరీశ్ ఫిర్యాదు మేరకు రేణుకపై కేసు నమోదు చేసినట్లు సీఐ నటేశ్ గౌడ్ తెలిపారు.

కన్నతల్లినే చంపేశాడు

- తాగుడుకు డబ్బులివ్వలేదని చిత్తూరు జిల్లాలో దారుణం



నిందితుడు సుబ్రహ్మణ్యం

వి.కోట, జనవరి 2: మద్యానికి బానిసైన కొడుకు కన్నతల్లినే కడతేర్చాడు. తాగేందుకు డబ్బులివ్వలేదనే ఆగ్రహంతో దుప్పటితో ఉరివేసి హత్యచేశాడు. ఈ దారుణం చిత్తూరు జిల్లా వి.కోట మండలం శివునికుప్పం కాలనీలో చోటుచేసుకుంది. కాలనీలో నివాసం ఉంటున్న బాలెమ్మ(48), రామకృష్ణప్ప గౌడ్ దంపతులు. వీరికి సుబ్రహ్మణ్యం కొడుకు. మంగళవారం బాలెమ్మ ఎంతసేపటికీ లేవకపోవడంతో ఆమె మనవరాలు భార్గవి పక్కింటి వారికి చెప్పింది. దీంతో హత్య విషయం వెలుగు చూసింది. తాగి వచ్చిన మామ (సుబ్రహ్మణ్యం) రాత్రి అవ్వతో డబ్బులివ్వమని గొడవపడ్డాడని, తాను భయంతో పక్కింట్లోకి వెళ్లానని భార్గవి చెప్పింది. దీంతో గ్రామస్థులు. సమీపంలోని మద్యం దుకాణం వద్ద ఉన్న సుబ్రహ్మణ్యాన్ని ఇంటి వద్దకు తీసుకొచ్చి దేహశుద్ధి చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని హత్య విషయమై ఆరా తీశారు. గొంతుకు దుప్పటితో ఉరి వేయడంతో ఆమె మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. బాలెమ్మ భర్త రామకృష్ణప్ప గౌడ్ ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, సుబ్రహ్మణ్యం గతంలో వావివరసలు మరిచి తల్లిని, చెల్లిని కోరిక తీర్చాలని వేధించేవాడని గ్రామస్థులు చెప్పారు.



దందా కింగ్ దళారీనే!

కొత్త పాలసీతో సామాన్యుడి ప్రయోజనం శూన్యం.. ఆన్‌లైన్‌లో బుక్ చేయాలంటే లారీ నంబర్ కావాలి

» చేసేది లేక మళ్లీ దళారీలనే ఆశ్రయిస్తున్న ప్రజలు

హైదరాబాద్, (ఆంధ్రజ్యోతి): ప్రజల మేలు కోసమేనంటూ సర్కారు కొత్తగా తెచ్చినిసుక విధానంలోనూ దళారీలే కింగ్ మేకర్లుగా మారారు! ఇప్పుడు అమలవుతున్న విధానంలో నేరుగా రీచ్‌ల నుంచి ఇసుక పొందే అవకాశం లేకపోవడమే ఇందుకు కారణం. దీంతో మార్కెట్ ధరలను మళ్లీ దళారులే నిర్ణయిస్తున్నారు. కొత్త పాలసీ వల్ల సర్కార్‌కు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతున్నా.. వినియోగదారుడి కోణంలో చూస్తే పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ఈ పాలసీ అమలుకు ముందున్న ధరలతో పోలిస్తే.. ప్రస్తుత ధరలే కొంత ఎక్కువగా ఉండడం గమనార్హం. పట్టణ ప్రాంతాల్లోని వ్యక్తిగత నిర్మాణ అవసరాలతో పాటు, కమర్షియల్ బిల్డింగ్‌ల కోసం ప్రభుత్వం ప్రధాన నదులపై కమర్షియల్ ఇసుక రీచ్‌లను ప్రారంభించింది. ఈ రీచ్‌లను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఎండీసీ) నిర్వహిస్తున్నది. ఇటు కృష్ణా, అటు గోదావరి నదులతో పాటు వాటి ఉపనదులపై కూడా ఈ ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారు. మహాదేవ్‌పూర్, కుంతలం, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, వనపర్తి, కొత్తగూడెం వంట పలు ప్రాంతాల్లో ప్రస్తుతం సుమారు 24 ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ రీచ్‌లో ప్రస్తుతం 2.89 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక నిల్వలు ఉన్నాయి. నదుల నంచి ఇసుకను తవ్వి తీసి, యార్డుల్లోకి రవాణ చేయడానికి వీలుగా టెండర్ల ద్వారా కాంట్రాక్టు ఏజెన్సీలను ఎంపిక చేశారు. ఇలా తవ్వి తీసిన ఇసుకను యార్డుల వద్ద విక్రయిస్తున్నారు. ఈ విక్రయ విధానంలో కూడా ఆన్‌లైన్ వ్యవస్థను అమలు పరుస్తున్నారు. ఏ రీచ్‌లో ఏ మేరకు ఇసుక లభ్యత ఉన్న విషయాన్ని ఎండీసీ వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నారు. తద్వారా తమకు దగ్గరలోని రీచ్‌ల నుంచి కావాల్సిన ఇసుకను ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే సామాన్యుడికి మాత్రం ఈ ఇసుక పొందే అవకాశం లేని పరిస్థితి నెలకొంది. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా మళ్లీ బ్రోకర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. దీనికి కారణం.. ఇసుకను బుక్ చేసుకోవాలంటే ఇసుకను రవాణా చేసే లారీ నంబరును ఎండీసీలో నమోదు చేసుకోవాలి. దీంతో సామాన్యులు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోలేకపోతున్నారు. బ్రోకర్లు మాత్రం ఈ లొసుగును బాగా వాడుకుంటున్నారు. ఖనిజాభివృద్ధి సంస్థ బుకింగ్ ఆప్షన్ ప్రారంభమైన వెంటనే వారే ఇసుకను బుక్ చేసుకుంటున్నారు. ఇందుకు కొందరు లారీ యజమానుల సాయం తీసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసిన ఇసుకను బ్రోకర్లు హైదరాబాద్ వంటి పట్టణాలకు తరలించి ధరలను పెంచి విక్రయిస్తున్నారు.

బయటకు రావాలంటేనే భయం

మా ఇంటి నుంచి బయటకు రావాలంటే భయం వేస్తుంది. ముఖ్యంగా రోడ్ పైకి రాలేకపోతున్నాం. రోడ్ పైకి వస్తే ఎప్పుడు ఏ లారీ వచ్చి ఢీకొంటుందోనని భయం వేస్తుంది. ఊర్లో ప్రతి ఒక్కరికీ ఇదే భయం పట్టుకుంది. పగలు, రాత్రి తేడా లేకుండా లారీలు వస్తూనే ఉంటాయి. దాంతో ఆడోళ్లు, చిన్న పిల్లలు, ముసలివారు సొంతంగా రోడ్ దాటలేని పరిస్థితి ఉంది.

–పోచయ్య, నేరెళ్ల గ్రామం.

జరిమానాలు ఇలా..

ఇసుక అక్రమ రవాణ చేస్తే విధించే రుసుములు (రూ.)

వాహనం	మొదటి సారి	రెండవ సారి	మూడోసారి
ట్రాక్టర్	5,000	15,000	స్వాధీనం
లారీ (10 టన్నుల వరకు)	25,000	50,000	స్వాధీనం
లారీ (10 టన్నులు మించి)	50,000	1,00,000	స్వాధీనం
యంత్రం	50,000	1,00,000	స్వాధీనం

కన్నెత్తి చూడరే?

సంచలనం సృష్టించిన 'ఆంధ్రజ్యోతి' కథనం

పట్టించుకోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారులు

భూపాలపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ దందాపై 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో మంగళవారం ప్రచురితమైన రైతు కంట్లో ఇసుక కథనం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సంచలనం సృష్టించింది. అధికారులు మాత్రం సదరు క్వారీల వైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ దందాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు మంత్రుల హస్తం ఉండటంతోనే అటువైపు వెళ్లాలంటేనే అధికారులు హడలిపోతున్నారనే ఆరోపణలున్నాయి. ఇందులో టీఎస్ఎండీసీ పాత్ర ఉన్నదనే ఆరోపణలూ ఉన్నాయి. జిల్లా ఇసుక కమిటీ చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ మురళి సైతం ఈ అక్రమ ఇసుక దందాను పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. మంగళవారం మే డారం జాతర సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ ఇసుక దందావైపు దృష్టి సారిస్తారని భావించినప్పటికీ అటువైపు కలెక్టర్ వెళ్లకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



కొడుముంజ ఇసుక రీచ్ బంద్

తాత్కాలికంగా క్వారీల నిలిపివేత.. 'ఆంధ్రజ్యోతి' కథనం ఎఫెక్ట్

సిరిసిల్ల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రైతు కంట్లో ఇసుక అంటూ.. ఇసుక అక్రమ తరలింపుపై 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనంతో అధికార యంత్రాంగం కదిలింది. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ మంగళవారం ఉదయమే.. మానేరు వాగులో కొడుముంజ వద్ద ఏర్పాటు చేసిన ఐదు రీచ్‌లను నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు. రీచ్‌ల వద్ద ఇసుక నింపిన లారీలను సీజ్ చేశారు. దాదాపు 30 లారీలు ఎలాంటి వే బిల్లులూ లేకుండానే ఇసుక నింపినట్టు గుర్తించారు. ఇసుక నింపే సమయంలో ప్రొక్లైన్ల వద్ద టీఎస్ఎండీసీ, ప్రాజెక్ట్ అధికారులు లేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్‌కు అదేశించారు. ఓవర్‌లోడ్‌తో కనిపించిన లారీల తాలూకా కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. అదే సందర్భంలో అక్కడికి వచ్చిన కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఓవర్‌లోడ్ ఇసుక తీసుకొని వెళ్లకుంటే తమకు గిట్టుబాటు కాదని కనీసం ఐదు టన్నులు అదనంగా తీసుకొని వెళ్లే విధంగా అనుమతులు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. కాగా.. అదే సమయంలో అక్కడకు చేరుకున్న కొడుముంజ సర్పంచ్ పెద్ది నవీన్.. తెల్లవార్లూ ఇసుక అక్రమంగా తరలిపోతోందని, అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ జరిగేంత వరకూ ఇసుక తరలింపు నిలిపివేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఇదీ నేపథ్యం..

మిడ్‌మానేరు ప్రాజెక్ట్‌లో 12 గ్రామాలు ముంపునకు గురవుతుండగా ఈ గ్రామాల గుండే వెళ్లే మానేరు వాగు, మూలవాగులో 2 కోట్ల 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను గుర్తించారు. ఇసుక తరలించడానికి సిరిసిల్ల జిల్లా కేంద్రం శివారులో కొడుముంజ వద్ద ఐదు ఇసుకరీచ్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని 9, 10 ,11, 12 ప్యాకేజీల పనుల్లో కాలువల కోసం, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు సిద్దిపేట, మెదక్, హైదరాబాద్ నగరాలకు సరఫరా చేస్తున్నారు. కొడుముంజ రీచ్‌లోని ఇసుకను ప్రైవేట్ అవసరాల కోసం వినియోగిస్తున్నారు. ఈ రీచ్‌ల్లో ప్రధానంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లకు తరలివెళ్లే ఇసుకలోనే అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని తేలింది. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు తరలివెళ్లే ఇసుకను ఓవర్‌లోడ్‌తో తీసుకొని వెళ్లి హైదరాబాద్‌లో అమ్ముకుంటున్నట్లుగా అధికారులు గుర్తించారు. లారీల ముందు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో బ్యానర్లు ఉండడంతో వీటి తనిఖీలకు అధికారుల నుంచి మినహాయింపు లభిస్తోంది. ప్రైవేటు అవసరాలకు వెళ్లే ఇసుకకు టీఎస్ఎండీసీ నుంచి వేబిల్లును పొంది రీచ్ వద్ద ఇసుకను తీసుకొని వెళ్తుంటారు. వీరు కూడా వాగు వద్ద ఉండే టీఎస్ఎండీసీ అధికారులతో కుమ్మక్కై లారీల్లో అదనంగా ఇసుక తరలించి హైదరాబాద్‌లో అమ్ముకుంటున్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన రీచ్‌ల ద్వారా ఇప్పటి వరకూ 31,51,485 క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించగా దాని ద్వారా రూ.16.89 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి లభించింది.

నిఘా పెట్టాం

» టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ వివరణ

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై గట్టి నిఘా పెట్టినట్టు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ) ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ మల్సూర్ చెప్పారు. ఇసుక అక్రమ రవాణపై 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం వచ్చిన రైతు కంట్లో ఇసుక కథనంపై స్పందిస్తూ ఆయన ఈమేరకు ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 11న మంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మైనింగ్, పోలీసులు, రవాణా అధికారులతో కలిసి ఇసుక అక్రమ రవాణ జరగకుండా చర్యల్ని తీసుకుంటున్నట్టు మల్సూర్ తెలిపారు. ఒకే వే బిల్లుపై ఒకే లారీ ఇసుక వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నట్టు వివరించారు.

మందకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

» కడియంను విమర్శించే అర్హత లేదు: టీఎమ్మార్పీఎస్ నేతలు

రాంనగర్/హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు తనవంతు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని విమర్శించే అర్హత మందకృష్ణకు లేదని తెలంగాణ ఎమ్మార్పీఎస్ నేతలు యాతాకుల భాస్కర్, వంగపల్లి శ్రీనివాస్, సుంకపాక దేవయ్య అన్నారు. కడియంను ద్రోహిగా అభివర్ణించిన మందకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మందకృష్ణ తన స్వార్థ ప్రయోజనాలకోసం వర్గీకరణకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. '24 ఏళ్లుగా ఉద్యమం జరుగుతున్నా.. ఎందుకు వర్గీకరణ సాధించలేకపోతున్నారు? దానికి కారకులెవరో మాదిగలకు తెలుసు. కడియం శ్రీహరి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేస్తున్న కాలం నుంచే ఎస్సీ వర్గీకరణకు తనవంతు కృషి చేస్తున్నారు. అప్పట్లో చంద్రబాబు, ఇప్పుడు కేసీఆర్‌లు వర్గీకరణకు మద్దతుగా కేంద్రానికి లేఖలు రాయడం వెనక కడియం చొరవ ఉంద'న్నారు. మందకృష్ణ ఉద్యమం పేరుతో ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరముందన్నారు. 'ఇటీవలి ట్యాంక్ బండ్ ఘటనలో మందకృష్ణతోపాటు 20 మంది అరెస్టయ్యారు. అయితే.. ఈ కేసులో ఏ1 అయిన మందకృష్ణ, ఏ2 అయిన మరో వ్యక్తి మాత్రమే బెయిల్ తీసుకుని, మిగతావారిని ఎందుకు పట్టించుకోలేద'ని ప్రశ్నించారు.

కేసీఆర్ అబద్ధాలకు కాలం చెల్లింది: ఉత్తమ్

» కేసీఆర్.. మూటల మనిషి : జైపాల్

» కాంగ్రెస్‌లో వందలాది మంది చేరిక




కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఉత్తమ్, వీహెచ్, షబ్బీర్, కుంతియా తదితరులు

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : కేసీఆర్ అబద్ధపు ప్రచారాలు, తప్పుడు మాటలకు కాలం చెల్లిపోయిందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడకు చెందిన టీఆర్ఎస్ జడ్పీటీసీ నారాయణమ్మ, హైదరాబాద్‌లోని యాకత్‌పురకు చెందిన మాజీ కార్పొరేటర్ బిలాల్ తమ అనుచరులు వందలాది మందితో కలిసి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్‌లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఉత్తమ్ వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా మొదలైందని, రానున్న ఎన్నికల్లో విజయం ఖాయమని పేర్కొన్నారు. కేసీఆర్ అబద్ధాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి కుంతియా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైనా టీఆర్ఎస్ కారణంగా తాము మోసపోయామని విద్యార్థులు, నిరుద్యోగులు భావిస్తున్నారన్నారు. టీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ, వైసీపీకి చెందిన చాలా మంది నేతలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, కేసీఆర్ మూటల మనిషి అని ఆరోపించారు.

సంస్థాగత బలోపేతంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. గాంధీభవన్‌లో తొలుత సీనియర్ నేతలు సమావేశమై పలు అంశాలను సమీక్షించారు. అనంతరం జరిగిన కార్యవర్గ సమావేశంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించినట్లు తెలిసింది. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ బూత్ కమిటీ నియామకాలు దాదాపుగా పూర్తి చేశామని, అక్కడక్కడ మిగిలిన వాటినీ పూర్తి చేసేందుకు విస్తృత స్థాయిలో సమీక్ష నిర్వహించామని తెలిపారు. బూత్ స్థాయిలో కోఆర్డినేటర్లను నియామకాలను దాదాపుగా పూర్తి చేశామన్నారు. సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఓటర్ లిస్టు సవరణలపై దృష్టి సారించాలని జిల్లాల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు సూచించామన్నారు. కార్యక్రమాల్లో భట్టి విక్రమార్క, జానారెడ్డి, షబ్బీర్ అలీ, వి.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, బలరాం నాయక్, పొన్నాల లక్ష్మయ్య, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

విదేశాంగ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే



న్యూఢిల్లీ, జనవరి 3: విదేశాంగ శాఖ కార్యదర్శిగా 1981 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన విజయ్ కేశవ్ గోఖలేను కేంద్రం నియమించింది. ప్రస్తుతం ఆ స్థానంలో కొనసాగుతున్న జైశంకర్ పదవీకాలం జనవరి 28న ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న విజయ్ కేశవ్ గోఖలేను ఆయన స్థానంలో నియమించాలని కేంద్రం నిర్ణయించింది.

స్థాయీ సంఘానికి మెడికల్ బిల్లు

న్యూఢిల్లీ, అమరావతి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): వివాదాస్పద జాతీయ వైద్య కమిషన్ బిల్లును లోక్‌సభ స్థాయీ సంఘానికి అప్పగించింది. బడ్జెట్ సమావేశాలలోపు నివేదిక సమర్పించాలని స్పీకర్ ఆదేశించారు. అటు, ఈ బిల్లుకు వ్యతిరేకంగా 12 గంటలపాటు దేశవ్యాప్తంగా సమ్మెకు ది గిన వైద్యులు ఆందోళన విరమించారు. తమ అభ్యంతరాలకు స్థాయీ సం ఘంలో న్యాయం జరుగుతుందని ఐఎంఏ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ నైట్ ఫ్రీకాల్స్‌కు కోత

విజయవాడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్లకు ఇప్పుడు అమలు చేస్తున్న నైట్ ఫ్రీ కాల్స్ సమయాన్ని కుదించింది. ఈ నెల ఒకటో తేదీ రాత్రి నుంచి కుదించిన సమయాలు అమలులోకి వచ్చాయని బీఎస్ఎన్ఎల్ సీజీఎం కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. దేశం పరిధిలో ఏ నెట్‌వర్క్‌కయినా ఉచితంగా కాల్స్ చేసుకునే సదుపాయాన్ని రాత్రి10.30 నుంచి ఉదయం6 గంటల వరకే పరిమితం చేసింది.

రక్తదాతలకు వేతనంతో కూడిన సెలవు

న్యూఢిల్లీ, జనవరి 2: రక్తదానం చేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయనున్నట్లు సిబ్బంది, వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గుర్తింపు ఉన్న బ్లడ్ బ్యాంకులో రక్తం లేదా రక్తకణాలు, ప్లేట్‌లెట్లు, ప్లాస్మా దానం చేస్తే సెలవు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసినట్లు తగిన ఆధారాలు చూపి ఏడాదిలో 4 సార్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మందకృష్ణ దీక్ష భగ్నం.. అరెస్టు

» పోలీస్‌స్టేషన్‌లో దీక్ష కొనసాగింపు

హైదరాబాద్/బౌద్ధనగర్/చంపాపేట్ జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన 48 గంటల దీక్షను పోలీసులు భగ్నం చేశారు. పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో దీక్ష చేస్తున్న మందకృష్ణను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి నుంచి ఆయనను కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీస్‌స్టేషన్‌లో కూడా మందకృష్ణ దీక్షను కొనసాగిస్తున్నారు. అంతకుముందు దీక్ష ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి ఈ నెల 4వ తేదీ వరకు గడువిస్తున్నామని, ఆలోగా స్పందించకపోతే 5న ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 5లోపు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా మంగళవారం ఉదయం తన దీక్షకు అనుమతి కోరుతూ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌తో మందకృష్ణ సమావేశమయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై కేసులు నమోదు కాలేదా? అని ప్రశ్నించారు. కాగా, మందకృష్ణను నిర్బంధించడం అర్థరహితమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు.

కేంద్ర పథకాలు తమవేనంటున్న కేసీఆర్

» బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాస్ విజయవర్గీయ

సిద్దిపేట అర్బన్, జనవరి 2 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సీఎం కేసీఆర్ తమ అభివృద్ధిగా చెప్పుకుంటున్నారని బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాస్ విజయ వర్గీయ ఆరోపించారు. సిద్దిపేట శివారులోని పొన్నాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిపారు. తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతమై అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

గనిలో ముసలితనం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వర్తిస్తున్నారు. అయితే బొగ్గుబావుల్లో కాలుష్యం కార్మికవర్గాన్ని కబళిస్తోంది. ప్రతికూల పరిస్థితులు, కాలుష్యం కారణంగా కార్మికులు రోగాల పాలవుతున్నారు. గనుల్లో అధిక వేడి, గాలి ఆడకపోవడం పెద్ద సమస్య. ప్రతి పనిస్థలంలో 4.5 నుంచి 5 మీటర్ల వరకు కనీసం 283 క్యూబిక్ మీటర్ల గాలి అందించాల్సి ఉండగా, 150 నుంచి 180 క్యూబిక్ మీటర్ల గాలి మాత్రమే అందుతున్న దాఖలాలున్నాయి. దీంతో బొగ్గుబావుల్లో పనిచేస్తున్న కార్మికుల్లో హైపర్‌టెన్షన్ (హైబీపీ) కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. దాదాపు సగం మంది కార్మికులకు హైబీపీ ఉంటోంది. మానసిక, శారీరక ఇబ్బందుల వల్ల దాదాపు 20 శాతం కార్మికులకు షుగర్ కూడా వస్తోంది. వంశ పారంపర్యంగానూ కొంతమందికి ఈ వ్యాధి సోకుతోంది. హైబీపీ కారణంగా వీరికి భవిష్యత్తులో గుండె జబ్బులు కూడా వచ్చే ప్రమాదముంది. విధి నిర్వహణలో గుండె ఆగి మరణిస్తున్న కార్మికుల సంఖ్య కూడా పెరిగిపోతోంది. దేశవ్యాప్తంగా లక్షా 75 వేల మంది వరకు వివిధ వ్యాధులతో బాధపడుతున్నట్లు ఇటీవల దేశంలోని 11 రాష్ట్రాలలో ఉన్న బొగ్గు సంస్థల ఆస్పత్రుల రిపోర్టును బట్టి స్పష్టమవుతోంది. ఇక సింగరేణి కాలరీస్‌లో 30 వేల మంది వరకు కార్మికులు రోగాల బారిన పడ్డ దాఖలాలున్నాయి. రెండు దశాబ్దాల క్రితం కార్మికులకు రొట్టె, గుడ్డు, బెల్లం ఇచ్చేవారు. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఇక ప్రతి గనికీ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. ఫలితంగా ఎంతో మంది కార్మికులు అనారోగ్యంతో నరక యాతన అనుభవిస్తున్నారు. వారి పరిస్థితిపై కొన్ని వాస్తవాలను ఆంధ్రజ్యోతి సేకరించింది. గత మూడేళ్లలో 3వేల మందికి అనారోగ్యం ఉందని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోగా, అందులో 500 మంది తీవ్ర అనారోగ్యంతో విధులు కూడా నిర్వర్తించకుండా జీతాల్లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం సింగరేణిలో 46 నుంచి 59 ఏళ్లలోపు వయసున్న కార్మికులు 65 శాతం ఉన్నారు. రోగాల బారిన పడుతున్నవారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది.

వయసు మీరిన కార్మికుల సంఖ్య

(46 నుంచి 59 ఏళ్ల వయసు)

సంవత్సరం	వయసు మీరిన కార్మికుల శాతం
2011	74
2012	74
2013	73
2017	65

పడిపోతున్న కార్మికుల సంఖ్య

సింగరేణిలో 1989లో లక్షా 16వేలు ఉన్న బొగ్గుగని కార్మికుల సంఖ్య ఇప్పుడు 53 వేలకు పడిపోయింది. 26సార్లు గోల్డెన్ హ్యాండ్ షేక్ అమలు చేసి 16వేల మందికిపైగా కార్మికులను బయటికి పంపగా, అనారోగ్యంతో విధులకు గైర్హాజరు కావడంతో మరో 10 వేల మందిని డిస్మిస్ చేశారు. వీరిలో ఇప్పటికే కొందరు సహజ మరణం పొందగా, దుర్భరమైన జీవితాన్ని భరించలేక ఇంకొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. దాంతో వారి కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ఇక వేలాది మంది కూలిపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వారికి తిరిగి ఉద్యోగాలు ఇప్పిస్తామన్న నేతల హామీలు.. ఇప్పటికీ అమలు కాలేదు. మొత్తంగా అన్‌ఫిట్లు, పదవీ విరమణ, సహజ మరణాల ఫలితంగా కార్మికుల సంఖ్య ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి 52,686కు తగ్గిపోయింది. ఇక 2017లో సింగరేణి ఎన్నికలకు ముందు కారుణ్య నియామకాల పేరిట మెడికల్ అన్ వ్యాలిడేషన్ కింద కోర్టు ఆదేశాల పరిధిలో అర్హులకు ఉద్యోగాలు కల్పించాలని కూడా సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారు. ఇంకా ఆ ఆదేశాలు అమలుకాలేదు. ప్రతి ఏడాది 24 నుంచి 26 మందికి తగ్గకుండా కార్మికులు సహజ మరణాలకు గురవుతుండడం మరో ఆందోళనకర విషయం. వీటన్నింటినీ గుండె సంబంధిత మరణాలుగా గుర్తించారు. ఈ నేపథ్యంలో సింగరేణిలో వయసుమీరిన కార్మికులు పెరగడం, అనారోగ్యాల బారిన పడడం, ఉద్యోగుల సంఖ్య తగ్గడం వంటి అంశాలను ఇటు ప్రభుత్వం, అటు బొగ్గు సంస్థల యాజమాన్యాలు సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం, సింగరేణికి యువరక్తం ఎక్కించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఏటా రోగాల బారిన పడిన కార్మికుల సంఖ్య

సంవత్సరం	బీపీ	షుగర్	బీపీ+షుగర్	గుండె జబ్బులు
2010	10వేలు	2,500	2,500	-
2011	12,760	2,671	2,101	261
2012	13,756	2,938	2,408	461
2013-14	20,096	4,018	3,571	856
2017	30 వేల మందికి పైగా కార్మికులు రోగాల బారిన పడ్డారు			

సంక్రాంతి తర్వాత భారీ చేరికలు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గాంధీభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలో తాము చేసినా.. టీఆర్ఎస్ సర్వే చేయించినా ఫలితాలు కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉంటాయన్నారు. 2017లో తాము చేపట్టిన కార్యక్రమాలతో కాంగ్రెస్‌కు ఊపు వచ్చిందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ గెలుపు ఖాయమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌కు 70కి పైగా సీట్లు వస్తాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు విజయావకాశాలు మెరుగయ్యాయని, దక్షిణ తెలంగాణను కాంగ్రెస్ స్వీప్ చేస్తుందని, అందుకే సంక్రాంతి తర్వాత కొన్ని పెద్ద తలకాయలు వచ్చి చేరనున్నాయని అన్నారు. కాగా, జనవరి చివరివారంలో, ఫిబ్రవరిలోగానీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ రాష్ట్రానికి వస్తారని తెలిపారు. వరంగల్‌లో నిర్వహించే దళిత, గిరిజన, బీసీల ఆత్మగౌరవ సభలో ఆయన పాల్గొంటారని, పరిస్థితులను బట్టి మేడారంను సందర్శిస్తారని చెప్పారు. జనవరిలో రాలేకపోతే ఫిబ్రవరిలో వస్తారని ఉత్తమ్ తెలిపారు. ఏఐసీసీ పునర్వ్యవస్థీకరణ అనంతరం టీపీసీసీ ప్రక్షాళన చేపడతామని, పని చేసే వారికి తప్పకుండా పదవులు లభిస్తాయని అన్నారు.

దేశంలో విద్యుత్ సర్‌ప్లస్‌కు కేసీఆరే కారణమా?

దేశంలోని 26 రాష్ట్రాల్లో విద్యుత్ సర్‌ప్లస్ ఉందని, దీనంతటికీ కేసీఆరే కారణమా? అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సర్‌ప్లస్‌కూ తానే కారణమని చెప్పుకొంటారా అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. వాస్తవానికి యూపీఏ హయాంలో చేపట్టిన పలు చర్యల వల్ల దేశంలో విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. తమ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులకు స్విచ్ ఆన్ చేసి గొప్పగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. 24 గంటల విద్యుత్తుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయనకు అవగాహన ఉండి ఉండదన్నారు.

అభినందించడమూ నేర్పాలి...

పేరెంటింగ్



పిల్లల చదువు విషయంలో ర్యాంకులకే ప్రాధాన్యం ఇస్తున్నారు చాలామంది తల్లిదండ్రులు. దాంతో తనకు ఫస్ట్ ర్యాంకు వస్తే సంతోషం. మరెవరికి వచ్చినా వారు అసూయా ద్వేషాలతో రగిలిపోతారు. ఫస్ట్ ర్యాంకు కోరుకోవడం కూడా క్లాస్‌లో అని కాదు స్కూలు ఫస్ట్, డిస్ట్రిక్ ఫస్ట్, స్టేట్ ఫస్ట్ అలా వెళుతూనే ఉంటాయి వారి కోరికలు. ఈ కోరికలతో తల్లిదండ్రులు పిల్లల మీద విపరీతమైన ఒత్తిడి పెంచేస్తారు. దాంతో ఎదుటి వాడి విజయాన్ని ఓర్వలేనితనం మాత్రం పిల్లల్లో విపరీతంగా పెరిగిపోతుంది. ఈ కారణం వల్ల అవతలి వాడు ర్యాంకు సాధించినప్పుడు అభినందించలేని కుసంస్కారం మొదలవుతుంది. అభినందించకపోగా అతడు ఆ ర్యాంకును అడ్డదారిలో సాధించినట్లు కొన్ని అభియోగాలు కూడా మోపడానికి సిద్ధమవుతారు. అందుకే పిల్లలకు ఇంత పర్సంటేజ్ మార్కులు సాధించమని చెప్పాలే గానీ, ఫస్ట్ ర్యాంకు అంటూ వాళ్లల్లో పసితనంలోనే అసూయా ద్వేషాలకు బీజం వేయకూడదు. ఆ అసూయే లేకపోతే తన తోటి వారిలో ఎవరు ఏ విజయాన్ని సాధించినా అభినందించే సహృదయం పిల్లలకు అబ్బుతుంది. స్కూలు రోజుల్లోనే మొదలైన ఈ సంస్కారం, తన వ్యక్తిత్వంలో భాగమై జీవితకాలమంతా అతని వెన్నంటి నడుస్తుంది.

తెలుగు చదవడం, రాయడం రాని కొత్త తరం తెలుగువాళ్లు పెరిగిపోతున్నారు. తెలుగు పుస్తకాలు చదవాలనిపించినా, చదవాల్సివచ్చినా దిక్కుతోచని స్థితి! అలాంటివారి కోసం సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చారు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి తులసీరామ్ కొండూరి. మొదటి నుంచి తెలుగు భాష అంటే ఆయనకు ప్రాణం. సాహిత్యపు పరిమళాల్ని ఆస్వాదించి ఆనందించడం అభిరుచి. జిల్లా విద్యాశాఖధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసినా, ఆయనలోని భాషాభిమాని విశ్రాంతి తీసుకోలేదు. తెలుగు రాని తెలుగు పిల్లల కోసం తన వంతు కృషి చేయాలనుకున్నారు. సౌండ్‌క్లౌడ్, రేడియో ఛానల్, యాప్‌ల ద్వారా తెలుగు భాషకు 'దాసుభాషితం' రూపంలో ఆయన చేస్తున్న వినూత్న సేవ ఇది. సంగీతం, సాహిత్యం కలబోతగా ప్రారంభమైన ఈ 'దాసుభాషితం' గురించి తులసీరామ్ మాటల్లోనే!

కొత్త తరానికి సుభాషితం

వినూత్నం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖాధికారిగా పని చేసి 2004లో రిటైర్ అయ్యాను. బాగా పుస్తకాలు చదువుతా. అందులోనూ తెలుగు సాహిత్యమంటే ఎంతో ప్రేమ. తరిగిపోతున్న తెలుగును కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలన్న లక్ష్యమే నన్ను దాసుభాషితం వైపు అడుగులు వేసేలా చేసింది. ఇక, రిటైర్ అయ్యాక భారతదేశంలో పలు చోట్ల పర్యటించాను. ఈ యాత్రల అనుభవాలన్నిటికీ అక్షర రూపం ఇచ్చాను. అదే 'భారతదేశ తీర్థ విహారయాత్రలు'.

2010లో....

మాజీ ఐఏఎస్ అధికారి పీవీఆర్కే ప్రసాద్ పుస్తకం 'అసలేం జరిగిందంటే' అనే పుస్తకం చదివి మా అబ్బాయి కిరణ్‌కు చదవమని ఇచ్చా. చెన్నైలో అతనో ఐటీ ఉద్యోగి. ఆ పుస్తకం చదివి 'ఇది మా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు బాగా ఉపయోగపడుతుంది. కానీ మా ఆఫీసులో చాలా మందికి తెలుగు చదవడం రాదు కదా!" అని నిట్టూర్చాడు. అప్పుడే అతను మళ్లీ "ఇది ఆడియో బుక్‌గా చేస్తే బాగుంటుందేమో" అని సలహా కూడా ఇచ్చాడు. అప్పటి నుంచి దీని గురించి ఆలోచనలు మొదలయ్యాయి. మరి తెలుగు చదివేవాళ్లు ఎంత మంది? వర్కవుట్ అవుతుందా? లేదా? అనే సందేహం కూడా కలిగింది.



ప్రపంచ తెలుగు మహాసభల్లో..

ఔత్సాహికులకు అవకాశం

కేవలం ఇవి వినడానికే పరిమితం కాకుండా ఇందులో పాల్గొనే కొత్తవారికి అవకాశమివ్వడానికి 'దాసుభాషితం' టీమ్ రెడీగా ఉంది. అది రేడియో కార్యక్రమాలు కావచ్చు, పుస్తకాలను ఆడియో రూపంలోకి మార్చడం కావచ్చు. ఇలా దేనికైనా ఎవరైనా ముందుకొస్తే చాలు. అందుకు కావాల్సిన తర్ఫీదు కూడా ఇస్తారు. భవిష్యత్తులో హాస్యనాటికలు కూడా ఆడియో రూపంగా ప్రదర్శించాలనుకుంటున్నారు.

(9599930393కి మిస్డ్ కాల్ ఇస్తే చాలు... ఎక్కడికెళ్లినా మీకు నచ్చిన పుస్తకం వినొచ్చు)

దాసుభాషితం రేడియో ఛానల్ కోసం..
https://www.dasubhashtam.com/telugu/teluguonlineradio

అందుకే 'సౌండ్‌క్లౌడ్'!

యూట్యూబ్‌లో వీడియోలు ఉంటాయి. కానీ సౌండ్‌క్లౌడ్‌లో ఉండేది కేవలం ఆడియో మాత్రమే. చాలా మంది ఔత్సాహికులు ఇందులో తమ మ్యూజిక్ ఆల్బమ్స్‌ను అప్‌లోడ్ చేస్తూంటారు. తొలి ప్రయత్నంగా పుస్తకాలను ఆడియో రూపంలోకి మార్చి సౌండ్‌క్లౌడ్‌లో అప్‌లోడ్ చేశాం. పీవీఆర్కే ప్రసాద్ అనుమతితో ఆయన రాసిన 'అసలేం జరిగిందంటే' పుస్తకానికి గొంతునిచ్చా. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఇదే పని. వరుసగా ఆయన రచనలను ఆడియోలోకి మార్చాను. ఆ తర్వాత మరెంతో మంది రచనలకు గొంతునిచ్చాను. క్రమంగా సౌండ్‌క్లౌడ్‌కు మంచి స్పందన రావడం మొదలైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది తెలుగుభాషాభిమానులు ఫోన్లు చేసి అభినందించారు కూడా. అయితే సాంకేతికపరంగా 'సౌండ్‌క్లౌడ్'లో చిన్న ఇబ్బంది ఉంది. ఒకటి లేక రెండు ఆడియోలు అప్‌లోడ్ చేస్తే ఫర్లేదు. కానీ ఒకేసారి ఎక్కువ ఆడియో క్లిప్స్ అప్‌లోడ్ చేస్తే పాత ఆడియో క్లిప్స్ కనిపించేవి కావు. వెతుక్కోవడం కష్టమవుతుంది. ఈ విషయంలో సబ్‌స్క్రైబర్స్ కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు కూడా. అయినా సరే ఈ సౌండ్‌క్లౌడ్‌కు ఏ మాత్రం ఆదరణ తగ్గలేదు. దాంతో 'సౌండ్‌క్లౌడ్'కు ప్రత్యామ్నాయ దిశగా అడుగులు వేశాం.



ఇంటర్నెట్ రేడియోలో కూడా!

ప్రపంచవ్యాప్తంగా తెలుగువారిని పలకరించడానికి అప్పుడు మేం ఎంచుకున్న మార్గం ఇంటర్నెట్ రేడియోఛానల్. ఆడియో బుక్స్, ఇంటర్వ్యూలు, సినీ విశ్లేషణలు, సంగీత కార్యక్రమాలు ఇలా 24 గంటలూ ఛానెల్‌లో ప్రసారమవుతూనే ఉంటాయి. ఇందులో సంగీతం, పద్యసాహిత్యం, నవలలు, కథలు, ఆధ్యాత్మికం.. వంటి విభాగాలు ఉంటాయి. వీటిని చాప్టర్ల వారీగా ప్రతి అరగంటకొకసారి ప్రసారమవుతాయి. ఇప్పటివరకూ అయితే లక్ష మందికి పైగా శ్రోతలను మా ఛానల్ అలరిస్తోంది. ఒక్కో పుస్తకాన్ని ఆడియోరూపంలోకి మార్చడానికి కొన్ని సార్లు వారం రోజుల సమయం కూడా పడుతోంది. అయితే త్వరగానే పుస్తకాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నా. అందరికీ అర్థమయ్యేలా సరళమైన సాహిత్యాన్నే ఎంచుకుంటాం. ఇంకా ఎన్నో మంచి పుస్తకాలను ఆడియో రూపంలో తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం.

యాప్ కూడా!

ఇంటర్నెట్ రేడియో ఛానల్‌ను మించి ఇంకా అందరికీ చేరువకావాలని అనుకున్నాం. స్మార్ట్‌ఫోన్‌తో అరచేతిలోనే ప్రపంచాన్ని చుట్టేసే యుగమిది. తెలుగు భాషను మరింతగా చేరువ చేయాలనే కోరికతో 'దాసుభాషితం' యాప్‌ను రూపొందించాం. 'దాసుభాషితం' యాప్‌కు మంచి స్పందన వస్తోంది. ఇంటర్నెట్ రేడియోఛానల్ వినేవాళ్లందరూ ఈ యాప్‌ను అక్కున చేర్చుకున్నారు. గత ఏడాది అక్టోబర్‌లోనే 'దాసుభాషితం' యాప్‌ను మార్కెట్లోకి వదిలాం. ఈ మూడు నెలల్లో వెయ్యికి పైగా డౌన్‌లోడ్లు అయ్యాయి. అతి తక్కువ కాలంలోనే 'ప్లే స్టోర్'లో మా యాప్‌కు మంచి ప్రశంసలు కూడా దక్కాయి. 4.8 రేటింగ్ కూడా వచ్చింది. మ్యాగజైన్ తరహాలో వివిధ విభాగాలన్నీ కలిపి ఓ సంచికగా అందిస్తున్నాం. వీటి సంఖ్య ఇప్పుడు 80కు చేరింది. అలాగే 40కి పైగా పుస్తకాలు 'దాసుభాషితం' ద్వారా అంతర్జాలంలో అందుబాటులో ఉన్నాయి. దీన్ని మరింత విస్తరించే పనిలో ఉన్నా. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు, ఇప్పుడు విజయవాడలో జరుగుతోన్న తాజా పుస్తక మహోత్సవంలో ప్రత్యేకంగా స్టాల్ పెట్టి, కొత్త తరం దృష్టికి తీసుకొస్తున్నాం.

● **బి. శశాంక్**

సిజ్లింగ్ 70





ఇద్దరూ ఇద్దరే!

హేమమాలిని, శోభాడే... ఇద్దరూ ఇద్దరే. ఒకరు బాలీవుడ్ డ్రీమ్‌గర్ల్ అయితే, మరొకరు జగమెరిగిన రచయిత్రి, కాలమిస్ట్. గమ్మత్తేమిటంటే వయసుతో పాటు చాలా విషయాల్లో వారిద్దరికీ పోలిక ఉంది. పైగా మంచి ఫ్రెండ్స్ కూడా. ఇద్దరూ 69 ఏళ్లు పూర్తి చేసుకుని త్వరలోనే 70ల్లోకి అడుగిడుతున్నారు. అయినప్పటికీ 'గ్లామరస్'గానే కనిపించడం వారి స్పెషాలిటీ. శోభాడే రచన '70 అండ్ టు హెల్ వితిట్', హేమమాలిని బయోగ్రఫీ 'బియాండ్ ది డ్రీమ్‌గర్ల్' ఇటీవలే విడుదలయ్యాయి. ఈ సందర్భంగా 'గ్లామర్ సీక్రెట్'తో పాటు ఇతర విషయాలను వెల్లడించారు. ఆ విశేషాలు వారి మాటల్లోనే...

ఇప్పుడే రెక్కలొచ్చాయి..

-శోభాడే

'సెక్సీ ఎట్ 60' అంటారుగానీ 'సిజ్లింగ్ ఎట్ 70' అనాలి. ఎవరికైనా 70లోకి వచ్చిన తర్వాతే తామేంటో తెలుస్తుంది. నిజానికి ఇప్పుడే నాకు కొత్త అవకాశాలు అందిపుచ్చుకునేందుకు, కొత్త సాహసాలు చేసేందుకు రెక్కలు వచ్చిన ఫీలింగ్ కలుగుతోంది. ఈ వయసులో న్యూక్లియర్ సైంటిస్ట్‌ను కావాలంటే కాలేనేమో కానీ సృజనాత్మకంగా చేసేందుకు ఎన్నో పనులున్నాయి. బంగీ జంప్ కూడా చేసే ఉత్సాహం ఉంది.

* * *

ఈ వయసులో కూడా నేను నా పిల్లలకు సంబంధించిన అన్ని విషయాల్లో కలుగజేసుకుంటున్నానని కంప్లయింట్ చేస్తుంటారు. కానీ 'మీరే ఏదో ఒక రోజు నాకు థాంక్స్ చెబుతార'ని అంటుంటాను. ఎందుకంటే నేను నా పిల్లల జీవితాల్లో కలుగజేసుకుంటానుగానీ... వారి కూతుళ్లు, కొడుకుల విషయంలో కుదరదు కదా.

* * *

జీవితం స్టీరియోటైప్‌లా ఉండకూడదు. కాలాన్నిబట్టి మనమూ మారుతుండాలి. స్విమ్మింగ్ నాలో కొత్త ఉత్సాహాన్ని తీసుకొస్తుంది. 70 ఏళ్ల వయసులో ఎవరైనా సరే తమకు ఏది నచ్చుతుందో అదే చేయాలి. 45 ఏళ్లగా నేను రాస్తూనే ఉన్నాను. ఇంకా రాయాలనుకుంటున్నా.

చిన్న చిన్న అనుభూతులే...

- హేమమాలిని


నేను వయసులో ఉన్నప్పుడు నా పేరెంట్స్ జ్యోతిష్యులను కలిసిన ప్రతిసారీ నేను చాలా ఏళ్లు బతుకుతానని చెప్పేవారు. ' ఒకవేళ నేను 80 ఏళ్లు బతికితే అప్పుడు ముడతలు పడ్డ, వణికే శరీరంతో ఉంటానేమో అనే భయం నైట్‌మేర్‌లా వేధించేది. అందుకే ఇంత వయసు వచ్చినా అందం, ఆరోగ్యం విషయంలో ఏమాత్రం తగ్గను.

* * *

నా మనవడు డెరీన్‌కు పెయింటింగ్ అంటే ఇష్టం. అతడు నా గదికి వచ్చి మొత్తం పెయింటింగ్ చేశాడు. తన శరీరమంతా పెయింట్‌తో నిండిపోయింది. నేను వాడి పక్కన కూర్చుని కథలు చెబుతుంటే నిద్రపోతాడు. ఈ అనుభూతులు చిన్న విషయాలే కావొచ్చు కానీ చాలా సంతోషాన్నిస్తాయి.


* * *

ఇన్నేళ్ల జీవితంలో సంతోషాలతో పాటు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాను. ఇండస్ట్రీలో పెళ్లయితే చాలు... హీరోయిన్ పాత్రకు పనికిరావంటారు. ఒకసారి ఇదే విషయాన్ని నేను గుల్జార్‌సాబ్‌తో ప్రస్తావిస్తే 'ఒక ద్వారం మూసుకుపోతే, ఇంకో ద్వారం తెరిచి ఉంటుంద'న్నారు. ఆ మాటలు నాలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆ తర్వాత నృత్యనాటికలపై దృష్టి నిలపడంతో వెనక్కి తిరిగి చూసుకోలేదు.




జ్యోతి స్వరూపిణి
విశాఖపట్టణం

23 చుక్కలు
మధ్య మధ్యన
10 వచ్చే వరకు




ఎస్.శిరీష
హన్మకొండ
వరంగల్





వడ్లమాని రత్నమ్మ
జి.ఎన్.కండ్రిగ,
చిత్తూరు జిల్లా

9 చుక్కలు
3 వరుసలు
3 వరకు




విజయలక్ష్మి
బాలానగర్,
హైదరాబాద్

23 చుక్కలు
11 వరుసలు
11వచ్చే వరకు



గిఫ్ట్ హ్యాంపర్ విజేత



నయన తారా లేఖ
జగ్గయ్య పేట, కృష్ణాజిల్లా

29 చుక్కలు
15 వరకు
మధ్య చుక్కలు



ప్రతిరోజూ విజేతలకు **టాటా-జెమినీ టీ** వారి నుంచి గిఫ్ట్ హ్యాంపర్ అందుతుంది.

మా చిరునామా: నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.
navya@andhrajyothy.com

అధ్యయనం



అమ్మాయిలే అలసిపోరు!

అమ్మాయిల కన్నా అబ్బాయిలే శారీరకంగా బలవంతులు అనే భావన పాదుకొని ఉంది. కానీ తాజా పరిశోధనలో ఈ అభిప్రాయం తప్పని వెల్లడైంది. కెనడాకు చెందిన వాటర్లూ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఒకే వయసు, బరువున్న ఆరోగ్యవంతమైన యువతీ యువకులను ఎంపిక చేసి వారితో ట్రెడ్ మిల్ ఎక్సర్‌సైజ్‌లు చేయించారు. అందులో అమ్మాయిల కన్నా అబ్బాయిలే త్వరగా అలసిపోయారు. ట్రెడ్‌మిల్‌పై పరిగెత్తేటప్పుడు అమ్మాయిల్లోనే కండరాలు అధికంగా ఆక్సిజన్‌ను గ్రహిస్తున్నాయని పరిశోధనల్లో తేలింది. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల శరీరం 30 శాతం వేగంగా ఆక్సిజన్‌ను వినియోగించుకుంది. దీనివల్ల మహిళల్లో కండరాలను అలసటకు గురిచేసే కణ సమూహాలు చాలా తక్కువగా ఏర్పడటంతో వారు మరింత సేపు అలసిపోకుండా వ్యాయామాలు చేయగలిగారు.

లైఫ్ క్యాలెండర్

గోల్ కొట్టేద్దాం

కొత్త సంవత్సరం... కొత్త ఊహలు... కొత్త కలలు... సహజమే! కానీ వాటిని అందుకోవాలంటే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. వాటిని అధిగమించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఉఫ్....! రొటీన్ లైఫ్‌లో ఎంత అనుకున్నా అవి ఆచరణ సాధ్యమేనా? ఇన్ని అవసరమా? అనుకోకండి. అలా వదిలేస్తే ఇంక మార్పు ఎప్పుడు? మన గమ్యం చేరేదెప్పుడు ? అందుకే ఈ కొత్త సంవత్సరంలో పెద్ద పెద్ద లక్ష్యాలకు గురి పెట్టకుండా, చిన్న చిన్నవిగా మొదలుపెట్టి చూడండి.. అవి నవజీవన యానానికి సోపానాలవుతాయి. అలాంటి కొన్ని ఆలోచనలు ఈ కొత్త సంవత్సరంలో మీ కోసం...

చిన్నచిన్నవిగా మొదలుపెట్టండి!

కొత్త సంవత్సరం అనగానే పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుని ఏదో సాధించేద్దామనుకొంటాం. అక్కడే ఎక్కువగా బోర్లాపడుతూ ఉంటాం. బిజీ షెడ్యూల్‌లో చివరకు దాన్ని చేరుకోలేక నిరాశతో నిట్టూరుస్తాం. అలా కాకుండా చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. వాటిపైనే దృష్టిపెట్టండి. రోజూ ఉదయాన్నే లేవగానే గ్లాసుడు నీళ్లు తాగండి. 5 స్క్వాట్స్ లేదా పుషప్స్ చేయండి. ఇక లంచ్‌లో తప్పనిసరిగా కూరగాయలు ఉండేలా చూసుకోండి. శ్నాక్స్‌గా ఆయిలీ ఫుడ్స్ కాకుండా ఓ పండు ముక్క తీసుకోండి. ఒత్తిడిగా అనిపిస్తే మూడు సార్లు దీర్ఘశ్వాస తీసుకోండి. ఆఫీసు టైమ్‌లో ఖాళీ దొరికినప్పుడు మీ బ్లాక్‌లోనే అటూ ఇటూ నడవండి. ఇంటికి వచ్చి అన్ని పనులూ ముగించుకుని నిద్రపోయేసరికి లేట్ అవుతోందా? అయితే నెమ్మదిగా ఆ అలవాటు నుంచి దూరం కావడం మంచిది. 12 గంటలకు నిద్రపోయే అలవాటు ఉంటే, ఆ రొటీన్ షెడ్యూల్‌ను ఓ 15 నిమిషాలు ముందుకు జరపండి. ఇటువంటి చిన్న చిన్న పనులే మీ జీవితంలో పెద్ద మార్పు తీసుకొస్తాయి.



సరదాగా కాసేపు...

జీవితమన్నాక ఆస్వాదనా ఉండాలి. ఎప్పుడూ కెరీర్, ఆరోగ్యం వంటి వాటి గురించే ఆలోచిస్తుంటే బోర్ కొడుతుంది. చికాకు పెరుగుతుంది. అందుకే కాస్త కొత్తగా ఆలోచించండి. అలా కాకుండా సరదాగా ఉండే ఎక్సర్‌సైజ్‌లు వంటివి చేస్తుంటే ఆరోగ్యంతో పాటు ఆసక్తి కూడా పెరుగుతుంది. ఉదా: డ్యాన్స్ క్లాస్‌లు, రాక్ క్లైంబింగ్, హార్స్ రైడింగ్, అవుట్‌డోర్ ఎడ్వెంచర్స్ ఇలా శారీరక వ్యాయామంతో పాటు మెదడుకు పదునుపెట్టేవి, నైపుణ్యాన్ని పెంచే పజిల్స్ వంటివి కూడా అలవాటు చేసుకోండి. ఓ రాత్రి వేళ సరదాగా మీకు వచ్చిన వంట చేయండి. అలాగే, ఒక వంటల పుస్తకం దగ్గర పెట్టుకొని కొత్త రెసిపీలూ ట్రై చేయండి.

నో చెప్పొద్దు!

ప్రతిదానికీ 'నో' చెప్పకుండా జీవితానికి కొత్త విలాసాన్ని జోడించండి. అంటే... ఓ ట్రైనర్‌ను పెట్టుకోవడం, ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ ఇవ్వడం, వేర్వేరు వంటకాలు, రుచులను ట్రై చేయడం అన్నమాట. కొత్త తరహా 'కిచెన్ ఎక్విప్‌మెంట్' ఏదైనా తెచ్చుకుంటే కొత్త ప్రయోగాలు చేయవచ్చు. దాంతో పాటు నచ్చిన ఫుడ్‌నూ తింటారు. ఉదాహరణకు 'బ్లోచ్ కుకింగ్', అంటే ఎప్పుడేది అవసరమో అదే వండుకోవడం.

ఆలస్యమే అమృతం!

మనం ఒక్కసారిగా మారిపోవాలని కొన్నిసార్లు పెద్ద నిర్ణయాలు తీసుకుంటాం. ఆ తర్వాత వాటిని నెరవేర్చుకోలేక తంటాలు పడతాం. కనుక ఈ క్రమంలో కొంత నిరాసక్తత కూడా ఆవహిస్తుంది. కనుక నిదానంగా, ఆలస్యమైనా అలాంటి మార్పులను మొదలుపెట్టండి. ఉదాహరణకు మద్యం సేవించే అలవాటు ఉన్న వారు జనవరిలో ఆపేయండి. ఆ తర్వాత 11 నెలలూ తక్కువ మోతాదులో తీసుకోండి. స్వీట్లు, సోడాలు, పిజ్జాలు, ఫ్రైడ్‌రైస్ వంటివి మద్యం బదులుగా తీసుకోండి. నెమ్మదిగా వర్క్‌వుట్స్, మెడిటేషన్ చేయండి, వెజిటబుల్ సలాడ్స్ ఇలా ఆరోగ్యకరమైనవి ట్రై చేయండి. ఏడాదంతా ఆరోగ్యకరమైన అలవాట్లను ఎందుకు పాటించకూడదో ఒక్కసారి ఆలోచించండి.

ఏది కావాలంటే అది చేయండి...

జనవరిలో మీరేం చేయాలనుకుంటున్నారో అదే చేయండి. వ్యామోహాలు, ధోరణుల గురించి మర్చిపోండి. మీ భాగస్వామో, డాక్టరో ఇంకెవరో మరేదో చేయాలని మీరు కోరుకుంటున్నారంటే, ముందుగా ఆ ఆలోచన నుంచి బయటకు రండి. డ్రైవింగ్ ఇష్టమా? నడిపేయండి. ఫ్రెండ్స్‌తో నడిస్తే అలసట తెలియడం లేదా? అయితే నడిచేయండి! జిమ్‌కు వెళ్లి కండలు పెంచాలనుకుంటున్నారా! ప్రొసీడ్! మీకు ఇష్టమైన పని ఏదైనా సరే చేసేయండి. అప్పుడు మీకే అర్థమవుతుంది... ఏ ఏ విషయాలు మీకు ప్రేరణనిస్తున్నాయో, ఏ ఏ లక్ష్యాలను మీరింకా చేరువకోవాలనుకుంటున్నారో! మిమ్మల్ని మీరు మార్చుకోవడానికి, భవిష్యత్తును బంగారంలా మలుచుకోవడానికి మీకో స్పష్టత వస్తుంది. ఇక ఫిబ్రవరి 1 నుంచి ఆ దిశగా అడుగులు వేయండి.

స్ఫూర్తి



వృత్తి : కారు డ్రైవింగ్.
ప్రవృత్తి : ఆపన్నులకు సాయం చేయడం.
చదువు: ఏడో తరగతి. కానీ, సమాజంలో మారాల్సింది ఎంతో ఉందని ఆయా అంశాలను పలు సందేశాత్మక 'షార్ట్ ఫిల్మ్స్'గా తీశాడు. సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పనిచేస్తున్న ఈ కుర్రాడి వయసు 23 ఏళ్లు. 'నేను సంపాదించుకుని... నేను, నా కుటుంబం ఆనందంగా గడపడం కంటే... నలుగురికీ సాయం చేయడంలోనే ఎంతో ఆనందం లభిస్తుంది' అంటున్న ఈ యువకుడి పేరు షేక్ బాజీ.

ఫొటో: గోపి

బతుకుతూ... బతికిస్తున్నాడు..!

ఈ అబ్బాయి పుట్టింది, పెరిగింది నల్గొండ జిల్లా హుజూర్‌నగర్‌లో. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నాన్న చనిపోయాడు. అమ్మ టీ స్టాల్‌లో పనిచేస్తూ ముగ్గురు పిల్లల్ని పోషించింది. "నేను ఏడో తరగతిలో మండలం ఫస్ట్ వచ్చాను. అప్పుడు నా గురించి పేపర్లో కూడా రాశారు. ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు నేను చదువుతున్న 'చైతన్య' స్కూల్‌కి కేన్సర్‌తో బాధపడుతున్న జ్యోత్స్న అనే పాపను ఆర్థికసాయం కోసమని తీసుకొచ్చారు. అది విన్న నేను వెంటనే నా వంతుగా ఐదొందల రూపాయలు ఇస్తానన్నాను. కానీ స్కూల్లో చదువుతున్న నా దగ్గర అంత డబ్బులు ఎక్కడ ఉంటాయి? సాయం చేయాలన్న ఒకే ఒక్క ఆలోచన నాతో ఆ మాటలు అనిపించింది. దాంతో ఆ డబ్బుల కోసమని ఒక ట్రావెల్స్ సంస్థలో చేరి కార్లు తుడిచి, కడిగి డబ్బు కూడబెట్టి ఆ పాపకి ఇచ్చాను. ఆ సంఘటన నాలో అలాంటి వాళ్లకి సాయం చేయాలనే ఆలోచనకి బీజం వేసింది" అని తన సేవా ప్రయాణం ఎలా మొదలైందో వివరించాడు.

బతుకు.. బతికించు...

సాయం చేయాలంటే డబ్బు కావాలి. డబ్బు కావాలంటే పని చేయాలి. స్కూల్‌కి వెళ్తూ పని చేయడం కష్టం. అందుకని చదువు మానేశాడు. "అదే విషయాన్ని ఇంట్లో చెప్తే 'చదువుకోకుండా ఇవేం పనుల'ని కోప్పడ్డారు. దాంతో నేను అంతకు ముందు పనిచేసిన ట్రావెల్స్ ఆఫీసులోనే ఉంటూ కారు డ్రైవింగ్ నేర్చుకున్నా. ఆ తరువాత లైసెన్స్ తీసుకుని హుజూర్‌నగర్‌లోని పేదవాళ్లకి సాయం చేయడం మొదలుపెట్టా. కానీ మనసులో ఏదో వెలితి. డ్రైవర్‌గా పనిచేస్తున్నప్పుడే హేమలత అనే జడ్జి మేడమ్ పరిచయం అయ్యారు. ఆమెతో నా ఆలోచన చెప్తే "ఫౌండేషన్ పెట్టి సాయం చేస్తే బాగుంటుంది. నిన్ను చూసి ఇంకొందరికి చేయాలనిపిస్తుంది" అన్నారు. అదెలా అని ఆలోచిస్తుండగా ఒక రోజున డ్రైవింగ్ పని మీద హైదరాబాద్‌కు వచ్చాను. కూడళ్లలో, రోడ్డు పక్కన ఉండే దీనులని చూశాక సాయం చేయాలనే నా ఆలోచన ఇంకా బల పడింది. నేను డ్రైవర్‌గా పనిచేస్తున్న దేశ్‌ముఖ్ నారాయణ గారితో నా ఆలోచన చెప్పాను. ఆయన 'నీ ఆలోచనలకి సాయంగా నేనుంటా' అని చెప్పి నాకెంతో సపోర్టు చేశారు. అలా 'బ్రతుకు... బ్రతికించు' పేరిట సేవా కార్యక్రమాలు



నాకు పన్నెండు వేల రూపాయల జీతం. నా రూమ్ రెంట్, బియ్యానికి కలిపి ఆ జీతంలో నుంచి మూడు వేల రూపాయలు తీసుకుంటా. మిగతా డబ్బు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తాను.

మొదలుపెట్టాను. అదే పేరుతో ఫేస్‌బుక్ పేజీని ప్రారంభించా" అన్నాడు.

నలుగురికి సాయం అందితే చాలు...

'బ్రతుకు... బ్రతికించు' తరపున... అనాథ శవాలకు దహన సంస్కారాలు చేయడం, వికలాంగులకు వాకర్స్ ఇవ్వడం, రోడ్డు పక్కన పడుకునే వాళ్లకి దుప్పట్లు ఇవ్వడం, ఆకలితో ఉన్న వాళ్లకి అన్నం పెట్టడం, వృద్ధుల అవసరాలను తీర్చడం, అనాథ పిల్లలకు చదువు చెప్పించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. "నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా కన్నడ సినిమాలకు పనిచేస్తుంటాను. అలా మహారాష్ట్రలో షూటింగ్‌కి వెళ్లినప్పుడు ఇండోర్ దగ్గర ఒకతను చనిపోతే ఆయనకి దహన సంస్కారాలు చేశాను. నెలకి ఒకసారి అనాథాశ్రమాలకు వెళ్లి బియ్యం ఇచ్చి వస్తుంటాను. వృద్ధాశ్రమాలకు వెళ్తాను. హెచ్ఐవి బారిన పడిన పిల్లల అవసరాలు తీరుస్తాను. భర్త చనిపోయిన స్త్రీలకు కుట్టు మిషన్లు ఇప్పించడం, మురికి వాడల్లో పిల్లల పుట్టినరోజులు జరిపించడం, ఆ పిల్లల్ని సినిమాలకు తీసుకెళ్లడం వంటివి చేస్తుంటాను" అని చెప్పాడు బాజీ. మరి మీ ఇంటికి డబ్బులు పంపుతావా? అని అడిగితే... "అమ్మకి నేను సంపాదించిన డబ్బులు పంపాల్సిన అవసరం లేదు. తను కూడా అదే చెప్తుంది. 'నేను హోటల్‌లో సంపాదించిన డబ్బులు నాకు సరిపోతాయి. నీవల్ల నలుగురికి సాయం అందితే చాలు' అంటుంది. నాకు పన్నెండు వేల రూపాయల జీతం. నా రూమ్ రెంట్, బియ్యానికి కలిపి ఆ జీతంలో నుంచి మూడు వేల రూపాయలు తీసుకుంటా. మిగతా డబ్బు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తాను. నేనింత వరకు చేయిచాచి ఎవర్నీ డబ్బు అడగలేదు. సాయం చేసేందుకు నా దగ్గర ఉన్న డబ్బు సరిపోకపోతే రాత్రుళ్లు సెక్యూరిటీ గార్డుగా, హోటళ్లలో సర్వర్‌గా పనిచేసి, గోడల మీద పోస్టర్లు అంటించి సంపాదిస్తాను. రెండు రోజులకి ఒకసారి రోడ్ల మీద అడుక్కునే వాళ్లకి అన్నం, పప్పు, సాంబారు, ఒక పచ్చడి ప్యాక్ చేసి ఇస్తాము. అలా 20 భోజనాలు ఇంట్లోనే వండుకుని తీసుకెళ్తాను. ప్రతి నెలా పదిమంది వృద్ధులకు పది కేజీల బియ్యం, వంద రూపాయల కిరాణా సరుకులు ఇస్తాను" అని తను చేస్తున్న పనుల గురించి చెప్పాడు.


చదువుకు దూరం చేయొద్దు

ఇదంతా సరే మరి షార్ట్ ఫిల్మ్స్, సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయడం గురించి అడిగితే... "సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేయడం ఎలా జరిగిందంటే... సమాజానికి సందేశాత్మకంగా ఏదైనా చెప్పాలనే ఉద్దేశంతో 'చదువు చదివించు, దివ్యాంగుల ప్రేమ, నాన్నకు ప్రేమతో, గురువు గౌరవం, స్వచ్ఛభారత్, సేవ్ వాటర్ వంటి కొన్ని షార్ట్ ఫిల్మ్‌లు తీశాం. వాటిని కన్నడ దర్శకుడు రాజీవ్ గారు చూసి, 'నా దగ్గర పనిచేస్తావా' అని ఫోన్ చేశారు. అలా ఆయన దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాను. కొంచెం కన్నడం వస్తుంది. ఇంగ్లీష్ మాట్లాడతా, రాస్తాను" అంటూ అనర్గళంగా చెప్పున్న ఈ యువకుడు మిర్యాలగూడలో పదిమంది అనాథ పిల్లలను చదివిస్తున్నాడు. అందుకు వాళ్ల బట్టలు, పుస్తకాల కోసం సంవత్సరానికి కనీసం 30 వేల రూపాయలవుతోంది. "పిల్లలు చదువుకోకుండా ఉండొద్దు. చదువుకు పేద పిల్లల్ని దూరం పెట్టొద్దు. చదువుకు ధనిక, పేద అనే తేడా చూపించకండి. ధనికుల ఇళ్లలో పనిచేస్తున్న వాళ్ల పిల్లల్ని ఇంటికొకరు చొప్పున చదివిస్తే పిల్లలంతా చదువుకోగలుగుతారు కదా!" అంటున్న బాజీ బాటలో భూపతి మధు, సిద్ధావళి, సందీప్, నజీర్, రమేష్, సద్దాంహుస్సేన్‌లు చేరారు. ఒక అనాథాశ్రమం ఏర్పాటు చేసి అనాథ పిల్లల్ని ఉన్నత స్థాయిలో ఉంచాలి. నిరాదరణకు గురైన వృద్ధులను చేరదీసి ఆశ్రయం కల్పించాలనేది ఈ యువకుడి ఆశయం.

● కిరణ్మయి

హార్మోన్ సమస్యలకు హోమియో పరిష్కారం

మనిషి జీవించటానికి శ్వాస ఎంత ముఖ్యమో మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లు అంతే ముఖ్యం. గర్భాశయంలో పిండముగా ఏర్పడినప్పటి నుంచి మనిషి కాలం తీరేంతవరకు శరీరము మీద హార్మోన్ల ప్రభావము ఉంటుంది.



శరీరంలోని ఒక కణము నుంచి మరొక కణానికి రసాయనిక సమాచారం అందజేసే, సంకేతాలను తెలిపే కెమికల్స్‌ను హార్మోన్లు అంటారు. మెదడు భాగంలోని హైపోథాలమస్ మరియు పిట్యూటరి గ్రంధి హార్మోన్ల ఉత్పత్తికి దోహదపడి శరీరంలోని కణాల క్రమబద్ధతకు ప్రాముఖ్యత వహిస్తాయి. ఈ హార్మోన్లు శరీర ఉష్ణోగ్రతను, ఆకలిని, మానసిక స్థితిని, నిద్రను, దాహము, కామక్రోధమును అదుపులో ఉంచుతాయి. ఈ మధ్యకాలంలో హైపోథైరాయిడ్, సిసిఒడి, సంతానలేమి, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బులన్నీ హార్మోన్ అసమతుల్యత వల్ల వచ్చేవి. చాలా రకాల హార్మోన్లు మన శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. హార్మోన్లు పాలిపెప్టైడ్‌తో నిర్మితమైన రసాయన వాహకాలు. ఇవి శరీరంలో ఒక ప్రాంత కణజాలం, అవయవాల నుంచి ఉత్పత్తి అయి, వివిధ శరీర భాగాలకు రక్తం ద్వారా ప్రవహించి నిర్దిష్ట అవయవాలను ప్రభావితం చేసి జీవప్రక్రియల సమతుల్యతకు తోడ్పడతాయి. ఈ హార్మోన్ల సమతుల్యం దెబ్బతిన్నప్పుడు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడతారు.

ఈ హార్మోన్లు ఎండోక్రైన్, ఎక్సోక్రైన్ గ్రంధుల నుంచి ఉత్పత్తి అవుతాయి. శరీరంలో ఇవి సూక్ష్మమోతాదులో ఉత్పత్తి అయినప్పటికీ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. సాధారణ జీవక్రియలైన జీర్ణక్రియ, శారీరక, మానసిక ఎగుదుదల, మానసిక సమతుల్యత జీవక్రియలకు తోడ్పడతాయి.

థైరాయిడ్ హార్మోన్ల టి3, టి4 ఇవి థైరాయిడ్ గ్రంధి నుంచి ఉత్పత్తవుతాయి. వాటి అసమతుల్యత వల్ల హైపోథైరాయిడ్, హైపర్‌థైరాయిడ్, గాయిటర్ అనే దీర్ఘకాలిక జబ్బులు వస్తాయి.

స్త్రీలలో హార్మోన్ సమస్యలు

ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్, ప్రొలాక్టిన్, ఆక్సిటోసిన్ హార్మోన్లు స్త్రీలలో నెలసరి, ద్వితీయ లైంగిక లక్షణాలు, సంతానోత్పత్తి, ప్రసవంలో ఉపకరిస్తాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత వల్ల స్త్రీలలో నెలసరి సమస్యలు, అవాంచిత రోమాలు, సంతానలేమి, సమస్యలు వస్తాయి. స్రీలలో మెనోపాజ్, నెలసరి వచ్చే సమయంలో హార్మోన్లలో హెచ్చుతగ్గుల వల్ల వేడి ఆవిర్లు, మానసిక అశాంతి, నీరసం కీళ్లనొప్పులు వస్తాయి.

పురుషుల్లో హార్మోన్ సమస్యలు

మగవారిలో ముఖ్యంగా టెస్టోస్టిరాన్ అనే హార్మోన్ ఉత్పత్తి అయి ఎముకల సాంద్రతకు, కండరాల పటుత్వానికి, వీర్యకణాల వృద్ధికి దోహద పడుతుంది. ఈ టెస్టోస్టిరాన్ లోపం వల్ల సెక్స్‌ప్రోబ్లమ్స్, కండరాల పటుత్వం తగ్గిపోవటం, డిప్రెషన్, టైప్ 2 డయాబెటిస్ అంతేకాక ఎల్‌హెచ్ మరియు ఎఫ్ఎస్‌హెచ్ డెఫిషియెన్సీ వలన హై పోగొనాజిజమ్ వచ్చే అవకాశం ఉంది. టెస్టోస్టిరాన్ హార్మోన్ అసమతుల్యత వల్ల శీఘ్రస్కలనం, అంగస్తంభన సమస్యలు, వీర్యకణాల లోపాలు, సంతానలేమి సమస్యలు వస్తాయి. పిల్లల బరువు, ఎత్తు, ఎదుగుదల సమస్యలు వస్తాయి.

హోమియో చికిత్స

హార్మోన్ల ప్రభావము శరీరము మీద ఎంతో ఉంది. థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు జీవితాంతము మందులు వాడాల్సివస్తుందని వాపోతుంటారు. అంతేకాక మందులు మానేయటం వలన సమస్య పెరిగే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య కాకుండా ఇతర హార్మోన్ల సమస్యలను తొలగించడానికి ఇప్పుడు హోమియోపతిలో మంచి మందులు ఉన్నాయి. హోమియోపతిలో రోగి యొక్క శారీరక, మానసిక, అనువంశిక, వంశపారంపర్య తత్వాలను విశ్లేషించి చికిత్స చేయటం జరుగుతుంది. ఉదాహరణకు థైరాయిడ్‌కు కాల్కేరియా కార్బ్, థైరాడినమ్ ఐయోటమ్, బ్రోమియమ్, సల్ఫర్ లాంటివి, అలాగే ఇతర సమస్యలకు హోమియోపతిలో మంచి మందులు ఉన్నాయి. వీటిని అనుభవజ్ఞులైన డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి. తద్వారా వ్యాధిని సమూలంగా నయం చేయవచ్చు.

డాక్టర్ మురళీ అంకిరెడ్డి, ఎం.డి. హోమియో
స్టార్ హోమియో, ఫోన్- 8977 336677,
టోల్‌ఫ్రీ :1800-108-5566
www.starhomeo.com
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, దుబాయ్, లండన్, మాంచెస్టర్



నెఫ్రోపతికి హోమియోలో సరైన వైద్యం

డయాబెటిస్ ఈ మధ్య కాలంలో ఎక్కువమందిని వేధిస్తున్న దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధానమైనది. రక్తంలో చక్కెర పదార్థాలు సాధారణ స్థాయి కంటే అధికంగా ఉండటాన్ని డయాబెటిస్ అంటారు.

టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ అనే రెండు రకాలుగా 'డయాబెటిస్' ఉంటుంది. మన శరీరంలో క్లోమగ్రంధి నుంచి ఉత్పత్తి అయ్యే ఇన్సులిన్ అనే హార్మోన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణంలో ఉంచుతుంది. ఈ ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోవడం లేదా శరీర కణాలు ఇన్సులిన్‌ను ఉపయోగించుకోలేకపోతే చక్కెర స్థాయి పెరిగి 'డయాబెటిస్' సమస్య ఏర్పడుతుంది. ఇది గుండెను, కిడ్నీలను, నరాలను, కళ్లను దెబ్బతీస్తుంది.

డయాబెటిస్ నెఫ్రోపతి: డయాబెటిస్ వల్ల కిడ్నీలకు హాని జరిగితే దాన్ని 'డయాబెటిస్ నెఫ్రోపతి' అంటారు. డయాబెటిస్‌తో బాధపడేవాళ్లలో 40 శాతం మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. సాధారణంగా కిడ్నీలలో మిలియన్ల సంఖ్యలో నెఫ్రాన్లు ఉంటాయి. వీటిలో వక్రీకృతమైన రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటిని గ్లోమరులై అంటారు. వీటిలో సూక్ష్మ పరిమాణంలో ఉండే రంధ్రాలు రక్తాన్ని వడబోసి అంతర్గత మలినాన్ని, అధిక నీటిశాతాన్ని మూత్రం ద్వారా బయటకు పంపేసి, శరీర లవణాల సమతూల్యతను కాపాడుతూ ఉంటాయి. అయితే, రక్తంలో అధికశాతం చక్కెర పదార్థాలు కలిసిన కారణంగా రక్తనాళాలు ఒత్తిడికి గురై దెబ్బతింటాయి. ఈ కారణంగా మలినాలు శరీరంలోనే నిలిచిపోతాయి. అలాగే ప్రొటీన్లు, లవణాల శాతం తగ్గిపోతుంది. ఈ పరిస్థితి అధిక రక్తపోటుకు, అధిక కొలెస్ట్రాల్‌కు దారితీస్తుంది. మూత్రంలో ప్రొటీన్లు తగ్గితే దాన్ని 'మైక్రో అల్బుమిన్యూరియా' అంటారు. ఈ దశలో చికిత్స అందిస్తే వ్యాధి తీవ్రతరం కాకుండా నియంత్రించవచ్చు.



- అధిక మోతాదులో ప్రొటీన్లు మూత్రం ద్వారా కోల్పోతే దాన్ని 'మ్యాక్రో అల్బుమిన్యూరియా'. ఈ దశ 'ఎన్డ్‌స్టేజ్ రీనల్ డిసీజ్'కు దారి తీస్తుంది. క్రమేపీ ఒత్తిడి పెరగడం వల్ల కిడ్నీ పనిచేయడం మానేస్తుంది. డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడికి దారితీస్తాయి.

లక్షణాలు: నెఫ్రోపతి లక్షణాలు కనిపించడానికి 5 నుంచి 10 ఏళ్ల ముందు నుంచే కిడ్నీలో సమస్యలు ఏర్పడతాయి. 80 శాతం దెబ్బతిన్నాకే దీన్ని లక్షణాలు బయటపడతాయి.

- ఎక్కువగా అలసట, రాత్రుళ్లు మూత్రవిసర్జన ఎక్కుకసార్లు కావడం, తలనొప్పి, పాదాల వాపు, చర్మం దురదగా ఉండటం, త్వరగా ఇన్‌ఫెక్షన్లకు గురికావడం వంటివి కనిపిస్తాయి.
- వ్యాధి నిర్ధారణ పరీక్షలు: మూత్ర, రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా క్రియాటినిన్ లెవెల్స్ ఆధారంగా కిడ్నీ పనితీరుపై నిర్ధారణ జరుగుతుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవడం

- ఏడాదికి ఒక్కసారైనా మూత్రపరీక్షలు
- సరైన వ్యాయామం, విశ్రాంతి
- పెయిన్‌కిల్లర్స్‌కు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలతో కిడ్నీ సమస్యలు తలెత్తకుండా కాపాడవచ్చు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వైద్యం

కాన్సిట్యూషనల్ హోమియోపతి విధానంలో భాగంగా, సూక్ష్మీకరణ పద్ధతిలో తయారైన హోమియో మందులతో, రోగి మానసిక, శారీరక లక్షణాలను విచారించి, చికిత్స చేయడం ద్వారా కిడ్నీ వ్యవస్థను సరిచేసి, డయాబెటిస్ నెఫ్రోపతి వ్యాధిని నివారించవచ్చు. అంతే కాకుండా 'డయాబెటిస్'ను నియంత్రణలో ఉంచి, మళ్లీ ఈ సమస్య రాకుండా నయం చేయవచ్చు .

డాక్టర్ శ్రీకాంత్ మొర్లవర్ CMD
హోమియోకేర్ ఇంటర్నేషనల్
టోల్ ఫ్రీ : 1800 108 1212
ఉచిత కన్సల్టేషన్ 9550001188/99
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి



అభిమానులే నమ్మేట్టు చేశారు!

ప్రేమంటే ఏంటి? అసలు, ఈ లోకంలో స్వచ్ఛమైన ప్రేమ ఉంటుందా? నయనతార మాటల్లో అయితే ఉంటుంది. ఆమెకు ఈ లోకంలో స్వచ్ఛమైన ప్రేమ ఉంటుందనే సంగతి అర్థమయ్యేలా చేసింది అభిమానులేనట! "నా జీవితాన్ని అర్థవంతంగా మార్చింది నా అభిమానులే. 'నేను అదృష్టవంతుల్ని' అని ఫీలయ్యేలా చేశారు. వాళ్ల ప్రేమాభిమానాలే ఈ లోకంలో ఎటువంటి షరతులు లేని ప్రేమ ఉంటుందని నన్ను నమ్మేట్టు చేసింది" అని నయనతార పేర్కొన్నారు. అంతే కాదు... అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలూ చెప్పారు. ఈ ప్రేమ పలుకులతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ. అసలే ప్రేమకు, నయనతారకు బోల్డంత పరిచయం ఉందేమో... ఆమె ప్రేమ గురించి అందరికీ ఎప్పుడు చెబుతారో?? అనుకుంటున్నారు ప్రేక్షకులు. శింబు, ప్రభుదేవాలతో ప్రేమ ప్రయాణాలకు కటీఫ్ చెప్పేసిన తర్వాత దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయనతార ప్రేమలో పడిన సంగతి తెలిసిందే. ఇక, ప్రేమ సంగతి పక్కన పెట్టి సినిమాలకు వస్తే... సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకొస్తున్న బాలకృష్ణ 'జై సింహా'లో నయనతార ఓ కథానాయికగా నటించారు. 'సింహా', 'శ్రీ రామరాజ్యం' విజయాల తర్వాత బాలకృష్ణ, నయనతార కలయికలో వస్తున్న మూడో చిత్రమిది.



మెకానిక్ కార్నర్

స్పార్క్ ప్లగ్ జాగ్రత్త!

టూవీలర్లు నడిపేవారు తమ బండి స్పార్క్ ప్లగ్ పనితీరును తరచూ పరీక్షిస్తుండాలి. దీనివల్ల ఇంజిన్ కండిషన్‌ను సులువుగా తెలుసుకోవచ్చు. స్పార్క్ ప్లగ్‌ను అంటిపెట్టుకొని ఉండే దుమ్మును తరచూ తొలగిస్తుండాలి. దీనివల్ల స్పార్క్ ప్లగ్ పనితీరు మెరుగవటమే కాక మన్నిక పెరుగవుతుంది.



- 'స్పార్క్‌ప్లగ్ రెంచి' ని ఉపయోగించి బయటకు తీయండి. మూతను జాగ్రత్తగా తొలగించండి.
- ప్లగ్ చుట్టూ పొగచూరిన మసి, దుమ్ము, ఆయిల్ అవశేషాలను శుభ్రమైన గుడ్డతో తుడవండి. దాంతోపాటు స్పార్క్‌ప్లగ్స్ కండిషన్‌ను ఓ సారి పరిశీలించండి. నల్లటి మసి పేరుకుపోతే స్పార్క్‌ప్లగ్ సరైన కండిషన్‌లో లేదని అర్థం.
- ప్లగ్‌ను పెట్రోల్ లేదంటే కిరోసిన్‌లో వేయాలి. కొంచెం సేపు ఉంచి బయటకు తీసి శుభ్రమైన పొడి గుడ్డతో తుడవాలి.
- మాన్యువల్‌లో సూచించిన విధంగా ఎలక్ట్రోడ్‌ల మధ్య తగినంత ఎడం ఉండేలా అమర్చండి. సాధారణంగా ఈ ఎడం 0.8 మి. మీ. -1.2 మి. మీ.
- తిరిగి 'స్పార్క్‌ప్లగ్ రెంచి'ని ఉపయోగించి జాగ్రత్తగా యథాస్థానంలో బిగించండి. మరీ బిగుతుగా బిగించితే స్పార్క్‌ప్లగ్ థ్రెడ్ పాడవటమే కాక పనితీరు దెబ్బతింటుంది.

షార్ట్ & స్వీట్



లఘుచిత్రం: ఒక్క క్షణం
వ్యూస్: 59, 030

మర్చిపోలేని ఒక్క క్షణం

ఒంటరిగా స్టేషన్‌లో రైలు కోసం ఎదురుచూస్తోన్న రిషి. ఎదురు ప్లాట్‌ఫామ్ మీద ఓ అమ్మాయిని చూస్తాడు. వెళ్తున్న రైలుతో పాటు ఆమె రక్కున మాయమైంది. 'అరె ఏమైంది?' అని కంగారు పడ్డారు రిషి. ఇంతలో వెనుక నుంచి ఓ తీయటి పలకరింపు. తను చూసిన అమ్మాయే. ఫోన్ అడిగింది. మాటల్లోనే తెలిసింది ఆమె పేరు మాయ అని. అలా పలకరించాడు. కబుర్లు మామూలే. ఈ లోపే ఆమె ఎక్కాల్సిన ట్రైన్ వస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. తను వెళిపోయింది. ఆమెకి కూడా అతని మీద ఏదో ఆకర్షణ. ఇద్దరూ బాధపడుతూనే విడిపోయారు. మరి తర్వాత ఏమైంది? అనేది మిగతా కథ. సాయిరామ్ ఇజ్జు దర్శకత్వం వహించిన ఈ లఘుచిత్రం డిసెంబర్ 30న యూట్యూబ్‌లో విడుదలైంది. ఇప్పటివరకూ 59 వేల మందికి పైగా ఈ షార్ట్‌ఫిలిమ్‌ని వీక్షించారు.

డైలీ సుడోకు - 67

					6			7
	9		7	3				
		7			5	9	1	
6					1		2	
		4				8		
	3		8					6
	2	8	6			3		
				1	9		5	
9			2					

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 66 సమాధానం



కొత్త బండి గురూ!



న్యూజెన్ స్విఫ్ట్ వచ్చేస్తోంది!

మారుతీ సుజుకీ విడుదల చేసిన విజయవంతమైన మోడల్స్‌లో స్విఫ్ట్... మధ్యతరగతి కలల హ్యాచ్‌బ్యాక్ కారుగా పేరుంది. ఈ కారులో నూతన వెర్షన్ గురించి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వారి నిరీక్షణ ఈ ఏడాది ఫిబ్రవరికి ఫలించే అవకాశాలున్నాయి. ఇప్పటికే జపాన్‌లో అమ్మకాలు జరుపుకుంటున్న ఈ స్విఫ్ట్‌ను భారత్‌లో త్వరలో జరుగనున్న ఆటోఎక్స్‌పో 2018లో విడుదల చేయనున్నట్లు కంపెనీ వర్గాల ద్వారా తెలుస్తుంది. దీన్ని లైటర్, స్టిఫ్ఫర్ ప్లాట్‌ఫామ్‌పై రూపొందించారు. ఇప్పటికే సంస్థ గుజరాత్ ప్లాంట్‌లో తయారీ కూడా ప్రారంభమైందని, బలెనో ఆర్ఎస్‌లో కనిపించే 1.0 లీటర్ బూస్టర్ జెట్ పెట్రోల్ శక్తితో... రూ.5 లక్షల ప్రారంభ ధరతో ఈ కారు మార్కెట్‌లోకి రానుందని సమాచారం.

ఇక ఫీచర్ల పరంగా ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, ఎల్ఈడీ రన్నింగ్ ల్యాంప్స్, ఆటోమేటిక్ క్లైమెట్ కంట్రోల్, డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్‌బ్యాగ్స్, ఏబీఎస్ లాంటి రెగ్యులర్ ఫీచర్లతో పాటు యాపిల్ కార్‌ప్లేతో స్మార్ట్ ప్లే టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆండ్రాయిడ్ ఆటో సపోర్ట్ సిస్టమ్ కూడా ఉన్నాయి. 1.2 లీటర్ పెట్రోల్, 1.3 లీటర్ డీజిల్ ఇంజిన్స్‌నే కొనసాగించినప్పటికీ 1.0 లీటర్ బూస్టర్ జెట్ పెట్రోల్‌ను సైతం ఈసారి పరీక్షించవచ్చు. కారు మొత్తం బరువు 840-900 కేజీల వరకూ ఉండటం వల్ల మైలేజీ కాస్త పెరుగుతుంది. ఏఆర్ఏఐ సర్టిఫై చేసిన దాని ప్రకారమైతే పెట్రోల్ వెర్షన్ 21-22 కెఎంపీఎల్ ఇస్తే డీజిల్ వెర్షన్ 26-27 కెఎంపీఎల్ ఇస్తుంది.

భద్రత పరంగా గతంలో మారుతీ కార్లపై వచ్చిన విమర్శలకు సమాధానం చెప్పే ప్రయత్నమే చేస్తున్నారు. ఇటీవలే యూరో ఎన్‌సీఏపీ క్రాష్ టెస్ట్‌లను యూరో-స్పెసిఫికేషన్ 2018 స్విఫ్ట్‌పై చేసింది. స్టాండర్డ్ వేరియంట్ క్రాష్ టెస్ట్‌లో 3 స్టార్లు పొందితే, హైఎండ్ మోడల్.. అదీ ఫుల్ సేఫ్టీ ఫీచర్లుగా కంపెనీ పేర్కొన్న కారు నాలుగు స్టార్లు సాధించింది. ఎక్స్‌టీరియర్స్ పరంగా 2018 మోడల్‌లో ఒకటే సింగిల్ పీస్ గ్రిల్, ప్రొజెక్టర్ యూనిట్స్‌తో హెడ్‌ల్యాంప్స్, ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ డీఆర్ఎల్ వంటివి కనిపిస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి నవ్య | చిత్రజ్యోతి
బుధవారం • 3 జనవరి 2018

సారీ... స్పైడర్ గురించి మాట్లాడను

- రకుల్ ప్రీత్‌సింగ్



మహేశ్‌బాబుతో 'బ్రహ్మోత్సవం', దర్శకుడు మురుగదాస్‌తో 'తుపాకి' చిత్రానికి పనిచేసే అవకాశాన్ని రకుల్ మిస్ అయింది. అందుకే ఆ ఇద్దరి కలయికలో 'స్పైడర్'లో ఛాన్స్ రాగానే కథ కూడా వినకుండా ఒప్పేసుకున్నానని గతంలో తెలిపింది. విడుదలకు ముందు ఆ చిత్రం గురించి ఎంతో గొప్పగా మాట్లాడింది. ఇప్పుడు మాత్రం 'స్పైడర్' గురించి మాట్లాడటం ఇష్టంలేదని ఒక ఆంగ్ల న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రకుల్ పేర్కొంది. "స్పైడర్ గురించి మాట్లాడాలనుకోవడం లేదు. సినిమా ఆశించిన రీతిలో ఆడలేదనే అసహనంతో మాత్రం కాదు. అందులో నటించడం ఓ మంచి అనుభవం. నేనూ ఎంజాయ్ చేశా. దర్శకుడు మురుగదాస్‌తో పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించి ఆ సినిమా చేశా. అవకాశం వస్తే మళ్లీ ఆయనతో చేస్తా. అంతకు మించి ఆ సినిమా గురించి ఏంమాట్లాడలేను.. సారీ" అని ఆ ఇంటర్వ్యూలో వెల్లడించింది.

వారసుడొచ్చాడు!




భార్య వెరోనికా, పిల్లలతో విష్ణు

నూతన సంవత్సరం మంచు కుటుంబంలో మరింత ఆనందాన్ని నింపింది. కొత్త సంవత్సరం ప్రారంభం రోజునే విష్ణు సతీమణి విరోనిక పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. 'ఇట్స్ ఎ బోయ్' అంటూ విష్ణు ట్విట్టర్ ద్వారా తెలిపారు. "విరోనికా త్వరలోనే శిశువుకు జన్మనివ్వబోతుందనీ, ఈ వెయిటింగ్‌ను భరించలేకపోతున్నానని ఇటీవల విష్ణు ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. దానికి అభిమానులు వారసుడొస్తున్నాడనీ కమెంట్లు పెట్టడంతో "నాకు ఆరియానా, వివియానా ఇద్దరు వారసురాళ్లు ఉన్నారు. అమ్మాయి పుడితే మూడో వారసురాలు అవుతుంది. అబ్బాయి అయితే వారసుడు అవుతాడు. వారసత్వానికి ఆడ, మగ అనే తేడా లేదు" అని ఆయన సమాధానమిచ్చారు. ఏదేమైనా జనవరి ఒకటవ తేది ప్రత్యేకంగా నిలిచిందని మంచు ఫ్యామిలీ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రానాతో వరుణ్ కూడా...





యస్... దగ్గుబాటి రానాతో పాటు వరుణ్‌తేజ్ కూడా 'యస్' చెప్పేశారు. ఈ యంగ్ హీరోలిద్దరూ త్వరలో మల్టీస్టారర్ చేయనున్నారు. ఆల్రెడీ రానా మల్టీస్టారర్స్ చేశారు. అయితే.. వరుణ్‌కి మాత్రం ఇదే మొదటిది. ఇంతకీ, ఈ ఇద్దరూ ఏ సినిమాలో నటించబోతున్నారో తెలుసా? 'హాథీ మేరే సాథీ'. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ప్రభు సాల్మన్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో వరుణ్ కూడా నటిస్తున్నారని దర్శకుడు వెల్లడించారు. "రానా, వరుణ్... ఇద్దరివీ ఇంపార్టెంట్ క్యారెక్టర్స్. సీనియర్ నటులు కోట శ్రీనివాసరావుగారు కూడా కీలక పాత్రలో కనిపిస్తారు. ఈ నెల 25 నుంచి థాయ్‌ల్యాండ్‌లో షూటింగ్ మొదలవుతుంది. తెలుగు, హిందీ భాషల్లో సినిమాను చిత్రీకరించి, తమిళంలో అనువదించాలనుకుంటున్నాం" అని ప్రభు సాల్మన్ తెలిపారు. తెలుగులో ఈ సినిమాకి 'అడవి రాముడు' టైటిల్ పరిశీలనలో ఉందట. బీబీసీ, నేషనల్ జియోగ్రాఫిక్ చానళ్లలో పలు ఫిల్మ్స్ తీసిన అల్ఫోన్స్ రాయ్ ఈ చిత్రానికి కెమెరామ్యాన్‌గా వర్క్ చేస్తున్నారు.

"నేనెప్పుడూ ఏదీ ప్లాన్ చేయను



"నేనెప్పుడూ ఏదీ ప్లాన్ చేయను. కెరీర్ స్టార్టింగులో కమర్షియల్ సినిమాలు చేసే అవకాశం రావడం నా అదృష్టం. హీరోలు ఎటువంటి సినిమాలు చేసినా... అంతిమంగా కోరుకునేది మాస్-యాక్షన్ ఇమేజ్ నే కదా! నాకు త్వరగా ఆ ఇమేజ్ వచ్చింది. అలాగని, కేవలం కమర్షియల్ సినిమాల్లో మాత్రమే నటించాలనుకోవడం లేదు. ప్రేమకథలూ చేయాలనుంది. మంచి కథలొస్తే... ప్రయోగాలు చేయడానికీ నేను సిద్ధమే" అన్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. 'అల్లుడు శీను', 'స్పీడున్నోడు', 'జయ జానకి నాయక' వంటి కమర్షియల్ హిట్స్‌తో ప్రేక్షకులకు చేరువైన ఈ యువ హీరో పుట్టినరోజు బుధవారం (ఈ రోజే). ఈ సందర్భంగా మంగళవారం పాత్రికేయులతో ముచ్చటించిన సాయిశ్రీనివాస్ చెప్పిన సంగతులు...

- 'జయ జానకి నాయక' రూపంలో గతేడాది మధురమైన విజయం లభించింది. నా తొలి రెండు సినిమాలతో డ్యాన్సులు, ఫైటులు బాగా చేస్తాడనే పేరొచ్చింది. 'జయ జానకి నాయక'తో నటుడిగానూ మంచి పేరొచ్చింది. చాలా సంతోషంగా ఉంది. ప్రతి సినిమాకూ నా 'బెస్ట్' ఇవ్వడానికి ప్రయత్నిస్తా. అందుకోసం ఎంత కష్టపడడానికైనా నేను రెడీ. ఎందుకంటే... కొన్నేళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే... అందులో ఇంకొంచెం బాగా చేసుంటే బాగుండేది అనిపించకూడదు.
- వీవీ వినాయక్‌గారి దర్శకత్వంలో 'అల్లుడు శీను'తో హీరోగా పరిచయమయ్యాను. తర్వాత భీమనేని శ్రీనివాస్‌గారి దర్శకత్వంలో 'స్పీడున్నోడు' చేశా. స్నేహితుల నేపథ్యంలో నడిచే చిత్రమది. అందులోని క్లైమాక్స్‌లో నా నటన చూసి బోయపాటి శ్రీనివాస్‌గారు 'జయ జానకి నాయక' కథ రాశారు. మూడింటి కోసం నేను బాగా కష్టపడ్డాను. ముఖ్యంగా 'జయ జానకి నాయక' కోసం బాడీ బాగా పెంచి, తర్వాత తగ్గాను. 'బెల్లంకొండ సురేశ్ అబ్బాయి కాబట్టే పెద్ద పెద్ద దర్శకులతో పనిచేసే అవకాశాలు సులభంగా వస్తున్నాయ'నే వాళ్లకు నా కష్టం కనిపించదు కదా! అందువల్ల, నేను విమర్శలకు పెద్దగా విలువ ఇవ్వను. పట్టించుకోను. అన్నిటినీ సీరియస్‌గా తీసుకుంటే జీవితంలో ముందుకు వెళ్లలేం. ఎక్కడ ఉన్నామో అక్కడే ఉంటాం. సోషల్ మీడియాలోనూ నేను యాక్టివ్‌గా ఉండను. అందువల్ల, పెద్దగా విమర్శలు నా దగ్గరకు రాలేదు. తొలి చిత్రం నుంచి ప్రేక్షకులు, ప్రతి ఒక్కరూ నన్ను ప్రోత్సహిస్తూన్నారు.
- ప్రేమ, ప్రతీకారం, త్యాగం... నా దృష్టిలో ఎక్కువ సినిమాలు ఈ మూడింటిలో ఏదో నేపథ్యంలో వస్తాయి. ఇప్పుడు పంచభూతాల నేపథ్యంలో నేను చేస్తున్న 'సాక్ష్యం' ప్రతీకారాత్మక చిత్రాలకు కొత్త నాంది పలుకుతుంది. 'లక్ష్యం' తర్వాత దర్శకుడు శ్రీవాస్ గారు సొంతంగా కథ రాసిన చిత్రమిది. యాక్షన్ పరంగానూ 'సాక్ష్యం' కొత్తగా ఉంటుంది. పీటర్ హెయిన్ మాస్టర్ మా సినిమా కోసం 60 రోజులు వర్క్ చేస్తున్నారంటే... యాక్షన్ ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోండి. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా దుబాయ్ వెళ్లి సైక్లింగ్, ఫ్లై బోర్డింగ్ తదితర అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నా. ఇందులో వీడియో గేమ్ డైరెక్టర్‌గా, ట్రెండీ లుక్‌లో కనిపిస్తా.

పూలన్‌దేవి టైపండీ బాబూ!



నాగశౌర్య, రష్మిక

'చూపులకు అమ్మాయి పువ్వుల షేపులోనే ఉంటుంది. కానీ, పూలన్‌దేవి టైపు అండీ బాబు' అని హీరో నాగశౌర్య పాడుకుంటున్నారు. ఎందుకంటే... ఆయన అటువంటి అమ్మాయిని ప్రేమించారు మరి! నాగశౌర్య, రష్మికా మండన్న జంటగా వెంకీ కడుముల దర్శకత్వంలో ఉషా ముల్పూరి నిర్మించిన సినిమా 'ఛలో'. మహతి స్వర సాగర్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలోని రెండో పాట 'పువ్వుల షేపు... పూలన్‌దేవి టైపు'ను సోమవారం సీనియర్ పాత్రికేయులు పసుపులేటి రామారావు, బీఏ రాజు విడుదల చేశారు. అనంతరం చిత్ర సమర్పకులు శంకర్ ప్రసాద్ ఫిబ్రవరి 2న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. "నాకు 'ఆరెంజ్'లో పాటలు బాగా ఇష్టం. అటువంటి పాటలు కావాలని అడిగా. మహతి మంచి ఆల్బమ్ ఇచ్చాడు. సినిమా బాగా వచ్చింది. హిట్టవుతుందని నమ్ముతున్నా. నిర్మాతలు మా తల్లిదండ్రులు కావడంతో కొడుకు కోసం ఎక్కువ ఖర్చుపెట్టారు" అన్నారు నాగశౌర్య. ఈ కార్యక్రమంలో చిత్రనిర్మాత ఉషా ముల్పూరి, పాటల రచయిత కాశర్ల శ్యామ్, ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి 'రంగులరాట్నం'



రాజ్‌తరుణ్, చిత్రా శుక్లా

రాజ్‌తరుణ్, చిత్రా శుక్లా జంటగా అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మించిన 'రంగులరాట్నం' చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఉయ్యాల జంపాల' రాజ్‌తరుణ్‌తో అన్నపూర్ణ సంస్థ నిర్మించిన రెండో చిత్రమిది. శ్రీరంజని దర్శకత్వం వహించారు. చిత్రీకరణ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. సితార, ప్రియదర్శి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఎల్.కె.విజయ్, సంగీతం: శ్రీచరణ్ పాకాల, ఎడిటింగ్: శ్రీకర ప్రసాద్.

ఇమామీ వంటనూనెలకు సల్మాన్ ప్రచారం



న్యూఢిల్లీ: దేశీయ ఎఫ్ఎంసిజి సంస్థ ఇమామీ.. తన వంట నూనెల బ్రాండ్‌కు బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌ను ప్రచారకర్తగా నియమించుకుంది. ఇప్పటికే సంస్థ వంట నూనెలకు అమితాబ్‌బచ్చన్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా బిగ్ బితో పాటు సల్మాన్ కూడా తోడయ్యారు. ప్రస్తుతం సంస్థ మూడు బ్రాండ్‌నేమ్‌లతో వంట నూనెలను విక్రయిస్తున్నది.

పారిశ్రామికం ఉరకలు



- డిసెంబరు పిఎంఐ 54.7 పాయింట్లు
- ఐదేళ్లలో బలమైన వృద్ధి నమోదు

న్యూఢిల్లీ : దేశంలో తయారీ రంగం 2017 సంవత్సరం చివరి నెలలో దూసుకుపోయింది. తయారీ రంగంలో కార్యకలాపాలకు దర్పణం పట్టే పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) డిసెంబరు నెలలో 54.7 పాయింట్లకు చేరింది. కొత్త ఆర్డర్లు వెల్లువెత్తడం ఇందుకు కారణం. ఇది ఐదేళ్లలో బలమైన వృద్ధి రేటు. నవంబరు నెలలో ఇది 52.6 పాయింట్లుంది. పిఎంఐ 50 పాయింట్ల కన్నా పైన ఉంటే ఆ విభాగం వృద్ధిపథంలో ఉన్నదని, అంతకన్నా దిగువన ఉంటే ఆ రంగం తిరోగమనంలో ఉన్నదని సంకేతం. ఇండెక్స్ 50 పాయింట్ల కన్నా పైన నిలవడం ఇది వరుసగా ఐదో నెల. పిఎంఐ కోసం పరిగణనలోకి తీసుకునే మూడు విభాగాల్లోనూ.. వినియోగ వస్తువులు, ఇంటర్మీడియేటరీ వస్తువులు, ఇన్వెస్ట్‌మెంట్‌ల్లో డిసెంబరు నెలలో బలమైన వృద్ధి నమోదైంది. 2012 డిసెంబరు, 2016 అక్టోబరు నెలల తర్వాత ఉత్పత్తిలోను, కొత్త ఆర్డర్లలోను కూడా భారీ వృద్ధి నమోదు కావడం ఇదే ప్రథమమని ఐహెచ్ఎస్ మార్కిట్ ఆర్థికవేత్త, నివేదిక రచయిత అష్నా దోధియా అన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి డిమాండు పెరగడం ఈ వేగానికి కారణమని ఆమె అన్నారు. పెరిగిన జోరుకి దీటుగా పారిశ్రామిక సంస్థలు కొత్త ఉద్యోగుల నియామకాలను కూడా చేపట్టాయని, 2012 ఆగస్టు తర్వాత నియామకాలు ఇంత వేగం అందుకోవడం ఇదే ప్రథమమని ఆమె తెలిపారు.

జూలైలో ప్రవేశపెట్టిన జిఎస్‌టి వల్ల ముడిసరుకు వ్యయాలు పెరిగి అందుకు సంబంధించిన ద్రవ్యోల్బణం సూచీ ఏప్రిల్ నెల తర్వాత గరిష్ఠ స్థాయికి పెరిగిందని ఆమె చెప్పారు. ఆర్థిక రంగం ఇటీవల ఎదురైన ప్రతికూలతలను సర్దుకునే ప్రయత్నంలో ఉన్న దశలో సవాళ్లు ముందున్నప్పటికీ పునరుజ్జీవం మాత్రం బలంగానే ఉన్నదని అష్నా అన్నారు. భవిష్యత్ ఉత్పాదకత సూచి కూడా రానున్న కాలంలో ఉత్పాదకతలు పెరుగుతాయన్న సంకేతాన్నే ఇస్తున్నదని చెప్పారు. సర్వేలో పాల్గొన్న వారిలో ప్రతీ ఐదుగురిలో ఒకరు ఉత్పత్తి పెరుగుతుందనే అంచనానే ప్రకటించారు. ఇది సెంటిమెంట్ బలపడిందనేందుకు సంకేతమని, దీన్ని బట్టి వచ్చే 12 నెలల కాలంలోనూ మార్కెట్ పరిస్థితులు మెరుగ్గానే ఉంటాయని ఆశించవచ్చునని ఆ నివేదిక పేర్కొంది.

బ్యాంకులు బాదేస్తున్నాయ్ ...

- గగ్గోలు పెడుతున్న ఖాతాదారులు.. కనీస నిల్వ పేరుతో బ్యాంకుల వాయింపు
- ఎస్‌బిఐ క్యూ2 లాభం కంటే పెనాల్టీల సంపాదనే ఎక్కువ



హైదరాబాద్: ఖాతాల్లో కనీస నిల్వ లేదన్న సాకుతో బ్యాంకులు ఖాతాదారులను ఎడాపెడా బాదుతున్నాయి. రెగ్యులర్ బిజినెస్‌లో సంపాదించే లాభాలకంటే కూడా కొన్ని బ్యాంకులకు, ఇలా కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్న మొత్తాలే ఎక్కువగా ఉంటున్నాయి. బ్యాంకులు హఠాత్తుగా ఇలా వడ్డనలకు దిగడంతో ఖాతాదారులు గగ్గోలు పెడుతున్నారు. ఖాతాల్లో కనీస నిల్వలేదన్న కారణంగా గతేడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో పిఎస్‌యు బ్యాంకులు ఇన్వెస్టర్ల నుంచి ముక్కుపిండి వసూలు చేసిన పెనాల్టీల మొత్తం 2,320 కోట్ల రూపాయలుంది. దిగ్గజ బ్యాంకింగ్ సంస్థ ఎస్‌బిఐ వాటా ఈ మొత్తంలో 1,771 కోట్ల రూపాయలుంది. ఎస్‌బిఐ గతేడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో సంపాదించిన నికర లాభం 1,581 కోట్ల రూపాయల కంటే, ఇలా పెనాల్టీల పేరుతో ఖాతాదారుల నుంచి జబర్దస్తీగా వసూలు చేసిన మొత్తమే ఎక్కువ. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత మోదీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం, ఆర్‌బిఐ అండతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే కనీస నిల్వ నిబంధనలను బ్యాంకులు మళ్లీ తెరపైకి తెచ్చాయి. నిబంధనలకు అనుగుణంగా ఖాతాల్లో కనీస నిల్వను నిర్వహించకుంటే జరిమానాలు వేస్తున్నాయి. చార్జీలు వసూలు చేస్తున్నాయి. బేసిక్ సేవింగ్స్ ఖాతాలు, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఖాతాలకు మాత్రం ప్రస్తుతం ఈ చార్జీల నుంచి మినహాయింపు ఉంది.

> బ్యాంకులు వసూలు చేస్తున్న చార్జీలు అడ్డగోలుగా ఉన్నాయి. కనీస నిల్వ కంటే తక్కువగా ఉన్న మొత్తంపై వార్షికంగా 78 శాతం వరకు చార్జీల కింద కొన్ని బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. నిజానికి ఆర్‌బిఐ నిబంధనలను కూడా ఈ విషయంలో బ్యాంకులు తుంగలో తొక్కుతున్నాయి.

ఏ బ్యాంకు వాటా ఎంత ?

కనీస నిల్వ నిబంధనల పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) పెనాల్టీల కింద సంపాదించిన రాబడి ఏప్రిల్-నవంబరు కాలంలో 97.34 కోట్ల రూపాయలుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్జన 68.67 కోట్ల రూపాయలుండగా కెనరా బ్యాంకు సంపాదన 62.16 కోట్ల రూపాయలుంది.

ఖాతాలో ఎంత ఉండాలి..

ఎస్‌బిఐ బ్యాంకు నిబంధనల ప్రకారం, మెట్రో నగరాల్లోని బ్యాంకు శాఖల్లో ఖాతాలున్నవారు కనీసం 5,000 రూపాయలు నిల్వ ఉంచాలని తొలుత ప్రకటించారు. తర్వాత దీనిని 3,000 రూపాయలకు తగ్గించారు. అర్బన్ ఏరియాల్లోని బ్యాంకు శాఖల్లో 3,000 రూపాయల కనీస నిల్వ, సెమి అర్బన్ ఏరియాల్లో 2,000 రూపాయలు. గ్రామీణ ప్రాంత శాఖల్లో కనీసం 1,000 రూపాయల నిల్వ ఉండాలి. పెన్షనర్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులకు మాత్రం మినహాయింపునిచ్చారు.

ఎంత వడ్డిస్తున్నారు..

ఎస్‌బిఐ ఈ మధ్యనే చార్జీలను సవరించింది. మెట్రో నగరాల్లో కనీస నిల్వకంటే సొమ్ము 75 శాతం పైగా తక్కువగా ఉంటే 100 రూపాయల పెనాల్టీ ప్లస్ సర్వీస్ టాక్స్ విధిస్తున్నారు. కనీస నిల్వకంటే 50 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉంటే మాత్రం 50 రూపాయల వడ్డన ఆపై సర్వీస్ టాక్స్ ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో పెనాల్టీ 20-25 రూపాయల మధ్యన ఉంది. సర్వీసు టాక్స్ ఎలాగూ ఉంటుంది.

సిర్పూర్ పేపర్ రేసులో ఐటిసి, జెకె పేపర్ !

- ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ సమర్పించిన కంపెనీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : తెలంగాణలోని సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్‌ను కొనుగోలు చేసేందుకు ఐటిసి గ్రూప్, జెకె పేపర్ లిమిటెడ్, వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ లిమిటెడ్, కోల్‌కతాకు చెందిన కోహినూర్ గ్రూప్ ఆసక్తి కనబరుస్తున్నాయి. తెలంగాణలో ప్రముఖ పేపర్ మిల్లుగా ఉన్న సిర్పూర్ పేపర్ మిల్స్‌ను 2016 అక్టోబరులో రుణాలు చెల్లించకపోవటంతో ఐడిబిఐ బ్యాంక్ స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సిర్పూర్ పేపర్ మిల్స్‌కు సంబంధించి దివాలా (ఇన్‌సాల్వెన్సీ) ప్రొసీడింగ్స్.. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్ ముందున్నాయి. కేసుకు సంబంధించి విచారణ సాగుతున్న తరుణంలో ఎన్‌సిఎల్‌టి బెంచ్‌కు ఐటిసి సహా పలు కంపెనీలు తమ ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాయి.

ఆసక్తి వ్యక్తీకరణలకు సంబంధించి తుది గడువు గత ఏడాది డిసెంబరు మూడో వారంలో ముగియగా ఈ బిడ్లను ఈ నెలలోనే తెరిచే అవకాశం కనిపిస్తోంది. కాగా సిర్పూర్ పేపర్ మిల్స్‌కు సంబంధించి ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ (ఐఆర్‌పి)గా రామ్ కనూంగో వ్యవహరిస్తున్నారు.

1938లో ప్రారంభం..



పల్ప్, పేపర్ బోర్డ్స్ సహా వెరైటీ పేపర్స్ తయారీలో సిర్పూర్ పేపర్ మిల్స్.. దేశంలోనే అతిపెద్ద తయారీదారుగా ఉంది. 1938లో హైదరాబాద్ ప్రొవెన్షియల్ హయాంలో ఏర్పాటైంది. సికె బిర్లా గ్రూప్ సారథ్యంలో కార్యకలాపాలు సాగించిన ఈ కంపెనీ అనంతరం పొద్దార్ కుటుంబమైన రంజన్, దేవాశిష్ పొద్దార్ చేతుల్లోకి వెళ్లింది. ముడి సరుకుల ధరలు పెరగటంతో పాటు నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోవటం, వరుస త్రైమాసికాల్లో నష్టాలను మూటగట్టుకోవటంతో 2014 సెప్టెంబరులో సిర్పూర్ పేపర్స్ మిల్స్ లాకౌట్ ప్రకటించింది. మరోవైపు మిల్లు యాజమాన్యం రుణాలను చెల్లించకపోవటంతో 2016 అక్టోబరులో 422 కోట్ల రూపాయల బకాయిలను వసూలు చేసుకునేందుకు ఐడిబిఐ బ్యాంక్ ఆస్తులను స్వాధీనం చేసుకుని అమ్మకానికి పెట్టింది. ఇందులో భాగంగానే 2017 అక్టోబరులో సిర్పూర్ పేపర్ మిల్స్‌కు రుణాలిచ్చిన రుణదాతలు ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించారు. మరోవైపు సంస్థ దాదాపు 3,000 మందికి ఉపాధి కల్పిస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం కూడా మిల్లును పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది. అంతేకాకుండా మిల్లును పునరుద్ధరించేందుకు ఆసక్తి కనబరుస్తున్న సంస్థలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపింది.

మెడ్‌ప్లస్ రూ.750 కోట్ల సమీకరణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రమోటర్ మధుకర్ గంగాడి.. గోల్డ్‌మన్ శాచ్ నుంచి 750 కోట్ల రూపాయలు (11.5 కోట్ల డాలర్లు) సమీకరించారు. ప్రస్తుతం కంపెనీలో ఉన్న ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ల నుంచి వాటాలను కొనుగోలు చేసేందుకు గాను మధుకర్ ఈ మొత్తాలను సమీకరించినట్లు తెలిసింది. ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన అమెరికాకు చెందిన మౌంట్ కెల్లెట్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ఎల్‌పి, భారత్‌కు చెందిన టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ లిమిటెడ్, అజయ్ పిరామల్‌కు చెందిన ఇండియా వెంచర్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మెడ్‌ప్లస్‌లో 69 శాతం వాటాలున్నాయి.

మౌంట్ కెల్లెట్ తన అనుబంధ సంస్థ ఎంకెసిపి డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ (మారిషస్) లిమిటెడ్ ద్వారా మెడ్‌ప్లస్‌లో 49 శాతం వాటాలను కలిగి ఉండగా టీవీఎస్ శ్రీరామ్ గ్రోత్ ఫండ్-1 కు 10.59 శాతం, పిరామల్ సారథ్యంలోని ఇండియా వెంచర్ ట్రస్ట్ ఫండ్-1కి 9.09 శాతం వాటాలున్నాయి. ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్లు.. మెడ్‌ప్లస్ నుంచి తప్పుకోవాలని భావిస్తుండటంతో సంస్థ ప్రమోటర్ మధుకర్ డెట్ ఫైనాన్సింగ్ రూపంలో గోల్డ్‌మన్ శాచ్ నుంచి గత నెలలో ఈ మొత్తాలను సమీకరించారు. తాజా డీల్‌తో మెడ్‌ప్లస్‌లో ప్రమోటర్ వాటా దాదాపు 90 శాతానికి చేరుకోనుంది.

కాగా గత ఏడాది ఆగస్టులోనే ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన జనరల్ అట్లాంటిక్, ట్రూనార్త్.. ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్ల నుంచి వాటాలను చేజిక్కించుకోవటం ద్వారా మెడ్‌ప్లస్‌లో 20 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయ్యాయి. అయితే ఆ డీల్ కుదరకపోవటంతో తాజాగా గోల్డ్‌మన్ శాచ్ నుంచి మెడ్‌ప్లస్ ఈ మొత్తాలను సమీకరించింది.

2006లో కార్యకలాపాలు ప్రారంభించిన మెడ్‌ప్లస్ ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో 1,400 స్టోర్లను నిర్వహిస్తోంది. విస్తరణలో భాగంగా ఫ్రాంఛైజీ రూపంలో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు తన సేవలను విస్తరించింది. మెడ్‌ప్లస్ స్టోర్లతో పాటు పాథ్‌లాబ్స్, రైట్ క్యూర్ పేరుతో హాస్పిటల్స్‌కు మెడికల్, సర్జికల్ ఉత్పత్తులను సరఫరా చేస్తోంది. దీంతోపాటు మెడ్‌ప్లస్ మార్ట్ డాట్‌కామ్ పేరుతో ఆన్‌లైన్ మెడికల్ స్టోర్, మెడ్‌ప్లస్ లెన్స్ పేరుతో ఆప్టికల్ స్టోర్స్‌ను నిర్వహిస్తోంది.

ఎంఎఫ్‌ల ఉమ్మడి ఆస్తులు

రూ.22.35 లక్షల కోట్లు

ముంబై : మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమ ఆస్తుల పరిమాణం 2017 సంవత్సరంలో 22 లక్షల కోట్ల రూపాయల మైలురాయిని దాటింది. సెబి సహా పలు సంస్థలు చేపట్టిన ఇన్వెస్టర్ల చైతన్య కార్యక్రమాలు, ఈక్విటీ మార్కెట్ల జోరుతో ఎంఎఫ్ స్కీమ్‌లపై ఇన్వెస్టర్ల ఆసక్తి కారణంగా గత ఏడాది మొత్తం మీద 5.4 లక్షల కోట్ల రూపాయల నిధులు పరిశ్రమకు సమకూరాయి. ఈ ఏడాది కూడా అదే తరహా నిధుల రాకను తాము ఆశిస్తున్నట్టు ఫండ్ పరిశ్రమలు చెబుతున్నాయి. 2016 సంవత్సరంతో పోల్చితే 2017 డిసెంబరు చివరికి ఫండ్ సంస్థల నిర్వహణలోని ఆస్తుల (ఎయుఎం) విలువ 16.93 లక్షల కోట్ల నుంచి 22.35 లక్షల కోట్ల రూపాయలకు చేరినట్టు ఎఎంఎఫ్ఐ గణాంకాలు చెబుతున్నాయి. ఎంఎఫ్ సంస్థల ఆస్తుల విలువ పెరగడం వరుసగా ఇది ఐదో సంవత్సరం. ప్రధానంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లలో (ఎస్ఐపి) పెట్టుబడులకు అధిక శాతం మంది మొగ్గు చూపించడం కూడా ఆస్తుల విలువ స్థిరంగా పెరగడానికి దోహదపడిందని చెబుతున్నారు. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎంఎఫ్ సంస్థ 2,93,338 కోట్ల రూపాయల ఆస్తులతో అగ్రగామిగా కొనసాగుతుండగా హెచ్‌డిఎఫ్‌సి ఎంఎఫ్, రిలయన్స్ ఎంఎఫ్, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఎంఎఫ్, ఎస్‌బిఐ ఎంఎఫ్ తర్వాతి స్థానాల్లో టాప్ 5లో నిలిచాయి.

జిఎంఆర్ ఛత్తీస్‌గఢ్ ప్రాజెక్ట్‌పై అదానీ, నైవేలీ కన్ను

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జిఎంఆర్ గ్రూపునకు ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న 1,370 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో వాటాలు కొనుగోలు చేసేందుకు అదానీ పవర్, నైవేలీ లిగ్నైట్ ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్లాంట్‌ను నిర్వహిస్తున్న జిఎంఆర్ ఛత్తీస్‌గఢ్ ఎనర్జీ లిమిటెడ్ రుణదాతల కన్సార్టియం.. సంస్థలో తమ వాటాను విక్రయించాలని చూస్తున్నాయి. రుణదాతల కన్సార్టియం వాటాను దక్కించుకునేందుకు అదానీ, నైవేలీతో పాటు అమెరికా, బ్రిటన్‌కు చెందిన ఇన్వెస్టర్లు కూడా ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. యాక్సిస్ బ్యాంక్ నేతృత్వంలోని కన్సార్టియం వ్యూహాత్మక రుణ పునర్వ్యవస్థీకరణ (ఎస్‌డిఆర్) ప్రక్రియలో భాగంగా సంస్థకిచ్చిన రూ.2,992 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చుకున్నాయి. ప్రస్తుత్తం బ్యాంకుల కన్సార్టియానికి ఈ ప్రాజెక్టులో 52.4 శాతం వాటా ఉంది.

కోల్ ఇండియా

సిఎండిగా శ్రీధర్‌ను నియమించండి

- కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ


హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): కోల్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఎఎస్ అధికారి ఎన్ శ్రీధర్‌ను నియమించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి సంజీవ్ భట్టాచార్యకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ లేఖ రాశారు. గత కొంతకాలంగా కోల్ ఇండియా సిఎండి పోస్టు ఖాళీగా ఉంది. దీనికోసం పలు దఫాలుగా కోల్ ఇండియా నోటిఫికేషన్లు కూడా ఇచ్చింది. ఆ పోస్టు భర్తీ కాలేదు. 1997 బ్యాచ్‌కు చెందిన శ్రీధర్ నాలుగేళ్లకు పైగా సింగరేణి సిఎండిగా పనిచేస్తున్నారు. కోల్ ఇండియా సిఎండి పోస్టుకు సిఫారసు చేయాలని ప్రభుత్వానికి ఆయన గత ఏడాది డిసెంబరు 19వ తేదీన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో సింగరేణి సిఎండిలుగా పనిచేసిన నర్సింగ్ రావు, సుతీర్థ భట్టాచార్య కోల్ ఇండియా సిఎండిలు బాధ్యతలు నిర్వర్తించటం విశేషం.

పన్ను బకాయిల కోసం నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): పన్ను బకాయిల కోసం ఈ నెల 3 నుంచి 18 వరకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు స్టేట్ టాక్స్ కమిషనర్ వి అనిల్ కుమార్ తెలిపారు. జూలై నుంచి అమలులోకి వచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్‌టి, అంతకుముందు అమలులో ఉన్న విలువ ఆధారిత పన్ను (వ్యాట్) బకాయిలను చెల్లించాలని ఆయన పన్ను చెల్లింపుదారులకు సూచించారు. ఈ నెల 3 నుంచి నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో బకాయిలను చెల్లించాలని తెలిపారు. ఈ నెల 18 లోపు చెల్లించని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్ చేయడం, ఆస్తుల జప్తు, రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగం వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనవసర భయాలు వద్దు

- ఎఫ్ఆర్‌డిఐతో గతంలో కంటే మరింత భద్రత: జైట్లీ



న్యూఢిల్లీ : ప్రతిపాదిత ఎఫ్ఆర్‌డిఐ బిల్లుపై బ్యాంకు డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. డిపాజిట్ల చెల్లింపునకు ఢోకా లేకుండా మరిన్ని చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు. బీమా హామీ ఉండే డిపాజిట్ల చెల్లింపు పరిమితిని రూ.లక్షకు మించి పెంచేందుకు వచ్చే సూచనలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ బిల్లుతో బ్యాంకుల్లో ప్రజల డిపాజిట్లకు భద్రత ఉండదని వ్యక్తమవుతున్న భయాలు అపోహలని తోసిపుచ్చారు. 'ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో డిపాజిట్లకు చెల్లింపుకు సంబంధించి ఎప్పుడు పరోక్షంగా ప్రభుత్వ హామీ ఉంటుంది. అది మున్ముందు కొనసాగుతుంది' అన్నారు. జైట్లీ ప్రకటనకు ముందే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసింది. ఈ బిల్లుపై మీడియాలో ముఖ్యంగా సోషల్ మీడియాలో వ్యక్తమైన ఆందోళనకు అర్థపర్థం లేదని తెలిపింది. నిజానికి ఈ బిల్లుతో డిపాజిటర్ల సొమ్ముకు గతంలో కంటే ఎక్కువ భద్రత చేకూరుతుందని పేర్కొంది. 'ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం ఏదైనా బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ దివాలా తీస్తే, బీమా హామీ ఉన్న రూ.లక్ష డిపాజిట్ చెల్లింపునకు మాత్రమే హామీ ఉంటుంది. అంతకుమించిన డిపాజిట్లను హామీ ఉన్న రుణ దాతల అప్పులు, ప్రభుత్వ బకాయిలు తీర్చాక మిగిలిన మొత్తం నుంచి మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఎఫ్ఆర్‌డిఐ నిబంధనల ప్రకారం బీమా హామీ ఉన్న రూ.లక్ష లోపు డిపాజిట్లు చెల్లించిన తర్వాతే మిగిలిన ఆస్తుల్లోంచి ముందుగా రూ.లక్ష కంటే ఎక్కువ విలువైన డిపాజిట్లు చెల్లిస్తారు. ఆ తర్వాతే హామీ లేని రుణాలు, ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తారు' అని పేర్కొంది. ఈ బిల్లులో పేర్కొన్న బెయిల్ ఇన్ (దివాలా) నిబంధనపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో బిల్లును ఇప్పటికే పార్లమెంట్ స్థాయీ కమిటీకి నివేదించారు. ఈ కమిటీ బడ్జెట్ సమావేశాల్లోగా తన నివేదిక ఇవ్వాలి. అత్యంత అరుదైన సందర్భాల్లో తప్ప మన దేశంలో బ్యాంకులు దివాలా తీసే పరిస్థితే ఉత్పన్నం కాదని ప్రభుత్వం చెబుతోంది. అలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా ప్రభుత్వం అలాంటి బ్యాంకులను ఆదుకోకుండా తప్పించుకునే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

సవాళ్ల నేపథ్యంలో సరికొత్త సారథ్యం

ఇన్ఫీ సిఇఒగా బాధ్యతలు చేపట్టిన సలీల్ పరేఖ్

న్యూఢిల్లీ/బెంగళూరు: దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు కొత్త ఎండి, సిఇఒగా సలీల్ పరేఖ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాంకేతికత అత్యంత వేగంగా, విధ్వంసక రీతిలో మార్పులకు లోనవుతున్న నేపథ్యంలో సంస్థ పగ్గాలు చేపట్టడం ఉత్సాహభరితంగా ఉందని పరేఖ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తొలి రోజు ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను ఓసారి చుట్టేయడంతో పాటు కొంత మంది ఉద్యోగులను కలిసి వారితో మాట్లాడారు. కొందరు సిబ్బందితో సెల్ఫీలు కూడా దిగారు. శరవేగంగా మార్పులకు లోనవుతున్న టెక్నాలజీ ప్రపంచంలో ప్రతి ఉద్యోగి తన వంతు పాత్ర పోషించాలని, భవిష్యత్ సాంకేతికతలకు తగ్గట్టుగా తమ నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని సిబ్బందిని ఉద్దేశించి చేసిన వీడియో ప్రసంగంలో పరేఖ్ పేర్కొన్నారు. ఈనెల 12న ఇన్ఫోసిస్ మూడో త్రైమాసిక (అక్టోబరు-డిసెంబరు) ఆర్థిక ఫలితాలను ప్రకటించనుంది. ఫలితాల విడుదల సమావేశంలో పరేఖ్.. సంస్థను వృద్ధి పథంలో నడిపించేందుకు ఎలాంటి వ్యూహాన్ని ప్రకటిస్తారని ఇన్వెస్టర్లు, మార్కెట్ ట్రేడర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



పరేఖ్ రాకతో బాగా కలిసిరానుంది: పాయ్

సలీల్ పరేఖ్ సిఇఒ, ఎండిగా బాధ్యతలు చేపట్టడం ఇన్ఫోసిస్‌కు బాగా కలిసి రానుందని సంస్థ మాజీ సిఎఫ్ఒ టివి మోహన్‌దాస్ పాయ్ అభిప్రాయపడ్డారు. ఐటీ వ్యాపారంతో పాటు ఈ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులపై పూర్తి పట్టున్న వ్యక్తి అని పాయ్ పేర్కొన్నారు. పరేఖ్ బెంగళూరులోని సంస్థ ప్రధాన కార్యాలయం నుంచే పనిచేయడం ఇన్ఫోసిస్‌కు బాగా కలిసొచ్చే అంశమని అన్నారు. మాజీ సిఇఒ విశాల్ సిక్కా సంస్థ కార్యకలాపాలను ఎక్కువగా అమెరికా నుంచే నిర్వహించేవారని పాయ్ ఆరోపించారు.

అధునిక టెక్నాలజీకి అడ్డాగా హైదరాబాద్

> ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాలుగేళ్లలోనే తెలంగాణ తానేమిటో నిరూపించుకుంది. ప్రపంచాన్ని ఆకర్షిస్తూ, అందరి అంచనాలను మించిన వేగంతో దూసుకుపోతున్నది. భిన్న రంగాల్లో తెలంగాణ విజయాలకు అనేక సాక్ష్యాలున్నాయి. ఐటి, హైటెక్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ సాధించిన విజయాలను పరామర్శిస్తూ, కొత్త సంవత్సరానికి సంబంధించిన అంచనాలను ఆవిష్కరిస్తూ హైదరాబాద్‌కు చెందిన టెక్నోక్రాట్, పెగాసిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్, కంట్రీహెడ్ ఇ. సుమన్ రెడ్డి రాసిన వ్యాసం 'ఆంధ్రజ్యోతి బిజినెస్' పాఠకుల కోసం.

గత కొద్ది సంవత్సరాల్లోనే భిన్న రంగాల్లో తెలంగాణ అనేక విజయాలను నమోదు చేసింది. ముఖ్యంగా ఐటి, హై టెక్నాలజీ రంగాల్లో ఈ కొత్త రాష్ట్రం శరవేగంగా దూసుకుపోతున్నది. వచ్చే ఐదేళ్లలో ఐటి ఎగుమతులను రెట్టింపు చేయాలన్న లక్ష్యం దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. సమ్మిళిత వృద్ధిలో భాగంగా ద్వితీయ శ్రేణి పట్టణాల్లోనూ ప్రభుత్వం ఐటి హబ్స్ ఏర్పాటుచేస్తోంది. బుద్వేల్ సమీపంలో డేటా ఎనలిటిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఆహ్వానించదగింది. హైదరాబాద్‌ను ఐటికి సంబంధించి ప్రపంచంలోనే అంతిమ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ఈ దిశగా తీసుకుంటున్న చర్యలు, ఐటి హబ్‌గా విస్తరించాలనుకుంటున్న ఇతర నగరాలకు ఒక సవాలు. ప్రపంచవ్యాప్తంగా ఐటి-బిపిఎం మార్కెట్ సైజు సుమారు 15,400 కోట్ల డాలర్లు ఉంటుంది. 2015-16లో తెలంగాణ ఐటి ఎగుమతుల మొత్తం 68,232 కోట్ల రూపాయలు. 2016-17లో 13.85 శాతం వృద్ధి రేటుతో 85,470 కోట్ల రూపాయలకు చేరాయి. ఐటిని ప్రోత్సహించే పాలసీలతో పాటు ఐటి పరిశ్రమ విస్తరణకు వీలుగా హార్డ్‌వేర్, ఐఒటి, ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాలను కూడా రాష్ట్రం రూపొందించింది. కొన్ని విభాగాలకు పరిమితం కాకుండా టెక్నాలజీలోని అన్ని విభాగాల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్న తపన తెలంగాణ విధాన నిర్ణేతల్లో కనిపిస్తోంది. బిగ్ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీలపై ఫోకస్ పెంచింది. పౌర సేవల డిజిటైజేషన్‌కు ప్రాధాన్యత ఇస్తోంది. ప్రస్తుతం 4.3 లక్షలున్న ఐటి ఉద్యోగుల సంఖ్య 2020 నాటికి రెట్టింపు కావాలన్నది లక్ష్యంగా నిర్ణయించుకుంది. పరోక్ష ఉపాధి 10 లక్షల నుంచి 20 లక్షలకు చేరే అవకాశం ఉంది.

ఐటి పరిశ్రమ విస్తరణకు సోషల్ ఇన్‌ఫ్రా, విధానాల అనుకూలత, టాలెంట్ లభ్యత.. ఈ మూడూ కీలకం. ఈ సానుకూలతలు హైదరాబాద్‌కు ఉన్నాయి. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో రియల్టీ ధరలు తక్కువ. ఆఫీస్ స్పేస్‌ను కంపెనీలు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నాయి. అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం కాకుండా నగరం చుట్టూ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు ఐటి శాఖ మంత్రి కె తారక రామారావు ప్రకటించారు. బిజినెస్, సోషల్ ఇన్‌ఫ్రాతో కూడిన ఈ కొత్త టౌన్‌షిప్‌ల వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మరోవైపు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ పెట్టుబడులకు ఇన్వెస్టర్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. టిఎస్ఐపాస్ వంటి పాలసీలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు దోహదం చేస్తున్నాయి. వివిధ దేశాలు, నగరాల నుంచి పలు కంపెనీలు తమ ఆర్ అండ్ డి సెంటర్స్‌ను హైదరాబాద్‌కు తరలిస్తున్నాయి. దీనివల్ల తెలంగాణ ఇన్నోవేషన్ సెంటర్‌గా కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.



కేవలం బ్యాక్ ఆఫీస్ సర్వీసులకు వెసులుబాటు ఉన్న కేంద్రంగా కాకుండా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం, మేధో సంపత్తితో కూడిన సర్వీసులను అందించే కేంద్రంగా హైదరాబాద్ అవతరిస్తోంది. ఆధునిక యుగంలో వ్యాపారసంస్థలు రాణించాలన్నా, పోటీలో నిలదొక్కుకొని ముందుకు పోవాలన్నా టెక్నాలజీనే కీలక ఆయుధం. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో శరవేగంగా మార్పులు వస్తున్నాయి. సంప్రదాయంగా బ్యాక్ ఎండ్ ఆఫీస్ వర్క్, క్లయింట్ ప్రాజెక్టలకు కేంద్రంగా భారత్‌కు పేరు. తక్కువ స్థాయి లేదా మధ్యస్థాయి నైపుణ్యాలు అవసరమైన ఈ పనులతోనే దేశంలోని పలు ఐటి కంపెనీలు రాణిస్తూ వచ్చాయి. ఇప్పుడు అత్యంత సంక్లిష్టమైన నైపుణ్యాలున్న విభాగాల్లో డిమాండ్ పెరుగుతోంది. ఉద్యోగావకాశాలు కూడా అక్కడే ఉన్నాయి. ఎనలిటిక్స్, ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది అపోహనే. కొత్త ఉద్యోగాలు అనేకం వస్తాయి. కొత్త సంవత్సరంలో ఈ మార్పులను మనం గమనించవచ్చు. బహుళజాతి కంపెనీల నుంచి ఆర్ అండ్ డి, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా ఎనలిటిక్స్, ఇతర ప్రత్యేకమైన టెక్నాలజీ విభాగాల్లో సర్వీసులకు డిమాండ్ పెరుగుతుంది. టెక్నాలజీతో పాటు అప్‌డేట్ అవుతున్నవారు, టెక్నాలజీ కంటే ఒక అడుగుముందు నిలబడగలిగేవారు.. ఈ మార్పుల నుంచి లబ్ది పొందుతారు. ఈ విషయంలో ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ నాలెడ్జ్ (టాస్క్) ఏర్పాటుతో పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య సమన్వయానికి వెసులుబాటు కలిగింది. టి- హబ్ రెండో దశ కూడా పూర్తికానుంది.

భవిష్యత్ అంతా కొత్త టెక్నాలజీలదే. సిస్టమ్స్, డివైజెస్ పరస్పరం సంభాషించుకునే కాలంలోకి మనం ప్రవేశిస్తున్నాం. కార్పొరేట్ సంస్థలకు సమీకృత టెక్నాలజీ ప్లాట్‌ఫామ్స్ కావాలి. కొత్త టెక్నాలజీలు, నైపుణ్యాల అవసరాలు పెరుగుతున్నా కొద్దీ మరిన్ని కంపెనీలు హైదరాబాద్ వంటి కేంద్రాలను వెతుక్కుంటూ వచ్చి ఇన్వెస్ట్ చేస్తాయి. ఇప్పటికే అనేక సంస్థలు వచ్చాయి. మరిన్ని సంస్థలు లైన్‌లో ఉన్నాయి. ఇటీవల జరిగిన జిఇఎస్, త్వరలో జరగనున్న వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఐటి వంటి మెగా ఈవెంట్స్ హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంచుతాయి. ఉద్దేశాలు సక్రమంగా ఉంటే పనులు సకాలంలో ఎలా పూర్తవుతాయో చాటేందుకు తెలంగాణ ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

టాప్ 5 లీగ్‌లో ఆర్ఐఎల్

ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్ఒజిసి యూనిట్ ప్రారంభం

» ఎథిలిన్ తయారీ సామర్థ్యం రెండింతలు

» రూ.లక్ష కోట్ల విస్తరణ పూర్తి





ముంబై : పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రపంచంలోనే అతి పెద్దదైన రిఫైనరీ ఆఫ్ గ్యాస్ క్రాకర్ యూనిట్‌ను (ఆర్ఒజిసి) జామ్‌నగర్ కాంప్లెక్స్‌లో మంగళవారం ప్రారంభించింది. లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో చేపట్టిన విస్తరణను పూర్తి చేయడం ద్వారా ప్రపంచంలో పెట్రో రసాయనాల ఉత్పత్తిలో ఐదు అగ్రగామి సంస్థల సరసన స్థానం సంపాదించింది. దీంతో రిలయన్స్ ఎథిలిన్ ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు అయింది. ఇప్పుడు రిలయన్స్ ఐదు ప్లాంట్లలోనూ కలిపి ఏడాదికి 40 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించింది. ఈ విస్తరణ పూర్తి కావడంతో గుజరాత్‌లోని జామ్‌నగర్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆఫ్ గ్యాస్ క్రాకర్ రిఫైనరీకి కేంద్రం అయింది. ప్రపంచంలో ఒకే ప్రదేశంలో ఏడాదికి ఆరు కోట్ల టన్నుల సామర్థ్యం గల అతి పెద్ద రిఫైనరీగా ఇది చరిత్ర సృష్టించింది.

జామ్‌నగర్‌లో 1,600 కోట్ల డాలర్ల విస్తరణ చేపడుతున్నట్టు 2014 సంవత్సరంలో ఆర్ఐఎల్ చేసిన ప్రకటన ఆచరణీయం అయింది. ఈ ఎథిలిన్ ప్లాంట్‌ను అదే ప్రాంగణంలో ఉన్న రెండు రిఫైనరీలకు అనుసంధానం చేయడం వల్ల అంతర్జాతీయ దిగ్గజాల కన్నా తక్కువ వ్యయంతో ముడిసరుకు లభ్యత గల సంస్థగా కూడా ఆర్ఐఎల్ పోటీ సామర్థ్యం పెంచుకుంది. ఇది తమ పెట్రో కెమికల్ వ్యాపారానికి లాభదాయకతను, సుస్థిరతను పెంచుతుందని ఈ సందర్భంగా ఆర్ఐఎల్ అధిపతి ముకేశ్ అంబానీ అన్నారు. ఈ విస్తరణ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం అత్యంత సంక్లిష్టమైన ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయగల తమ సామర్థ్యాలను, పోటీతత్వానికి దర్పణమని ఆయన అన్నారు. ప్రపంచంలో ఏడాదికి 17 కోట్ల టన్నుల ఉమ్మడి ఉత్పాదక సామర్థ్యం గల 270 ఎథిలిన్ ప్లాంట్లున్నాయి. ఐదు ప్లాంట్లతో ఏడాదికి 40 లక్షల టన్నుల సామర్థ్యంతో ఆర్ఐఎల్ టాప్ 5లో ఒకటిగా చేరింది. ఆర్ఐఎల్‌కు మహారాష్ట్రలోని నాగోథనే, గుజరాత్‌లోని హజీరా, దహేజ్, వడోదరలో క్రాకర్ యూనిట్లున్నాయి. ఆర్ఒజిసి ప్లాంట్‌లో తయారుచేసే ఎథిలీన్‌ను దిగువన మోనో ఎథిలిన్ గ్లైకాల్ (ఎంఇజి), పోలీథిలీన్ తయారీకి ముడి పదార్థంగా వినియోగిస్తారు. ఏడాదికి 15 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల డౌన్‌స్ట్రీమ్ ప్లాంట్లు, యుటిలిటీలతో అనుసంధానం కలిగిన ప్రపంచంలోనే అతి పెద్ద ఆఫ్ గ్యాస్ క్రాకర్ సముదాయం ఇదని ఆర్ఐఎల్ ఒక ప్రకటనలో తెలిపింది.

పెట్రో కెమికల్ విభాగంలో ఆర్ఐఎల్ చేపట్టిన అతి పెద్ద విస్తరణ కూడా ఇదేనని, ప్రపంచంలోని అతి పెద్ద పెట్టుబడుల్లో ఒకటిగా పేర్కొంది. ప్రపంచంలో ఇదే తరహా ప్రాజెక్టులతో పోల్చితే 40 శాతం తక్కువ వ్యయంతోనే రికార్డు సమయంలో ఈ ఆర్ఒజిసి కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయగలిగామని తెలిపింది. భిన్న వ్యాపార విభాగాలను సమీకృతం చేసే ప్రాజెక్టులను నిరంతరం చేపట్టి వ్యయాలను వీలైనంత తగ్గించుకోవడం, సామర్థ్యాలను పెంచుకోవడం అనే తమ వ్యూహానికి జామ్‌నగర్ కాంప్లెక్స్ సజీవ నిదర్శనమని పేర్కొంది. ఆర్ఒజిసి నుంచి తయారుచేసే ప్రొపిలీన్ జామ్‌నగర్ కాంప్లెక్స్‌లో పోలీ ప్రొపిలీన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. గత మూడు సంవత్సరాల కాలంలో ఆర్ఐఎల్ విజయవంతంగా పారాక్సిలీన్, ప్యూరిఫైడ్ టెరెఫథాలిక్ యాసిడ్, పోలిస్టర్ ఫిలమెంట్, పోలీ ఎథిలిన్ టెరిఫెతాలేట్ ప్లాంట్లను పూర్తి చేసింది.

అయితే మంగళవారం నిస్తేజంగా సాగిన స్టాక్ మార్కెట్లో ఆర్ఐఎల్ షేరు 911.40 రూపాయల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. అయినప్పటికీ 5.77 లక్షల కోట్ల రూపాయల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఆర్ఐఎల్ అగ్రస్థానం కొనసాగుతోంది.

ఈ నెల 5న సిల్లీమాంక్స్ ఐపిఒ

హైదరాబాద్‌కు చెందిన సిల్లీమాంక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ ఈ నెల 5న పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ నెల 10న ముగిసే ఈ ఇష్యూ ద్వారా రూ.15.12 కోట్లు సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. ఇందుకోసం ఒక్కోటి రూ.10 ముఖ విలువ ఉండే 12.60 లక్షల ఈక్విటీ షేర్లను రూ.110 ప్రీమియంతో జారీ చేస్తోంది. ఈ కంపెనీ షేర్లు చిన్న, మధ్య తరహా కంపెనీల కోసం ఉద్దేశించిన ఎన్ఎస్ఈ ఎమర్జ్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టవుతాయి. డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చెందిన ఒక ఎస్ఎంఇ కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎమర్జ్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టవడం ఇదే తొలిసారి.

లెమన్ ట్రీ హోటల్స్ ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్

త్వరలో మరో హోటల్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ రానుంది. లెమన్ ట్రీ హోటల్ కంపెనీ గత ఏడాది సెప్టెంబర్‌లో ఫైల్ చేసిన ఐపిఒ పత్రాలకు సెబి గత నెల 22న ఆమోదం తెలిపింది. ఈ ఇష్యూ ద్వారా ఈక్విటీలో 24.90 శాతానికి సమానమైన 19.57 కోట్ల షేర్లను కంపెనీ ఐపిఒ ద్వారా జారీ చేయనుంది. ఇష్యూ ధర, తేదీ త్వరలో నిర్ణయం కానున్నాయి.

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,420	30,400	30,460	30,330	29,570
క్రితం ముగింపు	30,400	---	30,370	---	29,480
22 క్యారెట్లు	28,160	28,300	28,020	28,180	28,160
క్రితం ముగింపు	28,150	---	27,940	---	28,070
వెండి (కిలో)	39,800	40,200	39,800	39,900	41,900
క్రితం ముగింపు	39,900	---	39,800	---	42,600

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.30 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	372.00	చిత్తూరు	388.00
వరంగల్	374.00	చెన్నై	395.00
విజయవాడ	375.00	నమక్కల్	375.00
గోదావరి	375.00	బెంగళూరు	375.00
విశాఖపట్నం	380.00	ముంబై	415.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	96.00	విజయవాడ	91.00
కరీంనగర్	97.00	గుంటూరు	91.00
వరంగల్	96.00	ఒంగోలు	93.00
మహబూబ్‌నగర్	96.00	చిత్తూరు	78.00
కర్నూలు	96.00	నెల్లూరు	88.00
విశాఖపట్నం	87.00	అనంతపురం	88.00
గోదావరి	89.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.90	67.14
పౌండ్	78.29	90.78
యూరో	69.58	80.71
ఆస్ట్రేలియా డాలర్	45.33	52.45
బహ్రెయిన్ దినార్	156.80	179.69
కువైట్ దినార్	174.10	216.73
ఒమని రియాల్	153.55	175.67
సౌదీ రియాల్	15.37	18.25
సింగపూర్ డాలర్	43.41	51.42
యుఎఇ దిరమ్	15.75	18.42

మదుపరి..ఆచితూచి అడుగు

» ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్

ముంబై : స్టాక్ మార్కెట్ వరుసగా రెండో రోజూ ఇన్వెస్టర్లను నిరాశ పరిచింది. ఉదయం మంచి లాభాలతోనే ప్రారంభమైనా లాభాల స్వీకరణ అమ్మకాలతో ఇండెక్స్‌లు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 0.49 పాయింట్ల స్వల్ప నష్టంతో 33812 దగ్గర, నిఫ్టీ 6.65 పాయింట్ల స్వల్ప లాభంతో 10442 దగ్గర క్లోజయ్యాయి. క్యూ3 రాబడులపై నెలకొన్న అపనమ్మకం, యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ఉండడం కూడా సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను విధించే అవకాశం ఉందన్న వార్తలు మదుపరులను భయపెడుతున్నాయి. డిసెంబరు నెల అమ్మకాలు బాగుండడంతో ఆటోమొబైల్ కంపెనీల షేర్లకు గిరాకీ ఏర్పడింది. డిసెంబర్ నెల పిఎంఐ వృద్ధి రేటు ఐదేళ్ల గరిష్ఠ స్థాయికి చేరిందన్న వార్తలతో మార్కెట్ కొద్దిగా కుదుట పడ్డాయి. లేకపోతే మరింత నష్టపోయేవని మార్కెట్ వర్గాల అంచనా. చమురు సెగతో ఆయిల్ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. చమురు ఉత్పత్తి రంగంలో ఉన్న ఒఎన్‌జిసి షేరు మాత్రం 2.36 శాతం లాభపడింది. రియల్టీ, హెల్త్‌కేర్, ఎఫ్ఎంసిజి, క్యాపిటల్ గూడ్స్, ఆయిల్ అండ్ గ్యాస్, టెక్నాలజీ, పిఎస్‌యు కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడితో నీరసించాయి.

ఎల్ అండ్ టికి రూ.1,454 కోట్ల ఆర్డర్

కన్‌స్ట్రక్షన్ విభాగం కొత్తగా రూ.1,454 కోట్ల ఆర్డర్లు సంపాదించినట్టు ఎల్ అండ్ టి ప్రకటించింది. ఈజిప్ట్, ఉత్తర ప్రదేశ్, హరియాణ నుంచి కంపెనీ ఈ ఆర్డర్లు సంపాదించింది.



రూ.1,000 కోట్లు సమీకరించిన ఐబిహెచ్ఎఫ్

యస్ బ్యాంకు నుంచి రూ.1,000 కోట్లు సమీకరించినట్టు ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ (ఐబిహెచ్ఎఫ్) తెలిపింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో రుణ పత్రాల కేటాయింపు ద్వారా ఈ నిధులు సేకరించినట్టు వెల్లడించింది.

ఆర్‌బిఐ బాండ్స్ స్కీమ్ యథాతథం

ఆర్‌బిఐ బాండ్స్ స్కీమ్‌గా పిలిచే జిఒఐ సేవింగ్స్ (టాక్సబుల్) బాండ్స్, 2003 పథకాన్ని రద్దు చేసినట్టు వచ్చిన వార్తలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. బాండ్స్‌ను పూర్తిగా రద్దు చేయకుండా, పథకం పేరును సేవింగ్స్ బాండ్స్ స్కీమ్‌గా మార్చినట్టు తెలిపింది. ఇప్పటి వరకు 8 శాతం వడ్డీ రేటును కూడా 7.75 శాతానికి తగ్గించినట్టు పేర్కొంది.

లాభాల్లో అశోక్ లేలాండ్ షేరు

డిసెంబరు నెల అమ్మకాలు 79 శాతం పెరగటంతో బిఎస్ఇలో అశోక్ లేలాండ్ కంపెనీ షేరు చురుగ్గా ట్రేడైంది. ఒక దశలో 4.16 శాతం పెరిగిన షేరు చివరకు 3.74 శాతం లాభంతో రూ.123.30 దగ్గర క్లోజైంది.

టీవీఎస్ మోటార్ కంపెనీ షేరు కూడా నాలుగు శాతం లాభంతో రూ.795 ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరింది. లాభాల స్వీకరణ అమ్మకాలతో చివరికి 1.21 శాతం స్వల్ప లాభంతో రూ.775.60 దగ్గర ముగిసింది.

కొనసాగుతున్న అప్రమత్త ట్రెండ్

టెక్ వ్యూ

మైనర్ అప్‌ట్రెండ్‌లో ప్రారంభమైన నిఫ్టీ 10500 వరకు వెళ్లినా నిలదొక్కుకోలేకపోయింది. తదుపరి బలమైన ఇంట్రాడే రియాక్షన్‌లో 10400 వరకు దిగజారి చివరిలో ఆ స్థాయి కన్నా స్వల్పంగా పైన క్లోజయింది. రెండో రోజు కూడా గరిష్ఠ స్థాయిల్లో నిలదొక్కుకోలేకపోవడం అప్రమత్త ట్రెండ్‌కు సూచన. ఇప్పుడు 20 డిఎంఎకి చేరువవుతోంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడ రికవరీ తప్పనిసరి.

- మరింత బలహీనత ప్రదర్శించి 10400 కన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్‌లో ప్రవేశిస్తుంది.
- ట్రెండ్‌లో సానుకూలత కోసం 10400 కన్నా పైన రికవరీ తప్పనిసరి. ప్రధాన నిరోధం 10500. ఇక్కడ బలంగా క్లోజ్ కావాలి.
- బ్యాంక్ నిఫ్టీ కూడా మైనర్ రికవరీలో ప్రవేశించినా అనిశ్చిత ధోరణిలో క్లోజ్ కావడం స్వల్పకాలిక కన్సాలిడేషన్ మరింతగా కొనసాగుతుందనేందుకు సంకేతం.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10500 మద్దతు : 10400

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్ధం నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య బహుళ విదియ **నక్షత్రం :** పుష్యమి

భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్ర జాతకులు, సింహ, ధనుస్సు రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10442.20 (+6.65)

టెండ్ మార్పు వేళలు : 2.04

ధోరణి : గ్రహగతులను బట్టి నిలకడగా ప్రారంభమై 9.25 నుంచి 11.05 వరకు మెరుగ్గా ట్రేడవుతూ 11.15 నుంచి చివరి వరకు నిస్తేజంగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 11 గంటల సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12 గంటల తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని 3.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10480, 10515

మద్దతు స్థాయిలు : 10400, 10365

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM 9.8(9.89)1
ADITYA SPIN. 8.81(9.1)40
AGRO TECH FO 699.7(711.3)2439
AISHWARYA TE 7.47(7.38)36101
ALPHAGEO (I) 906.4(916.75)3194
ALU FLUORIDE 135.45(133.75)11624
AMAR RAJA BA 829.5(833.6)25380
ANDHRA BANK 57.35(58.35)123896
ANDHRA CEMEN 13.67(13.9)79793
ANDHRA PETRO 60.95(64.15)117610
ANJANI PORTL 233.3(240)1078
ASTRA MICRO 118.25(118.75)100223
AUROB.PHARMA 671.85(685.15)129200
AVANTEL LTD 467.45(466.55)5369
AVANTI FEEDS 2587.5(2586.1)7407
B.N.RATHI SE 53.75(54.15)16632
BALAJI AMINE 622.55(631.55)8955
BAMBINO AGRO 327(326.75)7737
BARTRONICSIN 15.06(15.17)25838
BHAGIRA.CHEM 323.65(299.05)30214
BHAGYA INL 51.25(52.1)25419
BHARATFIN 993.3(991.5)33682
BNR UDYOG 28.65(27.75)163
CAMBRIDGE 81.4(79.85)750
CAT TECHN. 1.15(1.1)7090
CCHHL 19.75(20.25)337464
CCL PRODUCTS 298.85(298.95)1270
CELESTIAL 21.9(22.3)350707
CIL SECURITS 36.7(37.9)11335
COROM INTER 542(559.8)820571
CUBEX TUBING 28.1(28.9)2350
CYBERMATE 3.5(3.62)170036
CYIENT 573.25(577.5)1857
DANLAW TECH. 73.5(75.5)958
DECAN CEMENT 560(556.5)206
DHAN ROTO SP 41.3(40.5)2976
DIAMONPOWER 22.4(18.75)1230618
DIVI'S LAB. 1079.2(1098.85)26750
DIVYA.GRANIT 104.9(101.2)110
DQ ENT 18.6(18.2)16953
DR.REDDY'S 2407.7(2411.5)28178
EMPEE SUGARS 5.33(4.95)80137
EVEREST ORG. 137(138.85)348
FACOR ALLOYS 3.78(3.6)51712
FIRSTOBJ 15.8(15.15)1620
GATI LTD. 133.25(134.95)230961
GAYATRI PROJ 227.25(226.85)38319
GENNEX LAB 6.15(6.25)300312
GMR INFRASTR 21.65(22.3)7392075
GODAVARI DRU 42.55(41.85)6575
GOLDST INFRA 201.85(206.85)37507
GOLDSTONE EN 16.15(17)62365
GRANULES (I) 134.3(137.1)127217
GVK POWERINF 18.6(19.4)786196
HBL P SYS 73.05(73.6)253729
HERITGFOOD 803.1(821.55)7407
I.C.S.A. IND 4.25(3.92)223474
INCAP LTD. 114.95(109.5)24071
IPAPPM 317.95(317.4)10099
IVRCL LTD 7.33(7.02)3046434
KAKATIYA CEM 396.3(396.9)11392
KALLAM SPG. 23.6(23.95)35532
KAVERI SEED 539.3(548.4)66793
KCP LTD 143.85(138.2)144552
KERNEX MICRO 45.4(46.5)6304
KNR CONST 308.85(319.8)29212
KREBS BIOCHM 153.75(146.45)6654
LANCO INFRA 1.48(1.41)9195610
LOKESH MACH 71.95(72.7)29739
MADHUCON PRJ 35.8(35.9)85726
MOLD-TEK TEC 75.5(76.8)1527
MOSCHIP SEMI 39.35(39.55)97812
MSR INDIA 34.7(36.6)4456
N C L IND. 251.3(249.9)10360
NACLIND 59.65(57.05)367365
NATCO PHARM 967.6(987.85)28683
NCC 130.45(131.55)1317637
NEHA INTER. 9.94(10.05)177791
NETTLINX LTD 80.7(79.55)48629
NEULAND LAB. 886.35(886.55)3647
NIHAR INFO 14.8(14.9)600
NILE LTD. 895.65(905.3)3969
NTL 4.84(4.82)13426
OIL COUNTRY 54.75(53.95)37386
PADMALAYA TE 5.76(5.88)19119
PALRED 93.3(91.6)9187
PANYAM CEMEN 60.7(62.15)26027
PENNAR STEEL 67.2(68.2)82503
PFL INFOTECH 8.4(8.2)9721
PHYTOCHEM I. 75.8(73.8)22761
PITTI LAMIN. 102(102.85)19403
POKARNA LTD 218.8(214.3)11917
PRAJAY ENGS. 15.21(15.32)50097
PREMIER EXPL 430.25(430.55)1667
PRISM CEMENT 115.5(116.45)13975
RAIN 400.05(372.15)1469421
RAJ PACKAGIN 39.4(40)756
RAJVIR IND 40.4(38.5)50
REG.CERAMIC 9.37(8.97)32776
RESTILE CER. 9.85(9.44)36531
SAGAR CEM. 912.75(887.85)6760
SAMKRG PIST. 347.6(348.9)8052
SAMPRE NUTRI 95.15(88.3)95807
SANGHI IND. 135.5(135.1)95601
SATVAH.ISPAT 33.85(34.8)7543
SAVEN TECHNO 25.3(24.8)16924
SMPL 1.82(1.74)114946
SMS PHARMACE 101.9(102.95)12026
SREE RAYALA 216.4(218.7)2488
STEEL EXCH 46.35(44.15)91129
SUJANA INDUS .88(.9)145550
SURANATP 6.27(6.18)42050
SURYACHAKRA 1.3(1.24)6343
SURYAMBA SP 70.85(70.85)3353
SURYLAK.COTT 95.1(96)6474
SUVEN LIFE S 202.4(205.05)44630
TAJ GVK HOTL 178.3(175.8)8586
TANLA 38.55(40.5)384709
TCI INDUS. 1070(1080)130
TRANSCORP IN 57.95(57.8)51557
TRANSGENE BI 2.3(2.37)29607
TRANSPORT CO 287.2(291.6)2235
USHER AGRO 8.59(8.63)9050
VICEROY HOTE 18.3(17.9)105482
VIJAY TEXTIL 43.75(42.95)8641
VIMTA LABS 167.75(167.45)8202
VIRAT CRANE 45(44.9)1079
VIRINCHI 125.35(125.5)77549
VISAKA IND. 647.75(655.6)4485
VISTA PHARMA 40.65(41.2)10226
VIVIMED LABS 105(105.9)120081
VST INDUS. 3157.8(3167.35)388
WATERBASE 401.7(397.65)1642548
XLENERGY 4(4)12117
YBRANTDIGI 6.13(6.27)2302462
ZEN TECH 147.95(153)97569
ZENOTECH 47(47.05)14400

ఎన్ఎస్ఇ-500 (NSE)

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 636.35(634.15)11530
AARTIIND 1132.9(1141)79681
ABAN 205.45(201.3)3446251
ABB 1400.2(1399.65)62917
ABFRL 171.2(170)322293
ABGSHIP 13.65(13.7)14743
ACC 1743.2(1731.35)277110
ADANIENT 163.9(166.05)2712044
ADANIPORTS 397.4(399.65)1322980
ADANIPOWER 43.35(42.6)25849963
ADANITRANS 210.5(219.7)1147294
AEGISCHEM 282.5(289.45)271762
AHLUCONT 378.7(383.5)17006
AIAENG 1525.4(1536.65)6918
AJANTPHARM 1472.5(1493.75)191270
AKZOINDIA 1846.45(1860.05)5426
ALBK 72.15(73.75)1743319
ALLCARGO 205.3(209.15)575949
ALOKTEXT 4.25(4.05)9223861
AMARAJABAT 829.7(834.45)332199
AMBUJACEM 268.15(268.05)981714
AMTEKAUTO 29.3(29.85)573674
ANANTRAJ 70.85(72.2)2680752
ANDHRABANK 57.35(58.4)2072831
APARINDS 795.6(806.25)33034
APLLTD 526.45(531.2)9263
APOLLOHOSP 1191.95(1202.55)211424
APOLLOTYRE 267.55(268.85)2819943
ARVIND 440.55(445.95)1107273
ASHIANA 182.1(186.6)258255
ASHOKA 243.35(245.95)117356
ASHOKLEY 123.35(118.65)27656711
ASIANPAINT 1142.75(1143.65)516171
ASTRAL 829.65(835.55)16445
ASTRAZEN 1187.75(1174.25)5432
ATUL 2716.5(2752.1)39908
AUROPHARMA 671.4(683.95)1856956
AVANTIFEED 2591.25(2585.25)61832
AXISBANK 559.5(565.5)6292268
BAJAJ-AUTO 3294.75(3289.25)297721
BAJAJCORP 488.85(487.75)63318
BAJAJELEC 489.8(489.25)159034
BAJAJFINSV 5101.1(5171.85)79123
BAJAJHIND 17.9(16.1)40337098
BAJAJHLDNG 2839.8(2864.45)6563
BALKRISIND 1173.25(1195.45)367192
BALLARPUR 18.35(19.05)5598535
BALMLAWRIE 267.8(272.4)59716
BALRAMCHIN 135.55(135.3)1871294
BANKBARODA 157.95(161.5)11611821
BANKINDIA 167.3(169.9)2637700
BASF 2094.2(2135.6)23591
BATAINDIA 753.9(755.3)499567
BBTC 1629.2(1659.8)277655
BEML 1575(1598.7)366384
BERGEPAINT 264.25(268.9)585007
BFUTILITIE 496.55(498.8)962420
BGRENERGY 138.7(140.95)134428
BHARATFIN 993.6(990.4)502560
BHARATFORG 728.05(723)739161
BHARTIARTL 516.55(527.9)4724570
BHEL 98.2(95.15)23565569
BHUSANSTL 67.3(69.6)1773353
BIOCON 541.7(538)1485518
BIRLACORPN 1229.9(1194.15)129514
BLISSGVS 209.2(213.45)630761
BLUEDART 4587.25(4600.3)1881
BLUESTARCO 817.8(821.5)48887
BOMDYEING 280.6(286.05)3133870
BOSCHLTD 19721.75(19791.9)14797
BPCL 499.8(508.6)2536583
BRFL 111.85(117.7)108814
BRIGADE 307.35(313.4)87646
BRITANNIA 4656.05(4738.25)88399
CADILAHC 428.3(432.55)348082
CANBK 352.05(360.7)1444548
CAPF 698.3(694.9)340297
CARERATING 1321.4(1342.25)37792
CASTEXTECH 7.75(7.85)9115865
CASTROLIND 191.25(191.75)1017574
CCL 299.65(299.9)32726
CEATLTD 1919.65(1943.7)390765
CENTRALBK 74.95(74.7)1058928
CENTURYPLY 338.85(347.55)280496
CENTURYTEX 1406.55(1417.05)349581
CERA 3774.85(3723.7)2071
CESC 1052.05(1064)383528
CHAMBLFERT 157.65(157.05)932417
CHENNPETRO 430.05(431.9)366350
CHOLAFIN 1296.4(1317.85)348515
CIPLA 607.8(611.5)1038258
CLNINDIA 614.85(605.45)104167
COALINDIA 270.05(266.65)5659389
COLPAL 1100.75(1102.6)322121
CONCOR 1352.7(1370.75)93223
COROMANDEL 542.65(556.9)733758
CORPBANK 39.65(40.4)320266
COX&KINGS 276.8(273.45)247899
CRISIL 1886.6(1895.05)14696
CUB 177.35(178.35)377585
CUMMINSIND 922.3(913.05)338319
CYIENT 575.3(577.7)33568
DABUR 349.05(349)595436
DALMIABHA 3113.1(3193.85)82317
DBCORP 356.1(357.5)71892
DBREALTY 70(63.65)6024870
DCBBANK 193.75(197.9)824956
DCMSHRIRAM 535.9(552.85)122438
DEEPAKFERT 420.35(427.85)161428
DELTACORP 298.8(307.15)1880550
DEN 108.45(108.6)775971
DENABANK 25.4(25.55)1735519
DHANUKA 747.3(745.2)15539
DHFL 583.4(590.85)1306256
DISHTV 85(81.7)23889886
DIVISLAB 1080.9(1099.05)413942
DLF 253.9(256.7)5496883
DREDGECORP 822.35(847.6)648963
DRREDDY 2409.2(2404.15)251537
DYNAMATECH 2197.05(2180.55)2801
ECLERX 1564.7(1571.95)42595
EDELWEISS 285.5(292.9)1969713
EICHERMOT 28670.15(29893.15)84793
EIDPARRY 380.8(379.2)145004
EIHOTEL 146.4(147.05)87166
ELECTCAST 37.1(37.65)730789
ELGIEQUIP 300.95(309.7)53216
EMAMILTD 1310.25(1335.8)104853
ENGINERSIN 194.25(196)1043837
EROSMEDIA 223.55(203.3)5431836
ESCORTS 772.75(774.35)1223201
ESSDEE 60.9(63.05)122428
ESSELPACK 291.1(295.7)32906
EVEREADY 439(440.25)69275
EXIDEIND 221.7(219.75)1773843
FCONSUMER 74.15(76.1)4555572
FDC 243.5(248.5)77846
FEDERALBNK 107.6(108.7)3315889
FINCABLES 688.1(702.45)31869
FINPIPE 655.35(662.25)15885
FLFL 351.65(343.4)71132
FORTIS 154.75(157.4)5056467
FSL 40.25(40.95)3043185
GAIL 494.35(498.65)1424727
GATI 133.45(134.8)805729
GDL 233.75(237.9)62167
GEPIL 727.5(740.95)7681
GESHIP 401.05(403.65)32076
GET&D 438.75(447.5)29872
GILLETTE 6762.95(6771.75)16744
GLAXO 2466(2463)13299
GLENMARK 592.8(596.1)570711
GLOBOFFS 40.65(38.75)53450
GMDCLTD 168.15(168)866473
GMRINFRA 21.65(22.3)88236346
GODFRYPHLP 986.05(989.3)40829
GODREJCP 981.55(986.25)485928
GODREJIND 601.7(602.25)318208
GODREJPROP 703.65(703.85)546391
GPPL 138.55(136.55)363615
GRANULES 134.15(137.45)1971621
GREAVESCOT 139.25(140.4)2403316
GREENPLY 357.9(354.7)277111
GRINDWELL 540.4(544.85)14937
GRUH 496.85(498.45)92828
GSFC 146.9(152.6)3647013
GSKCONS 6464.5(6477.15)10784
GSPL 222.7(224.7)358632
GUJFLUORO 893.15(897.15)30570
GUJGASLTD 847(844.15)29299
GULFOILLUB 1003.05(982.55)17989
GVKPIL 18.4(19.25)4078695
HATHWAY 39.45(39.6)172561
HAVELLS 549.25(554.45)685576
HCC 41.05(42)9803518
HCL-INSYS 59(60.15)6496887
HCLTECH 892.8(878.7)953259
HDFC 1703.25(1683.75)1468475
HDFCBANK 1872.35(1854.5)1194079
HDFCBANK 1886(1870)280000
HDIL 61.85(64.3)27029194
HEIDELBERG 152.35(151.7)288695
HEROMOTOCO 3743.85(3749.1)258156
HEXAWARE 341.1(341.65)620289
HFCL 32.15(32.25)17623344
HIMATSEIDE 394.8(400.35)193555
HINDALCO 271.9(271.15)4546324
HINDCOPPER 97.8(99.85)4589076
HINDPETRO 406.4(413.75)3614108
HINDUNILVR 1338.6(1344.5)695988
HINDZINC 309.4(308.95)911293
HMT 42.15(40.2)16734
HMVL 257.1(253.95)14625
HONAUT 18854.75(19349.85)1505
HOTELEELA 22.5(21.5)2026560
HSIL 497(502.75)28311
HTMEDIA 102.35(101.6)2693592
IBREALEST 215.5(219.2)5915712
IBULHSGFIN 1183.55(1218.15)1349437
ICICIBANK 309.7(310.3)7046560
ICRA 3978.65(3946.5)895
IDBI 59.4(60.35)1768985
IDEA 100.7(104.6)17501389
IDFC 61.6(63)3672525
IFBIND 1328.4(1362.5)13913
IFCI 28.7(30.25)21462594
IGARASHI 844.4(853.65)16543
IIFL 647.75(666.75)55545
IL&FSTRANS 81.55(82.55)457803
INDHOTEL 118.5(118.5)1916943
INDIACEM 180.1(180.6)1767084
INDIANB 375.55(377.15)556896
INDOCO 280.55(285.05)61227
INDUSINDBK 1643.95(1623.85)1392045
INEOSSTYRO 1044.3(1052.45)5084
INFRATEL 378.8(369.95)4093118
INFY 1029.7(1033.55)3056124
INGERRAND 854.5(818.2)150158
INOXLEISUR 280.85(287.2)68304
INOXWIND 145(145.3)282605
INTELLECT 160.9(164.75)728829
IOB 22.35(22.45)717179
IOC 386.4(389.95)2521578
IPAPPM 317.45(316.75)64727
IPCALAB 587.55(599.8)122806
IRB 228.95(234.15)1416281
ITC 260.75(262.3)5688384
J&KBANK 81.55(78.55)1064911
JAGRAN 179.95(179.7)2223278
JAICORPLTD 204.55(191.8)16472030
JBCHEPHARM 328.75(336.85)67352
JBFIND 226.85(232.8)85858
JCHAC 2655.8(2690.35)6061
JETAIRWAYS 831.4(841.75)2831065
JINDALPOLY 408.45(413.7)58263
JINDALSTEL 203.4(206.2)6309495
JISLJALEQS 128.7(126.2)8107580
JKCEMENT 1114.2(1113.7)23247
JKIL 307.85(306.35)55124
JKLAKSHMI 440.8(440.15)37866
JKTYRE 144.65(146.85)881480
JMFINANCIL 156.05(157.95)786689
JPASSOCIAT 23.9(25.1)113272899
JPINFRATEC 22.55(23.6)9272771
JPPOWER 8.5(9.2)27508862
JSWENERGY 89.85(91.05)9389819
JSWHL 1797.35(1779.2)7243
JUBILANT 756.65(777.6)534322
JUBLFOOD 1792.35(1776.6)649265
JUSTDIAL 517.2(525.9)1625273
JYOTHYLAB 379.55(378.4)48391
KALPATPOWR 475.7(470.8)125812
KANSAINER 563.6(566.7)195386
KEC 381.4(383.15)366514
KESORAMIND 135.6(138.25)388560
KIRLOSENG 382.75(378.65)23046
KITEX 306.5(308)66425
KOLTEPATIL 358.55(364.9)288995
KOTAKBANK 1003.2(999.95)1072207
KPIT 190.15(184.75)4224042
KRBL 600.2(601.8)59506
KSCL 539.45(547.35)490355
KSK 14.1(13.45)17759891
KTKBANK 153.85(154.75)1791301
KWALITY 111.3(112.5)1010852
L&TFH 170.75(172.9)3173150
LAKSHVILAS 149.85(149.45)328753
LAOPALA 602.1(605.9)6364
LAXMIMACH 5804.6(5856.45)1820
LICHSGFIN 562.75(565.7)969245
LITL 1.45(1.4)3295474
LT 1249.75(1260.7)1512324
LUPIN 875.15(883.25)1199522
M&M 752.9(744.65)3020597
M&MFIN 462.8(470.7)1436614
MAGMA 163.55(160.45)151949
MAHINDCIE 250.55(253.45)296198
MAHLIFE 465(475.75)46402
MANAPPURAM 119.25(121.3)4855921
MANPASAND 462.05(440.65)711448
MARICO 325.7(320.7)880910
MARKSANS 39.65(39.95)3192504
MARUTI 9554.05(9651.9)451227
MAYURUNIQ 503.6(495.65)43393
MCDOWELL-N 3592(3643.8)392878
MCLEODRUSS 198.95(203.2)308102
MERCK 1305.3(1321.15)21591
MHRIL 333.9(338.1)93680
MINDACORP 212.85(211.65)626324
MINDTREE 605.05(606.9)528274
MMTC 71.05(72.95)2339009
MOIL 236.9(243.05)697462
MONSANTO 2492.75(2475.3)4832
MOTHERSUMI 378.8(379.1)1400542
MOTILALOFS 1454.35(1482.8)61170
MPHASIS 734.65(738.25)144476
MRF 71246.1(72402.85)7345
MRPL 125.35(127.15)971310
MTNL 30.25(28.15)26155278
MUTHOOTFIN 458.9(470.3)599045
NATCOPHARM 966.95(986.3)189278
NATIONALUM 85.5(85.7)5401032
NAUKRI 1345(1380.75)38654
NAVKARCORP 188.95(190.7)41085
NCC 130.45(131.35)6305351
NETWORK18 58.95(59.85)1684073
NHPC 31.85(32.2)9058425
NIITTECH 642.55(653.8)395374
NITINFIRE 7.65(7.4)1221523
NLCINDIA 108.75(108.4)5984250
NMDC 148.6(141.05)17424917
NTPC 178.9(176.55)8476281
OBEROIRLTY 480.4(480.2)130654
OFSS 4000.25(4066.75)68279
OIL 374.25(372.95)548386
OMAXE 228.55(229)599588
ONGC 196.85(192.35)12878378
ORIENTBANK 120(121.9)1436872
ORIENTCEM 166.6(167.7)49198
ORISSAMINE 2065.75(1973.8)49942
PAGEIND 24411.45(25212.95)17339
PARSVNATH 29.3(30.05)69157
PCJEWELLER 466.3(469.25)1298586
PEL 2848.45(2844.5)121204
PERSISTENT 709.15(711.8)218408
PETRONET 252.75(255.9)1935456
PFC 123.65(123.8)5576051
PFIZER 2049.5(2046.65)12333
PFS 37.5(37.85)1521963
PGHH 9388.75(9475)18668
PHOENIXLTD 635.2(633.65)96805
PIDILITIND 889.2(900)644893
PIIND 942.2(958.65)38671
PNB 166.4(169.75)13729132
POLARIS 387.1(393.2)65196
POWERGRID 200.75(200.2)2465835
PRAJIND 109(111.75)1042392
PRESTIGE 321.5(315.65)244625
PRISMCEM 115.35(117.05)140395
PTC 119.25(119.75)2522446
PUNJLLOYD 26.6(27.5)10141352
PURVA 160.85(164.85)584427
PVR 1402.8(1423.75)161070
RADICO 292.15(294.85)907948
RAIN 399.3(371.75)9357782
RAJESHEXPO 816.25(804.7)333075
RALLIS 265.35(270.85)409258
RAMCOCEM 775.5(780.25)150960
RAMCOSYS 559.85(525.85)536417
RATNAMANI 1090.85(1083.35)31835
RAYMOND 1045.8(1051.2)303519
RCF 95.65(96.95)3955901
RCOM 32.4(35.35)285012342
RECLTD 157.65(158.4)3488034
REDINGTON 185.5(179.45)667741
RELAXO 670.9(686.85)23268
RELCAPITAL 596.75(600.35)16513611
RELIANCE 911.15(909.75)4342815
RELINFRA 563.4(572.65)5721793
RENUKA 17.05(16.9)12467445
REPCOHOME 687.25(695.4)68639
RIIL 659.75(640.3)7766481
RKFORGE 866.15(856.65)30099
RNAVAL 59.7(65.25)130209084
ROLTA 71.2(62.75)24282196
RPOWER 56.85(60.65)136371990
RTNPOWER 7.85(8)15077366
RUCHISOYA 18.85(18.7)1586911
SADBHAV 426.9(429.5)174609
SADBHIN 143.25(146.1)128750
SAIL 91.85(92.7)10713163
SANOFI 4676.15(4699.2)1922
SBIN 303.25(307.1)14797364
SCHAEFFLER 5749.7(5841.05)8086
SCHNEIDER 129(131.55)257427
SCI 93.8(94.2)612211
SHARDACROP 455.35(447.8)46487
SHILPAMED 614.7(615.3)5653
SHK 287(291.85)436406
SHOPERSTOP 536.05(551)48466
SHREECEM 18000.35(17929.05)48021
SHRIRAMCIT 2109.8(2109.1)5423
SIEMENS 1258.9(1238.2)242710
SIMPLEXINF 576.85(574.65)22024
SINTEX 26.65(27.1)7987430
SITINET 25.75(25.6)164995
SJVN 33.7(34.15)1297283
SKFINDIA 1853.2(1898.25)11251
SMLISUZU 904.65(922.95)25225
SNOWMAN 59.6(59.5)1649936
SOBHA 589.55(606.7)175299
SOMANYCERA 910.5(918.45)5091
SONATSOFTW 273.85(278.35)180191
SOUTHBANK 31.15(31.45)8279936
SPARC 490.95(500.25)283160
SREINFRA 98.85(99.8)954698
SRF 1945.5(1967.2)167071
SRTRANSFIN 1463.35(1473.45)276850
STAR 816.8(821.3)187290
STCINDIA 179.8(184.15)15593
SUNDARMFIN 1854.1(1853.95)3976
SUNDRMFAST 574.7(580.65)152552
SUNPHARMA 572.15(574.05)3839130
SUNTV 995.2(998)723049
SUPREMEIND 1300.25(1305.45)17465
SUVEN 202.65(204.85)336239
SUZLON 15.85(15.8)87332299
SWANENERGY 194.9(192.75)2426931
SYMPHONY 1693.45(1721.9)205150
SYNDIBANK 78.65(79.75)2714696
SYNGENE 560.2(547.85)269388
TAKE 164.6(163.3)228726
TATACHEM 730.1(726)628104
TATACOFFEE 165(164.7)709478
TATACOMM 670.75(677.95)340443
TATAELXSI 977.85(964.05)665737
TATAGLOBAL 311.15(312.9)2014415
TATAMOTORS 439.3(424.45)15331261
TATAMTRDVR 253.1(242.35)4777771
TATAPOWER 99.7(97.15)29174233
TATASPONGE 997.75(987.8)326998
TATASTEEL 729.3(722.2)2467294
TBZ 122.15(122.55)619131
TCS 2631.2(2645.6)960145
TECHM 513.95(503.1)2204383
TECHNO 400.6(411.7)42495
TEXRAIL 112.45(112.5)672317
THERMAX 1209.75(1212.85)257085
THOMASCOOK 251.3(256.9)217180
TIDEWATER 7004.75(6995.3)4218
TIMKEN 874.8(883.65)60619
TITAN 845.15(852.45)1181949
TNPL 439.25(448.75)79470
TORNTPHARM 1395.1(1390.45)75533
TORNTPOWER 277.85(284.95)1251589
TREEHOUSE 14.95(15.2)40774
TRIDENT 88.4(89.5)832361
TRITURBINE 129.45(130.75)1581750
TTKPRESTIG 7770.65(7938.25)4438
TTML 7.2(7.35)1667587
TV18BRDCST 59.95(60.7)10694342
TVSMOTOR 774.85(766.45)2759168
TVSSRICHAK 3826.95(3971.9)8583
TVTODAY 428.5(435.15)109657
UBL 1030.7(1060.3)196102
UCOBANK 30.3(30.6)795384
UFLEX 481.5(486.8)76590
ULTRACEMCO 4252.3(4256.05)141217
UNICHEMLAB 324.9(326.55)459470
UNIONBANK 141.95(144.9)2754134
UNITECH 10.7(11.3)213125228
UPL 773.45(755.75)1885242
VAIBHAVGBL 713.7(723.95)13817
VAKRANGEE 420.15(420.3)897230
VEDL 327.75(325.45)6721641
VIDEOIND 21.55(20.55)6895608
VIJAYABANK 68.15(69.05)1614253
VINATIORGA 993.5(991.15)7127
VIPIND 347.15(351.25)127675
VOLTAS 647.4(648.95)751245
VRLLOG 427.6(429.7)38256
VSTIND 3174.1(3179.5)687
VTL 1427.4(1427.35)17499
WABAG 622.95(628.95)46820
WABCOINDIA 7213(7171.15)2384
WELCORP 135.95(138.75)203144
WELSPUNIND 71.7(72.55)1696208
WHIRLPOOL 1599.6(1625.2)10789
WIPRO 318.7(316.55)2874518
WOCKPHARMA 903.3(924.6)1623865
WONDERLA 360.85(361.5)11341
ZEEL 578.15(579.2)769766
ZEELEARN 44.05(44.1)329962
ZENSARTECH 857.4(871.95)8277
ZYDUSWELL 1017.35(1041.8)17559



కేక్ కట్ చేస్తున్న డీజీపీ మహేందర్ రెడ్డి

పనితీరు బట్టే పదోన్నతులు: డీజీపీ

హైదరాబాద్,జనవరి 2(ఆంధ్రజ్యోతి): పోలీసు సిబ్బంది తరహాలోనే మినిస్టీరియల్ స్టాఫ్ పనితీరును మదింపువేసి పదోన్నతులు, పోస్టింగ్ ఇస్తామని డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. మినిస్టీరియల్ స్టాఫ్ మంగళవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాంతిభద్రతల నిర్వహణలో రాష్ట్ర స్పెషల్ పోలీస్ సేవలు కీలకమైనవని డీజీపీ అన్నారు. వాళ్ల నూతన సంవత్సర వేడుకల్లోనూ డీజీపీ పాల్గొన్నారు.

ఆ ఆదేశాలు ఎలా ఇస్తాం?

» ఐఎస్‌సీని ఓయూలో నిర్వహించాలనడంపై హైకోర్టు

హైదరాబాద్,జనవరి 2(ఆంధ్రజ్యోతి): ఇండియన్ సైన్స్ కాంగ్రెస్(ఐఎస్‌సీ) 105వ సమావేశాన్ని ఉస్మానియా యూనివర్శిటీలోనే ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఎలా జారీ చేస్తామని పిటిషనర్‌ను ఉమ్మడిహైకోర్టు ప్రశ్నించింది. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్(ఐఎస్‌సీఎ) ప్రభుత్వ సంస్థా? లేక ప్రైవేటు సంస్థా? వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఐఎస్‌సీఎ ప్రైవేటు సంస్థ అయితే ఐఎస్‌సీ సమావేశ వేదికను మార్చడంపై జోక్యం చేసుకోబోమని తాత్కాలిక ధర్మాసనం మంగళవారం స్పష్టం చేసింది.

ప్రాధాన్య క్రమంలో భూ సేకరణ: జోషి

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): సాగునీటి ప్రాజెక్టులకు భూ సేకరణను ప్రాధాన్య క్రమంలో జరపాలని నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి సూచించారు. భూ సేకరణ పురోగతి, నిధుల ఖర్చుకు సంబంధించి మంగళవారం సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు, నీటి పారుదల శాఖ ఇంజనీర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలు, మండలాలు, గ్రామాలు, సర్వేనెంబర్ల వారీగా భూసేకరణ ప్రగతి, నిధుల వినియోగంపై బుధవారంనాటికి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు.

ఎన్జీటీలో నేడు కాళేశ్వరం కేసు విచారణ

న్యూఢిల్లీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి): అటవీ, పర్యావరణ అనుమతులు లేని కాళేశ్వరం ప్రాజెక్టును ఆపేలా ఉత్తర్వులివ్వాలని నిర్వాసితుడు హయత్‌ఉద్దీన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ స్వతంత్ర కుమార్ నేతృత్వంలోని జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ) ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టనుంది. ఈ ప్రాజెక్టు తుది దశ అటవీ, పర్యావరణ అనుమతులు వచ్చిన అఫిడవిట్‌ను రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది పాల్వాయి వెంకటరెడ్డి ఎన్జీటీకి సమర్పించారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ చేపట్టాలి: లెఫ్ట్

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): టేకులపల్లిలో గత నెల 14న జరిగిన ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని గవర్నర్ నరసింహన్‌ను వామపక్షాల ప్రతినిధులు కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించింది. ఎన్‌కౌంటర్‌లో 'చంద్రపుల్లారెడ్డి బాట' దళానికి చెందిన 9 మంది ఎన్‌కౌంటర్‌పై అనుమానాలున్నాయని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా, నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 6న 'చలో నేరెళ్ల' పాదయాత్ర చేపడ్తామని చాడ, టీజేఏసీ ఛైర్మన్ కోదండరాం ప్రకటించారు. మగ్దూం భవన్‌లో యాత్రకు సంబంధించిన పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు. కాగా, దివంగత నేత ఏబీ బర్దన్ ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

మంత్రులకూ విద్యార్హత పెట్టాలి: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): టీఆర్టీలో బీఈడీ, డీఈడీ అభ్యర్థులకు కనీస మార్కుల నిబంధన సరికాదని, భూషణ్, విద్వాన్ విద్యార్హత ఉన్న వారిని హెచ్‌పీటీ పోస్టుకు అనర్హులుగా పరిగణించడం అన్యాయమని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. జీవో-25ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మంత్రుల విషయంలో కనీస విద్యార్హత నిబంధన ఎందుకు పెట్టడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యుత్ ఉద్యోగుల్లో బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో ఈ నెల 8న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

గిరిజనుల చిచ్చును ఆర్పండి: రవీంద్రనాయక్

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆదివాసీ, లంబాడాల మధ్య చిచ్చును ఆర్పాలని, ఇటీవలి ఘటనలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, గిరిజన నేతలు గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. గిరిజనుల మధ్య చిచ్చును గవర్నర్ పట్టించుకోని పైనాన్ని రాష్ట్రపతికి వివరించామని, ఆయన సూచన మేరకు గవరర్ తమను ఆహ్వానించారన్నారు.

ఇంటర్‌లో గ్రేడింగ్‌పై కమిటీ!

హైదరాబాద్,జనవరి 2(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్‌లో గ్రేడింగ్ విధానం అమలుపై పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం 2, 3 రోజుల్లో నిర్ణయం తీసుకోనుంది. ఇంటర్ ఫలితాల్లో గ్రేడింగ్‌విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. జాతీయ స్థాయి పరీక్షల్లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఉన్న నేపథ్యంలో గ్రేడింగ్ అమలు చేస్తే రాష్ట్ర విద్యార్థులకు నష్టం జరుగుతుందని కొందరు చెప్పినట్లు సమాచారం.

ఎంసెట్ కన్వీనర్‌గా యాదయ్య



ఎంసెట్ కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ యాదయ్యను ఉన్నత విద్యామండలి నియమించింది. ఎంసెట్ సహా 8 సెట్లకు కన్వీనర్ల పేర్లను కౌన్సిల్ ఛైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి మంగళవారం వెల్లడించారు. ఈసెట్ కన్వీనర్‌గా జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గోవర్ధన్, ఐసెట్ కన్వీనర్‌గా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్య శర్మ, పీఈసెట్ కన్వీనర్‌గా ఎంజీ వర్సిటీ ప్రొఫెసర్ సత్యనారాయణ, లాసెట్‌కు ఓయూ ప్రొఫెసర్ ద్వారకాంత్, పీజీఈసెట్ కన్వీనర్‌గా ఓయూ ప్రొఫెసర్ సమీనా ఫాతిమా, ఎడ్‌సెట్‌కు ఓయూ ప్రొఫెసర్ మధుమతిని నియమించారు.

జీజేఎల్ఏ అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడిగా పి.మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన సంఘం ఎన్నికల్లో అసోసియేట్ అధ్యక్షుడిగా రామానుజాచారి, ప్రధాన కార్యదర్శిగా బాబూరావు ఎన్నికయ్యారు.


రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌కు వినతిపత్రం ఇస్తున్న లక్ష్మణ్, చిత్రంలో గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులు

గల్ఫ్ బాధితుల కుటుంబాలకు పరిహారం

» నకిలీ ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలి : లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి మృతి చెందినవారి కుటుంబాలకు రూ.6 లక్షలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గల్ఫ్ బాధితుల కుటుంబ సభ్యులతో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గల్ఫ్ బాధితులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని, రేషన్‌కార్డుల నుంచి వారి పేర్లు తొలగించవద్దన్నారు. నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్కూళ్లల్లో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం

» జిల్లాకో ప్రత్యేకాధికారి

» 21 మరుగుదొడ్లు కట్టాం: గ్రామీణాభివృద్ధి శాఖ

» పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని వెల్లడి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణం నత్తనడకపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి గ్రామీణాభివృద్ధి శాఖ స్పందించింది. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు జిల్లాకు ఓ ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించింది. వారి ద్వారా జిల్లా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహించి గ్రామాల్లో గడువులోగా పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు నిర్మించినది ఒక మరుగుదొడ్డి కాదని, 21 మరుగుదొడ్లు నిర్మించామని వివరించింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది 4,123 స్కూళ్లలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం నత్తనడకపై గత డిసెంబర్ 30వ తేదీన 'ఒకే ఒక్కటి - 9 నెలలుగా కట్టిన ఒక్క మరుగుదొడ్డి' శీర్షికన ఆంధ్రజ్యోతి వార్తను ప్రచురించిన సంగతి తెలిసిందే. గుర్తించిన స్కూళ్లలో టాయిలెట్ల నిర్మాణం గత జూన్‌లో స్కూళ్ల ఆరంభం నాటికే పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించినప్పటికీ అమలు కాలేదు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో పాటు ఆ రోజు వరకు ఉన్న పనుల పురోగతి ఆధారంగా కథనం ప్రచురించింది. ఈ కథనంపై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సమన్వయంతో 2,689 గ్రామ పంచాయతీల్లో 4,123 మరుగుదొడ్లు నిర్మించేందుకు రూ.86.58 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో తగినంత స్థలం, నీటి సదుపాయాన్ని గ్రామ పంచాయతీ కల్పించాల్సి ఉంటుందన్నారు. వీటిని ఆ పాఠశాల శానిటేషన్ కమిటీ, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించే అవకాశం కల్పించామన్నారు. ఇప్పటి వరకు 3,714 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేందుకు అనుమతి ఇచ్చామన్నారు. 596 గ్రామ పంచాయతీల్లో 795 చోట్ల పనులు ప్రారంభించగా ఇప్పటి వరకు 21 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ఒకే ఒక్కటి!

9 నెలల్లో కట్టింది ఏకైక మరుగుదొడ్డి



ప్రతినెలా పండగే!

టీఆర్ఎస్ నేతలు నిత్యం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు

» త్వరలో పూర్తి కానున్న ప్రతిష్ఠాత్మక పథకాలు

» రంగారెడ్డిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లపై నజర్

» ఎంఐఎంతో గులాబీ పార్టీ స్నేహపూర్వక పోటీ!

» 2019లో మరోసారి గెలుపు దిశగా పావులు

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పలు సంక్షేమ కార్యక్రమాలతో ఇప్పటికే ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్న అధికార టీఆర్ఎస్.. తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు వివిధ పథకాలను పూర్తిచేసి వరుస ప్రారంభోత్సవాలతో నిత్యం ప్రజల్లో ఉండేందుకు వ్యూహరచన చేస్తోంది. తాజాగా వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభంతో జోష్‌లో ఉన్న గులాబీ పార్టీ.. మరిన్ని పథకాలతో ప్రజల్ని తమవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇంటింటికీ మంచి నీళ్లు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం దాదాపు పూర్తికావస్తోంది. మరోవైపు రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, మిషన్ కాకతీయ పథకం నాలుగో దశ కొనసాగుతోంది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులోని వివిధ దశలు జూన్ నుంచి ఆగస్టులోగా ఒక్కొక్కటిగా పూర్తయ్యే అవకాశాలున్నాయి. దాదాపు నెలకో పథకం పూర్తికానుండడంతో వాటిని వరుసగా ప్రారంభించాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు పార్టీ కీలకనేత ఒకరు తెలిపారు. జనవరి-ఫిబ్రవరిలో కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాల కార్యక్రమం, మార్చిలో మిషన్ భగీరథ ప్రారంభోత్సవానికి సంబంధించి భారీ కార్యక్రమం, ఏప్రిల్‌లో మిషన్ కాకతీయ నాలుగో దశ పూర్తితో మరో భారీ కార్యక్రమం నిర్వహించే అవకాశముందని ఆ నేత చెప్పారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయం పథకాన్ని మేలో ప్రారంభిస్తామన్నారు. ఇలా ప్రతినెలా ఒక భారీ కార్యక్రమంతో ప్రజల్లో ఉండేందుకు గులాబీ బాస్ పక్కా వ్యూహరచన చేశారన్నారు. "2019 ఎన్నికల గురించి సీఎం కేసీఆర్ ఎలాంటి ఆందోళనా చెందడంలేదు. ఒక్కో పథకాన్ని పూర్తి చేస్తాం. ప్రజలకు ప్రయోజనం కలిగించే పథకాలను వరుసగా ప్రారంభించి వారికి మరింత దగ్గరవుతాం'అని అన్నారు.

ఎంఐఎంతో దోస్తీతో రంగారెడ్డి, హైదరాబాద్ క్లీన్‌స్వీప్

రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలోని మెజారిటీ స్థానాలను టీఆర్ఎస్ గెలుచుకుంటుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎంఐఎంకు ఉన్న 7 సిట్టింగ్ స్థానాలు పోను.. మిగిలిన స్థానాలన్నీ తమ పార్టీయే గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీతో తమకు స్నేహపూర్వక పోటీ ఉండే అవకాశం ఉందంటున్నారు. కేవలం రెండే స్థానాల్లో పరిస్థితి కాస్త అటు ఇటుగా ఉందని, రానున్న రోజుల్లో దానిని అవలీలగా అధిగమిస్తామని అంటున్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల వల్ల హైదరాబాద్‌తోపాటు పాతబస్తీలోని ముస్లింలు కూడా సీఎం కేసీఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులవుతున్నారని చెబుతున్నారు. కేసీఆర్ చార్మినార్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసినా గెలిచే అవకాశాలున్నాయని ఎంఐఎం నేతలు తమతో అన్నారని టీఆర్ఎస్ నేత ఒకరు తెలిపారు. మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం లేదన్నారు. మొత్తంగా తమ ప్రభుత్వ అభివృద్ధి పథకాలే టీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తేవడం ఖాయమనే ధీమాను గులాబీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

సీఎంకు అభినందనల వెల్లువ

» శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు


హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం బేగంపేటలోని ప్రగతిభవన్‌లో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ నేతలు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, మంత్రులు హరీశ్‌రావు ఈటల, జగదీశ్‌రెడ్డి, చందూలాల్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తదిరులు కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా,సీఎం కేసీఆర్ పీఆర్టీయూ డైరీని ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఈటల, ఎమ్మెల్సీలు పూల రవీందర్, కాటెపల్లి జనార్దన్‌రెడ్డి, పీఆర్టీయూ అధ్యక్షుడు సరోత్తమ్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం డైరీని సీఎం కేసీఆర్ సోమవారం ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ టీఎస్ అధ్యక్షుడు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ పాల్గొన్నారు. మరోవైపు.. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగంలో కేంద్రం అందించిన అత్యున్నత అవార్డులు అందుకున్న తెలంగాణ వాలంటీర్లను సీఎం కేసీఆర్ అభినందించారు. 2016-17 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రం 4 అవార్డులను దక్కించుకుంది. మరోవైపు.. పీఆర్‌టీయూ తెలంగాణ నూతన సంవత్సర డైరీని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి సోమవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రగతిభవన్‌లో పీఆర్టీయూ డైరీని ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో మంత్రులు హరీశ్‌రావు, ఈటల, జగదీశ్‌రెడ్డి తదితరులు

24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి

» సరిపడ విద్యుత్తును సమకూర్చుకోవాలి

» సీఎం ప్రోత్సాహం వల్లే ఈ ఘనత: ప్రభాకర్‌రావు



హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా నేపథ్యంలో డిమాండ్‌ను ఏరోజుకారోజు అంచనా వేసుకుంటూ సరిపడా విద్యుత్తును సమకూర్చుకోవాలని ట్రాన్స్‌కో సీఎండీ డి.ప్రభాకర్‌రావు అధికారులకు సూచించారు. ఎక్కడ ఏ చిన్న అంతరాయం వచ్చినా అంతా సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించుకోవాలన్నారు. 24 గంటల పాటు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం విద్యుత్తు సౌధలో పండుగ వాతావరణం నెలకొంది. వ్యవసాయంతోపాటు అన్ని రంగాలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేస్తున్న సందర్భంగా విద్యుత్తు సంస్థల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విద్యుత్తు సౌధకు చేరుకుని పరస్పరం అభినందించుకున్నారు. నూతన సంవత్సరంలో మొదటి పనిదినం కావడం, 24 గంటల విద్యుత్తు సరఫరా, తమకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఉద్యోగులంతా ప్రభాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, డైరెక్టర్లు జగత్ రెడ్డి, నర్సింగ్ రావు, లలిత్ కుమార్, వెంకట్రాజం, సూర్యప్రకాశ్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, వివిధ యూనియన్ల నాయకులు ప్రభాకర్ రావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేయడం వల్ల తెలంగాణ విద్యుత్తు సంస్థల ప్రతిష్ఠ ఎంతో పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రోత్సాహం, మార్గదర్శకం వల్లే ఈ ఘనత సాధించామన్నారు. అయితే 24 గంటల కరెంటును విజయవంతంగా కొనసాగించడం పెద్ద సవాల్ అని, ఉద్యోగులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు.

విద్యుత్తు కొనుగోళ్లలోనే మతలబుంది!

» ఏదేమైనా ఇది మంచి పరిణామమే : కోదండరాం



హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి) : బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేయాల్సింది పోయి ఛత్తీస్‌గఢ్ నుంచి యూనిట్ విద్యుత్తును రూ.5కుపైగా వెచ్చించి కొనుగోలు చేయడంలో అర్థం ఏమిటని టీజేఏసీ ఛైర్మన్ కోదండరాం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యుత్తు కొనుగోళ్లలో పారదర్శకతపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని, ఏదో మతలబు ఉందని స్పష్టమవుతోందన్నారు. సచివాలయంలో మంగళవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌ను కలిసిన ఆయన టీఆర్టీ అభ్యర్థులకు కనీస మార్కుల అర్హతను తొలగించాలని, సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఏపీలోని తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకురావాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏదేమైనా రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు సరఫరా మంచి పరిణామమేనని, దీనిని తాము ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తిపై దృష్టి సారించకుండా, ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. కాగా, కేసీఆర్‌ను పవన్ కలవడంపై స్పందించాలని కోరగా "కలిసి ఉన్న మిత్రులు శత్రువులయ్యారు.. శత్రువులేమో మిత్రులయ్యారు" అని వ్యాఖ్యానించారు.

తెలంగాణ నుంచి పాఠం నేర్చుకోండి

» 24 గంటల కరెంట్‌పై రాజస్థాన్ పత్రిక సంపాదకీయం

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): "రైతుల పక్షం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు. కొత్త ఏడాది మొదటిరోజే దేశంలోనే వ్యవసాయానికి ఉచిత 24 గంటల కరెంటు సరఫరా అందజేస్తున్న మొదటిరాష్ట్రంగా తెలంగాణ నిలిచింది" అని తెలంగాణ ప్రభుత్వానికి 'రాజస్థాన్ పత్రిక' కితాబిచ్చింది. హిందీమాధ్యమంలో నడుస్తున్న ఈ పత్రిక అత్యధిక సర్క్యులేషన్ కలిగి ఉంది. ఆ పత్రిక సంపాదకీయంలోని వివరాలు.. కొన్నేళ్లుగా దేశంలో రైతులు కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నారు. అయితే అతివృష్టి, లేదంటే అనావృష్టి. ఇలా ఏదో ఒక కారణంతో రైతులు గోస పెడుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకున్న అన్నదాత మరో దారి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. ఇలాంటి నిరాశ, నిస్పృహలు రాజ్యమేలుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఇంత పెద్ద నిర్ణయాన్ని తీసుకోవడం స్వాగతించాల్సిందే. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణను చూసి నేర్చుకోవాలి. రైతు సంక్షేమం గురించి నిజంగా ఆలోచించాలి. దేశానికి అన్నం పెట్టే రైతుకు న్యాయం ఎందుకు జరగకూడదు? రైతుకు న్యాయం జరిగేవరకు దేశాభివృద్ధి సాధ్యం కాదు. కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినది. ఇప్పుడు మిగతా రాష్ట్రాల వంతు వచ్చింది.

పవన్.. వాస్తవాలు తెలుసుకో: రేవంత్

» కేసీఆర్ బుట్టలో పవన్ : వీహెచ్

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మాటలతో అందర్నీ మాయ చేసే ముఖ్యమంత్రి కేసీఆర్ మాయలో పడొద్దని, ఆయనకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారొద్దని పవన్ కల్యాణ్‌కు కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి సూచించారు. గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ వెనుక కేసీఆర్ ఘనత ఏమాత్రం లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన భూపాలపల్లి, జైపూర్, మహబూబ్‌నగర్ విద్యుత్ ప్రాజెక్టుల కారణంగానే తెలంగాణకు మిగులు విద్యుత్ సాధ్యమైందని తెలిపారు. దూరదృష్టితోనే సోనియాగాంధీ తెలంగాణకు 54 శాతం, ఏపీకి 46 శాతం విద్యుత్‌ను కేటాయించార'న్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి మొదలు.. మంత్రులెవరు చర్చకు వచ్చినా సిద్ధమని సవాల్ విసిరారు. ఈ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని పవన్ కల్యాణ్‌కు సూచించారు. కాగా, రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం "పవన్ గారు.. కేసీఆర్ పాలన..ఒక బిచ్చగాడి అవగాహన" అని ట్వీట్ చేశారు. కాగా, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సీఎం కేసీఆర్ బుట్టలో పడ్డారనీ, కేసీఆర్ ఏది చెబితే అది నమ్మేస్తున్నారని మాజీ ఎంపీ హనుమంతరావు అన్నారు. తెలంగాణ జిల్లాల్లో పవన్ తిగిరితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. కేసీఆర్‌ను కలవడం వెనక అసలు ఉద్దేశం వేరే ఉందని, డ్రగ్స్ కేసులో కెల్విన్‌ను రక్షించేందుకే కేసీఆర్‌ను కలిశారని ఆరోపించారు.

మతలబు తెలియాలంటే కరెంటు తీగలు పట్టుకోండి: పల్లా



హైదరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): "వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు గురించి కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. విద్యుత్తు సరఫరా వెనుక ఏదో మతలబు ఉందంటున్న వాళ్లు కరెంటు తీగలను పట్టుకుని చూడండి. మతలబేమిటో తెలుస్తుంది" అని మండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. నిరంతర విద్యుత్తు సరఫరా వెనక సీఎం కేసీఆర్ కృషి, ఇంజనీర్ల ప్రతిభ తప్ప వేరే మతలబు ఏమీ లేదని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ఎల్పీలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యుత్తు విషయంలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థలకు మేలు చేయడానికే 24 గంటల విద్యుత్తు అంటూ కొందరు విమర్శలు చేస్తున్నారని, విద్యుత్తు కొనుగోలు మొత్తం ఆన్‌లైన్‌లో జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. కాగా, జనసేన అధినేత పవన్ కల్యాణ్, సీఎం కేసీఆర్ మధ్య జరిగిన భేటీ వెనక రాజకీయ అంశాలు ఏమీ లేవని రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. 24 గంటల విద్యుత్తు గురించి ప్రశంసించేందుకే ఆయన వచ్చారని తెలిపారు.

ఇక 'పెద్దల' ఎన్నికల సందడి!

» తెలంగాణలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ

» ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్న సభ్యులు

» ఎన్నిక అనివార్యమైతే మార్చిలో పోలింగ్

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇక పెద్దల సభ ఎన్నికల సందడి మొదలు కానుంది. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న రాజ్యసభ స్థానాల్లో మూడు స్థానాలు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఖాళీ కానున్నాయి. ఈ మేరకు 2018లో రాష్ట్రాల వారీగా దేశవ్యాప్తంగా పదవీ విరమణ చేయనున్న సభ్యుల వివరాలతో రాజ్యసభ సచివాలయం సోమవారం బులెటిన్ విడుదల చేసింది. కాగా రాష్ట్రంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న ఒక స్థానంతోపాటు, మరో ఇద్దరు సభ్యులు ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు. ఈ గడువు సమీపిస్తుండడంతో రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనట్లుగానే రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల సీఎం కేసీఆర్, 'ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో ఒక స్థానాన్ని యాదవులకే కేటాయిస్తాం' అనే ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి ఏడుగురు రాజ్యసభ సభ్యుల ప్రాతినిధ్యం లభించింది. ఇందులో ఇద్దరి (సీఎం రమేష్-టీడీపీ, రాపోలు ఆనందభాస్కర్-కాంగ్రెస్) పదవీ విరమణ ఈ ఏడాది ఏప్రిల్ 2న ఉంది. రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ 2017 జూన్ 9న అకాల మరణం పొందిన పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి (కాంగ్రెస్) స్థానాన్ని కూడా భర్తీ చేయాల్సి ఉంది. నిబంధనల ప్రకారం.. ఖాళీ అయ్యే తేదీకన్నా 30-45 రోజుల ముందే కేంద్ర ఎన్నికల సంఘం భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరిలో షెడ్యూల్ విడుదలై, పోలింగ్ అనివార్యమైతే మార్చిలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జరిగే అవకాశం ఉంటుంది. శాసనసభలో పార్టీల ప్రస్తుత బలాబలాల ప్రకారం.. మూడింటికి మూడు స్థానాలను అధికార టీఆర్ఎస్ సునాయాసంగా గెలుచుకునే వీలుంది. అసెంబ్లీ గణాంకాల ప్రకారం సభలో ఒక నామినేటెడ్ సభ్యుడు సహా 120 మంది సభ్యులు ఉన్నారు. అందులో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 82 ఉంది. సాంకేతికంగా కాంగ్రెస్‌లో 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు అసెంబ్లీ లెక్కలు చెబుతున్నప్పటికీ, వారిలో ఆరుగురు ఎమ్మెల్యేలు, ఏకైక సీపీఐ ఎమ్మెల్యే కూడా టీఆర్ఎస్ గూటిలోనే ఉన్నారు. వీరితో కలిపి టీఆర్ఎస్ బలం 89కి చేరుతుంది. అప్పుడు కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 13కే పరిమితమవుతుంది. ఎంఐఎం 7, బీజేపీ 5గురు సభ్యులనే కలిగి ఉన్నాయి. టీడీపీకి ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేల్లో ఒకరు ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ఇక స్వతంత్ర ఎమ్మెల్యే ఒకరు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. మరొకరు సీపీఎం ఎమ్మెల్యే. ఈ మేరకు కాంగ్రెస్‌సహా మిగిలిన పార్టీలేవీ రాజ్యసభ స్థానాలను దక్కించుకునే అవకాశాలు లేవు.

6కు చేరనున్న టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుల సంఖ్య

మూడు రాజ్యసభ స్థానాల భర్తీతో టీఆర్ఎస్ పార్లమెంటు సభ్యుల సంఖ్య 17కు పెరగనుంది. ప్రస్తుతం ఉన్న 14 మంది సభ్యుల్లో 11 మంది లోక్‌సభ, ముగ్గురు రాజ్యసభ సభ్యులు. ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే మూడు రాజ్యసభ స్థానాలు టీఆర్ఎస్‌తోనే భర్తీ కానుండటంతో రాజ్యసభలో ఆ పార్టీ సభ్యుల సంఖ్య 6కు చేరుతుంది.

మరో ఇద్దరు 'తెలంగాణ' రాజ్యసభ సభ్యుల పదవీ విరమణ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు 18 మంది ప్రాతినిధ్యం వహించగా.. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఏడు, ఏపీకి 11 స్థానాలు దక్కాయి. అయితే సభ్యుల విభజన లాటరీ పద్ధతిలో జరగడంతో ఇక్కడివారు కొందరు అక్కడికి, అక్కడివారు కొందరు ఇక్కడికి కేటాయించబడ్డారు. ఈ క్రమంలోనే ఏపీకి చెందిన సీఎం రమేష్ (టీడీపీ), కేవీపీ రామచంద్రరావు (కాంగ్రెస్) తెలంగాణకు, తెలంగాణకు చెందిన కె.కేశవరావు (టీఆర్ఎస్), ఎంఎ ఖాన్ (కాంగ్రెస్), రేణుకాచౌదరి (కాంగ్రెస్), టి.దేవేందర్‌గౌడ్ (టీడీపీ) ఏపీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో దేవేందర్‌గౌడ్, రేణుకాచౌదరి కూడా ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు.



ఓవర్ క్వాలిఫైడ్ సానుకూలంగా మార్చుకో

విద్యార్హతలకి, ఉద్యోగానికి అవినాభావ సంబంధం ఉంది. అడిగిన అర్హతల కంటే తక్కువ ఉంటే ఎలాగూ ఉద్యోగం రాదు. మరి ఎక్కువ ఉంటే కూడా అంతేనా! చాలా మందికి ఈ సందేహం పీడిస్తుంటుంది. ఓవర్ క్వాలిఫికేషన్ గురించి చెప్పాలా? వద్దా? చెబితే ఇంటర్వ్యూకు పిలుస్తారో లేదో! ఈ భయం ఒకపక్క, తక్కువ అర్హత పోస్టుకు వెళ్లడం ద్వారా మనల్ని మనం తగ్గించుకుంటున్నామా అనే భయం మరోపక్క ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో ఏమి చేయాలో చెబుతున్నారు సీనియర్లు.

రెజ్యూమెలో జాబ్‌కు తగిన అర్హతలను జత చేస్తూనే అంతకు మించి ఉన్నా అవి అదనపు విలువ కలిగించేలా చూసుకోవాలి. పోస్టింగ్‌కు తగ్గట్టు భాష, వాక్యనిర్మాణం ఉండేలా చూసుకోవాలి. వ్యూహాత్మక పరిమితులను పాటిస్తూనే ఉద్యోగానికి తగిన విధంగా అర్హతలను పొందుపర్చడమే ఇక్కడ కావాల్సిన నైపుణ్యం. జాబ్‌కు తగ్గ అర్హతలు ఉన్నాయని మనకు మనం ఒక సంతృప్తికర దశకు రావాలి. రాసుకున్న రెజ్యూమె చూడగానే మనకు ఆ ఫీలింగ్ కలగాలి. ఒక వేళ రిక్రూటర్ రెజ్యూమె చూసి 'ఓవర్ క్వాలిఫైడ్' అని వ్యాఖ్యానించినప్పటికీ అందుకు తగిన జవాబుతో మనం సన్నద్ధం కావాలి.

వాదనలు వద్దు

రిక్రూటర్ 'ఓవర్‌క్వాలిఫైడ్' అంటే, గట్టిగా శ్వాస తీసుకుని విడిచిపెట్టడం మంచిది. వాదనకు దిగొద్దు, ప్రశాంతంగా ఉండటమే మేలు. అదే అసలైన వ్యూహం అనిపించుకుంటుంది. అసలు వేటిని చూపి ఓవర్ క్వాలిఫైడ్ అంటున్నారన్నది చూడండి. రెజ్యూమెలో వేటిని చూసి అలా భావిస్తున్నారో అడిగి తెలుసుకోవచ్చు. ఏ అర్హతల కారణంగా అలా భావిస్తున్నారో అడిగే ప్రయత్నం చేయండి. రిక్రూటర్ తన మనసులోని మాటను వెల్లడిస్తే సరే, వాటిని అధిగమించే ప్రయత్నం చేయండి. అయితే చాలా సందర్భాల్లో అభ్యర్థి ఎదుట ఏ రకమైన అభిప్రాయం వ్యక్తం చేయవద్దన్న సూచన రిక్రూటర్‌కు ఉంటుంది. అందువల్ల ఎక్కువ మంది ఎలాంటి ఫీడ్‌బ్యాక్ ఇవ్వరు, విమర్శలూ చేయరు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ఏమంటే, ఓవర్‌క్వాలిఫైడ్ విషయంలో చింతించాల్సిన పని లేదు.

సృజనాత్మకత

ఉద్యోగానికి అవసరమైన అర్హతలకు మించి ఉన్నాయా, కాదా అన్నది ఇక్కడ ప్రశ్న కానేకాదు. జాబ్‌కు అనువైన సృజనాత్మకత మనకు ఏ పాటి ఉందన్నది ఇక్కడ ప్రశ్న. అది ఎంత బాగా తెలియజేయగలం అన్నది మరో పార్శ్వం. గతం కంటే భవిష్యత్తులో ఏం చేయబోతున్నామనే విషయానికే ప్రాధాన్యం ఇవ్వాలి. 'అనుభవం లేదా విద్యార్హతలు ఎక్కువ విద్యార్హతలు ఉన్న కారణంగా నాపై సందేహాలు తలెత్తవచ్చు. అయితే నేను కొత్త టీమ్‌లో పని చేయడానికి, నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తాను. నేర్చుకునే విషయంలో మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఇక్కడ నిర్వహిస్తున్న లేదా చేపడుతున్న కార్యకలాపాలపై నాకు విపరీతమైన ఆసక్తి ఉంది. అందుకే మీతో కలిసి పనిచేయాలనే అవకాశం కోసం చూస్తున్నాను లేదా భాగ స్వామిని కాదలిచా' అంటూ చెప్పి ఒప్పించే ప్రయత్నం చేయొచ్చు.



ఒక్కటి నిజం

ఓవర్ క్వాలిఫైడ్ అన్నది ఒక్కటే రిక్రూటర్ మనసులో పడితే చేయగలిగిందేమీ లేదు. మీ విలువను గుర్తించని పక్షంలో అక్కడ పని చేయడానికి మీకూ మన స్కరించదు. ఆ నేపథ్యంలో జాబ్ అన్వేషణలో మంచి అను భవాన్ని సాధించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేసి బయటకు వచ్చే యడమే మర్యాదస్తులు చేయాల్సిన పని. ఒప్పించడంలో విఫలమై నప్పుడు సానుకూలంగానే ముగింపు పలకడం మంచిది.

- ప్రమోద్ మషేల్కర్,
హెచ్‌ఆర్ హెడ్

గవర్నమెంట్ జాబ్స్

హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్

ఖాళీలు 169

హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌ఇసి)- గ్రాడ్యుయేట్ & టెక్నీషియన్/ డిప్లొమా అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లు

- ఖాళీలు: 69
- విభాగాలు: కంప్యూటర్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 6, మెకానికల్/ ప్రొడక్షన్ 36, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ 11, సివిల్ 4, మెటలర్జీ, ఫౌండ్రీ టెక్నాలజీ 9, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ప్రొడక్షన్& ఇండస్ట్రియల్ 3
- అర్హత: సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

టెక్నీషియన్/ డిప్లొమా అప్రెంటీస్‌లు

- ఖాళీలు: 100
- విభాగాలు: కంప్యూటర్ / ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 13, మెకానికల్ / ప్రొడక్షన్ 46, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ 21, సివిల్ 6, లైబ్రరీ సైన్స్ 1, హోటల్ మేనేజ్‌మెంట్ & కేటరింగ్ 1, రిఫ్రిజిరేషన్ & ఎయిర్ కండిషనింగ్ 2, మెటలర్జీ & ఫౌండ్రీ టెక్నాలజీ 4, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ప్రొడక్షన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ 2, సెక్రటేరియల్ ప్రాక్టీస్/ అకౌంట్స్ 4
- అర్హత: సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
- వయసు: డిసెంబరు 31 నాటికి 18 ఏళ్లు నిండి ఉండాలి
- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: 2018 జనవరి 12
- వెబ్‌సైట్: www.hecltd.com

ఇండియన్ నేవీ

ఖాళీలు 108

ఇండియన్ నేవీ - ఎగ్జిక్యూటివ్ & టెక్నికల్ బ్రాంచీల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, ఎన్ఎఐసి కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: జనరల్ సర్వీస్(హైడ్రోగ్రఫీ 40, ఇంజనీరింగ్ 27, ఎలక్ట్రికల్ 33), ఎన్ఎఐసి 8
- వయసు: 1994 జనవరి 2 నుంచి 1999 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి.
- అర్హత: పోస్టును అనుసరించి 60 శాతం మార్కులతో బిఇ/బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. ఆఖరు ఏడాది పరీక్షలు రాస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎంపిక: అకడమిక్ మెరిట్, ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు, భోపాల్, కోయంబత్తూరు, విశాఖపట్టణం
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: జనవరి 5 నుంచి
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 25
- వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

ఎన్ఎండిసి లిమిటెడ్

ఖాళీలు 101

హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: మెయింటెనెన్స్ అసిస్టెంట్ (మెకానికల్ 45, ఎలక్ట్రికల్ 47), అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్ 1, అసి స్టెంట్ ల్యాబ్ టెక్నీషియన్ 1, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ 1, అసిస్టెంట్ డైటీషియన్ 1, హెచ్ఇఎం (మెకానికల్) 5
- వయసు: 2015 మే 8 నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి
- అర్హత: మెయింటెనెన్స్ అసిస్టెంట్ పోస్టులకు ఐటిఐ (వెల్డింగ్/ఫిట్టింగ్/మోటార్‌మెకానిక్/డీజిల్ మెకానిక్) /ఆటో ఎలక్ట్రీషియన్/ఎలక్ట్రికల్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీ(ఫిజియోథెరపీ/మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్/ఫార్మసీ/బిహెచ్‌ఎస్సీ), హెచ్ఇఎం పోస్టులకు డిప్లొమా(మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.150
- ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 27
- చిరునామా: Post Box No 1352, Post Office, Humayun Nagar, Hyderabad - 500028
- వెబ్‌సైట్: www.nmdc.co.in

వికారాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం

ఖాళీలు 101

వికారాబాద్ జిల్లా - ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రాజెక్టు కార్యాలయం - కింది పోస్టుల భర్తీకి మహిళలనుంచి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అంగన్వాడీ టీచర్లు 20 (వికారాబాద్ 1, కొడంగల్ 7, మర్పల్లి 4, పరిగి 5, తాండూరు 3), ఆయాలు 64 (వికారాబాద్ 18, కొడంగల్ 16, మర్పల్లి 9, పరిగి 10, తాండూరు 11), మినీ అంగన్వాడీ టీచర్లు 17 (వికారాబాద్ 1, మర్పల్లి 3, పరిగి 12, తాండూరు 1)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: 2018 జనవరి 11
- వెబ్‌సైట్: wdcw.tg.nic.in

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ

ఖాళీలు 90

న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు)- ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ప్రొఫెసర్ 24, అసోసియేట్ ప్రొఫెసర్ 27, అసిస్టెంట్ ప్రొఫెసర్ 39
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 29
- వెబ్‌సైట్: www.jnu.ac.in

ప్రైవేట్ జాబ్స్

స్పైయాన్ సొల్యూషన్స్

- ఉద్యోగం: శాప్ ఫంక్షనల్ ఎంఎం/ఎస్‌డి/ఎఫ్ఐసిఒ/ శాప్ టెక్నికల్ ఎబిఎపి
- అర్హత: బిటెక్/ఎంటెక్/ఎంబిఎ/ఎంసిఎ
- అనుభవం: 1 - 5 సంవత్సరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: 2018 జనవరి 6
- సమయం: ఉదయం 10 గంటలకు
- వేదిక: 502, విండ్‌సోర్ ప్లాజా, శంకర్‌మఠ్, హైదరాబాద్
- వెబ్‌సైట్: www.sapionsols.com
- ఇమెయిల్: hrteam@sapionsols.com

డెలాయిట్

- ఉద్యోగం: సీనియర్ అనలిస్ట్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: కనీసం 3 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://jobs2.deloitte.com/global/en/job/DELOA004X162031/Senior-Analyst-Mobile-Apps-Tester

ఇండస్ యూనివర్సల్ స్కూల్

- ఉద్యోగం: అడ్మినిస్ట్రేషన్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్
- అర్హత: నిబంధనల మేరకు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఇమెయిల్ ద్వారా రెజ్యూమె పంపాలి
- రెజ్యూమె పంపడానికి చివరి తేదీ: 2018 జనవరి 6
- ఇమెయిల్: careers@indusuniversalschool.com

దిక్సూచి


ప్రకృతి మూల ప్రమాణమే.. ఆవరణ వ్యవస్థ

మొక్కలు, జంతువులు కలిసి నివసించే ప్రదేశాన్నే 'ఆవాసం' అంటారు. దీనిలో సజీవ, నిర్జీవ అంశాలు రెండూ ఉంటాయి. ఎ.జి టాన్‌స్లే అనే బ్రిటిష్ వృక్ష ఆవరణ శాస్త్రవేత్త 1935లో 'ఆవరణ వ్యవస్థ' అనే పదాన్ని మొదటగా ఉపయోగించాడు. ప్రకృతి మూల ప్రమాణాన్నే ఆవరణ వ్యవస్థగా వర్ణించాడు. పర్యావరణ వ్యవస్థ అనే పదాన్ని కుదించి ఆవరణ వ్యవస్థను వాడుకలోకి తెచ్చాడు. సజీవ సమూహాలు, వాటి భౌతిక పరిసరాలు కలిసి పరస్పర సంబంధమున్న వ్యవస్థను ఏర్పరచుకుంటాయి. దీన్నే 'ఆవరణ వ్యవస్థ'గా పరిగణిస్తున్నారు.

ఆవరణ వ్యవస్థలో సజీవ, నిర్జీవ అంశాలు ఒకదానిపై మరోటి ఆధారపడి ఉంటాయి. దీన్ని ప్రకృతికి గల క్రియాత్మక ప్రమాణంగా భావించవచ్చు. మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులు వంటివి సజీవ అంశాలు కాగా మృత్తిక, రాళ్లు, గాలి, నీరు, సూర్యరశ్మి అనేవి నిర్జీవ అంశాలు.

- ఆవరణ వ్యవస్థలో సజీవులన్నింటికీ సూర్యుని నుంచి శక్తి లభిస్తుంది. శాస్త్రవేత్తలు ఆవరణ వ్యవస్థలో శక్తి బదిలీ విధానాన్ని వివరిస్తూ ఆహారపు గొలుసు అనే పదాన్ని వాడారు. ఈ ఆహారపు గొలుసు ప్రకారం జీవులను మూడు స్థాయిలుగా విభజించారు. అవి ఉత్పత్తిదారులు, వినియోగదారులు, విచ్ఛిన్నకారులు.
- **ఉత్పత్తిదారులు:** ఇవి సూర్యరశ్మిని వినియోగించుకొని ఆహారాన్ని తయారు చేసుకొంటాయి. ఉదా: మొక్కలు, శైవలాలు
- **వినియోగదారులు:** ఉత్పత్తిదారులను తిని శక్తి గ్రహించుకొనే జీవులను వినియోగదారులు అంటారు.
- **విచ్ఛిన్నకారులు:** వీటినే పునరుత్పత్తిదారులు అని కూడా అంటారు. ఇవి మొక్కలు, జంతువులు విసర్జించిన వ్యర్థ పదార్థాల నుంచి లేదా వాటి నిర్జీవ పదార్థాల నుంచి కానీ ఆహార పదార్థాలను సేకరిస్తాయి. ఉదా: బ్యాక్టీరియా, శిలీంద్రాలు
- **జీవావరణం (Biosphere):** ఇది భూమిపై ఉండే అతిపెద్ద ఆవరణ వ్యవస్థ. జీవావరణాన్ని మొత్తంగా అధ్యయనం చేయడం చాలా కష్టం. అందుకే ఆవరణ శాస్త్రవేత్తలు దానిని వివిధ రకాలుగా వర్గీకరించారు.





మాంగ్రూవ్ ఆవరణ వ్యవస్థ - కోరింగ

భూమిపై విస్తరించిన ఆవరణ వ్యవస్థలో మాంగ్రూవ్స్ లేదా మడ అడవులు ప్రముఖమైనవి. ఇవి వెనుకకు తన్నిన సముద్రపు నీటితో నిండిన లోతు తక్కువ ప్రాంతాల్లో, నదులు సముద్రాలు కలిసే చోట విస్తారంగా పెరుగుతాయి. వీటిని మంచి ఉత్పాదక ఆవరణ వ్యవస్థగా పేర్కొనవచ్చు. ఈ రకమైన అడవులు భూమిపై పొరల్లో ఉన్న మంచి నీటి నుంచి, సముద్ర అలల ఉప్పు నీటి నుంచి తమకు కావాల్సిన పోషకాలను గ్రహిస్తాయి. మాంగ్రూవ్స్ నర్సరీలుగా, ప్రజనన స్థలాలుగా ప్రసిద్ధి పొందాయి. వాణిజ్య ప్రధానమైన సముద్ర జీవులకు ముఖ్యాహారంగా ఉపకరిస్తాయి.

- కోరింగ మాంగ్రూవ్స్ కాకినాడ దక్షిణ సముద్ర తీరంలో విశాఖపట్టణం దక్షిణ ప్రాంతం నుంచి దాదాపుగా 150 కి.మీ. వరకు విస్తరించాయి
- కోరంగై నది పేరుమీద వీటికి 'కోరింగ మాంగ్రూవ్స్' అని పేరు పెట్టారు. ఇవి గోదావరి ఉపనదులైన 'కోరింగ', 'గాడేరు' నుంచి మంచి నీటిని తీసుకుంటాయి. అలాగే కాకినాడ సముద్ర తీరం నుంచి ఉప్పు నీటిని తీసుకుంటాయి.

కోరింగ ఆవరణ వ్యవస్థ

- ఇందులో జీవ, నిర్జీవ అంశాలుంటాయి. జీవ అంశాల్లో ఉత్పత్తిదారులు, వినియోగదారులు, విచ్ఛిన్నకారులు ఉంటాయి.
- **ఉత్పత్తిదారులు:** మడచెట్లు, స్పైరోగైరా, యూగ్లీనా, అసిల్లిటోరియం, నీలి ఆకుపచ్చ శైవలాలు, యూలోథ్రిక్స్ మొదలైనవి.
- **వినియోగదారులు:** పీతలు, హైడ్రా, ప్రొటోజువాలు, నత్తలు, తాబేళ్లు, డాఫ్నియా, గొట్టం పురుగులు.
- **విచ్ఛిన్నకారులు:** డెట్రిటస్ వంటి బాక్టీరియాలు.
- **నిర్జీవ అంశాలు:** ఉప్పునీరు, మంచినీరు, గాలి, సూర్యుడు, మృత్తిక.
- **ఎడారి ఆవరణ వ్యవస్థ:** భూభాగంలో సుమారు 17 శాతం వరకు ఎడారులు విస్తరించాయి. సగటు వర్షపాతం 23 మి.మీ.ల కంటే తక్కువ.
- **ఉత్పత్తిదారులు:** పొదలు, గడ్డిజాతులు, కొన్ని రకాల వృక్షాలు ఎడారుల్లో ఉత్పత్తిదారులుగా ఉంటాయి. ఇక్కడి పొదలు భూమి లోపలికి వ్యాపించి శాఖయుతమైన వేరు వ్యవస్థతో ఉంటాయి. కాండాలు, పత్రాలు రూపాంతరం చెంది ముళ్లుగా మారతాయి. ఎడార్లలో బ్రహ్మజెముడు వంటి మొక్కల కాండాలు రసభరితంగా మారి నీటిని నిల్వ చేసుకుంటాయి. నీటి కొరత ఉన్నపుడు ఆ నీటిని వినియోగించుకుంటాయి. కొన్ని నిమ్నశ్రేణి రకాలైన లైకేన్‌లు, ఎడారి మాస్‌లు, నీలి ఆకుపచ్చ శైవలాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి.
- **వినియోగదారులు:** ఇక్కడ జంతు వైవిధ్యం చాలా తక్కువ. నీటి కొరతను తట్టుకొనే సరీసృపాలు, కీటకాలు, క్షీరదాలు, కొన్ని రకాల పక్షులు ఇక్కడ ఉంటాయి. కొన్ని సరీసృపాలు నిశాచరులు. ఒంటె ఇక్కడి లేత కాండాలను తింటూ అధిక మొత్తంలో నీటిని జీర్ణాశయంలో నిల్వ చేసుకుంటుంది.
- **విచ్ఛిన్నకారులు:** అత్యంత తక్కువగా మొక్కలు పెరగడం, నిర్జీవ సేంద్రియ పదార్థాలు ఉండడం వలన ఇక్కడ విచ్ఛిన్నకారులు తక్కువగా ఉంటాయి. ఇక్కడ ఎక్కువగా ఉష్ణమోచక శిలీంద్రాలు, బ్యాక్టీరియాలు నివసిస్తాయి

ఎడారి ఆవరణ వ్యవస్థ అనుకూలతలు

- **ఎడారి మొక్కలు:** కలబంద, బ్రహ్మజెముడు, నాగజెముడు, కిత్తనార, అలోవెరా వంటి ఎడారి మొక్కలకు నీటి కొరతను తట్టుకొనే సామర్థ్యం ఉంటుంది. కలబందలో పత్రాలు ముండ్లుగా మారడంతో భాష్పోత్సేకం ద్వారా నీరు వృథా కాదు. ఎడారి మొక్కల్లో చాలా వాటికి ఆకులు ఉండవు అయినా ఈ మొక్కలు రసభరితంగా నీటితో నిండి ఉంటాయి. వీటి కాండాలను పత్రాభా కాండాలు అంటారు.
- **గులకరాళ్ల మొక్కలు:** ఇవి కూడా ఎడారి మొక్కలే. వీటినే జీవం గల రాళ్లు అంటారు. వీటి ఆకులు ఉబ్బి నీటిని నిల్వ చేసుకొని గులకరాళ్లుగా ఉంటాయి. సూర్యరశ్మి పత్రంలోకి ప్రవేశించడానికి వీలుగా కిటికీల వంటి భాగాలు ఉంటాయి.

ఎడారి జంతువుల అనుకూలతలు

- **ఒంటె:** తదుపరి అవసరాల కోసం మోపురంలో కొవ్వును నిల్వ చేస్తుంది. పొడవైన కనుబొమ్మలు కంటిని ఇసుక, దుమ్ము నుంచి కాపాడతాయి. నాశికా రంధ్రాలు స్వచ్ఛందంగా మూసుకోవడం వల్ల ఎగిరి వచ్చే ఇసుక రేణువుల నుంచి రక్షణ పొందుతుంది. పొడవైన కాళ్లు వేడెక్కిన ఇసుక నుంచి శరీరాన్ని దూరంగా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ అధిక మొత్తంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా ఉంటుంది.
- **సైడ్ వైండర్ యూడర్ స్నేక్:** ఈ పాము పక్కకు పాకుతూ కదులుతుంది. దీంతో శరీరంలో కొంత భాగం మాత్రమే వేడెక్కిన ఇసుక తలాన్ని ఒత్తడంతో మిగతా శరీరాన్ని చల్లగా ఉంచుకుంటుంది.
- **గోల్డెన్ మోల్:** ఇవి ఇసుకలో ఈదుతున్నట్లు కదలడమే కాక తమ అవసరాలను నేల లోపలి భాగంలో తీర్చుకొంటాయి.
- **క్యాంగ్రూ ఎలుక:** ఉత్తర అమెరికా పడమటి ఎడారిలో నివసించే ఈ ఎలుక జీర్ణక్రియలో భాగంగా కొంత నీటిని తయారుచేసుకుంటుంది. దీంతో ఇది జీవితకాలమంతా నీరు తాగకుండా జీవిస్తుంది.
- **సాండ్ గ్రౌజ్:** ఈ పక్షి ఒయాసిస్ నుంచి నీటిని తాగి తన కడుపులోని 'క్రాప్' అనే భాగంలో నింపుకుంటుంది. ఈ నీటిని తన అవసరాలకు వాడుకోవడమే కాకుండా గూటిలోని వాటికి తాగిస్తుంది.
- **ఫెన్నిస్ ఫ్రాక్స్:** ఈ ఎడారి నక్క పాదాలు గుబురు వెంట్రుకలతో కప్పి ఉంటాయి. దీనివలన ఇది బాగా వేడెక్కిన ఇసుక మీద కూడా నడవగల్గుతుంది. శరీరంలోని అధిక వేడిని చెవుల ద్వారా కోల్పోతుంది.
- **సాండ్ డైవింగ్ లిజార్డ్:** ఎడారి ఇసుక బాగా వేడెక్కినపుడు ఇది తన కాళ్లను గాలిలో పైకెత్తుతూ చల్లగా ఉంచుకుంటుంది.



కనుముక్కల నాగేంద్ర బాబు

స్నేహిత్ ర్యాంక్ 64



న్యూఢిల్లీ: తెలంగాణకు చెందిన అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ ఆటగాడు స్నేహిత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అద్భుత పురోగతి సాధించాడు. సోమవారం ప్రకటించిన ప్రపంచ ర్యాంకింగ్స్‌లో జూనియర్ అండర్-18 బాలుర విభాగంలో స్నేహిత్ ఏకంగా 24 స్థానాలు మెరుగు పరచుకొని 64వ ర్యాంకులో నిలిచాడు. ఇక సీనియర్ విభాగంలో భారత టాప్ ర్యాంక్ ప్లేయర్‌గా సాథియన్ రికార్డు సృష్టించాడు. సీనియర్ ప్లేయర్ శరత్ కమల్‌ను అధిగమించిన సాథియన్ 49వ స్థానంలో నిలిచాడు. శరత్ కమల్ 51వ ర్యాంక్ దక్కించుకున్నాడు.

ఆర్‌సీబీ కోచ్‌లుగా కిర్‌స్టెన్, నెహ్రా



బెంగళూరు: టీమిండియా మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్.. ఐపీఎల్ టీమ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) బ్యాటింగ్ కోచ్‌గా నియమితుడయ్యాడు. ఆశీష్ నెహ్రా ఆర్‌సీబీ బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. కోచ్‌లుగానే గాకుండా కిర్‌స్టెన్, నెహ్రా అదనంగా బెంగళూరు మెంటార్స్‌గానూ వ్యవహరించనున్నారు. ఐపీఎల్ టీమ్‌కు కిర్‌స్టెన్ కోచ్‌గా పని చేయడం ఇది రెండోసారి. 2015లో ఢిల్లీకి కోచ్‌గా ఉన్నాడు. ఆర్‌సీబీ హెడ్ కోచ్‌గా వెటోరీ కొనసాగనున్నాడు.

టాటా ఓపెన్ నాకౌట్‌కు యుకీ



పుణె: ఏపీటీ వరల్డ్ టూర్ ఈవెంట్ మహారాష్ట్ర టాటా ఓపెన్‌లో భారత యువ ఆటగాడు యుకీ భాంబ్రీ సింగిల్స్‌లో ముందంజ వేశాడు. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో యుకీ 6-3, 6-4తో స్థానిక కుర్రాడు అర్జున్ ఖడేపై గెలుపొంది 8వసీడ్ పియెర్రె హ్యూజెస్‌తో ప్రీక్వార్టర్స్ పోరుకు సిద్ధమయ్యాడు. మరో భారత కుర్రాడు సుమిత్ నాగల్ తొలిరౌండ్లో 3-6, 3-6తో క్వాలిఫయర్ ఇవాస్కా చేతిలో ఓడాడు.

ఫెడరర్ స్ఫూర్తితో..



చెన్నై: 48ఏళ్ల వయసులోనూ కుర్రాళ్లతో పోటీపడి మరీ ప్రపంచ విజేతగా నిలిచిన భారత గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్.. ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో స్వర్ణంతో పాటు బ్లిట్జ్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. కెరీర్‌ను కొనసాగించే విషయంలో తనకు టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెడరర్ స్ఫూర్తి అంటున్నాడు ఆనంద్. 36ఏళ్ల ఫెడరర్ గతేడాది ఏకంగా రెండు గ్రాండ్‌శ్లామ్ టైటిళ్లు నెగ్గి పునర్ వైభవం దిశగా ముందుకెళుతున్నాడు. 'ఫెడరర్‌లాంటి వాళ్లు బాగా ఆడుతుంటే, మనమూ ఇంకా కెరీర్‌లో కొనసాగొచ్చని అనిపిస్తుంటుంది. వయసు పెరిగేకొద్దీ ఇంకా కొత్త టెక్నిక్‌లు నేర్చుకోవాలని ఉంటుంది. అందుకే చెస్‌ను ఆస్వాదించినంత కాలం ఆడుతూనే ఉంటాను' అని ఆనంద్ అన్నాడు.

కోచింగ్ వెనుక సచిన్



ముంబై: మిత్రుడు, సహచరుడు సచిన్ టెండూల్కర్ సలహా మేరకే తాను కోచింగ్‌ను చేపట్టినట్టు టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ చెప్పాడు. సచిన్, కాంబ్లీ ఇద్దరూ కోచ్ రమాకాంత్ అచ్రేకర్ శిష్యులే. ఆ తర్వాత వీరు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 'నాకు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో సచిన్‌కు తెలుసు. కోచ్‌గా ఎందుకు ఉండకూడదని అడిగాడు. అతడు సూచించిన బాటలోనే నడిచాన'ని బాంద్రాలో అకాడమీ ప్రారంభోత్సవంలో కాంబ్లీ చెప్పాడు.

ఎంసీజీ పిచ్ నాసిరకం: ఐసీసీ

మెల్‌బోర్న్: ప్రఖ్యాత మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)ను నాసిరకం పిచ్‌గా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రకటించింది. దీనిపై రెండువారాల్లోగా స్పందించాలని, లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ)కు వార్నింగ్ ఇచ్చింది. బాక్సింగ్ డే సందర్భంగా ఆస్ట్రేలియాలో జరిగే టెస్టు మ్యాచ్‌ను ఆనవాయితీగా ఎంసీజీలో నిర్వహిస్తుంటారు. అలాగే గతవారం జరిగిన బాక్సింగ్ డే టెస్టు డ్రాగా ముగియడంతో పిచ్‌పై ఆటగాళ్లు, పరిశీలకుల విమర్శలు గుప్పించారు. మ్యాచ్ రిఫరీ రంజన్ మదుగల్లే కూడా పిచ్ అసహజంగా ఉందని తన నివేదికలో తెలిపాడు. దీనితో ఐసీసీ ఎంసీజీకి నాసిరకం రేటింగ్ ఇస్తూ సీఏను వివరణ కోరింది. ఆస్ట్రేలియా పిచ్‌కు ఇలాంటి రేటింగ్ రావడం ఇదే మొదటిసారి. గతేడాది ఇండియాలోని పుణె పిచ్ కూడా నాసిరకంగా ఉందంటూ ఐసీసీ రేటింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. సాధారణంగా పిచ్ నిర్వహణ సరిగా లేనపుడు జరిమానా లేదా హెచ్చరికతో సరిపెట్టేవారు. కానీ ప్రస్తుత నిబంధనల ప్రకారం అటువంటి పిచ్‌లపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారు. మెల్‌బోర్న్ పిచ్‌పై బౌన్స్ సాధారణ స్థాయిలో ఉందని, మ్యాచ్ గడిచేకొద్దీ పిచ్ మందకొడిగా తయారైందని, అటు బ్యాట్స్‌మెన్‌కుగానీ ఇటు బౌలర్లకుగానీ సహకరించలేదని మదుగల్లే తన నివేదికలో పేర్కొన్నాడు.

మురికివాడ నుంచి.. బోల్ట్ క్లబ్ దాకా

- ప్రఖ్యాత రేసర్స్ ట్రాక్ క్లబ్ శిక్షణకు ఎంపికైన నిసార్ అహ్మద్
- పేదరికమే ప్రేరణ అంటోన్న ఢిల్లీ యువ అథ్లెట్



నిసార్ అహ్మద్

న్యూఢిల్లీ: అది ఢిల్లీ ఆజాద్‌పూర్‌లోని బడాబాగ్ అనే మురికివాడ. చుట్టూ ఉన్న మురుగుతో ముక్కుపుటాలదిరేంత దుర్గంధం. అక్కడ ప్లాస్టిక్ షీట్లతో కప్పిన పూరిల్లు. పక్కనే ఉన్న ట్రాక్‌పై రైలు వెళ్లినప్పుడల్లా కూలిపోతుందేమో అన్నట్టుగా వణుకుతోంది ఆ ఇల్లు. అందులో నివసించే 16 ఏళ్ల నిసార్ అహ్మద్‌కు పరుగంటే ప్రాణం. అథ్లెటిక్స్‌లో ఎంతో ఎత్తుకు ఎదగాలన్నది అతని కల. కానీ, రిక్షా తొక్కే తండ్రి, పాచి పని చేసే తల్లి నెలకు సంపాదించే ఐదు వేలతో సరైన ఆహారం కూడా తినే పరిస్థితి లేదు. అయితే, సాధించాలన్న అతని తపన ముందు పేదరికం ఓడిపోయింది. ఎందుకంటే కష్టాలకు ఎదురీదిన ఆ కుర్రాడి ప్రతిభ ఏపాటిదో దేశం మొత్తానికి తెలిసిపోయింది. స్ప్రింట్ స్టార్ ఉసేన్ బోల్ట్ వంటి దిగ్గజ అథ్లెట్లకు సొంతిల్లు లాంటి ప్రఖ్యాత రేసర్స్ ట్రాక్ క్లబ్‌లో అతను పరుగులు తీయనున్నాడు. జమైకా.. కింగ్‌స్టన్‌లో ఉన్న ఈ ప్రపంచ ప్రఖ్యాత ట్రాక్ అండ్ ఫీల్డ్ క్లబ్‌లో నెలరోజుల పాటు శిక్షణ పొందేందుకు భారత్ నుంచి 14 మంది ఎంపికయ్యారు. వీరిలో నిసార్ కూడా చోటు దక్కించున్నాడు. దాంతో, అతని పేరు ఇప్పుడు దేశవ్యాప్తంగా మార్మోగిపోతోంది.

విజయవాడలో మలుపు..

ఉసేన్ బోల్ట్ గురువు గ్లెన్ మిల్స్ పర్యవేక్షణలో నడుస్తున్న ఆ క్లబ్‌కు ఎంపికయ్యే ముందు అహ్మద్ జాతీయస్థాయిలో ఎన్నో పతకాలు గెలుచుకున్నాడు. పేదరికం అవరోధంగా మారినా.. ఏనాడూ వెనక్కు చూడకుండా ముందుకు పరిగెత్తాడు. కనీసం ప్రొటీన్లతో కూడిన డైట్ కూడా ఇవ్వలేని పరిస్థితి అతని కుటుంబానిది. అయినా.. 'మా తల్లిదండ్రులు కనీసం భోజనం అయినా పెడుతున్నారు చాలు' అంటాడతను. వాస్తవానికి విజయవాడలో నవంబర్‌లో జరిగిన జాతీయ జూనియర్ అథ్లెటిక్స్‌తో అహ్మద్ సత్తా అందరికీ తెలిసింది. ఈ టోర్నీ అండర్-16 విభాగంలో అహ్మద్ రెండు జాతీయ రికార్డులు నెలకొల్పాడు. వంద మీటర్ల పరుగును 10.85 సెకన్లలో పూర్తిచేసిన అతను.. 11.01 సెకన్ల టైమింగ్‌తో ఉన్న గత రికార్డును బద్దలు కొట్టాడు. అలాగే, 200 మీటర్లలో 22.11 సెకన్లతో ఉన్న రికార్డును అహ్మద్ 21.73 సెకన్ల టైమింగ్‌తో మెరుగుపరిచి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అయితే, పేదరికంతో తాను చాలా ఇబ్బందిపడ్డానని చెబుతున్న అహ్మద్ దానివల్లే స్ఫూర్తి పొందానని అంటున్నాడు. 'కొంతమంది స్నేహితులు వారి ఖరీదైన ఇళ్లకు నన్ను ఆహ్వానిస్తుంటారు. కానీ, నేను మాత్రం వాళ్లను మా ఇంటికి తీసుకురాను. ఎందుకంటే కనీసం వాళ్లు కూర్చునేందుకైనా మా ఇంట్లో స్థలం ఉండద'ని నిరాశగా చెప్పాడు. కేవలం పది అడుగుల వైశాల్యంలో.. చీకటిగా ఉండే ఆ ఇంటిలో నలుగురు సభ్యుల ఆ కుటుంబం భారంగా జీవనం సాగిస్తోంది. ఇంటి ముందే మురుగు ప్రవహిస్తూ ఉంటుంది. 'దేవుడు మాకు ఇలాంటి దుర్భర జీవితాన్ని ఇచ్చినందుకు కొన్నిసార్లు ఏడుస్తుంటా. కానీ, ఈ పేదరికమే నన్ను మరింత కష్టపడేలా, సవాళ్లను స్వీకరించేలా ప్రేరేపిస్తోంద'ని అహ్మద్ పేర్కొన్నాడు. ఈ యువ అథ్లెట్‌కు నాలుగేళ్లుగా శిక్షణ ఇస్తున్న కోచ్ సునీతా రాయ్ అతను ఎంతో ప్రతిభావంతుడని అంటోంది. అయితే.. ఇప్పుడు అతని దృష్టి మరలకూడదని చెబుతోంది. 'తొలి 30 మీటర్లలో అహ్మద్ దేశంలోనే ఉత్తమ రేసర్ అనడంలో సందేహం లేదు. కానీ, ఆ తర్వాత అదే వేగం కొనసాగించేందుకు అతను మరింత కష్టపడాలి. కొన్ని సార్లు రేసును కొంచెం ఆలస్యంగా ప్రారంభిస్తాడు కూడా. విదేశాల్లో శిక్షణ తీసుకొని.. అక్కడి అథ్లెట్లను గమనిస్తే అతను మరింత మెరుగవుతాడ'ని చెప్పింది. ఆమె చెప్పినట్టే.. రేసర్స్ ట్రాక్ క్లబ్‌లో శిక్షణను ఉపయోగించుకొని నిసార్ అహ్మద్ గొప్ప అథ్లెట్‌గా ఎదగాలని అంతా కోరుకుంటున్నారు.



తల్లిదండ్రులతో నిసార్

దక్షిణాఫ్రికా పర్యటనలో ఇప్పటిదాకా భారత క్రికెట్ జట్టు ప్రదర్శన ఎలా ఉన్నా.. ఇరు దేశాలకు సంబంధించి చరిత్రను పరిశీలిస్తే రెండింటికీ సారూప్యత కనిపిస్తుంది. ఒకటి వర్ణ వివక్షను ఎదుర్కోగా.. మరోటి బ్రిటిష్ దాస్య శృంఖలాలను తెంచుకునేందుకు శతాబ్దాల పాటు పోరాడింది. రెండూ అణచివేత కారణంగానే అష్టకష్టాలు పడ్డాయి. నల్లవాడనే కారణంతో జాతిపిత మహాత్మా గాంధీకి అక్కడ జరిగిన అవమానం జగద్వితమే.. తదనంతరం అక్కడ మండేలా.. ఇక్కడ గాంధీ తమ దేశ ప్రజల స్వేచ్ఛ కోసం అహింస అనే ఆయుధంతో విజయం సాధించగలిగారు. ఇప్పుడంటే దక్షిణాఫ్రికా జట్టులో అందరికీ చోటు దక్కుతోంది కానీ 70వ దశకం వరకు అక్కడి క్రికెట్‌లో తెల్లవారికి మాత్రమే ప్రవేశం.. అందుకే జాతి వివక్ష దారుణంగా అమలవుతున్న క్రమంలో ఐసీసీ ఆ దేశ క్రికెట్ జట్టుపై వేటు వేసింది. 1991లో కానీ ఈ నిషేధం తొలగిపోలేదు.. వివక్ష, క్రికెట్ అనే అంశాలు భారత్, దక్షిణాఫ్రికాల మధ్య అనుబంధానికి దారితీసింది. ఐసీసీ నుంచి నిషేధం తొలగిన తర్వాత అక్కడ పర్యటించిన తొలి జట్టు టీమిండియానే కావడం విశేషం.. ఈనేపథ్యంలో ఇరు జట్ల మధ్య జరిగే సిరీస్‌ను ఫ్రీడమ్ సిరీస్‌గా వ్యవహరిస్తున్నారు.

చరిత్ర ఒకటే

భారత్, దక్షిణాఫ్రికాల మధ్య సారూప్యత ● రెండింటి మధ్య క్రికెట్ అనుబంధం



1992 సిరీస్ సందర్భంగా భారత జట్టు

(ఆంధ్రజ్యోతి క్రీడావిభాగం)

'ఫ్రీడమ్ సిరీస్ అంటే భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగే టెస్టు సిరీస్. ఎందుకంటే హింసతో పనిలేకుండా కేవలం అహింసాయుతంగానే ఈ రెండు దేశాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించగలిగాయి. అంతేగాకరెండు దేశాలకు కూడా క్రికెట్ అంటే ప్రాణం. రీఎంట్రీ తర్వాత మా దేశంలో మొదటగా పర్యటించింది కూడా భారతే' అని దక్షిణాఫ్రికా క్రికెట్ (సీఎస్ఏ) యూట్యూబ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొంది. ఇందులో గాంధీ, మండేలా కాలం నుంచి ఇటీవలి ఇరు జట్ల క్రికెట్ దాకా చూపించింది. ప్రస్తుత సఫారీ జట్టును పరిశీలిస్తే వారి పేస్ బౌలింగ్‌లో ప్రధాన ఆయుధంగా ఉంది కగిసో రబాడా. ఓ నల్లజాతీయుడు. అంతకు ముందు ఎన్తిని కూడా జట్టుకు ఉపయోగపడినవాడే.. కానీ 1948లో నేషనల్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జాతి వివక్షను తమ పాలసీగా మార్చుకుంది. దీంతో అప్పట్లో కేవలం తెల్లవారికే జట్టులో చోటు ఉండేది. అంతేకాకుండా వారు ఆడే ప్రత్యర్థి కూడా 'ఆల్ వైట్' జట్టే అయి ఉండాలి. అందుకే ఆ జమానాలో ఆసీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లతో మాత్రమే ఆడేది. భారత్, పాక్, విండీస్ జట్లతో ఆడేందుకు నిరాకరించేది. దీనికి ఆటగాళ్ల వర్ణం సమస్యే కారణం.

నిషేధానికి ఇదీ కారణం..

1968లో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ జట్టులో బాసిల్ డి ఒలివియరాను ఎంపిక చేసింది. ఇది దక్షిణాఫ్రికా క్రికెట్ అధికారులకు ఆగ్రహం తెప్పించింది. ఎందుకంటే అతను దక్షిణాఫ్రికా మిశ్రమ జాతి (కేప్ కలర్డ్)కి చెందిన వ్యక్తి. ఈ జాతిని అక్కడ మైనారిటీలుగా వ్యవహరిస్తారు. జట్టులో అంతా తెల్లవారుంటేనే ఇంగ్లండ్‌తో ఆడతామని దక్షిణాఫ్రికా తెగేసి చెప్పింది. దీనికి తోడు ఆ దేశ ప్రధాని వోర్‌స్టర్ కూడా బాసిల్ జట్టులో ఉంటే ఇంగ్లండ్‌ను అనుమతించమని బహిరంగంగా పేర్కొన్నారు. కానీ ఆ నిర్ణయం ఉపసంహరించుకోకపోతే తమ పర్యటన రద్దు చేసుకుంటామని ఇంగ్లండ్ హెచ్చరించింది. అయినా దక్షిణాఫ్రికా వినలేదు. దీంతో అంతిమంగా ఐసీసీ ఆ జట్టుపై 1970లో నిషేధం విధించింది. వాస్తవానికి ఆ బ్యాన్‌కు ముందు సఫారీలు తమ దేశంలో పర్యటించిన పటిష్ట ఆస్ట్రేలియాను 4-0తో మట్టికరిపించారు. దీంతో ప్రపంచ క్రికెట్‌లో ఈ జట్టు ఆసీస్, ఇంగ్లండ్ ఆధిపత్యానికి సవాల్ విసిరినట్టే అని భావించారు. కానీ ఐసీసీ నిర్ణయంతో రెండు దశాబ్దాలపాటు అజ్ఞాతంలో ఉండిపోవాల్సి వచ్చింది. అంతేకాకుండా బారీ రిచర్డ్స్, పీటర్ పొలాక్, గ్రేమ్ పొలాక్‌లాంటి గొప్ప ఆటగాళ్ల కెరీర్ అర్ధాంతరంగా ముగిసినట్టయింది.

వారు ఇటు.. మనం అటు

1990వ దశకంలో అక్కడ రాజకీయ, సామాజికంగా పెనుమార్పులు సంభవించాయి. అంతర్జాతీయంగా వచ్చిన ఒత్తిడికి తలొగ్గి క్రమంగా అక్కడ వివక్ష కనుమరుగయింది. దీనికి అప్పట్లో భారత ప్రభుత్వం కూడా నెల్సన్ మండేలాకు పూర్తి స్థాయిలో మద్దతునిస్తూ ఆయన విడుదల కోసం ఒత్తిడి చేసింది. అటు ఐసీసీ కూడా తమ నిషేధాన్ని ఎత్తివేసి తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఆహ్వానించింది. ఈ సందర్భంగా అక్కడ తొలిసారిగా పర్యటించేందుకు భారత్ ఉత్సాహం చూపింది. 1992లో అజరుద్దీన్ నేతృత్వంలో జరిగిన ఈ సిరీస్‌ను ఫ్రెండ్‌షిప్ సిరీస్‌గా వ్యవహరించారు. క్లైవ్ రైస్ ప్రత్యర్థి కెప్టెన్‌గా ఉండగా.. నాలుగు టెస్టుల సిరీస్‌ను 0-1తో.. ఏడు వన్డేల సిరీస్‌ను 2-5తో భారత్ ఓడింది. అయితే అంతకుముందు ప్రొటీస్ తమ తొలి పర్యటనను కూడా భారత్‌లోనే జరిపింది. 1991, నవంబర్‌లో మూడు వన్డేల కోసం వచ్చింది. చరిత్రాత్మక ఈడెన్‌లో తొలి మ్యాచ్‌ను ఆడింది. 2-1తో ఆ సిరీస్ భారత్ గెలుచుకుంది.



కఠిన ప్రాక్టీస్‌లో భారత్

కేప్‌టౌన్: ఈనెల 5న దక్షిణాఫ్రికాతో ఆరంభమయ్యే తొలిటెస్టు కోసం భారత జట్టు ముమ్మర ప్రాక్టీస్‌లో బిజీగా ఉంది. ముఖ్యంగా బౌలర్లు నెట్స్‌లో చెమటోడ్చుతూ కనిపించారు. బౌలర్ల ప్రాక్టీస్ వీడియోను బీసీసీఐ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. ఇక్కడి బౌన్సీ పిచ్‌లపై షమీ, భువనేశ్వర్, ఉమేశ్, ఇషాంత్, బుమ్రా కీలకం కానున్నారు. స్పిన్నర్లు అశ్విన్, జడేజా సహాయక పాత్రకే పరిమితం కానున్నారు. సఫారీ గడ్డపై మొత్తం 17 టెస్టులు ఆడిన భారత జట్టు రెండు మాత్రమే నెగ్గి ఎనిమిదింటిని ఓడింది.

తొలి టెస్టుకు స్టెయిన్ డౌటే



కేప్‌టౌన్: భారత్‌తో జరిగే తొలిటెస్టులో దక్షిణాఫ్రికా సీనియర్ పేసర్ స్టెయిన్ ఆడేది అనుమానంగా మారింది. గాయం కారణంగా 2016, నవంబర్‌లో చివరి టెస్టు ఆడిన స్టెయిన్ భారత్‌తో జరిగే సిరీస్‌లో ఆడేందుకు ఆతృతగా ఎదురుచూ స్తున్నాడు. అయితే ఈ సుదీర్ఘ విరామమే అతడి ఎంపికకు అడ్డుగా ఉన్నట్టు కనిపిస్తోంది. 'స్టెయిన్ ఫిట్‌గానే ఉన్నాడు. అయితే అతను తొలి టెస్టులో ఆడతాడా లేదా అనేది ఇప్పుడే చెప్పలేను. ఏడాదికాలంగా ఆటకు దూరంగా ఉన్నాడు. దీంతో ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగాలని భావిస్తే అతడు తుది జట్టులో ఉండేది లేనిది చెప్పలేం' అని కోచ్ గిబ్బన్ అన్నాడు.

ప్రణయ్ పది కొట్టినా..

- అహ్మదాబాద్‌కు తప్పని ఓటమి
- అవధ్‌కు హ్యాట్రిక్ విక్టరీ

లఖ్‌నవ్: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్) వేలంలో అత్యధిక ధర దక్కించుకున్న హెచ్ఎస్ ప్రణయ్ దానికి తగ్గ ఆటతీరును కనబరుస్తున్నాడు. గత సీజన్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ ఓడని ప్రణయ్ ఈసారి వరుసగా పదో విజయాన్ని ఖాతాలో వేసుకొని ఔరా అనిపించాడు. కీలకపోరులో నెగ్గి జట్టును రేసులో నిలిపాడు. కానీ, మిగతా ప్లేయర్లు విఫలమవడంతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్ 3-4తో అవధ్ వారియర్స్ చేతిలో పోరాడి ఓడిపోయింది. అవధ్ వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆరంభ మిక్స్‌డ్ డబుల్స్‌తో పాటు, ట్రంప్ మ్యాచ్ అయిన పురుషుల తొలి సింగిల్స్‌లో కశ్యప్ నెగ్గడంతో అవధ్ 3-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ దశలో రెండో సింగిల్స్‌లో అద్భుతంగా ఆడిన ప్రణయ్ 15-8, 15-11తో ప్రపంచ మూడోర్యాంకర్ కిడాంబి శ్రీకాంత్‌ను చిత్తుగా ఓడించి అహ్మదాబాద్ ఆశలు సజీవంగా నిలిపాడు. ఆపై, ట్రంప్‌గా ఎంచుకున్న మహిళల సింగిల్స్‌లో తై జుయింగ్ 15-5, 15-14తో సైనా నెహ్వాల్‌ను ఓడించడంతో స్మాష్ మాస్టర్స్ 3-3తో స్కోరు సమం చేసింది. కానీ, చివరిదైన పురుషుల డబుల్స్‌లో సెతైవాన్-చున్ జంటను 15-14 15-10తో నందగోపాల్-లీ చున్‌ను ఓడించడంతో అవధ్ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

తెలంగాణ జట్ల ఇంటిదారి

జాతీయ సీనియర్ కబడ్డీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ పురుషుల, మహిళల జట్లు ప్రీ క్వార్టర్స్‌కు చేరడంలో విఫలమయ్యాయి. మంగళవారం జరిగిన ఉత్కంఠ పోరులో తెలంగాణ 44-40 స్కోరుతో అసోంపై విజయం సాధించినా నాకౌట్ బెర్త్ దక్కలేదు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ జట్లు రెండూ ప్రీక్వార్టర్స్‌కు చేరుకున్నాయి. పురుషుల జట్టు ఛత్తీస్‌గఢ్‌పై 44-43తో విజయం సాధించగా, ఇంకో మ్యాచ్‌లో రైల్వేస్ చేతిలో 15-45 పాయింట్లతో ఓటమిపాలైంది.



తెలంగాణ- అసోం మ్యాచ్ దృశ్యం

వామ్మో.. హెల్మెట్ లేకుంటేనా!



- బతికిపోయిన హేస్టింగ్స్

మెల్‌బోర్న్: మూడేళ్ల క్రితం ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఫిల్ హ్యూజ్ ఓ బౌన్సర్ తగిలి మైదానంలో ప్రాణాలు వదిలిన విషయం అభిమానులకు గుర్తుండే ఉంటుంది. అప్పుడతను హెల్మెట్ ధరించినా లాభం లేకపోయింది. కానీ బిగ్‌బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్ కెప్టెన్ జాన్ హేస్టింగ్స్‌ను మాత్రం ఈసారి అతడి హెల్మెటే కాపాడింది. బ్రిస్బేన్ హీట్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బెన్ కటింగ్ వేసిన షార్ట్ బాల్ భయానకంగా దూసుకువచ్చి హేస్టింగ్స్ తలకు కుడివైపు హెల్మెట్‌కు బలంగా తాకింది. ఈ ధాటికి హెల్మెట్ ఎగిరి కిందపడింది. అయితే హేస్టింగ్‌కు ఎలాంటి గాయం కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కానీ హెల్మెట్ లేకుంటే తన పరిస్థితి ఏమిటనే భయం మనసులో ఉండిపోయిందేమో.. తర్వాతి బంతికే ఈ ఆల్‌రౌండర్ అవుట్ అయ్యాడు.



చెమట చిందించే రోబో!

టోక్యో, జనవరి 2: రోబో శరీరమంతా లోహమే. శరీర భాగాలన్నీ వైర్లు, చిప్‌లు, సర్క్యూట్లతో నిండి ఉంటాయి. అలాంటిది వాటికి చెమట వస్తుందా? రాదు. కానీ, జపాన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టోక్యో శాస్త్రవేత్తలు తయారు చేసిన 'కెంగోరో' అనే రోబో స్వేదం చిందిస్తుందట. కృత్రిమ స్వేద వ్యవస్థను కలిగిన ఈ రోబో వ్యాయామం చేసినపుడు మనిషిలాగే చెమట విడుదల చేస్తుందని పరిశోధకులు తెలిపారు. ఈ రోబో అథ్లెట్లు, క్రీడాకారుల కండరాల విశ్లేషణకు పనిచేస్తుందని వెల్లడించారు.

ఈ ఏడాది ఆకాశంలో అద్భుతాలు

- నేడు భూమికి అతి దగ్గరగా భానుడు
- 31న పౌర్ణమి, చంద్ర గ్రహణం
- ఏడాదిలో 12 సార్లు ఉల్కాపాతాలు
- ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ వెల్లడి

కొత్తగూడెం అర్బన్, జనవరి 2: ఈ ఏడాది ఖగోళ అద్భుతాల సంవత్సరంగా నిలువనుంది. ఆకాశంలో ఎన్నో వింతలు చోటు చేసుకోనున్నాయి. ఏడాది ఆరంభం నుంచే అంటే.. మంగళవారం(2న) నిండు జాబిల్లి భూమికి అతి దగ్గరగా రాగా, ఈ నెల 31న ఒకే రోజు పౌర్ణమి, చంద్రగ్రహణం ఏర్పడనున్నాయి. ఈ 2 కొన్ని గంటల వ్యవధిలో కనిపిస్తాయని అంటున్నారు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్‌కుమార్. ఆకాశంలో జరిగే మరిన్ని వింతలు, విశేషాల గురించి ఆయన మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. బుధవారం ఉదయం 11.05కు భూమికి అతి దగ్గరగా సూర్యుడు వస్తాడని, అయితే, ప్రజలు దీన్ని పరిశీలించలేరని తెలిపారు. ఇక, 3,4 తేదీల్లో సప్తరుషి మండలం కింద నుంచి ఎక్కువ ఉల్కాపాతం చోటుచేసుకుంటుందని వివరించారు. 2017 డిసెంబరు 28నుంచి 2018 జనవరి 12 వరకు ఉల్కాపాతం ఎక్కువగా ఉంటుందని, ఈ ఒక్క ఏడాదే 12సార్లు ఉల్కాపాతం జరగడం విశేషమన్నారు. ఇక, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో 10 పాఠశాలల్లో అబ్దుల్ కలాం అబ్జర్వేషన్ పాయింట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.



స్పెయిన్‌లో కనిపించిన సూపర్‌మూన్



రఘునందన్‌కుమార్

3 రెట్లు అధిక వేగంతో గోధుమ పెంపకం



మెల్‌బోర్న్, జనవరి 2: గోధుమ పంటను 3 రెట్లు అధిక వేగంతో పెంచే సాంకేతిక విధానం అందుబాటులోకి వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ క్వీన్‌లాండ్ (ఆస్ట్రేలియా) శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే తొలిసారిగా స్పీడ్ బ్రీడింగ్ టెక్నిక్‌ను రూపొందించారు. ఈ పద్ధతిలో గోధుమ పంటను ప్రత్యేక హరిత గృహాల్లో సాగు చేస్తారు. వాటిపై 24 గంటల పాటు కృత్రిమ కాంతిని ప్రసరింపజేస్తారు. ఈ విధానంలో తక్కువ సమయంలోనే నాణ్యమైన గోధుమతో పాటు సెనగ, బార్లీ, కనోలా పంటను కూడా ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. అంతరిక్షంలో గోధుమను సాగు చేసేందుకు నాసా చేస్తున్న పరిశోధనలను స్ఫూర్తిగా తీసుకొని స్పీడ్ బ్రీడింగ్ టెక్నిక్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

మహారాష్ట్రలో సంకుల సమరం

ముంబై/న్యూఢిల్లీ, జనవరి 2: భీమా- కోరెగావ్ యుద్ధం.. 200 ఏళ్ల కిందట జరిగిన ఈ యుద్ధం ఇప్పుడు మహారాష్ట్రలో కుల ఘర్షణలకు దారి తీసింది. పుణె, ముంబైల్లో అల్లర్లు చెలరేగాయి. భీమా- కోరెగావ్ యుద్ధం 200వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం పుణెలో చెలరేగిన హింస.. ముంబైకి వ్యాపించింది. ఈస్టిండియా కంపెనీ దళాలు భీమా- కోరెగావ్ పోరులో పేష్వా సైన్యంపై విజయం సాధించి 200 ఏళ్లయిన సందర్భంగా దళిత నేతలు వేడుకలు నిర్వహించారు. ఇది బ్రిటిష్ విజయమే అయినప్పటికీ అందులో మహర్ సామాజిక వర్గానికి చెందిన సైనికులు ఎక్కువగా ఉండడంతో దళితులు వార్షికోత్సవాన్ని నిర్వహించారు. అయితే బ్రిటిష్ విజయంపై ఉత్సవాలు జరపడమేంటని అతివాద గ్రూపులు అభ్యంతరం వ్యక్తం చేశాయి. యుద్ధ స్మారకం వద్దకు వేలాదిగా తరలివచ్చిన దళితులపై రాళ్లు రువ్వడంతో పాటు వాహనాలకు నిప్పు పెట్టారు. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో రాహుల్ ఫతంగలే(28) ప్రాణాలు కోల్పోయాడు. దీంతో పుణెలో కుల ఘర్షణలు ప్రారంభమయ్యాయి. ఇవి ముంబై నగర శివార్లకూ వ్యాపించాయి. మంగళవారం ఉదయమే రోడ్లపైకి చేరుకున్న ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. లోకల్ రైళ్లను అడ్డుకున్నారు. పలు రైళ్లను రద్దు చేశారు. అమర్ మహల్ ప్రాంతంలో ఆందోళనకారులు ఓ జర్నలిస్టుపై దాడి చేశారు. బస్సులపై రాళ్లు రువ్వారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా భద్రతా బలగాలను మోహరించినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. వదంతులను నమ్మొద్దని, సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెట్టొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముంబై శివారు ప్రాంతాల్లో నిరసనలకు దిగిన వారిలో దాదాపు 100 మందికిపైగా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పుణె జిల్లాలో చెలరేగిన ఘర్షణలను అదుపు చేయడంలో మహారాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ అంబేడ్కర్ మనుమడు, భరిపా బహుజన్ మహాసంఘ్ నేత ప్రకాశ్ అంబేడ్కర్ ఆరోపించారు. దీనికి నిరసనగా బుధవారం మహారాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు.



పుణెలో ఆందోళనకారుల దాడుల్లో దగ్ధమైన వాహనాలు

హైకోర్టు జడ్జితో: సీఎం ఫడణవీస్

పుణెలో చెలరేగిన ఘర్షణలపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశించినట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయిస్తామని వెల్లడించారు. పుణె అల్లర్లలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ.10లక్షలు నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు ప్రకటించారు. కాగా, పుణెలో చెలరేగిన ఘర్షణలను అదుపు చేయడంలో మహారాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ విమర్శించారు. ఫడణవీస్ సర్కారు కుల ఘర్షణలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోలేకపోయిందన్నారు.

'భీమా-కోరెగావ్' దళితుల ప్రతిఘటనకు చిహ్నం: రాహుల్



మోదీ సర్కారు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాల వల్లే దేశంలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో జరుగుతున్న కుల ఘర్షణలపై ఆయన ట్విట్టర్‌లో స్పందించారు. భీమా-కోరెగావ్‌లో కుల ఘర్షణలు చెలరేగిన అనంతరం దళితులు నిరసనకు దిగడం సమర్థనీయమేనన్నారు. మోదీ సర్కారు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాల వల్లే దళితులు ఇలా ప్రతిఘటించాల్సి వస్తోందని పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌వి నియంతృత్వ పోకడలని.. దేశంలో దళితులు ఎప్పటికీ అట్టడుగునే ఉండాలని కోరుకుంటారని ధ్వజమెత్తారు.

అగ్రవర్ణాలపై దళితుల విజయానికి ప్రతీక

- భీమా-కోరెగావ్ యుద్ధం ప్రత్యేకత



కొరెగావ్ రణస్థూపం

బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సైన్యం, మరాఠా పీష్వా పాలకులకు మధ్య 1818 జనవరి 1న జరిగిందే.. భీమా-కొరెగావ్ యుద్ధం. 19వ శతాబ్దం మొదట్లో ఈస్టిండియా కంపెనీ మరాఠా ప్రాంతాలపై పట్టుకోసం పెద్దఎత్తున ప్రయత్నాలు ప్రారంభించింది. గ్వాలియర్ సింధియాలు, ఇండోర్ హోల్కర్లు, బరోడా గైక్వాడ్లు, నాగపూర్ భోంస్లేలతో ఒప్పందాలు కుదుర్చుకుని ఆయా ప్రాంతాల్లో రెవెన్యూ హక్కులు పొందింది. పుణే పీష్వా బాజీరావు-2 ఇందుకు అంగీకరించకపోవడంతో 1817లో ఆయనపై దాడిచేసి ఓడించింది. దాంతో ఆయన తన అధికార కేంద్రమైన పుణేను వదిలి సతారాలో తల దాచుకున్నారు. ఆ తర్వాత కొన్నాళ్లకు పీష్వా తిరిగి పుణేను దక్కించుకోవడానికి 28వేల మంది సైన్యంతో నగరాన్ని చుట్టుముట్టారు. వీరిలో ఎక్కువ మంది మరాఠీలే. పుణేలో ఉన్న ప్రధానసేనకు అండగా 800మంది సైనికుల బ్రిటిష్ బలగం పుణేకు బయల్దేరింది. వీరిలో 500మంది వరకు మహర్ దళితులు. పీష్వా సైన్యం ఈ బలగాన్ని వెంటాడింది. దాంతో బ్రిటిష్ సేన కొరెగావ్ అనే చిన్న గ్రామంలో తల దాచుకుంది. వీరితో తలపడేందుకు పీష్వా 2వేల మంది సైనికులను అక్కడకు తరలించారు. 1818 జనవరి 1న యుద్ధం జరిగింది. మహర్ దళితులతో కూడిన ఈస్టిండియా కంపెనీ బలగం.. మరాఠాల దాడిని నిరోధించి గ్రామాన్ని రక్షించుకుంది. ఈ యుద్ధంలో కంపెనీ 200 నుంచి 300 మంది సైనికులను పోగొట్టుకుంది. పీష్వా సైనికులు 600 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని అంచనా. పెద్దసంఖ్యలో బ్రిటిష్ సేనలు గ్రామానికి తరలివస్తున్నాయని అనుమానించి పీష్వా సేనలు పలాయనం చిత్తగించాయి. కొరెగావ్‌లో కంపెనీ విజయాన్ని మహర్ దళితులు అగ్రవర్ణ బ్రాహ్మణ పీష్వాలపై విజయంగా, తమకు గర్వకారణంగా భావిస్తారు. ఆ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినవారి స్మారకార్థం ఈస్టిండియా కంపెనీ ఇక్కడ రణస్తూపాన్ని నెలకొల్పింది.

- సెంట్రల్ డెస్క్, ఆంధ్రజ్యోతి



ఆస్పత్రిలో మహిళారోగిని హత్య చేసి బయటకు వస్తున్న నిందితుడు

ఓ మాజీ సైనికుడి హత్యాకాండ

- హరియాణాలో మహిళ సహా ఆరుగురి మృత్యువాత

పల్వాల్, జనవరి 2: అది అర్ధరాత్రి 2 గంటల సమయం. చేతిలో ఇనుప రాడ్‌తో ఓ వ్యక్తి రోడ్డుపైకి వచ్చాడు. కనిపించిన వారిపై కనిపించినట్టుగా రాడ్‌తో విరుచుకుపడ్డాడు. తలలు పగిలి తీవ్ర గాయాలతో బాధితులు హాహాకారాలు చేశారు. చిమ్మచీకట్లో అతడి పైశాచిక దాడి రెండుగంటల పాటు సాగింది. ఉన్మాది రక్త దాహానికి ఆరుగురు మృత్యువాత పడ్డారు. హరియాణాలోని పల్వాల్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘోరం చోటుచేసుకుంది. ఉన్మాదిని సైన్యంలో పనిచేసిన కెప్టెన్ నరేశ్ ధన్‌ఖడ్ (45)గా గుర్తించారు. మృతుల్లో ఆస్పత్రిలో నిద్రిస్తున్న ఓ మహిళా రోగి సహా ముగ్గురు వాచ్‌మెన్లు ఉన్నారు. అతడి దారుణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ పోలీసు కానిస్టేబుల్‌పైనా ఉన్మాది దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలోనే చోటు చేసుకున్న ఉన్మాది వీరంగం స్థానికులను దిగ్భ్రమ పరిచింది. భార్యతో ఏర్పడిన మనస్పర్థలతోనే నరేశ్ ఈ హత్యాకాండకు దిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. నరేశ్ ప్రవర్తన నచ్చక భార్య, తన 8 ఏళ్ల కుమారుడితో కలిసి అతడికి దూరంగా ఉంటోంది. ఈ క్రమంలో భార్యపై కసి పెంచుకున్న నరేశ్ ఆమెను చంపాలనే ప్రణాళికతో అర్ధరాత్రి రోడ్డుపైకి వచ్చి ఈ దురాగతానికి పాల్పడ్డాడు. అయితే, భార్యను హత్యచేయాలనే తన ప్రణాళికను అమలు చేసేందుకు సదరు ప్రాంతానికి వెళ్లేలోపే ఉదయం 7 గంటల ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడికి కూడా గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. నరేశ్ మానసిక స్థితి సరిగా లేదని వైద్యులు చెప్పినట్టు పోలీసులు తెలిపారు. ఉన్మాది దాడిలో ఆరుగురికి ఆరుగురు తలలకు తీవ్ర గాయాలు కావడంతోనే ప్రాణాలు విడిచినట్టు పోలీసులు తెలిపారు.



బాండు రూపేణా ఎన్నికల విరాళం

- స్టేట్‌బ్యాంకులో బాండ్లు లభ్యం
- దాతల పేర్లు రహస్యం: జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి 2: ఎన్నికల్లో ధన ప్రవాహానికి అడ్డుకట్టవేసి, స్వచ్ఛమైన ఎన్నికల నిర్వహణకు ఉపకరించే ఎలక్షన్ బాండ్లకు సంబంధించిన విధివిధానాలను కేంద్రం ప్రకటించింది. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఈ నిబంధనలను లోక్‌సభలో ప్రకటిస్తూ- చర్చకు తెరతీశారు. దీని ప్రకారం- రూ 1000, 2000, 20,000, లక్ష, కోటి రూపాయల దాకా వివిధ డినామినేషన్లలో ఈ ఎన్నికల బాండ్లు- కొన్ని ఎంపిక చేసిన స్టేట్ బ్యాంకు బ్రాంచ్‌లలో లభ్యమవుతాయి. చూడడానికి ఇవి ప్రామిసరీ నోట్లలా కనబడతాయి. జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెలల్లో ఓ పదిరోజుల పాటు మాత్రమే ఇవి లభ్యమవుతాయి. ఎన్నికలు జరిగే సంవత్సరంలో మాత్రం 30 రోజుల పాటు లభ్యమవుతాయి. వీటిని ఎవరైనా కొనవచ్చు.. కొనేవారి పేరు రహస్యంగా ఉంచుతారు. కొన్న తరువాత వాటిని 15 రోజుల్లోగా తమకు నచ్చిన, రిజిస్టరైన రాజకీయ పార్టీకి విరాళంగా ఈ బాండ్లను ఇవ్వవచ్చు. బాండ్లను స్వీకరించే రాజకీయ పార్టీలు తమ బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే వీటిని నగదుగా మార్చుకునే వీలు ఉంటుంది. పార్టీలు తప్పనిసరిగా తమ ఖర్చుల వివరాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించేటపుడు ఈ బాండ్ల వివరాలు తెలపాల్సి ఉంటుంది. ఈ బాండ్లపై కొనుగోలుదారుడి పేరు కూడా ఉండదు. సదరు కొనుగోలుదారుడు సంబంధిత ఎస్‌బీఐ బ్రాంచిలో కేవైసీ వివరాలు వెల్లడించినా- బాండ్ల విషయంలో గోప్యత పాటిస్తారు. కాగా, ఇంతవరకూ విరాళాలన్నీ గుర్తుతెలీని వ్యక్తులు ధనరూపేణా ఇచ్చేవేనని పార్టీలు చెబుతున్నాయి, బ్యాంకును మధ్యవర్తిగా పెట్టి- ఆ విరాళాలకు ఓ లెక్కా, పత్రం ఉండేట్లు చూడడానికే దీన్ని తెచ్చామని లోక్‌సభలో జైట్లీ చెప్పారు. దాత పేరు లేనపుడు, దాన్ని రహస్యంగా ఉంచుతున్నపుడు ఈ బాండ్ల ఉపయోగమేంటని కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే ప్రశ్నించారు. దీనికి స్పందించిన జైట్లీ- "బాండ్లను కొన్న దాతల బ్యాలెన్స్ షీట్లలో బాండ్ల వివరాలుంటాయి కదా" అని వెల్లడించారు. "మా ఉద్దేశం ఎలక్షన్ ఫండింగ్‌ను క్లీనప్ చేయడం. పార్టీలకు పెద్ద మొత్తంలో విరాళాలు వస్తున్నాయి.. ఎవరు ఇస్తున్నారో ఎంత ఇస్తున్నారో ఇప్పటిదాకా తెలీదు. ఇకమీదట అలా కుదరదు... దాతల నుంచి వచ్చేది నల్లధనం కాదు.. పార్టీలకు అందేదీ నల్లధనం కాదు.. అంతా ఓపెన్" అన్నారాయన. పేర్లు ప్రకటిస్తే దాతలు మళ్లీ ప్రస్తుత పద్ధతి వైపు మళ్లే అవకాశం ఉందనీ, అందుకే గోప్యత పాటించాలన్న నిర్ణయమనీ అన్నారాయన.

వీసాలు కోసెయ్!

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ట్రంప్ తేల్చిచెప్పారు. ఆ దిశగా అమెరికాలో పనిచేస్తున్న విదేశీ నిపుణుల సంఖ్యను తగ్గించటానికీ.. అమెరికన్లకు ఉద్యోగఅవకాశాలు పెంచటానికి ట్రంప్ సర్కారు అనేక చర్యలు తీసుకోవటం మొదలుపెట్టింది. హెచ్1బీ నిబంధనలను కఠినతరం చేయటం, హెచ్ 4 వీసా (హెచ్1బీల భాగస్వాములకు ఇచ్చే వీసా) లపై నియంత్రణలు విధించటంతో పాటుగా మరో కొత్త నిబంధనను అమలు చేయటానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ నిబంధనను అమలు చేస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తెలుసుకోవటానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఇటీవల ఒక అంతర్గత మెమోను జారీ చేసింది. దీని ప్రకారం- గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న విదేశీ నిపుణులకు గడుపు పొడిగింపులు ఇకపై ఇవ్వరు. "ఒకప్పుడు గ్రీన్‌కార్డు చాలా సులభంగా లభించేది. విదేశీ నిపుణుల సంఖ్య పెరుగుతున్న కొలది- గ్రీన్‌కార్డు కోసం వేచి చూడాల్సిన సమయం పెరిగింది. ఒకప్పుడు నాలుగేళ్లలో గ్రీన్‌కార్డు లభించేది. ఇప్పుడు ఎంత కాలం పడుతుందో తెలియదు.. అసలు వస్తుందో.. లేదో కూడా తెలియదు.." అని అమెరికాలో మానవ వనరుల కంపెనీని నడుపుతున్న రమేష్ వివరించారు. ఇప్పటి దాకా గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొన్న వారు.. కార్డు లభించే దాకా హెచ్1బీపై కొనసాగుతూ ఉండేవారు. "నేను ఆరేళ్ల క్రితం అమెరికాకు వచ్చాను. నేను పనిచేస్తున్న కంపెనీ నా గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసింది. ప్రస్తుతం నేను హెచ్1బీపై కొనసాగుతున్నా. త్వరలోనే వీసా పరిమితి పొడిగింపుకు దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి దాకా అయితే తప్పనిసరిగా పొడిగిస్తారనే నమ్మకం ఉండేది. ఇప్పుడా నమ్మకం చెదిరిపోయింది. నేను కాదు.. నాలాంటి వాళ్లు వేల మంది ఉన్నారు.. అందరిలోను ఒక విధమైన అభద్రత నెలకొని ఉంది.." అని ఒక ప్రముఖ టెక్నాలజీ కంపెనీలో పనిచేస్తున్న శివానీ వెల్లడించారు.



పెద్ద కంపెనీలకే దెబ్బ..

సాధారణంగా ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్నాలజీ కంపెనీలు తమ వద్ద పనిచేస్తున్న నిపుణులకు గ్రీన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేస్తాయి. "ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి కంపెనీలు హెచ్1బీల కోసమే ప్రయత్నిస్తాయి. గ్రీన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేయటం చాలా తక్కువ. అందువల్ల ఈ చర్య వల్ల పెద్ద కంపెనీలే దెబ్బతింటాయి. ఉదాహరణకు నేను పనిచేస్తున్న సెంటర్‌లో గ్రీన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసిన వారి సంఖ్య 500 దాకా ఉంది. మా అందరి దరఖాస్తులు వేర్వేరు దశల్లో ఉన్నాయి. ఇప్పుడు ఈ కొత్త నిబంధన అమలులోకి వస్తే 70 శాతం మంది స్వదేశాలకు తిరిగి వెళ్లిపోవాలి.. ఈ విషయం తలుచుకుంటేనే భయంగా ఉంది. .." అని అరవింద్ అనే ఐటీ నిపుణుడు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ట్రంప్ సర్కారు ప్రతిపాదనపై భారత ఐటీ కంపెనీల ప్రతినిధి సంస్థ నాస్కాం తన ఆందోళను తెలియజేసింది. తాము ఇటు భారత ప్రభుత్వ అధికారులకు. అటు అమెరికా సర్కారుకు తన అభ్యంతరాలు తెలియజేసినట్లు నాస్కాం చీఫ్ రెంటాల చంద్రశేఖర్ తెలిపారు.

ప్రతి ఏడాది 85 వేల మందికి హెచ్1బీ వీసాలు మంజూరు చేస్తారు. వీటిలో 70 శాతం భారతీయులకే దక్కుతాయి. వీరిలో ఎక్కువ మంది కంప్యూటర్ సిస్టమ్స్ ఎనలిస్ట్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, కంప్యూటర్ ప్రోగ్రామర్స్‌గా పనిచేసేవారే ఎక్కువ. కానీ గత రెండేళ్ళుగా- కంపెనీల వీసాల వినియోగం సగానికి సగం- అంటే పదివేల కంటే దిగువకు పడిపోయిందని చంద్రశేఖర్ చెప్పారు. "85 వేల వీసాల్లో మనవి పదివేలంటే చాలా స్వల్పమన్నమాట..అమెరికన్ వర్కర్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఈ 12-15 శాతం వీసాలపై కఠిన నిబంధనలు విధించడం లాజిక్‌కు అందని విషయం.. అన్నారాయన.

పాక్‌కు సాయం బంద్

- 25.5 కోట్ల డాలర్లు నిలిపేసిన అమెరికా
- ఉగ్రవాదాన్ని అరికట్టేదాకా పైసా ఇవ్వబోమని వెల్లడి
- పాక్ ఆగ్రహం.. అమెరికా రాయబారికి సమన్లు
- నేడు జాతీయ భద్రతా కమిటీ అత్యవసర భేటీ



వాషింగ్టన్/ఇస్లామాబాద్/బీజింగ్, జనవరి 2: తమ వద్ద కోట్ల డాలర్లు తీసుకుని.. తమను వెర్రివెంగళప్పలను చేసి.. తమ సైనికులను చంపుతున్న తాలిబాన్లకు ఆశ్రయమిస్తున్నపాకిస్థాన్‌పై అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సంవత్సరం తొలిరోజు మండిపడిన కొద్దిగంటలకే ఆయన యంత్రాంగం పాక్‌కు షాకిచ్చింది. సైనికసాయంగా ఆ దేశానికి ఇవ్వాల్సిన రూ.25.5 కోట్ల డాలర్లను ఆపేసినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఉగ్రవాదులకు పాక్ భూభాగం స్వర్గధామం కాదని నిరూపించుకునేదాకా పైసా కూడా ఇచ్చేది లేదని వైట్ హౌస్ సీనియర్ అధికారి తేల్చిచెప్పారు. ఇక, పాక్‌కు సైనికసాయం నిలిపివేస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి అమెరికాలో మద్దతు పెరుగుతోంది. 'పాక్ అమెరికాతో ఉంటుందో.. వ్యతిరేకంగా ఉంటుందో తేల్చుకోవాలి. ఉగ్రవాదంపై పోరులో మనకు సహకరించని కొన్ని దేశాలను మనమే పెంచి పోషించాం. ట్రంప్.. పాక్‌కు సాయం నిలిపివేసి సాహసోపేతమైన చర్య తీసుకున్నారు' అని రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ సభ్యుడు మార్క్‌వేన్ ముల్లిన్ ప్రశంసించారు. 'ఇది గొప్ప ఆరంభం. మన శత్రువులకు రక్షణ కల్పించే దేశాలకు కోట్ల డాలర్లు ఎందుకివ్వాలి' అని ట్రంప్ కుమారుడు డొనాల్డ్ జూనియర్ కూడా ట్వీట్ చేశారు. కాగా, ఉగ్రవాదంపై అమెరికా పోరులో సాయం చేసినందుకు తమకు నిందారోపణలు,అవిశ్వాసమే దక్కాయని పాక్ రక్షణశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపంచానికి నిజానిజాలు తెలియజేస్తామంటూ విదేశాంగ మంత్రి ఖ్వాజా అసిఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరికా సాయం నిలిపివేతపై ప్రధాని షాహిద్ అబ్బాసీ ఫెడరల్ కేబినెట్‌ను మంగళవారం అత్యవసరంగా సమావేశపరిచారు. బుధవారం జాతీయ భద్రతా కమిటీ సమావేశం కానుంది. అసిఫ్‌తో పాటు రక్షణ, ఆంతరంగిక మంత్రులు, సీనియర్ సైన్యాధికారులు హాజరై అమెరికాకు ఇవ్వాల్సిన తక్షణ స్పందనపై చర్చిస్తారు. మరోవైపు.. ట్రంప్ వ్యాఖ్యలపై అమెరికా రాయబారి డేవిడ్ హేల్‌కు పాక్ విదేశాంగ కార్యాలయం సోమవారం అర్ధరాత్రి సమన్లు పంపింది. ఆయన్ను పిలిపించి నిరసన తెలియజేసింది. ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసింది.

అమెరికాపై జిహాద్!

- అణుబాంబు పాక్ ఆస్తి
- దానిని ప్రయోగించాలి: హాఫీజ్



లాహోర్: పాక్‌కు సైనిక సాయం నిలిపివేయాలన్న ట్రంప్ నిర్ణయం వెనుక భారత్ ఉందని అంతర్జాతీయ ఉగ్రవాది, ముంబై పేలుళ్ల సూత్రధారి, జమాతుద్ దవా చీఫ్ హాఫీజ్ సయీద్ మంగళవారం ట్విట్టర్‌లో ఆరోపించాడు. ఇస్లామిక్ దేశాలన్నీ అమెరికా, ఇజ్రాయెల్‌పై జిహాద్ ప్రకటించాలని సంచలన ప్రకటన చేశాడు. అమెరికాపై పాకిస్థాన్ అణుబాంబును ప్రయోగించాలని డిమాండ్ చేశాడు. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా అమెరికా ఏకపక్షంగా గుర్తించడాన్ని నిరసిస్తూ సోమవారం లాహోర్‌లో జరిగిన ర్యాలీకి వందల మంది జమాత్ కార్యకర్తలు హాజరయ్యారు. వారినుద్దేశించి హాఫీజ్ మాట్లాడుతూ.. పాక్ వద్ద ఉన్న అణుబాంబులు ఇస్లాం ఆస్తి అని, అమెరికాపై ప్రయోగించాలని అన్నాడు.


ట్రంప్‌కు మా శత్రువులు నూరిపోశారు: ఇమ్రాన్



ట్రంప్‌పై పాక్ మాజీ క్రికెటర్, తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ విరుచుకుపడ్డారు. 'ఉగ్రవాదంపై యుద్ధం చరిత్ర ట్రంప్‌కు తెలియదు! పాక్ శత్రువులు ఆయనకు నూరిపోశారు. ఉగ్రవాదంపై పోరులో 100 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లింది. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఇన్ని త్యాగాలు చేసినా మాపై నిందలు వేస్తున్నారు' అని ధ్వజమెత్తారు.

పాక్ త్యాగమయి: చైనా

పాక్‌ను చైనా వెనకేసుకొచ్చింది. ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరులో పాక్ ఎన్నో త్యాగాలు చేసిందని, ఎంతో కృషి చేసిందని, దీనిని ప్రపంచమంతా గుర్తించాలని చైనా విదేశాంగప్రతినిధి గెంగ్ షువాంగ్ కోరారు. సీపీఈసీ పేరిట అరేబియా, హిందూ మహాసముద్రాల్లో తన పలుకుబడి పెంచుకోవడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను అమెరికా అడ్డుకుంటోందన్నారు. చైనా ప్రభావానికి లోనుకావద్దని పాక్‌పై ఒత్తిడి తెస్తోందని, అందులో భాగంగానే సైనిక సాయాన్ని నిలిపివేసినట్లు భావిస్తున్నామని వెల్లడించారు.



వెంకయ్య 'ఆపరేషన్'.. సభ్యుల 'కోఆపరేషన్'

- సమయానికి ముందే జీరో అవర్ పూర్తి
- రాజ్యసభలో రికార్డు.. వెంకయ్య ఆనందం

న్యూఢిల్లీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సారథ్యంలో మంగళవారం రాజ్యసభ రికార్డు సృష్టించింది. ఎప్పుడూ వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేస్తూ సభను అడ్డుకోవడం.. అంతరాయం కలిగించడమే కాదు.. అనుకున్న సమయానికి ఎజెండాను పూర్తిచేస్తామని కూడా ఎంపీలు నిరూపించారు. చైర్మన్ వెంకయ్య నేతృత్వంలో నిర్దిష్ట సమయంలోగా జీరో అవర్ అంశాలే కాకుండా ప్రత్యేక ప్రస్తావనలు కూడా పూర్తయ్యాయి. గడువుకు మరో 3 నిమిషాలు మిగిలాయి కూడా. అంతేకాదు.. ప్రశ్నోత్తరాల సమయంలో కూడా మంత్రులు అన్ని ప్రశ్నలకూ మౌఖికంగా సమాధానాలు ఇచ్చారు. జీరో అవర్‌కు పేర్లు ఇచ్చిన ఎంపీలందరికీ మాట్లాడే అవకాశం లభించింది. ఈ సందర్భంగా వెంకయ్య ఆనందం వ్యక్తం చేశారు. "మీ 'కోఆపరేషన్'పై నా 'ఆపరేషన్' ఆధారపడి ఉంటుంది. మీ 'కోఆపరేషన్' బాగుంది. కాబట్టి 'ఆపరేషన్' సజావుగా సాగింది" అని తనదైన శైలిలో వెంకయ్య వ్యాఖ్యానించారు. మరోవైపు, ప్రశ్నోత్తరాల సమయం కూడా ఒక లెక్కన రికార్డు సృష్టించినట్లే. చివరి సారిగా 2002లో రాజ్యసభ సమావేశాల్లో జాబితాలో పేర్కొన్న అన్ని ప్రశ్నలకూ కేంద్ర మంత్రులు మౌఖికంగా సమాధానాలిచ్చారు. అప్పుడు ప్రశ్నలు అడిగినవారిలో 10 మంది సభకు హాజరుకానందు వల్ల సాధ్యమైంది. కానీ.. మంగళవారం ప్రశ్నలడిగిన వారిలో నలుగురు మాత్రమే గైర్హాజరయ్యారు. వాటికి కూడా సప్లిమెంటరీ ప్రశ్నలు అడగడానికి వెంకయ్య అవకాశమిచ్చారు. కాగా, సంతాప సమయంలో అందరూ నిశ్శబ్దంగా ఉండాలని ఆయన సూచించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.